ॐ

శ్రీః

# అయోధ్యారామమ్

# अयोध्यारामम्

(లఘుకావ్యమ్ - సటీకమ్ )

అస్మత్పిత్రోః,

కథాశేషయోః జోగాంబాసుబ్బరాయయోః

స్మృత్యర్థం ఇతి సవినయ మర్పితమ్.

( శా.శ. 1945, శోభకృతి- నిజశ్రావణ-శుక్ల-ప్రతిపది. 17-08-2023.)

రచయితా

మార్కణ్డేయప్రసాదః

ఆంధ్రరైల్వే విశ్రాంతాధికారీ

అలకాపురీ – భాగ్యనగరమ్

తెలంగాణా-500035

చరవాణీ :: 9440260163

-*-

ॐ

శ్రీః

# అయోధ్యారామమ్

# अयोध्यारामम्

(లఘుకావ్యము - సటీకము)

మా తల్లిదండ్రులు ,

కథాశేషులైన జోగమ్మ, సుబ్బారావు వారల

స్మృతిచిహ్నముగా

**వినయముతో సమర్పితము**

**( శా.శ. 1945 . శోభకృత్- నిజశ్రావణ-శుక్ల-ప్రతిపత్. 17-08-2023.)**

రచయిత

మార్కణ్డేయప్రసాద్

**ఆంధ్రరైపీఠ విశ్రాంతాధికారి**

అలకాపురి – భాగ్యనగరము

తెలంగాణ -500035

**చరవాణి – 9440260163**

-*-

# విషయసూచికా


| సంఖ్యా | విషయః | పత్రసంఖ్యా |
|---|---|---|
| 1 | విషయసూచికా | 5 |
| 2 | విజ్ఞాపనమ్ | 7 |
| 3 | విన్నపము | 9 |
| 4 | ముఖపత్రమ్ | 11 |
| | పూర్వరామాయణమ్ ( 371 ) | |
| 5 | బాలకాణ్డః (20) | 13 |
| 6 | అయోధ్యాకాణ్డః (68) | 26 |
| 7 | ఆరణ్యకాణ్డః (107) | 69 |
| 8 | కిష్కింధాకాణ్డః (50) | 135 |
| 9 | సుందరకాణ్డః (71) | 166 |
| 10 | యుద్ధకాణ్డః (55) | 210 |
| | ఉత్తరరామాయణమ్ (104) | |
| 11 | ఉత్తరకాణ్డః (104) | 245 |
| 12 | ఉపసంహారః | 311 |
| 13 | అయోధ్యారామమ్- దేవనాగరలిప్యాం | 315 |

## విజ్ఞాపనమ్

ప్రాయ స్త్రివర్షపూర్వం (2020 తమే వర్షే) యదా అయోధ్యాయాం రామమందిర నిర్మాణార్థం భూమిపూజాదికం కృతం తదా ఉహ మేతత్కావ్యం రచయితుముద్యుక్తః. కింతు ప్రారంభానంతరమేవ కరోనారోగగ్రస్తత్వాత్ చికిత్సాలయాశ్రయణేన చ , పునర్గృహాగమనా దనుపద మేవ శ్వాసకోశ రోగాత్ తీవ్రాత్ పునరపి చికిత్సాలయప్రాపణాచ్చ, వివిధౌషధప్రయోగ పరిణామాత్ దేహస్వాస్థ్యలోపాచ్చ, చిరాయ కిమపి లిఖితుమక్షో ఉభవమ్. పశ్చాదపి, కార్యాంతరాసక్తత్వాత్ అద్యపర్యంత మేత త్కావ్యం పునః స్ప్రష్టు మలబ్ధావసర ఏవ స్థితః.

అహమధునా, కించిదివ ప్రాప్తక్షణః , ఈషదివ శక్తియుతః, ఆరబ్ధపూరణవ దృఢాబుద్ధిదం నిరవహమ్.

సర్వత్ర శిఖరిణీవృత్త మితి చ, తస్యాపి అవర్ణాదిచతుర్థపాదయుత మితి చ మనాక్ పద్యవైశిష్ట్యం వినా, న కించిదప్యస్మిన్ కవితాపదయోగ్యమి త్యనుక్తమపి స్పష్టమేవ. భంగ్యంతరేణోచ్యతాం చేత్, కృతిరియం (స్లైడ్ షో) చిత్రమాలికాయాః కృతం శబ్దమయరూప మివ. ఇదమపి మమ మాతాపిత్రోః స్మృత్యర్థ మర్పయామీతి మమ మహాన్ ప్రమోదః.

**మార్కణ్డేయప్రసాదః** **భాగ్యనగర్యాం,**

**శోభకృతి- ఆషాఢే- శుక్లషష్ఠ్యాం . ( 24-06-2023).**

ఆదౌ న సంకల్పిత మపి, పశ్చాత్, ఉత్తరకాణ్డమపి రచయిత్వా సమయోజయమ్.

**మార్కణ్డేయప్రసాదః .** **భాగ్యనగర్యాం,**

**శ.శ. 1845 . శోభకృతి, నిజశ్రావణ-శుక్ల- ప్రతిపది. 17-08-2023.**

## విన్నపము

దాదాపు **మూడు** సంవత్సరాల క్రింద (2020 లో),అయోధ్యలో రామాలయ నిర్మాణానికి భూమిపూజ జరిగినప్పుడు ఈ రచనకు పూనుకొన్నాను. కాని, వెంటనే నాకు కరోనా వ్యాధి వచ్చి చికిత్సాలయంలో చేరటంతోను, ఇంటికి తిరిగి వచ్చిన వెంటనే తీవ్రమైన శ్వాసకోశరోగంవలన మరల వైద్యాలయంలో చేరవలసిరావటంతోను, రకరకాల మందులు వాడిన ఫలితంగా ఆరోగ్యం బాగా డిల్లపడటంతోను, చాలకాలం పాటు ఏ మాత్రం వ్రాయజాలని స్థితిలో ఉన్నాను. ఆ తరువాత కూడ, ఏవేవో పనులలో పడి ఇప్పటిదాక దీనిని తాకటానికికూడ అవకాశం లేకపోయింది.

ఇప్పుడు కొంచెం ఓపిక,అవకాశం కూడ కలిగి,మొదలు పెట్టాం గనుక పూర్తి చేయాలి అన్నట్లు, చేతనైనంతలో ఈ రచనను ముగించాను.

గ్రంథమంతా శిఖరిణీవృత్తంలో ఉండటం అనే ఛందోవైశిష్ట్యమూ, అంతటా నాలుగవ పాదం అవర్ణంతో మొదలు కావటం అనే చిన్న శబ్ద చమత్కారమూ తప్ప, దీనిలో కవిత్వం అని చెప్పదగ్గది ఇసుమంతైనా లేదనేది చెప్పకనే తెలుస్తుంది. మరొకరకంగా చెప్పాలంటే, ఇది ఒక (స్లైడ్ షో) చిత్రమాలికకు ఇచ్చిన శబ్దమయరూపం వంటిది.

. దీనినికూడ మా తల్లిదండ్రుల స్మృతిగా అర్పిస్తున్నందునాకు ఎంతో సంతోషం.

**మార్కండేయప్రసాద్,** **భాగ్యనగరం,**

**శా.శ. 1945 . శోభకృత్తు- ఆషాఢము – శుక్లషష్ఠి. 24-06 -2023**

మొదట అనుకోలేదు కాని, తరువాత ఉత్తరకాండాన్నికూడ వ్రాసి చేర్చాను.

**మార్కండేయప్రసాద్..** **భాగ్యనగరం,**

**శా.శ. 1945 . శోభకృత్తు-నిజశ్రావణ - శుక్ల- ప్రతిపత్తు. 17-08-2023.**

మయా రచిత్తై రన్యై ర్గ్రంథైః సహ గ్రంథో ఽయం చ

మమ జగద్వేదికాయాం ( వెబ్ సైట్ ) నిక్షిప్తః.

www.vyshnavikrishnamemorial.in

ఇత్యత్ర పశ్యత.

## ముఖపత్రమ్

మున్యర్థం క్రతురక్షణం, శివధనుర్భంగో వివాహాప్తయే
పిత్రుక్తే ర్విపినాశ్రయో, నరభుజాం నాశః స్వభార్యాకృతే,
చర్యా యస్య జనప్రియస్య నృపతే స్తం, రామ ఇత్యాఖ్యయా
విఖ్యాతం, సురవైరిభీషణసమిన్నిరోధవీరం, శ్రయే.

ఆబాల్యం సురవైరిమారణచణం, ధర్మాహితధ్వంసనం,
భూమీభారహరం, సమస్తసుజనత్రాణం, జగత్పూజితం
కృష్ణాఖ్యం యదువంశభూషణ మహం జ్ఞానస్య సంసిద్ధయే
కుంతీసూనుమిషప్రదర్శితజగత్తత్త్వప్రపంచం భజే

-*-

## అయోధ్యారామార్పణమస్తు

పిత్రర్పితా కృతిరియం మమ, తావతైవ
రామార్పణాయ చ పున, ర్న భవత్యయోగ్యా,
రామోఽపి దోషమిహ పశ్యతి నేతి మన్యే ,
కిం న స్వయం స పితృభక్తజనాగ్రగణ్యః

-*-

ఓం

శ్రీః

# అ యో ధ్యా రా మ మ్.

# अयोध्यारामम्

## బాలకాణ్డః

1. సురారాతిత్రస్తత్రిదశకృతసంప్రార్థనవశో
రమేశో యో మాయావిహితకుహనామానవతనుః,
దశాస్యం దివ్యాస్త్రై ర్యుధి సమహరత్ స ప్రభు రసా-
వయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సుర-అరాతి-త్రస్త-త్రిదశ-కృత-సంప్రార్థన-వశః, యః, రమేశః =రాక్షసులకు వెరచిన దేవతలు చేసిన వినతికి లోబడి, ఏ విష్ణువు,

మాయా-విహిత-కుహనా-మానవ-తనుః =తన మాయతో విధించుకొన్న మాయా మానవశరీరం గలవాడై,

యుధి-దశాస్యం, దివ్య-అస్త్రైః, సమహరత్ = యుద్ధంలో రావణుని దివ్యాస్త్రాలతో చంపాడో,

సః, ప్రభుః, అసౌ, అయోధ్యా-రామః, దయయా, మాం, సంసృతి-భయాత్, అవతు = ఆ ప్రభువైన ఈ అయోధ్యారాముడు, దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

2. పురా పుత్రాభావాత్ వ్యథితహృదయే కోసలనృపే
వసిష్ఠేనాదిష్టే కృతవతి సుతేష్టిం దశరథే
గతః కార్యార్థీ తత్ప్రియతనయతాం యో హరి రసా-
వయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పురా, కోసల-నృపే, దశరథే, పుత్ర-అభావాత్, వ్యథిత-హృదయే = పూర్వం, కోసలదేశరాజైన దశరథుడు, కొడుకులు లేకపోవటంవలన దిగులుపడి (సతి సప్తమి), వసిష్ఠేన, ఆదిష్టే, సుత-ఇష్టిం, కృతవతి = వసిష్ఠుని ఆదేశం పొంది (సతి సప్తమి) పుత్రకామయాగం చేయగా (సతి సప్తమి),

కార్య-అర్థీ, తత్-ప్రియ-తనయతాం, గతః, హరిః, యః = దేవ కార్యార్థి ఐ, ఆ దశరథుని ప్రియమైనపుత్రులుగా ఐన విష్ణువు ఎవడో,

అసౌ, అయోధ్యారామః, దయయా,మాం, సంసృతి-భయాత్, అవతు = ఆ అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

3. పితు ర్మాతౄణాం చ స్వవదనవిలోకా దతిముదం
దధత్, శత్రుఘ్నాప్తో భరతసహితో లక్ష్మణయుతః
జనాన్ హృష్టాన్ కుర్వన్ పురి చ సహజాతైః సహ చర-
న్నయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భరత-సహితః, లక్ష్మణ-యుతః, శత్రుఘ్న-ఆప్తః = భరతునితో కూడినవాడు, లక్ష్మణునితోపాటు ఉన్నవాడు, శత్రుఘ్నునితో కలిసి ఉన్న వాడు,

స్వ-వదన-విలోకాత్ = తన మొగాన్ని చూడటంవలన,

పితుః, మాతౄణాం చ, అతి-ముదం, దధత్ = తండ్రికి, తల్లులకు చాల సంతోషాన్ని ఇస్తున్నవాడు,

సహజాతైః, సహ, పురి, చరన్, జనాన్, చ, హృష్టాన్, కుర్వన్ =తమ్ములతోపాటు నగరంలో తిరుగుతూ జనులనుకూడ ఆనందపరుస్తున్నవాడు ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

4. వసిష్ఠాంతేవాసీ శ్రుతిపఠననిష్ఠావశమనాః
పటుః శాస్త్రే శస్త్రేఽ ప్యధిగతనృపాలోచితకళః
గురుప్రీతిం పుష్ణన్ పితృహృదయతోషం  చ కలయ -
న్నయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: వసిష్ఠ-అంతేవాసీ =వసిష్ఠునికి శిష్యుడు,
శ్రుతి-పఠన-నిష్ఠా-వశ-మనాః = వేదపాఠంమీద శ్రద్ధగా మనసు పెట్టినవాడు,
శాస్త్రే, శస్త్రే, అపి, పటుః =చదువులోను, ఆయుధవిద్యలోను కూడ నిపుణుడు,
అధిగత-నృపాల-ఉచిత-కళః = రాజులకు తగిన విద్యలను పొందిన/నేర్చిన వాడు,
గురు-ప్రీతిం, పుష్ణన్, పితృ-హృదయ-తోషం, చ, కలయన్=గురువులకు సంతోషాన్ని పెంపొందిస్తున్నవాడు, తండ్రి మనసుకు కూడ సంతోషాన్ని కలిగిస్తున్నవాడు, ఐన, అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

5. మమ త్రాతుం సత్రం క్రతుభుగహితేభ్య స్తవ సుతో
వనం రామ స్త్వాయా త్వితి కుశికజే  ప్రార్థిని దృఢమ్,
పితుర్వాక్యాత్ భ్రాత్రా సహ తమనుయాతో  విజయభా-
గయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక:  'క్రతుభుక్-అహితేభ్యః, మమ, సత్రం, అవితుం = 'రాక్షసులబారినుండి నా యాగాన్ని కాపాడటానికి...'
తవ, సుతః, రామః, తు, వనం, ఆయాతు' ఇతి = 'నీ కొడుకు రాముడు అడవికి రావలసిందే' అని,

కుశికజే, దృఢం, ప్రార్థిని = విశ్వామిత్రుడు గట్టిగా కోరగా (సతి సప్తమి),
పితుః, వాక్యాత్, భ్రాత్రా సహ, తం, అనుయాతః, విజయ-భాక్ = తండ్రిమాట మేరకు, తమ్మునితో(లక్ష్మణునితో) పాటు ఆయనను (విశ్వామిత్రుని) అనుసరించి వెళ్ళినవాడు, విజయాన్ని పొందినవాడు, ఐన,
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

6. సహ భ్రాత్రా భక్త్యా మునిమనుసరన్ తస్య వచసా
వనే తాటక్యాఖ్యాం నరహననశీలాం నిహతవాన్ , **(తాటకీ=తాటకా)**
విధేయో గాధేయా దధిగతమహాస్త్రః పరిలసన్
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్ .

టీక: భ్రాత్రా సహ, భక్త్యా, వనే, మునిమ్, అనుసరన్ = తమ్మునితోపాటు భక్తితో అడవిలో విశ్వామిత్రుని అనుసరిస్తున్నవాడు,
నర-హనన-శీలాం, తాటకీ-ఆఖ్యాం, తస్య, వచసా, నిహతవాన్ = మనుజులను చంపుతూ ఉండే తాటక  అనేదానిని, ఆ ముని మాటమేరకు చంపినవాడు,
*(తాటకీ అనగూడదు, తాటకా అనాలికాని, ఆ మాటను పట్టించాలంటే ఏదో ద్రావిడప్రాణాయామం చేయాలి, ఎందుకులే అని, ఇలా అన్నాను . క్షంతవ్యం.)*
విధేయః, గాధేయాత్, అధిగత-మహత్-అస్త్రః, పరిలసన్ = విధేయుడై విశ్వామిత్రునినుండి మహాస్త్రాలనుపొంది ప్రకాశిస్తూ ఉన్నవాడు, ఐన,
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

7. అవన్ యజ్ఞం విఘ్నాచరణపర ముచ్ఛిద్య విశిఖైః
సుబాహుం, మారీచం త్వధిజలధి సంపాత్య సహసా,
స్తుతః సిద్ధాభీష్టై ర్మునిభి రభితో హర్షవివశై-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: విఘ్న-ఆచరణ-పరం, సుబాహుం, విశిఖైః ఉచ్ఛిద్య = ఆటంకాలు కలిగించే సుబాహుడిని బాణాలతో నరకివేసి,

మారీచం, తు, సహసా, అధి-జలధి, సంపాత్య= మారీచుడినేమో వేగంగా సముద్రంలో పడవేసి,

యజ్ఞం, అవన్ = యాగాన్ని కాపాడుతూ ఉన్నవాడు,

సిద్ధ-అభీష్టైః, హర్ష-వివశైః, మునిభిః, అభితః, స్తుతః = కోరిక నెరవేరటంతో సంతసంతో పొంగిపోతున్న మునులచేత ఎంతో స్తుతించబడ్డవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

8. క్రతౌ పూర్ణే హృష్టే కుశికతనయే ప్రాప్తజనక-
క్షమాధీశాహ్వానే సురుచిరధనుర్యాగసమయే,
యియాసౌ, తం సర్వై ర్మునిమనుగతో మైథిలపురీ-
మయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: క్రతౌ, పూర్ణే, హృష్టే, కుశికతనయే = యాగం ముగిసి (సతి సప్తమి), సంతోషంగా ఉన్న విశ్వామిత్రుడు (సతి సప్తమి),

ప్రాప్త-జనక-క్షమా-అధీశ-ఆహ్వానే = జనకరాజు ఆహ్వానాన్ని అందుకొని (సతి సప్తమి),

సురుచిర-ధనుర్యాగ-సమయే, యియాసౌ = మనోహరమైన ధనుర్యాగసమయానికి

వెళ్ళగోరుతూ ఉండగా (సతి సప్తమి),

సర్వైః, తం, మునిం, మైథిల-పురీం, అనుగతః = అందరతోపాటు ఆ మునిని మిథిలానగరానికి అనుసరించి వెళ్ళిన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

9. కథాం భాగీరథ్యాః, ప్రథితసగరాదిక్షితిభృతామ్
చరిత్రం, దివ్యానా మపి చ చరితం గాధిజముఖాత్
ముదా శ్రావంశ్రావం వనచరణఖేదం ప్రశమయన్
అయోధ్యారామో మా మవతుదయయా సంసృతిభయాత్

టీక: భాగీరథ్యాః, కథాం = గంగానది కథను,

ప్రథిత-సగర-ఆది-క్షితిభృతాం, చరిత్రం = ప్రఖ్యాతులైన సగరాది రాజుల చరిత్రను,

దివ్యానాం, చరితం,అపి చ = దివ్యుల చరిత్రనుకూడ,

గాధిజ-ముఖాత్, ముదా, శ్రావం శ్రావం =విశ్వామిత్రునినోట ఆనందంతో విని విని,

వన-చరణ-ఖేదం, ప్రశమయన్ = అడవులలో తిరగటంవలన వచ్చిన వేసటను పోగొట్టుకొంటున్న,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

10. పరిక్రాంతో దేశా నుపమిథిల మాచార్యకథితామ్
అదృశ్యాం భూతానాం పతివిహితశాపా దృహుచిరమ్
అహల్యాం దృష్ట్వాంఘ్రిన్యసనకృతమోక్షాం చ కలయన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక:  దేశాన్, పరిక్రాంతః, ఉపమిథిలం = దేశాలను దాటిపోయి, మిథిలకు దగ్గరలో,

పతి-విహిత-శాపాత్, బహుచిరం, భూతానాం, అదృశ్యాం = భర్త ఇచ్చిన శాపంవలన ఎంతో కాలంనుండి ప్రాణులకు కనబడక ఉన్నది,

ఆచార్య-కథితామ్, అహల్యామ్, దృష్ట్వా = గురువు విశ్వామిత్రుడు చెప్పినది, ఐన అహల్యను చూచి,

అంఘ్రి-న్యసన-కృత-మోక్షాం, చ, కలయన్ = తన పాదం ఉంచటంద్వారా శాపమోక్షాన్ని కలిగినదానినిగా చేస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

11. పురే స్థిత్వా  ప్రత్యుద్గతజనకనిర్దిష్టభవనే
    శతానందేనోక్తం కుశికతనయస్యాద్యచరితం
    అసామాన్యం శ్రుత్వా తదసమతపోహర్షులమనాః
    అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పురే, ప్రత్యుద్గత-జనక-నిర్దిష్ట-భవనే, స్థిత్వా = మిథిలానగరంలో,  ఎదురువచ్చిన జనకుడు చూపించిన భవనంలో ఉండి,

శతానందేన-ఉక్తం, కుశికతనయస్య, అసామాన్యం, ఆద్య-చరితం, శ్రుత్వా = శతానందుడు చెప్పిన- అసాధారణమైన- విశ్వామిత్రుని పూర్వచరిత్రను విని,

తత్-అసమ-తపః-హర్షుల-మనాః = ఆయన (విశ్వామిత్రుని) సాటిలేని తపస్సుకు కడు సంతసించిన మనసుగల

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

12. సకాశం పంచాశచ్ఛతజనసమూఢం గురుగిరా
సమానీతం మధ్యేసభ మభవచాపం నిరుపమమ్
విలోక్యౌత్సుక్యాత్ తద్గ్రహణనమనార్థం విహితధీ-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పంచాశత్-శత-జన-సమూఢం, మధ్యేసభం, సకాశం, ఆనీతం = ఐదు నూరుల జనులచేత మోయబడి సభ మధ్యలో తన ఒద్దకు తేబడిన,
నిరుపమం, అభవ-చాపం = సాటిలేని శివధనుస్సును
గురు-గిరా,విలోక్య, ఔత్సుక్యాత్ = గురువు మాట మేరకు చూచి, కుతూహలంతో,
తత్-గ్రహణ-నమన-అర్థం, విహిత-ధీః = ఆ ధనుస్సును పట్టుకోవటానికి వంచటానికి తలపెట్టిన
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

13. అయత్నేనారోప్య క్షితిపతిసమక్షం శివధనుః
సమాకృష్యాకర్ణం జనకతనయాశుల్కవిహితమ్
ద్విధా భగ్నం కుర్వన్ ప్రకృతిజనమూర్ఛావహరవై-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: జనక-తనయా-శుల్క-విహితం,శివధనుః, క్షితిపతి-సమక్షం = జనకుని కూతురికి ఉంకువగా ఉంచిన శివధనుస్సును, జనకుని కళ్ళ ఎదుట,
అయత్నేన, ఆరోప్య, ఆకర్ణం, సమాకృష్య = అలవోకగా ఎక్కు పెట్టి, చెవికంట లాగి,
ప్రకృతి-జన-మూర్ఛా-ఆవహ-రవైః = సాధారణజనులకు మూర్ఛను కల్పించే శబ్దాలతో

ద్విధా, భగ్నం, కుర్వన్ =(ఆ ధనుస్సును) రెండుగా విరుగగొట్టుతూ ఉన్న,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

14. విదేహే సంహృష్టే సఫలనియమే దిత్సతి సుతామ్
'పరం చాపాకర్షే మమ మతి రిహాచార్యవచనాత్,
ప్రమాణం తాతోఽత' స్త్వితి పితృవశత్వం ప్రకటయన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: సఫల-నియమే, విదేహే, సంహృష్టే, సుతాం, దిత్సతి = తన నియమం సఫలమైన జనకుడు సంతోషపడి, తన కూతురిని ఈయబోగా (సతి సప్తమి),
'ఇహ, ఆచార్య-వచనాత్, పరం, చాప-ఆకర్షే, మమ, మతిః = 'ఇక్కడ/ఈ విషయంలో, గురువు మాటమేరకు ధనుస్సును ఎక్కుపెట్టటంలో మాత్రమే నా ఆలోచన....'
'అతః, తు, తాతః, ప్రమాణం' ఇతి = 'ఇకపైన మాత్రం నా తండ్రి చెప్పినట్లే.' అని,
పితృ-వశత్వం, ప్రకటయన్ = తాను తన తండ్రి వశంలో ఉండటాన్ని ప్రకటిస్తున్న,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

15. అయోధ్యాతః ప్రాప్తే పితరి జనకప్రేషితజన-
ప్రియాఖ్యానజ్ఞాతప్రథమసుతదోఃశక్తిచరితే
ధృతోద్వేగః పాణిగ్రహణవిధయే స్వత్రిసహజైః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: జనక-ప్రేషిత-జన-ప్రియ-ఆఖ్యాన-జ్ఞాత-ప్రథమ-సుత-దోః-శక్తి-చరితే = జనకుడు పంపిన

జనులు చెప్పిన శుభవార్తతో పెద్ద కొడుకు భుజబలం కథను తెలుసుకొన్న (సతి సప్తమి)
పితరి, అయోధ్యాతః, ప్రాప్తే = తండ్రి జనకుడు అయోధ్యనుండి రాగా (సతి సప్తమి),
స్వ-త్రి-సహజైః, పాణిగ్రహణ-విధయే, ధృత-ఉద్యోగః = తన ముగ్గురు తములతో కలసి పెళ్ళి విధులకు పూనిక తాల్చిన,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

16. వివాహాలంకారై రతిరుచిరరూపో జనకజా-
కరం గృహ్ణన్ వేదీజ్వలితహుతభుక్సాక్షికవిధౌ
గురూణాం సాన్నిధ్యే నిగమమనుఘోషై ర్ద్విజకృతై –
రయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్

టీక: వివాహ-అలంకారైః, అతి-రుచిర-రూపః = పెళ్ళి అలంకరణలతో కడు సొగసైన రూపం గలవాడు,
వేదీ-జ్వలిత-హుతభుక్-సాక్షిక-విధౌ = వేదికమీద వెలిగించిన అగ్ని సాక్షిగా ఉండే పెళ్ళితంతులో,
గురూణాం, సాన్నిధ్యే = పెద్దల కళ్ళెదుట,
ద్విజ-కృతైః, నిగమ-మను-ఘోషైః = బ్రాహ్మణులు చేసిన వేదమంత్రోచ్చారణలతో,
జనకజా-కరం, గృహ్ణన్ = జనకుని కుమార్తె (సీత) చెట్టపట్టుకొంటున్న వాడు, ఐన,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

17. మహ చ్చాపం ఛిత్వా సదసి జనకానందజననో
వధూం సాధ్వీం లబ్ధ్వా తదను జనకానందజననః

గురూన్ సర్వాన్ కుర్వ న్నతులితముదావిష్టహృదయాన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: సదసి, మహత్, చాపం, ఛిత్వా, జనక-ఆనంద-జననః = సభలో గొప్ప ధనుస్సును విరచి జనకరాజుకు సంతోషం కలిగించినవాడు,

తదను, పుణ్యాం, వధూం, లబ్ధ్వా, జనక-ఆనంద-జననః = ఆ పైన, సాధ్వి ఐన భార్యను పొంది తన తండ్రికి ఆనందంకలిగించినవాడు,

గురూన్, సర్వాన్, అతులిత-ముత్-ఆవిష్ట-హృదయాన్, కుర్వన్ =పెద్దలందరను సాటిలేని సంతోషంతో ఉన్న మనసులుగలవాళ్ళనుగా చేసున్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

18. సభార్యాకో గచ్ఛన్ శ్వశురనిలయా దాత్మనగరమ్

హతా న్మధ్యేమార్గం భృగుకులమునౌ రుంధతి రుషా

హరన్ తస్యౌద్ధత్యం పితృహృదయశంకాం చ శమయన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: శ్వశుర-నిలయాత్, సభార్యాకః, ఆత్మ-నగరమ్, గచ్ఛన్ = మామ ఇంటినుండి, భార్యతో కలసి తన నగరానికి పోతూ ఉన్నవాడు,

మధ్యేమార్గం, హఠాత్, భృగు-కుల-మునౌ, రుషా, రుంధతి =దారి నడుమ, ఆకస్మికంగా, భృగువంశపు ముని పరశురాముడు కోపంతో అడ్డగించగా ( సతి సప్తమి),

తస్య, ఔద్ధత్యం, హరన్ = అతడి దూకుడును హరిస్తున్నవాడు,

పితృ-హృదయ-శంకాం, చ, శమయన్ = తండ్రి మనసులోని భయాన్ని కూడ పోగొట్టుతున్న

వాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

19. వసన్ పుర్యాం పత్న్యా సహ చ సహజైశ్చానుదివసం
పితు శ్చ భ్రాతౄణాం సకలజననీనాం చ సుహృదామ్,
దధానః పౌరాణాం స్వచరితభవాం ప్రీతి మతులా-
మయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పత్న్యా సహ చ, సహజైః, చ, పుర్యాం, వసన్ = భార్యతో, తమ్ముళ్లతోను, నగరంలో నివసిస్తూ ఉన్నవాడు,

పితుః, చ, భ్రాతౄణాం, సకల-జననీనాం, చ, సుహృదాం, పౌరాణాం = తండ్రికి, సోదరులకు, తల్లులందరకు, మిత్రులకు, పౌరులకు,

అనుదివసం, స్వ-చరిత-భవాం, అతులాం, ప్రీతిం, దధానః = ప్రతి దినము, తన నడవడివలన కలిగిన మితిలేని సంతోషాన్ని ఇస్తున్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

20. సశత్రుఘ్నే యాతే తదను భరతే మాతులగృహమ్
పితుః సేవాం కుర్వన్ స్వయ మవిరతం లక్ష్మణయుతః
పురీవాస్తవ్యానా మఖిలసుఖదుఃఖాని విమృశన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: తదను,స-శత్రుఘ్నే, భరతే, మాతుల-గృహం, యాతే = పిమ్మట, శత్రుఘ్నునితోపాటు

భరతుడు తన మేనమామ ఇంటికి పోగా (సతి సప్తమి),

లక్ష్మణ-యుతః, స్వయం, అవిరతం, పితుః,సేవాం, కుర్వన్ = లక్ష్మణునితో కలసి తాను నిరంతరం తండ్రికి సేవ చేస్తూ ఉన్నవాడు,

పురీ-వాస్తవ్యానాం, అఖిల-సుఖ-దుఃఖాని, విమృశన్ = పురనివాసుల అన్ని కష్టసుఖాలను అరసుకొంటూ ఉన్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

**ఇతి**

**బాలకాణ్డః (20)**

-*-

# అయోధ్యారామే

## అథ

## అయోధ్యాకాణ్డః

1. స్మితం వక్త్రే, వాచి ప్రకటకరుణాం, కర్మణి నయం,
   కృతౌ ధర్మం, యుద్ధే రుష మమలసత్యం చ చరితే,
   దధత్, సర్వప్రేయో జనవినుతలోకోత్తరగుణై-,
   రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: వక్త్రే, స్మితం, వాచి, ప్రకట-కరుణాం, కర్మణి, నయం, కృతౌ, ధర్మం =ముఖాన చిరునవ్వును, మాటలో స్పష్టమైన దయను, విధిలో నీతిని, చర్యలో ధర్మాన్ని,
యుద్ధే రుషం, చరితే, అమల-సత్యం, చ, దధత్ = యుద్ధంలో కోపాన్ని, నడవడిలో స్వచ్ఛమైన సత్యాన్ని, ధరించే వాడు,
జన-వినుత-లోక-ఉత్తర-గుణైః, సర్వ-ప్రేయః = ప్రజ మెచ్చిన లోకాతీతగుణాలతో అందరకు మిగుల ఇష్టుడు ఐన,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

2. శుచిః సానుక్రోశః ప్రియమధురవాక్యే వితరణీ
   జితక్రోధో విద్వాన్ శ్రుతమహితవిప్రార్చనరతః
   గతో లోకాభీష్టః సకలజనతాప్రాణసమతామ్
   అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: శుచిః, స-అనుక్రోశః, ప్రియ-మధురవాక్యః = నిర్మలుడు, దయగలవాడు, నచ్చేటట్లు మృదువుగా మాటలాడేవాడు,

వితరణీ, జిత-క్రోధః, విద్వాన్ = దాత, కోపానికి లొంగనివాడు,

శ్రుత-మహిత-విప్ర-అర్చన-రతః, లోక-అభీష్టః =విద్యచేత గొప్పవారైన బ్రాహ్మణులను పూజించటంలో మునిగి ఉండేవాడు,

సకల-జనతా-ప్రాణ-సమతాం, గతః = ప్రజలకందరకు ప్రాణంలాగ ఐనవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్మృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

3. సదా రామేత్యుక్తి ర్దశరథముఖాత్ వత్సలతయా,
   సదా రామేత్యుక్తం పరిజనగణై ర్భక్తివివశైః
   సదా పుర్యా మేవం న్యనద దభిధా యస్య స మహాన్
   అయోధ్యారామో మా మవతు దయయా సంస్మృతిభయాత్.

టీక: దశరథ-ముఖాత్, వత్సలతయా, సదా, రామ ఇతి, ఉక్తిః = దశరథుని నోటినుండి ప్రేమకొలది, ఎప్పుడూ ' రామా! ' అనే మాట.

భక్తి-వివశైః, పరిజన-గణైః, సదా, రామ, ఇతి,ఉక్తం = భక్తితో మైమరచిన సేవకజనం ఎప్పుడూ రామా అనే అంటారు (= అనబడినది).

ఏవం, పుర్యాం, సదా, యస్య, అభిధా, న్యనదత్ = ఈ విధంగా నగరంలో ఎల్లప్పుడు, ఎవని పేరు మ్రోగిపోయినదో,

సః, మహాన్ =ఆ మహాత్ముడు,

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్మృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

4. సుతం జ్యేష్ఠం శ్రేష్ఠం విజితజనచిత్తం దశరథో
య మైచ్ఛత్ కర్తుం విహితయువరాజత్వరుచిరమ్
జనానందాధాయీ నృపతిపదయోగ్యః స గుణవాన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: విజిత-జన-చిత్తం, శ్రేష్ఠం, జ్యేష్ఠం, సుతం, యం, ఏవ = జనం మనసులను గెలిచినవాడు, శ్రేష్ఠుడు, పెద్ద కొడుకు ఐన ఎవనిని,

విహిత-యువరాజత్వ-రుచిరం, కర్తుం, ఐచ్ఛత్ = యువరాజపదంతో వెలిగిపోయేటట్లు చేయగోరుకొన్నాడో,

జన-ఆనంద-ఆధాయీ, నృపతి-పద-యోగ్యః, గుణవాన్, సః =ప్రజలకు సంతసం కలిగించే వాడు, రాజత్వానికి తగినవాడు, సద్గుణవంతుడు, ఐన, ఆ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

5. వదన్నాత్మోద్దేశం నృపసదసి 'రామో విజయతామ్'-
ఇతి ధ్వానై రాజా ముదమనుభవన్ విస్మితమనాః,
స్వయం ధన్యం మేనే సుతమపి య, మీశః స జగతా-
మయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: నృప-సదసి, ఆత్మ-ఉద్దేశం, వదన్, రాజా = రాజసభలో తన ఉద్దేశాన్ని చెపుతూ ఉన్న రాజు దశరథుడు,

' రామః,విజయతామ్' ఇతి ధ్వానైః, విస్మిత-మనాః, ముదం, అనుభవన్ = 'రామునికి జయం.' అనే మోతలతో ఆశ్చర్యపోయి సంతోషపడుతూ,

(రామః విజయతామ్ = రాముడు జయించుగాక/ సర్వోత్తముడగు గాక!)
స్వయం, యం, సుతం, అపి, ధన్యం, మేనే = తనను తాను , తన ఏ కొడుకునుగూడ ధన్యునిగా తలచాడో,
జగతాం, ఈశః, సః = లోకాలకు ఏలిక ఐన, ఆ
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

6. స్వయం పిత్రా ఉఽఽహూతః ప్రకృతిగురుమంత్రిప్రభృతిషు
స్థితేషు, 'శ్వోభూతే భవసి యువరాజః కృత' ఇతి
పితు ర్వాక్యం శ్రుత్వా, 'త్వదభిమతమేవాస్త్వి' తి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్

టీక: స్వయం, పిత్రా, ఆహూతః = స్వయంగా తండ్రిచేత పిలువబడ్డవాడు,
ప్రకృతి-గురు-మంత్రి-ప్రభృతిషు, స్థితేషు = ప్రజలు, గురువులు, మంత్రులు మొదలైనవారు ఉండగా( సతి సప్తమి),
' శ్వోభూతే, యువరాజః, కృతః, అసి' ఇతి, పితుః, వాక్యం, శ్రుత్వా = ' రేపు యువరాజుగా చేయబడుతావు.' అన్న తండ్రి మాటను విని,
'త్వత్-అభిమతం, ఏవ, అస్తు', ఇతి, వదన్ = ' నీవు అనుకొన్నదే కానీ.' అని అంటున్న,
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

7. యథాచార్యాదిష్టం విధివ దధిదీక్షం సనియమః
కటే కౌశే పూతే విహితశయనః ప్రాశ్య చ హవిః

నయన్ స్వీయే సౌధే సహకుతుకదారైః సహ నిశామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: యథా, ఆచార్య-ఆదిష్టం= గురువు చెప్పినట్లు,

విధివత్, అధిదీక్షం, సనియమః = పద్ధతి ప్రకారం, దీక్షనుబట్టి నియమాలను పూనిన వాడు,

హవిః, ప్రాశ్య, చ, పూతే, కౌశే, కటే, విహిత-శయనః =హోమశేషాన్ని భుజించి, పవిత్రమైన దర్భ చాపమీద శయనించినవాడు,

సహకుతుక-దారైః సహ, స్వీయే, సౌధే, నిశాం, నయన్ = కుతూహలంతో ఉన్న భార్యతో సహ తన సౌధంలో రాత్రిని గడపుతున్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

8. స్వదాసీదుర్బోధప్రచలితమనఃకేకయసుతా-

వరచ్ఛందాత్, రాజ్యాత్ ప్రతి వననివాసం విదధతః

పితుః శోకాధాయీ స్వవచనవశార్తస్య నితరామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: స్వ-దాసీ-దుః-బోధ-ప్రచలిత-మనః-కేకయసుతా-వర-ఛందాత్ = తన దాసియొక్క చెడు మాటలకు మనసు చెదరిన కైకేయి వరాలు కోరటంతో,

రాజ్యాత్,ప్రతి, వనవాసం, విదధతః = రాజ్యానికి మారుగా వనవాసాన్ని విధిస్తూ,

స్వ-వచన-వశ-ఆర్తస్య, పితుః = తన మాటకు కట్టుబడి ఆర్తుడైన తండ్రికి,

నితరాం, శోక-ఆధాయీ = మిక్కిలి శోకాన్ని కలిగిస్తున్న, ఆ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

9. సతీదౌష్ట్యాత్ ఖిన్నే పితరి వివశే, మంత్రికథితామ్
సపత్నీమాత్రాజ్ఞాం స్వశిరసి వహన్ తస్య నికటం
స్వయం గత్వా తద్దుఃస్థితినిశమనవ్యాకులమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: సతీ-దౌష్ట్యాత్, ఖిన్నే, పితరి, వివశే = భార్య చెడుగుతనంవలన దిగులుపడి తండ్రి అశక్తుడై ఉండగా (సతి సప్తమి),

మంత్రి-కథితాం, సపత్నీ-మాతృ-ఆజ్ఞాం, స్వ-శిరసి, వహన్ = మంత్రి తెలియజెప్పిన సవతితల్లి ఆనతిని తన తలదాల్చుతూ,

తస్య, నికటం, స్వయం, గత్వా = ఆయన దగ్గరకు తానే పోయి,

తత్-దుఃస్థితి-నిశమన-వ్యాకుల-మనాః = ఆయన దురవస్థను చూడటంతో దిగాలుపడ్డ మనసుగల

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

10. పితు ర్దైన్యం దృష్ట్వా, కిమిదమితి పృష్ట్వా, 'తవ పితా
వచో దత్వా తన్నిర్వహణవివశః ఖిద్యత ఇతి,
జనన్యోక్త 'స్తాత స్త్వవిఫలవచో మేఽస్త్వ' తి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పితుః, దైన్యం, దృష్ట్వా = తండ్రి దీనతను చూచి,

కిం, ఇదం, ఇతి, పృష్ట్వా = 'ఏమిటి ఇది?' అని అడిగి,

తవ, పితా, వచః, దత్వా, తత్-నిర్వహణ-వివశః, ఖిద్యతే, ఇతి, జనన్యా, ఉక్తః = ' నీ తండ్రి మాట

ఇచ్చి, దానిని నెరవేర్చటంలో అశక్తుడై బాధపడుతున్నాడు.' అని తల్లి కైకయి చెప్పగా (=తల్లిచేత చెప్పబడ్డవాడు),

మే, తాతః, తు, అ-విఫల-వచః, అస్తు, ఇతి, వదన్ = ' నా తండ్రిమాత్రం మాట విఫలం కానివాడిగానే ఉండాలి.' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

11. 'వరాభ్యాం మే, పత్న్యా సహ విపినవాస స్తవ చతు-
ర్దశాబ్దాంత స్తు స్యాత్, భవతు యువరాజస్తు భరతః',
కనిష్ఠాయా మాతు ర్వచన మితి శృణ్వన్నచలధీ-
రయోధ్యారామో మా మవతుదయయా సంసృతిభయాత్

టీక: 'మే, వరాభ్యాం = 'నా రెండు వరాలవలన...'

తవ, తు, పత్న్యా సహ, చతుర్దశ-అబ్ద-అంతః, విపిన-వాసః, స్యాత్ = 'నీకేమో, భార్యతో సహ, పదునాలుగేళ్ళకు ముగిసే వనవాసం కావాలి...'

యువరాజః, తు, భరతః, స్యాత్. ' ఇతి = 'యువరాజుగానేమో భరతుడు కావాలి.' అని,

కనిష్ఠాయాః, మాతుః, వచనం, శృణ్వన్, అచల-ధీః =కడగొట్టు తల్లి మాటను వింటూ చెదరని మంసుతో ఉన్నవాడైన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

12. 'పితా సాక్షా దేత ద్వదతి యది మాం, త న్మమ మనః-
ప్రమోదాయైవ స్యాత్; కథమితి స నాజ్ఞాపయతి మామ్,

త్వదుక్తం పిత్రాజ్ఞాసమ' మితి వదన్ కేకయసుతా-

మయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్

టీక: ' సాక్షాత్, పితా, ఏతత్, మాం, వదతి, యది = 'స్వయంగా తండ్రే దీనిని నాకు చెప్పితేగనుక...'

తత్, మమ, మనః-ప్రమోదాయ, ఏవ, స్యాత్ = 'అది నా మనస్సంతోషానికే అయ్యేది...'

సః, మాం, కథంఇవ, న ఆజ్ఞాపయతి? = ' ఆయన ఎందుకని నన్ను ఆజ్ఞాపించటం లేదు?...'

' త్వత్-ఉక్తం, పితృ-ఆజ్ఞా-సమమ్.' = 'నీ మాట, తండ్రి ఆనతో సమానం.'

ఇతి, కేకయసుతాం, వదన్ = అని కైకేయితో పలుకుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

13. 'పితు శ్చేష్టా దుష్టా ప్రతిహతజనేష్టా, తమధునా

నిగృహ్య త్వం రాజా భవ  భువ' ఇతి ప్రోత్కటరుషా

వదన్తం సౌమిత్రిం సహజమృదువాక్యైః ప్రశమయన్

అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్

టీక: ' పితుః చేష్టా, దుష్టా, ప్రతిహత-జన-ఇష్టా. ' = 'తండ్రి చేసిన పని చెడ్డది, జనుల ఇష్టాన్ని దెబ్బ తీసినది....'

' అధునా, తం, నిగృహ్య, త్వం. రాజా, భవ. ' ఇతి = ఇప్పుడు ఆయనను బంధించి, నీవు రాజవు కా. ' అని,

ప్రోత్కట-రుషా, వదంతం, సౌమిత్రిం = కడు కనలుతో పలుకుతూ ఉన్న లక్ష్మణుడిని,

సహజ-మృదు-వాక్యైః, ప్రశమయన్ = తనకు సైజమైన మెత్తని మాటలతో ప్రశాంతపరుస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

14. మహీపుత్రీం జ్ఞాత్వా పతివిపినవాసం పతిముఖాత్
సహాగత్యుద్యుక్తాం ముహురపి నిషిద్ధాం దృఢమతిమ్
కథంచిత్ సంమత్యా 'వ్రజసహ మయైవే' త్యుదితవాన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పతి-విపిన-వాసం, పతి-ముఖాత్, జ్ఞాత్వా, సహ-ఆగతి-ఉద్యుక్తాం= భర్త వనవాసాన్ని భర్త నోటనే తెలుసుకొని, వెంట రావటానికి పూనుకొని,

ముహుః, అపి, నిషిద్ధాం, దృఢ-మతిమ్. మహీపుత్రీమ్ = మళ్ళీ మళ్ళీ వద్దన్నా కూడ దృఢనిశ్చయంతో ఉన్న సీతను,

కథంచిత్, సంమత్యా, 'మయా సహ, ఏవ, వ్రజ.' ఇతి , ఉదితవాన్ = ఎట్టకేలకు ఒప్పుకోలుతో, 'నాతోపాటే రా.' అని అన్న,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

15. యది త్యక్త్వా రాజ్యం వ్రజసి విపినం త్వా మనుసరన్
అహం చాగచ్ఛామీ' త్యనుగమనసంసిద్ధ మనుజం
నిరుంధన్ సౌమిత్రిం బహువిధసమాశ్వాసవచనై-
రయోధ్యారామో మా మవతుదయయా సంసృతిభయాత్

**టీక: ' రాజ్యం, త్యక్త్వా, విపినం, వ్రజసి యది' = ' రాజ్యాన్ని వదలి నీవు అడవికి పోతే గనుక...'**
**'త్వాం, అనుసరన్, అహం, అపి, ఆగచ్ఛామి.' ఇతి = 'నిన్ను అనుసరిస్తూ నేనుకూడ వస్తాను.'**

**అని,**

**అనుగమన-సంసిద్ధం, అనుజం, సౌమిత్రిం= వెంట రావటానికి సిద్ధపడ్డ లక్ష్మణుడిని,**

**బహు-విధ-సమాశ్వాస-వచనైః, నిరుంధన్ = పెక్కు ఓదార్పు మాటలతో అడ్డగిస్తున్న**

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

16. అవార్యే సౌమిత్రౌ విపినగమనే నిశ్చితమతౌ
ప్రజంత్యాం సీతాయా మపిచ సహ తాభ్యాం జిగమిషుః
దధానః సారూప్యం విపిననిలయై ర్వల్కలధరైః-
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: విపిన-గమనే, నిశ్చితమతౌ, సౌమిత్రౌ, అవార్యే = అడవికి పోవటానికి నిశ్చయించుకొన్న లక్ష్మణుడిని ఆపటం కుదరకపోగా (సతి సప్తమి),

సీతాయాం, అపి చ, వ్రజంత్యాం = సీత కూడ వస్తూ ఉండగా (సతి సప్తమి),

తాభ్యాం సహ, జిగమిషుః = ఆ ఇద్దరితో కలసి పోదలచినవాడై,

విపిన-నిలయైః, వల్కల-ధరైః సారూప్యం, దధానః = అడవులలో ఉండి నారబట్టలు ధరించే వాళ్ళతో సారుప్యం తాల్చుతున్న (తాపసులలాగా నార చీరలు ధరించుతున్న)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

17. ప్రయాణప్రారంభక్షణసముచితస్వస్త్యయనకృత్-
ద్విజాశీస్తుష్టాత్మా వినయవినత స్తాన్ ద్విజవరాన్
బహూకుర్వన్ సర్వాన్ వివిధబహుమానైః సముచితైః

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: ప్రయాణ-ప్రారంభ-క్షణ-సముచిత-స్వస్త్యయన-కృత్-ద్విజ-ఆశీః-తుష్ట-ఆత్మా = ప్రయాణం మొదలు పెట్టేటప్పుడు చేయవలసిన ప్రయాణమంగళాచరణం చేసే బ్రాహ్మణుల ఆశీస్సులతో సంతసించిన మనసుతో,

వినయ-వినతః = వినయంతో వంగి,

తాన్, ద్విజ-వరాన్ = ఆ బ్రాహ్మణప్రవరులనందరను,

సముచితైః, వివిధ-బహుమానైః, బహూకుర్వన్ = వారికి తగిన రకరకాల కానుకలతో బహుమానిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

18. పరిష్కారోదారా ద్విభవమహితా ద్రత్నరుచిరాత్
   సహ భ్రాత్రా దారైః సహ పరిజనాక్రోశభరితాత్
   పితు ర్గేహం గచ్ఛన్ స్మితవదన ఏవ స్వభవనాత్- ( యాన్ సస్మిత...)
   అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: విభవ-మహితాత్, రత్న-రుచిరాత్, పరిష్కార-ఉదారాత్ =సంపదతో గొప్పది, రత్నాలతో అందమైనది, అలంకారాలతో ఉజ్జ్వలమైనది,

పరిజన-ఆక్రోశ-భరితాత్, స్వ-భవనాత్ = పరిజనుల దీనాలాపాలతో నిండినది ఐన తన భవనంనుండి,

భ్రాత్రా, దారైః, సహ, స్మిత-వదనః, ఏవ = తమ్మునితోను, భార్యతోను కలసి, చిరునవ్వు మొగంతోనే,

పితుః, గేహం, గచ్ఛన్ = తండ్రి నివాసానికి పోతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

19. కథం చిచ్చాప్పృచ్ఛ్య ప్రియసుతవియోగార్తపితరం

నిరంతాశ్రుస్రావైః పతిసమశుగార్తా శ్చ జననీః

బహిర్గత్వా 'యంతః క్వ రథ ఇతి' యాత్రాస్వివ వదన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: ప్రియ-సుత-వియోగ-ఆర్త-పితరం = కూరిమి కొడుకు ఎడబాటుతో దిగాలు పడ్డ తండ్రిని, నిరంత-అశ్రు-స్రావైః, పతి-సమ-శుక్-ఆర్తాః, జననీః, చ = ఎడతెగని కన్నీటి ధారలతో తండ్రితో సమంగా దుఃఖంతో దిగులుగా ఉన్న తల్లులను,

కథంచిత్ చ, ఆపృచ్ఛ్య, బహిః, గత్వా = ఏదో ఒక రకంగా వీడుకొని, భవనం బయటకు పోయి, 'యంతః, రథః, క్వ?' ఇతి, యాత్రాసు, ఇవ, వదన్ = 'సారథీ! రథం ఎక్కడ?' అని, సాధారణ ప్రయాణాలలో అన్నట్లు అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

20. సుమంత్రేణానీతం రథ మవశచిత్తేన శనకైః

సమారూఢో గచ్ఛన్ పథి పథి చ శోకాకులహృదః

సమాశ్వస్తాన్ కుర్వన్ ప్రతిపదనిరుంధత్పురజనాన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అవశ-చిత్తేన, సుమంత్రేణ, శనకైః, ఆనీతం, రథం, సమారూఢః, గచ్ఛన్ = మనసు తన వశంలో లేని సుమంత్రుడు మెల్లగా తెచ్చిన రథాన్ని ఎక్కి పోతూ,

పథి, పథి, చ, ప్రతిపద-నిరుంధత్-పురజనాన్, శోక-ఆకుల-హృదః, సమాశ్వస్తాన్, కుర్వన్ = వీథి వీథిన, అడుగడుగున అడ్డుపడే శోకార్తులైన పురజనులను ఓదారుస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

21. నిషిద్ధై రప్యార్తస్వనవికలపౌరై రనుగతై-
ర్దినాంతే విశ్రాంత్యై విహితతమసాతీరవసతిః
జలాహారో వృక్షచ్ఛదరచితశయ్యామధివసన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: నిషిద్ధైః, అపి, ఆర్త-స్వన-వికల-పౌరైః, అనుగతః = వారించినప్పటికి, ఆర్తరావాలతో అల్లాడుతున్న పౌరులు వెంటరాగా ( = పౌరులచేత అనుగమింపబడ్డవాడు)

దినాంతే, విశ్రాంత్యై, విహిత-తమసా-తీర-వసతిః = సాయంకాలమప్పుడు విశ్రాంతికొరకు తమసానదీతీరాన నిలచినవాడు,

జల-ఆహారః= నీటిని ఆహారంగా తీసుకొన్నవాడు,

వృక్ష-ఛద-రచిత-శయ్యాం,అధివసన్= చెట్ల ఆకులతో వేసిన ప్రక్కమీద శయనిస్తున్నవాడు, ఐన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

22. జనానాం మే మాభూ ద్విపినచరణక్లేశ ఇతి తాన్
విహాయాగ్రే గంతుం వ్యవసితమనాః వత్సలతయా
'ప్రయామః సుప్తేష్వే ష్వి' తి రహసి సూతం ప్రతి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక:  వత్సలతయా = ప్రేమకొద్దీ,

'మే, జనానాం, విపిన-చరణ-క్లేశః, మా భూత్ = ఇతి = ' నా ప్రజలకు అడవులలో తిరిగే సంకటం వద్దు.' అని,

తాన్, విహాయ, అగ్రే, గంతుం, వ్యవసితమనాః = వాళ్ళను వదలి ముందుకు పోవటానికి నిశ్చయించుకొన్నవాడు,

సూతంప్రతి, రహసి, ' ఏషు, సుప్తేషు, ప్రయామః' ఇతి వదన్ = సారథితో రహస్యంగా , ' వీళ్ళు నిద్రపోయినప్పుడు (సతి సప్తమి) ప్రయాణమై పోదాం. ' అని అంటున్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

23. ప్రభాతే విజ్ఞాతక్షితిపతిసుతాపక్రమగతౌ
    నివృత్తే దుఃఖార్తే వికలహృదయే పౌరనిచయే
    పురో దూరం గచ్ఛన్ పథి పితృనిదేశానుగమధీః
    అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక:  ప్రభాతే, విజ్ఞాత-క్షితిపతిసుత- అపక్రమ-గతౌ = తెల్లవారి, రాకొమరుడు ఏమరించి తొలగిపోయిన సంగతి తెలియగా (సతి సప్తమి),

దుఃఖ-ఆర్తే, వికల-హృదయే, పౌర-నిచయే, నివృత్తే = శోకంతో దిగాలుపడి మనసు చెదరిన పురజనసమూహం మరలిపోగా(సతి సప్తమి),

పితృ-నిదేశ-అనుగమ-ధీః , పురః, పథి, దూరం, గచ్ఛన్ = తండ్రి ఆనతిని అనుసరించే బుద్ధిగలవాడై, ముందు మార్గంలో దూరాన పోతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

24. తతో గంగాతీరం పరమరుచిరం ప్రాప్య చ, గుహం
నిషాదానాం ముఖ్యం సబల ముపగమ్య ప్రియసఖమ్
వసన్  రాత్రిం హృష్టో గుహవిహితవాహాశనవిధైః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక:  తతః, పరమ-రుచిరం, గంగా-తీరం, ప్రాప్య చ = పిమ్మట, ఎంతో అందమైన గంగానదీతీరాన్ని చేరి,

ప్రియ-సఖం, నిషాదానాం, ముఖ్యం, సబలం, గుహం, ఉపగమ్య = ప్రియమిత్రము, నిషాదుల ఏలిక ఐన గుహుని –తన బలగంతో ఉన్నవాడిని- కలుసుకొని,

గుహ-విహిత-వాహ-అశన-విధైః, హృష్టః = గుహుడు గుర్రాలకు మేత పెట్టే పనులను చూడగా, సంతుష్టుడై

రాత్రిం, వసన్ = ఆ రాత్రి అక్కడ ఉంటున్న ,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

25. నిశాయాం వృత్తాయాం సహరథమనుజ్ఞాప్య సచివమ్
తరన్ గంగాం భార్యాసహజసహితః సంయతజటః
సమారూఢో దాశై ర్నియమితగతిం నావ ముచితామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక:  నిశాయాం, వృత్తాయాం, సచివమ్, సహరథమ్, అనుజ్ఞాప్య= రాత్రి గడవగా(సతి సప్తమి), మంత్రిని (సుమంత్రుడిని) రథంతో సహా వెళ్ళటానికి అనుమతించి,

సంయత-జటః = జుట్టును జటలుగా కట్టుకొని,

భార్యా-సహజ-సహితః = భార్యతో, తమ్ముడితో కలసి,
దాశైః, నియమిత-గతిం, ఉచితాం, నావం, సమారూఢః, గంగాం, తరన్ = బెస్తలు నడపిన, తనకు తగిన, నావను ఎక్కి, గంగానదిని దాటుతున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

26. వసన్ పారేగంగం నిశి బహువిద్ధై ర్దీన వచనై-
రనుక్రోశన్ దుఃస్థం పితరమివ తం పాతు మివ చ
సుమిత్రాయాః పుత్రం ముహు రపి వదన్ 'యాహి పురమి-'
త్యయోధ్యా రామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పారేగంగం, వసన్, నిశి = గంగకు ఆవలి ఒడ్డున ఉంటూ, రాత్రివేళ,
దుఃస్థం, పితరం, అనుక్రోశన్, ఇవ, చ, తం, పాతుం, ఇవ, చ = దుఃస్థితిలో ఉన్న తండ్రిమీద జాలిపడుతున్నట్లుగాను, ఆయనను కాపాడటానికన్నట్లుగాను,
సుమిత్రాయాః, పుత్రం, 'పురం, యాహి.' ఇతి, ముహుః అపి, వదన్ = లక్ష్మణుని ఉద్దేశించి, 'నగరానికి వెళ్ళు.' అని పలుమార్లు చెపుతున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

27. 'న శత్రుఘ్నో, తాతో న, నపున రయోధ్యా, న జననీ
న వా స్వర్గ స్తుష్ట్యై మమ యది భవేత్ త్వద్విరహితః'
ఇతి ప్రోక్తైః ప్రీతః ప్రణయవివదద్భ్రాతృవచనై-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: త్వత్-విరహితః, భవేత్, యది = ' నీవు లేకుండ నేను ఉండేటట్లైతే...'
శత్రుఘ్నః, మమ, తుష్ట్యై, న = 'శత్రుఘ్నుడు నా సంతోషానికి కాదు....'
తాతః, న, మమ, తుష్ట్యై, న = 'తండ్రి నా సంతోషానికి కాదు....'
అయోధ్యా, పునః, మమ, తుష్ట్యై, న = 'అయోధ్య నా సంతోషానికి కాదు....'
జననీ, మమ, తుష్ట్యై, న = 'తల్లి నా సంతోషానికి కాదు.....'
స్వర్గః, వా, తుష్ట్యై, న, ఇతి ప్రోక్తైః = 'స్వర్గమైనా కానీ, నా సంతోషానికి కాదు'. అని ఈ విధంగా పలికిన(=పలుకబడ్డ),
ప్రణయ-వివదత్-భ్రాతృ-వచనైః = ప్రేమతో మాటలాడే తమ్ముని మాటలతో సంతసపడ్డ
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.
( మమ, తుష్ట్యై,న = 'నా సంతోషానికి కాదు.' = 'నాకు సంతసాన్ని కలిగించజాలదు' అని.
'నవా స్వర్గ స్తుష్ట్యై ప్రభవతి మయి త్వద్విరహితే' అని ఉంటే ఇంకా మెరుగేమో!

28. భరద్వాజస్యర్షే స్తదను సముపేత్యాశ్రమపదమ్
ప్రయాగే తం నత్వా త్రిభువనగతానాగతవిదమ్
స్వవృత్తాంతం పిత్రా విహితవనవాసాది నిగదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: తదను, ప్రయాగే, భరద్వాజ-ఋషేః, ఆశ్రమపదం, సముపేత్య = తరువాత, ప్రయాగంలో భరద్వాజ ఋషి ఆశ్రమానికి చేరి,
త్రి-భువన-గత-అనాగత-విదం, తం, నత్వా = మూల్లోకాలలోని భూతభవిష్యత్తులను ఎరిగిన ఆయనకు నమస్కరించి,
పిత్రా, విహిత-వనవాస-ఆది, స్వం, వృత్తాంతం, నిగదన్ = తండ్రి తనకు విధించిన వనవాసం

మొదలైన తన విషయాన్ని చెపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

29. ఋషౌ దత్వాఽర్ఘ్యాదిమ్ విహితకుశలప్రశ్నవచనే
'ప్రవాస స్తే జ్ఞాతః సుఖ మిహ వసే' త్యుక్తవతి చ
'జనావాసాతీతస్థలముపదిశే'తి ప్రతివదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అర్ఘ్య-ఆదిం, దత్వా, విహిత-కుశల-ప్రశ్న-వచనే, ఋషౌ = అర్ఘ్యం మొదలైనవి ఇచ్చి (సతి సప్తమి), కుశలపృచ్ఛ చేసిన ముని (సతి సప్తమి),

తే, ప్రవాసః,జ్ఞాతః. ఇహ, సుఖం, వస, ఇతి ఉక్తవతి చ = ' నీ ప్రవాసం సంగతి తెలిసింది. ఇక్కడ హాయిగా ఉండు.' అని కూడ అనగా (సతి సప్తమి),

జన-ఆవాస-అతీత-స్థలం, ఉపదిశ. ఇతి ప్రతివదన్ = 'జననివాసాలకు దూరంగా ఉండే చోటును సెలవియ్యి.' అని సమాధానం చెపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

30. భరద్వాజేనోక్త స్తదను యమునాదక్షిణతటే
గత శ్చిత్రారంభం నయనరుచిరం కూట మచలమ్
ప్రవిష్టో దార్వాద్యైః స్వనవవసతిం భ్రాతృరచితామ్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్

టీక: భరద్వాజేన, ఉక్తః, తదను = భరద్వాజుడు చెప్పగా అటుపిమ్మట (=భరద్వాజునిచేత

చెప్పబడ్డవాడు)

నయన-రుచిరం, చిత్ర-ఆరంభం, కూటం, అచలం, ప్రాప్య = కంటికి ఇంపుగా ఉన్న చిత్రకూటం అనే కొండను చేరి,

చిత్ర-ఆరంభం, కూటం =చిత్ర అని మొదలయ్యే కూటం =చిత్రకూటం.

*( 'హిరణ్యపూర్వం కశిపుం', 'హిరణ్యప్రారంభః కశిపుః' అన్నట్లన్నమాట. ఛందో నిర్బంధంవలన ఈ 'సర్కస్'! 'గతశ్చిత్రం కూటప్రముఖపద మద్రిం సురుచిరం' అని కాని.)*

దారు-ఆద్యైః, భ్రాతృ-రచితామ్, స్వ-నవ-వసతిమ్, ప్రవిష్టః = కర్రలు మున్నగువాటితో తమ్ముడు నిర్మించిన తమ క్రొత్త నివాసంలోనికి ప్రవేశించిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

31. గిరిప్రాంతే రమ్యే విషయ ఉపకంఠే చ సరితః
తరూన్ జంతూన్ దివ్యాన్ దిశిదిశిచ నిర్దిశ్య కథయన్,
ప్రియాయాః సల్లాపైః పురవిరహఖేదం పరిహరన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: గిరి-ప్రాంతే, రమ్యే, విషయే= కొండ ప్రక్కన అందమైన చోట,

సరితః, ఉపకంఠే చ = నది దగ్గరలోను,

దిశి,దిశి చ,తరూన్, జంతూన్, దివ్యాన్, నిర్దిశ్య, కథయన్ = అన్ని వైపుల, చెట్లను, జంతువులను దివ్యజాతిజనులను చూపి చెపుతూ,

సల్లాపైః, ప్రియాయాః, పుర-విరహ-ఖేదం, పరిహరన్ = మంచి మాటలతో భార్యకు, నగరంనుండి దూరమైనామన్న బాధ లేకుండ చేస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

32. అకస్మాదేకస్మి న్నహని మృగవిత్రాసనకరం
ధ్వనిం శ్రుత్వా, దృష్ట్వా హతతలరజఃపూరితనభః
'కుతో ఽయం కస్మాద్వా ప్రియసహజ పశ్యే' రితి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: ఏకస్మిన్, అహని, అకస్మాత్ = ఒకనాటి పగటి వేళ హఠాత్తుగా,
మృగ-విత్రాసన-కరం, ధ్వనిం,శ్రుత్వా = మృగాలకు బెదురు పుట్టించే ధ్వనిని విని,
హత-తల-రజః-పూరిత-నభః. దృష్ట్వా = తాకిడికి లేచిన నేలమీది దుమ్ముతో నిండిన ఆకసాన్ని చూచి,
' ప్రియ-సహజ! అయం కుతః, కస్మాత్ వా! పశ్యే:' ఇతి వదన్ = 'ప్రియసోదరా! ఇది ఎక్కడనుండి?/దేనివలన? చూడు.' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

33. తతః సాలారూఢం కిమిదమితి జిజ్ఞాసు మనుజమ్
'చమూం వీక్షే, వహ్నిం శమయ, నయ సీతా మపి గుహామ్'
ఇతి క్రుద్ధం పశ్యన్ లఘు లఘు వదంతం చ పరుషా- (వచనాని)
ణ్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: తతః, కిం, ఇదం, ఇతి, జిజ్ఞాసుం, సాల-ఆరూఢమ్ = అంతట, 'ఇదేమిటి?' అని తెలియగోరి సాలవృక్షాన్ని ఎక్కి(న వానిని),
క్రుద్ధమ్ = కోపంతో (కోపించిన వానిని),

' చమూం, వీక్షే = ' సైన్యం కనబడుతున్నది.....' (= సేనను చూస్తున్నాను.)

వహ్నిం, శమయ.సీతాం, అపి, గుహాం, నయ.' ఇతి = 'నిప్పును ఆర్పి వేయి. సీతనుకూడ గుహకు చేర్చు.' అని

లఘు లఘు , పరుషాణి, చ, వదంతమ్, అనుజమ్, పశ్యన్ = గబ గబ తీవ్రమైన మాటలు పలుకుతున్న తమ్ముడిని చూస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

34. 'చమూః కస్యే' త్యుక్త్వా, పున రనుజ ముద్విగ్నహృదయమ్
'సుతో ఽయం కైకేయ్యాః ఉపగత ఇహాస్మద్వధధియా '
ఇతి భ్రాతుః శృణ్వన్ కుపితయమతుల్యస్య వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: ఉద్విగ్న-హృదయం, అనుజం, 'కస్య, చమూః?' ఇతి, పునః, ఉక్త్వా =ఉద్విగ్నమైన మనసుతో ఉన్న తమ్ముడితో 'ఎవరి సేన?' అని మరల అని,

అయం, కైకేయ్యాః, సుతః, అస్మత్-వధ-ధియా, ఇహ, ఆగతః, ఇతి = ' వీడే, భరతుడు , మన ఇద్దరను చంపే ఉద్దేశంతో ఇక్కడకు వచ్చాడు.' అనే,

కుపిత-యమ-తుల్యస్య, భ్రాతుః, వచనాని, శృణ్వన్ = కనలెక్కిన యముడిలాగ ఉన్న తమ్ముని (లక్ష్మణుని) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

35. 'మహ ల్లబ్ధ్వా రాజ్యం నిరరిమివ కర్తుం ఖలు ఖలో
నిహంతుం నౌ ప్రాప్తో నవనృపపదౌద్ధత్యవశధీః'

ఇతి భ్రాతుః శృణ్వన్ కుపితయమతుల్యస్య వచనా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: మహత్, రాజ్యం, లబ్ధ్వా = 'గొప్ప రాజ్యాన్ని పొంది...',

నిః-అరిం, ఇవ, కర్తుం, ఖలు = 'శత్రువులు లేకుండ చేసుకోవటానికేమో మరి...'

నవ-నృప-పద-ఔద్ధత్య-వశ-ధీః, ఖలః ='క్రొత్తగా వచ్చిన రాచరికపు మిడిసిపాటుకు మనసు లొంగిన దుర్మార్గుడు....',

నౌ,నిహంతుం, ఆగతః, ఇతి ='మన  ఇద్దరను చంపటానికి వచ్చాడు.' అని, ఈ విధమైన

కుపిత-యమ-తుల్యస్య, భ్రాతుః, వచనాని, శృణ్వన్ = కనలెక్కిన యముడిలాగ ఉన్న తమ్ముని (లక్ష్మణుని) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

36. 'కృతోఽనేనాస్మాకం ప్రథమ మపకారః స తు మహాన్,

పున శ్చాత్రాయాతః కథమివ సహే తం ను భరతమ్'

ఇతి భ్రాతుః శృణ్వన్ కుపితయమతుల్యస్య వచనా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: ప్రథమం, అనేన, అస్మాకం, అపకారః, కృతః, స తు, మహాన్ = 'మొదట వీడు మనకు అపకారం చేసాడు, అదే పెద్దది....'

(రాజ్యం కాజేయటం మొదటి అపకారం అని లక్ష్మణుని ఉద్దేశం.)

పునః, చ, అత్ర, ఆయాతః = 'మరలగూడ ఇక్కడకు వచ్చాడు....'

తం, భరతం, కథం ఇవ, సహే ను? ఇతి = ' ఆ భరతుడిని ఎట్లా అని సహించేది నేను? ' అని,

ఈ విధమైన

కుపిత-యమ-తుల్యస్య, భ్రాతుః, వచనాని, శృణ్వన్ = కనలెక్కిన యముడిలాగ ఉన్న తమ్ముని (లక్ష్మణుని) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

37. 'ససైన్యం తం హత్వా భువమపి కరిష్యామ్యకలుషామ్
కరిష్యే కైకేయీం ప్రియసుతవధార్తా మకరుణామ్'
ఇతి భ్రాతుః శృణ్వన్ కుపితయమతుల్యస్య వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: స-సైన్యం, తం, హత్వా, భువం, అపి, అకలుషాం, కరిష్యామి = ' సైన్యంతో సహా వానిని చంపి, భూమినంతటిని నిష్కల్మషంగా చేస్తాను....' (అ-కలుషాం = కలుషం కాని దానినిగా)

అ-కరుణాం, కైకేయీం, ప్రియ-సుత-వధ-ఆర్తాం, కరిష్యే, ఇతి = 'దయమాలిన కైకేయిని, ముద్దుల కొడుకు చావుతో తల్లడిల్లేదానినిగా చేస్తాను.' అని, ఈ విధమైన

కుపిత-యమ-తుల్యస్య, భ్రాతుః, వచనాని, శృణ్వన్ = కనలెక్కిన యముడిలాగ ఉన్న తమ్ముని (లక్ష్మణుని) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

38. 'తదా క్రోధో రుద్ధ స్తవ హి వచనాత్, సంప్రతి రిపూన్
అశేషం హత్వా మే భవతు కృతకృత్యం ధను రిదమ్'
ఇతి భ్రాతుః శృణ్వన్ కుపితయమతుల్యస్య వచనా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: తదా, తవ హి వచనాత్, క్రోధః, రుద్ధః ='అప్పుడు నీ మాట మేరకు గదా కోపాన్ని అణచుకొన్నాను?....' (= కోపం ఆపుకొనబడ్డది.)

సంప్రతి, రిపూన్, అశేషం, హత్వా, మే, ఇదం, ధనుః, కృతకృత్యం, భవతు ='ఇప్పుడో, శత్రువులను నిశ్శేషంగా చంపి నా ఈ ధనుస్సు కృతకృత్యం ఔతుంది.' అని ఈ విధమైన, కుపిత-యమ-తుల్యస్య, భ్రాతుః, వచనాని, శృణ్వన్ = కనలెక్కిన యముడిలాగ ఉన్న తమ్ముని (లక్ష్మణుని) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

39. 'త్యజ క్రోధం వత్స, త్యజ చ భరతే ద్వేష, మథవా

జనన్యాం కైకేయ్యామహిత, మవరోహ ద్రుశిఖరాత్'

ఇతి భ్రాతుః క్రోధం మృదుతమవచోభిః ప్రశమయన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతి భయాత్

టీక: వత్స! క్రోధం, త్యజ.= ' నాయనా! కోపాన్ని వదలిపెట్టు....'

భరతే, అథ, కైకేయ్యాం, వా, అహితం, ద్వేషం, త్యజ = 'భరతునిమీద, లేదా కైకేయిమీద గాని, అహితమైన ఈ ద్వేషాన్ని వదలు.....'

ద్రు-శిఖరాత్, అవరోహ. ఇతి = ' చెట్టు కొననుండి దిగు.' అని,

మృదుతమ-వచోభిః, భ్రాతుః, క్రోధం, ప్రశమయన్ = కడు మెత్తని పల్కులతో తమ్ముని కోపాన్ని శాంతింపజేస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

40. ప్రశాంతే సౌమిత్రౌ నికట ఉపతిష్ఠత్యథ  చమూం

స్వయం  పశ్యన్ తాతధ్వజగజసనాథామపి పురః,

పితృచ్ఛత్రాభావాత్, 'కిమిద' మితి శంకాకులమనాః

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతి భయాత్

టీక:  ప్రశాంతే, సౌమిత్రౌ, నికటే, ఉపతిష్ఠతి = శాంతించిన లక్ష్మణుడు చెంత చేరి ఉండగా (సతి సప్తమి),

అథ, స్వయం = తరువాత తానే,

పురః, తాత-ధ్వజ-గజ-సనాథాం, చమూం,  పశ్యన్, అపి = ముందువైపున తండ్రి జెండాతో తండ్రి ఏనుగుతో ఉన్న సైన్యాన్ని చూస్తూ ఉన్నప్పటికి,

పితృ-ఛత్ర-అభావాత్ = తండ్రి గొడుగు లేకపోవటంవలన,

ఇదం,కిం, ఇతి, శంకా-ఆకుల-మనాః ='ఇదేమిటి?' అని,జంకుతో కళవళపడ్డ మనసుతో ఉన్న అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

41. సుమంత్రే శత్రుఘ్నే సమ మనుగతే పార్శ్వయుగళే

తతః ప్రాప్తం దృష్ట్వా భరత మనుజం పాదపతితమ్

సముత్థాప్య ప్రీత్యా కుశలమపి వత్సేత్యనునయన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక:  తతః,పార్శ్వ-యుగళే, సుమంత్రే, శత్రుఘ్నే,సమం, అనుగతే = తరువాత, ఇరుప్రక్కల సుమంత్రుడు శత్రుఘ్నుడు కలసి అనుసరించగా(సతి సప్తమి),

ప్రాప్తం, పాద-పతితం, అనుజం, భరతం, దృష్ట్వా = వచ్చి పాదాలమీద పడ్డ తమ్ముడు

భరతుడిని చూసి,

ప్రీత్యా,సముత్థాప్య, ' వత్స! అపి కుశలం!' ఇతి, అనునయన్ = సంతోషంతో లేవదీసి,

'నాయనా! కుశలమే గదా!' అని బుజ్జగిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

42. పితు ర్మృత్యో ర్వార్తా మవిరళగళద్బాష్పవికల-

స్వరార్తిమ్లేచ్ఛద్వాగ్భరతకథితాం కర్ణకఠినామ్

నిశమ్యార్త స్తాతస్మరణవివశో విహ్వలమనాః

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అవిరళ-గళత్-బాష్ప-వికల-స్వర-ఆర్తి-మ్లేచ్ఛత్-వాక్-భరత-కథితామ్ = ధారగా కారే కన్నీటివలన చెదరిన కంఠస్వరంతో బాధతో తడబడుతున్న మాటతో, భరతుడు చెప్పిన కర్ణ-కఠినాం, పితుః, మృత్యోః, వార్తాం, నిశమ్య = కర్ణకఠోరమైన తండ్రి చావు వార్తను విని, ఆర్తః, విహ్వల-మనాః, తాత-స్మరణ-వివశః=ఆర్తుడై, మనసు కళవళ పడగా, తండ్రిని తలచుకొని సోలిపోయిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

43. బ్రువన్ 'తాతో నష్టః కి? ' మితి పతితో భగ్నతరువత్,

రుదత్యా వైదేహ్యా త్రిభిరపి రుదద్భి శ్చ సహజైః

గృహీతః; సర్వేషాం శుచ మపి చ కుర్వ న్నభినవామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్,

టీక: తాతః, నష్టః, కిం, ఇతి, బ్రువన్ = 'తండ్రి మరణించాడా?' అని అంటూ

భగ్న-తరువత్, పతితః = నరకిన చెట్టులాగ పడిపోయినవాడు,

రుదత్యా, వైదేహ్యా, రుదద్భిః, త్రిభిః, సహజైః, అపి, గ్రీతః = ఏడుస్తున్న సీతచేత, ఏడుస్తున్న ముగ్గురు తమ్ములచేత పట్టుకోబడ్డవాడు,

సర్వేషాం, అపి చ, అభినవాం, శుచం, కుర్వన్ = అందరకుకూడ మరల క్రొత్తగా దుఃఖాన్ని కలిగిస్తున్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

44. సుమంత్రేణాశ్వస్తః కథమపి నదీ మేత్య సహజైః,
త్యజన్ దృగ్భ్యాం బాష్పం సలిలమపి పిత్రేఽంజలిపుటాత్,
'జలం దత్తం పిత్రే త ఇద ముపతిష్ఠత్వి'తి వదన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సుమంత్రేణ, ఆశ్వస్తః, కథం అపి, సహజైః, నదీం, ఏత్య = సుమంత్రుడు ఓదార్చగా, ఏదో ఒక లాగ, తమ్ములతో నది దగ్గరకు పోయి

దృగ్భ్యాం, బాష్పం, అంజలి-పుటాత్, పిత్రే, సలిలం, అపి, త్యజన్ = కళ్ళనుండి కన్నీటిని, దోసిటినుండి తండ్రికి నీటిని కూడ వదలుతూ,

పిత్రే, తే, దత్తం,ఇదం, సలిలం, ఉపతిష్ఠతు, ఇతి, వదన్ = ' తండ్రివైన నీకు ఇచ్చిన ఈ జలం నిన్ను చేరుకొనునుగాక.' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

45. పవిత్రేషు న్యస్తైః ఫలరచితపిణ్డైః ససహజో
నివాపాదీన్ కృత్వా పున రుటజ మాసాద్య విలపన్
వసిష్ఠానీతాంబాపదసవిధ ఆర్తః ప్రణిపతన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: స-సహజః = తమ్ముళ్లతో పాటు (ఉన్నవాడు),
ఫల-రచిత-పిణ్డైః, పవిత్రేషు, న్యస్తైః = పండ్ల(గుజ్జు) తో చేసి దర్భలమీద ఉంచిన పిండాలతో
నివాప-ఆదీన్, కృత్వా = నివాపం మొదలైన పనులను చేసి,
పునః, ఉటజం, ఆసాద్య, విలపన్ = మరల కుటీరాన్ని చేరి, దుఃఖిస్తూ,
వసిష్ఠ-ఆనీత-అంబా-పద-సవిధే, ఆర్తః, ప్రణిపతన్ = వసిష్ఠుడు తీసుకొని వచ్చిన తల్లుల పాదాల దగ్గర ఆర్తుడై పడిపోతున్న (=నమస్కరిస్తున్న)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

46. స్వయం చాశ్వస్తః సన్ ద్విజగురుభిః, రాశ్వాస్య జననీః,
కృపాదృష్ట్యా పశ్యన్ ప్రకృతిజన మత్యాకులహృదమ్,
విముక్తా న్స్తాన్ కుర్వన్ నృపతిమృతిఖేదాదివ జనాన్-
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: ద్విజ-గురుభిః, స్వయం, చ, ఆశ్వస్తః, సన్ = బ్రాహ్మణులు, గురువులు, తనను ఓదార్చగా (=వారిచేత ఓదార్చబడ్డవాడు)
జననీః, ఆశ్వాస్య = తల్లులను ఊరడించి,
అతి-ఆకుల-హృదమ్, ప్రకృతి-జనమ్, కృపా-దృష్ట్యా, పశ్యన్ =మిగుల కలతపడ్డ మనసులతో

ఉన్న సామాన్యప్రజలను దయాదృష్టితో చూస్తూ,

తాన్, జనాన్, సర్వాన్ = ఆ జనులనందరను,

నృపతి-మృతి-ఖేదాత్, విముక్తాన్, కుర్వన్, ఇవ = రాజు మరణపు బాధనుండి విముక్తులను చేస్తున్న వాడిలాగ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

47. 'న జానేఽహం మాతు ర్వరమపి పితుర్వాక్యమపివా
వనావాసం వా తే, తదృతమితి కేనాపిచ శపే. '
ఇతి ప్రేమ్ణా శృణ్వన్ భరతకథితోక్తిం సకరుణామ్-
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: మాతుః, వరం, అపి = 'తల్లి వరాన్నిగాని...',

పితుః, వాక్యం, అపి వా = 'తండ్రి మాటనుగాని....',

తే, వన-ఆవాసం, వా = ' నీ వనవాసాన్నిగాని...',

అహం, న జానే = ' నేను ఎరుగను.'

తత్, ఋతం, ఇతి, కేన అపి చ, శపే. ఇతి = 'అది సత్యం అని దేనిమీదనైనా ఒట్టు పెట్టుకొంటాను.' అని, ఈ విధమైన,

స-కరుణామ్, భరత-కథిత-ఉక్తిం, ప్రేమ్ణా, శృణ్వన్ =జాలితోకూడిన భరతునిమాటను ప్రేమతో వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

48. అయోధ్యా మాగచ్ఛ స్వయమవ జనాన్ రాజ్య మపి తే
త్వయా నేదం కార్యం వననివసనం నార్హసి చ యత్,
ఇతి ప్రేమ్ణా శృణ్వన్ భరతకథితోక్తిం సకరుణామ్-
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అయోధ్యాం, ఆగచ్ఛ. = 'అయోధ్యకు రా....'
తే,జనాన్, రాజ్యం, అపి, స్వయం, అవ = ' నీ ప్రజలను రాజ్యాన్నికూడ నీవే కాపాడు....'
ఇదం, వన-నివసనం, త్వయా, కార్యం, న = ' ఈ వనవాసం నీవు చేయవలసినది కాదు....'
యత్,అర్హసి న, చ. ఇతి = ' దానికి నీవు తగవు కూడ.' అని, ఈ విధమైన,
స-కరుణామ్, భరత-కథిత-ఉక్తిం, ప్రేమ్ణా, శృణ్వన్ = జాలితోకూడిన భరతునిమాటను ప్రేమతో వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

49. ప్రవాసోఽయం కార్యో యది పితృవచఃపాలనకృతే,
వనే వత్స్యామి త్వత్ప్రతినిధిరహం; త్వం వ్రజ పురమ్;
ఇతి ప్రేమ్ణా శృణ్వన్ భరతకథితోక్తిం సకరుణామ్-
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పితృ-వచన-పాలనకృతే = 'తండ్రి మాటను పాటించటానికని...',
అయం, ప్రవాసః, కార్యః, యది = 'ఈ ప్రవాసం చేయవలసిందే అంటే గనుక...'
త్వత్-ప్రతినిధిః, అహం, వనే, వత్స్యామి. త్వం, పురం, వ్రజ = ' నీకు మారుగా నేను అడవిలో ఉంటాను. నీవు నగరానికి వెళ్ళు....'

ఇతి = అని,ఈ  విధమైన

స-కరుణామ్, భరత-కథిత-ఉక్తిం, ప్రేమ్ణా, శృణ్వన్ =జాలితోకూడిన భరతునిమాటను ప్రేమతో వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్పృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

50. త్వయి జ్యేష్ఠే యోగ్యే సతి కథ మహం రాజపదభాక్?
    భవా స్మాకం రాజా సదయహృదయో రంజయ జనాన్
    ఇతి ప్రేమ్ణా శృణ్వన్ భరతకథితోక్తిం సకరుణామ్-
    అయోధ్యారామో మా మవతు దయయా సంస్పృతిభయాత్

టీక:  జ్యేష్ఠే, యోగ్యే, త్వయి, సతి, అహం, కథం, రాజ-పద-భాక్? = 'పెద్దవాడవు, తగినవాడవు ఐన నీవు ఉండగా, రాజు పదవిని నేనెట్ల పొందుతాను?...'

అస్మాకం, రాజా, భవ. స-దయ-హృదయః, జనాన్, రంజయ = ' మాకు రాజువు కా. దయగలమనసుతో ప్రజలను సంతసపరుచు. '

ఇతి = అని,ఈ  విధమైన

స-కరుణామ్, భరత-కథిత-ఉక్తిం, ప్రేమ్ణా, శృణ్వన్ =జాలితోకూడిన భరతునిమాటను ప్రేమతో వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్పృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

51. ‘అహో! మా ఖిద్యేథాః అనుజ! పితృవాక్యానుసరణం
    ప్రధానం సర్వేషాం భవతి, తవచైత త్సువిదితమ్;

శుచం నార్హస్యస్మి', న్నితి భరతశోకం ప్రశమయన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అహో! అనుజ! మా, ఖిద్యేథాః = 'అయ్యో! తమ్ముడూ! బాధపడవద్దు...'

పితృ-వాక్య-అనుసరణం, సర్వేషాం, ప్రధానం, భవతి = ' తండ్రి మాటను అనుసరించటం అన్నది అందరకు ముఖ్యమైనది....'

తవ చ, ఏతత్, సువిదితమ్ = 'నీకుకూడ ఇది బాగ తెలిసినదే....'

అస్మిన్, శుచం, అర్హసి, న = ' ఈ విషయంలో నీకు దుఃఖం పనికిరాదు.'

( అర్హ ధాతువుకు సంస్కృతప్రయోగానికి తెలుగులో ఇదే దగ్గర అర్థం.)

ఇతి, భరత-శోకం, ప్రశమయన్ = అని, భరతుని శోకాన్ని శాంతింపజేస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

52. పితు ర్వాక్యం శ్రుత్వా ప్రతివచన ముక్త్వా ఉస్త్వితి చ యః
సుతః, పశ్చా ల్లోభా చ్చరతి యది తద్భిన్నసరణిః,
కథం పుత్రః స స్యా? దితి తనయధర్మం ప్రకటయన్-
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: పితుః, వాక్యం, శ్రుత్వా, అస్తు, ఇతి, ప్రతివచనం, ఉక్త్వా, అపి = ' తండ్రి మాటను విని, సరే అని సమాధానం చెప్పికూడ...',

యః, సుతః, పశ్చాత్, లోభాత్, తత్-భిన్న-సరణిః, చరతి = ' ఏ కొడుకైతే తర్వాత లోభంతో దానికంటె వేరుమార్గాన నడుస్తాడో ( =వేరు మార్గం కలవాడో)...'

సః, పుత్రః, కథం, స్యాత్? ఇతి = ' వాడు కొడుకెట్లా ఔతాడు?' అని,

తనయ-ధర్మం, ప్రకటయన్ = పుత్రధర్మాన్ని వెలువరుస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

53. వసిష్ఠాద్యాచార్యై ర్ముహురపి సుమంత్రాదిసచివైః
పురం ప్రత్యాయాహీ త్యుదిత మసకృద్వాక్య మచలః
నిరాకుర్వన్, తాతో న భవతు మృషావాగితి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: వసిష్ఠ-ఆది-ఆచార్యైః = వసిష్ఠుడు మొదలైన మంత్రులచేత,

ముహుః అపి, సుమంత్ర-ఆది-సచివైః = మరల సుమంత్రుడు మున్నగు మంత్రులచేత,

పురం, ప్రత్యాయాహి, ఇతి,అసకృత్, ఉక్తం, వచనం = 'నగరానికి తిరిగి రా' అని పెక్కు మారులు చెప్పబడ్డ మాటను,

అచలః, తిరస్కుర్వన్= నిశ్చలుడై నిరాకరిస్తూ,

తాతః, మృషా-వాక్, న భవతు, ఇతి, వదన్ = ' తండ్రి పొల్లుమాటవాడు కారాదు.' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

54. స్వయం రాజ్యం భర్తుం జనకవచనో వాంఛసి నచేత్,
త్వదారూఢం పాదూయుగళ మవతు త్వత్ప్రతి భువం
ఇతి భ్రాతుః శృణ్వన్ వినయభరసంశోభివచనా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: స్వయం, రాజ్యం, భర్తుం, జనక-వచసః, వాంఛసి, న, చేత్ = 'నీపై రాజ్యాన్ని భరించటానికి తండ్రిమాటనుబట్టి నీవు కోరకపోతే గనుక...',

త్వత్-ఆరూఢం, పాదూ-యుగళం, త్వత్-ప్రతి, భువం, అవతు = ' నీవు తొడిగిన పాదుకల జంట, నీకు మారుగా  భూమిని పాలించనీ.'

ఇతి = ఈ విధమైన,

భ్రాతుః, వినయభర-సంశోభి-వచనాని, శృణ్వన్ = వినయాతిశయంతో శోభించే తమ్ముడి (భరతుడి) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

55. జటావాన్ మూలాశీ మునిరివ వసన్ వల్కలధరః,

ప్రతీక్షే త్వాం పుర్యా బహి రహ మరాజార్హవిభవః,

ఇతి భ్రాతుః శృణ్వన్ వినయభరసంశోభివచనా,

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: జటావాన్, మూలాశీ, చీర-వసనం, దధత్, మునిః, ఇవ  =' జటలు తాలిచి, దుంపలు తింటూ, నార బట్టలు ధరిస్తూ, మునిలాగ ఉంటూ....',

అ-రాజ-అర్హ-విభవః, అహం, పుర్యాః, బహిః, త్వాం, ప్రతీక్షే = 'రాజ వైభవాలు లేకుండ, నేను నగరం వెలుపల నీకొరకు ఎదురు చూస్తూ ఉంటాను.'

ఇతి = ఈ విధమైన,

భ్రాతుః, వినయభర-సంశోభి-వచనాని, శృణ్వన్ = వినయాతిశయంతో శోభించే తమ్ముడి (భరతుడి) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

56. నచే దగ్రే దృష్టో విహితసమయాంతే యది భవాన్
ప్రవేక్ష్యే వహ్నౌ వహ మితి మమాప్యేష నియమః
ఇతి భ్రాతుః శృణ్వన్ వినయభరసంశోభివచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: విహిత-సమయ-అంతే, భవాన్, అగ్రే, యది, దృష్టః, న చేత్ = 'పెట్టుకొన్న గడువుకాలం ముగియగానే నీవు నా ఎదుట కనబడకపోతేగనుక...',

అహం, వహ్నౌ, ప్రవేక్ష్యామి, ఇతి , మమ, అపి, ఏషః నియమః = ' నేను అగ్నిలో ప్రవేశిస్తాను. అని నాకుకూడ ఈ నియమం.'

ఇతి = ఈ విధమైన,

భ్రాతుః, వినయభర-సంశోభి-వచనాని, శృణ్వన్ = వినయాతిశయంతో శోభించే తమ్ముడి (భరతుడి) మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

57. పరం భ్రాతుః ప్రీత్యై తదభిమతరీత్యా పదధృతం
దదత్ పాదూద్వంద్వం సదయ మబహిర్దర్శితశుచా,
వదన్ వత్స భ్రాత ర్భరత సరయం గచ్ఛ పురమి-
త్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పరం, భ్రాతుః, ప్రీత్యై = కేవలం తమ్ముని సంతోషంకొరకు,

తత్-అభిమత-రీత్యా = అతడికి ఇష్టమైన విధంగా

పద-ధృతం, పాదూ-ద్వంద్వం, దదత్ = కాళ్ళకు తొడుగుకొన్న పాదుకల జంటను ఇస్తూ,

సదయం, అ-బహిః-దర్శిత-శుచా = జాలితో, బయటక కనబడనీయని దుఃఖంతో,

వత్స! భ్రాతః! భరత! సరయం, పురం, గచ్ఛ, ఇతి, వదన్ = 'నాయనా! తమ్ముడూ! భరతా! తొందరగా నగరానికి వెళ్ళు.' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

**58.** ప్రయాప్యాఽఽఽత్మీయా న్సాన్ భరతసహితాన్ మాతృసచివ
ప్రకృత్యాచార్యాన్ , తద్విరహభవదుఃఖం సమధికం,
స్వయం గూహన్, పత్న్యా అపిచ సహజస్యాపి చ నుదన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతి భయాత్.

టీక: మాతృ-సచివ-ప్రకృతి-ఆచార్యాన్, తాన్, ఆత్మీయాన్. సర్వాన్ = తల్లులు, మంత్రులు, ప్రజలు, గురువులు – ఆత్మీయులైన వారందరను , భరత-సహితాన్, ప్రయాప్య = భరతునితో పాటు పయనింపజేసి పంపి (=భరతునితో కూడిన వారిని),

తద్-విరహ-భవం, సమధికం, దుఃఖం = వారి ఎడబాటువలన కలిగిన మిక్కుటమైన దుఃఖాన్ని

స్వయం, గూహన్ = తాను దిగమ్రింగుకొంటూ,

పత్న్యాః, (దుఃఖం), అపి చ, సహజస్య, (దుఃఖం) అపి చ, నుదన్ = భార్య దుఃఖాన్ని తమ్ముని దుఃఖాన్ని కూడ పోగొట్టుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

59. ఇదం స్థానం స్థాతుం నగరనికటత్వా దనుచితం,
జనానాం సంబాధః పరిహరణయోగ్యః పరమితి,
యియాసు స్తత్స్థానాత్ స్థలమపర మప్రాప్యమితరై-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: నగర-నికటత్వాత్, ఇదం, స్థానం, స్థాతుం, అనుచితం = 'నగరానికి బాగ దగ్గర కావటంతో ఈ చోటు ఉండటానికి తగనిది....'

జనానాం, సంబాధః, పరం, పరిహరణ-యోగ్యః, ఇతి = ' జనుల తాకిడి పూర్తిగ తప్పించ వలసినదే.' అని,

తత్-స్థానాత్, ఇతరైః, అ-ప్రాప్యం, అపరం, స్థలం, యియాసుః = ఆ చోటునుండి (చిత్రకూటంనుండి) ఇతరులు రావటానికి వీలుకాని మరొక చోటికి వెళ్ళగోరిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

60. తతోఽన్యోన్యం కించి ద్రహసి వదతో మ్లానవదనాన్
మునీన్ త్రస్తాన్ స్థానాంతరజిగమిషూన్ వీక్ష్య, కృపయా
న కచ్చిన్మన్మూలం తు భయమితి పృచ్ఛన్ మునివరాన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః = ఆ తరువాత,

మ్లాన-వదనాన్, త్రస్తాన్ = వాడిన మొగాలతో (ఉన్నవారిని), భయపడి (ఉన్నవారిని),

అన్యోన్యం, రహసి, కించిత్, వదతః = ఒకరితో ఒకరు మాటున కొంచెం కొంచెం మాటలాడుకొంటూ (ఉన్నవారిని),

స్థాన-అంతర-జిగమిషూన్, వీక్ష్య=వేరే చోటకు వెళ్ళగోరుతున్న మునులను చూచి,

కృపయా, ముని-వరాన్ = జాలితో, ఆ మునిముఖ్యులను,

భయం, మత్-మూలం, తు, న కచ్చిత్? ఇతి, పృచ్ఛన్ = 'మీ భయం  నా కారణంగా మాత్రం కాదు కదా?' అని అడుగుతున్న

*(తన వాళ్ళు సైన్యంతో వచ్చిన తాకిడి నచ్చక వాళ్ళు పోతున్నారా అని అడగటం.)*

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

61. తదోక్త స్తై ' ర్మైవం, నహిఖలు భవాన్ హేతు, రచిరాత్
వనే రక్షఃపీడా ప్రచరతి జనస్థానజటినామ్,
అతో వాంఛం త్యేతే స్థల మపర మేతుం మునయ ఇ-
త్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక:  తదా = అప్పుడు *(అలా అడిగినప్పుడు)*

మా, ఏవం. భవాన్, హేతుః, నహి ఖలు! = ' అలా కాదు. నీవు కారణం కానేకాదు సుమా!...'

అచిరాత్, వనే, జనస్థాన-జటినామ్, రక్షః-పీడా, ప్రచరతి = ' చాలకాలంనుండి అడవిలో జనస్థానపు మునులకు రాక్షసపీడ ఎక్కువగా ఉన్నది....'

అతః, ఏతే, మునయః, అపరం, స్థలం, ఏతుం, వాంఛంతి. = 'అందుకని, ఈ మునులు వేరే చోటికి పోగోరుతున్నారు.'

ఇతి, తైః (మునివరైః), ఉక్తః  = అని వారిచేత ( =మునిముఖ్యులచేత) చెప్పబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

62. హరం త్యస్మద్వస్తూ న్యనిశ మవరుంధంతి చ సవాన్
మునీన్ ఘ్నంతో ఘోరా వనభువి రమంతే పలభుజః '
ఇతి వ్యగ్రః శృణ్వ న్నఖిలమునిసంఘస్య వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఘోరాః, పలభుజః = 'దారుణులైన రాక్షసులు..',
అనిశం,అస్మత్-వస్తూని,హరంతి = 'ఎప్పుడూ మా వస్తువులను కాజేస్తున్నారు....'
సవాన్, అవరుంధంతి చ = ' యాగాలను అడ్డుకొంటున్నారు కూడ....'
మునీన్, ఘ్నంతః, వన-భువి, రమంతే = ' మునులను చంపుతూ అడవులలో వేడుకగా తిరుగుతూ ఉంటారు. '
ఇతి, అఖిల-ముని-సంఘస్య, వచనాని, వ్యగ్రః, శృణ్వన్ = ఈ విధంగా అందరు మునులు గుమిగూడి చెప్పిన మాటలను వ్యగ్రుడై వింటున్న
(వ్యగ్రః=శ్రద్ధ/ఆసక్తి/వేగిరపాటు గలవాడు.)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

63. ఖరో నేతా తేషాం స ఖలు దశకంఠస్య సహజః,
న రోద్ధుం తం శక్యం త్వమపి నిరపాయాం వ్రజ భువం,
ఇతి వ్యగ్రః శృణ్వ న్నఖిలమునిసంఘస్య వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తేషాం, నేతా, ఖరః ='వాళ్ళ (ఆ రక్కసుల) నాయకుడు ఖరుడు.
సః, దశకంఠస్య, సహజః, ఖలు! తం, రోద్ధుం, న, శక్యం = వాడు దశకంఠుడి (రావణుడి)

తమ్ముడు సుమా! వాడిని ఆపటానికి/అడ్డగించటానికి వల్లగాదు.

త్వం, అపి, నిః-అపాయాం, ధ్రువం, వ్రజ = నీవుకూడ, అపాయం కలుగని చోటు చేరుకో.'

ఇతి, అఖిల-ముని-సంఘస్య, వచనాని, వ్యగ్రః, శృణ్వన్ = ఈ విధంగా అందరు మునులు గుమిగూడి చెప్పిన మాటలను వ్యగ్రుడై వింటున్న

(వ్యగ్రః=శ్రద్ధ/ఆసక్తి/వేగిరపాటు గలవాడు.)

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

64. ' భయం రక్షోభ్యో మా స్త్వి' తి సపది రుద్ధేషు చ, భయ-
స్థలే స్థాతుం న స్యా దుచిత, మితి యాతేషు మునిషు,
దధ చ్చింతాం స్థానం వ్రజితు మపరం క్వాపి చ మన-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: రక్షోభ్యః, భయం, మా, అస్తు, ఇతి సపది, రుద్ధేషు, అపి = ' రాక్షసులవలన భయం వద్దు.' అని వెంటనే వారించినప్పటికి

భయ-స్థలే, స్థాతుం, ఉచితం, న, స్యాత్, ఇతి, మునిషు, యాతేషు = 'భయం కలిగించే చోట ఉండటం తగినది కాదు.' అని మునులు వెళ్ళగా,

క్వ, అపి చ, అపరం, స్థానం, వ్రజితుం, మనసి, చింతాం, దధత్ = ఎక్కడకైన వేరే చోటికి వెళ్ళటానికి మనసులో ఆలోచనను పూనుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

65. ప్రదేశం కాంతారే నగరజనసంబాధరహితం

యియాసు ర్వాసార్థం సహ సహభువా దారసహితః,

మునే రత్రే ర్గత్వాఽఽశ్రమ మథ నమన్ తన్మునిపదే

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, వాస-అర్థం, కాంతారే, నగర-జన-సంబాధ-రహితం, ప్రదేశం, యియాసుః = ఆ తరువాత, నివాసానికని, అడవిలో పౌరజనుల తాకిడి ఉండని చోటికి పోగోరి,

సహభువా, సహ, దార-సహితః, అత్రేః, మునేః, ఆశ్రమమ్, గత్వా = తమ్మునితో, భార్యతో కలసి, అత్రి ముని ఆశ్రమానికి పోయి,

తత్-ముని-పదే, నమన్ = ఆ ముని పాదాలకు నమస్కరిస్తున్న

(పదే+అయోధ్యా అన్నచోట, సంధి రాదు.)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

66. అవాప్యాశీర్వాదం పరమ మనసూయాపతిమునేః

సహ భ్రాత్రా, శృణ్వన్, తదను మునినా తేన కథితాం

తపశ్చర్యాప్రాప్తాం సముద మనసూయామహితతాం

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అనసూయా-పతి-మునేః, పరమమ్, ఆశీర్వాదం, భ్రాత్రా, సహ, అవాప్య = అనసూయ భర్త ఐన అత్రిమునియొక్క ఉత్తమమైన ఆశీర్వాదాన్ని తమ్మునితోపాటు అందుకొని,

తదను, తపః-చర్యా-ఉదారాం, అనసూయా-మహితతాం, తేన, మునినా, కథితామ్ = పిమ్మట, తపశ్చర్యచేతపొందిన అనసూయయొక్క గొప్పదనాన్ని, ఆ ముని చెప్పగా (=మునిచేత

చెప్పబడ్డ దానిని)

సముదం, శృణ్వన్ = సంతోషంతో వింటున్న,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

67. మునేః పత్న్యై ఖ్యాత్వా స్వపరిణయవృత్తాంత మఖిలం
తయా ప్రీత్యా దత్తం బహు వసనమాల్యాది దధతీమ్,
ప్రియాం దృష్ట్వా హృష్టః క్షణమివ నిశాం తా ముషితవాన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మునేః, పత్న్యై, స్వ-పరిణయ-వృత్తాంతం, అఖిలం, ఖ్యాత్వా = ముని భార్యకు (అనసూయకు) తన పెళ్ళి వృత్తాంతం మొత్తం చెప్పి,

తయా, ప్రీత్యా, దత్తం, వసన-మాల్య-ఆది, బహు, దధతీమ్ = ఆమె ప్రీతితో ఇచ్చిన (=ఆమెచేత ఈయబడ్డ) బట్టలు, పూలదండలు మొదలైనవాటి నెన్నిటినో ధరించిన(దానిని)

ప్రియాం, దృష్ట్వా, హృష్టః = భార్యను చూచి సంతసించి(నవాడు),

తాం, నిశాం, క్షణం, ఇవ, ఉషితవాన్ = ఆ రాత్రిని క్షణకాలంలాగ గడపిన(వాడైన)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

68. ప్రభాతే కృత్యాంతే మునివృషభ మాపృచ్ఛ్య వినయీ,
పథా తేనోక్తేన ప్రియసహజభార్యాసహచరః
స యు శ్చండాంశుః ఖం ఘనమివ, వనం దండక మగా-
దయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక:  ప్రభాతే, కృత్య-అంతే = తెల్లవారగా, చేయవలసిన సంధ్యాదికమైన పనులు ముగిసిన తరువాత,

వినయీ, ముని-వృషభం, ఆపృచ్ఛ్య = వినయంతో ఆ మునిపుంగవుడిని(అత్రిని) వీడుకొని,

తేన, ఉక్తేన, పథా = ఆయన చెప్పిన దారిన,

ప్రియ-సహజ-భార్యా-సహచరః = ప్రియమైన తమ్ముడు, భార్య వెంటరాగా,

చండాంశుః, ఖం, ఇవ = సూర్యుడు నింగిలోనికి వెళ్ళినట్లు,

దండకం, వనం, యః, అగాత్, సః = ఎవడైతే దండకారణ్యంలోనికి వెళ్ళాడో, అతడు, (ఆ)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

## ఇతి

## అయోధ్యాకాణ్డః (68)

-*-

# అయోధ్యారామే

## అథ

## ఆరణ్యకాణ్డః

1. గతో భ్రాత్రా సత్యా చ సహ బహుమున్యాశ్రమగణాన్
తతః ప్రాప్తాతిథ్యో మునిజనమనోమోహనతనుః,
వ్రజన్ కాంతారాంతర్భువ మవిదితాం లోకభయదా-
మయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః= (దణ్డకవనంలోనికి ప్రవేశించిన) తరువాత,

ముని-జన-మనః, మోహన-తనుః = మునుల మనసులను మోహపరచే మేను(రూపం) గలవాడు,

భ్రాత్రా, సత్యా చ సహ, బహు-ముని-ఆశ్రమ-గణాన్, గత్వా, ప్రాప్త-ఆతిథ్యః= తమ్మునితోను భార్యతోను కలసి ఎన్నో మున్యాశ్రమాల సముదాయానికి వెళ్ళి, ఆతిథ్యాన్ని పొంది,

లోక-భయదామ్, అవిదితామ్, కాంతార-అంతః-భువం, వ్రజన్ = జనులకు వెరపు పుట్టించేది,

ఇంతకుముందు తెలియనిది ఐన కారడవి లోపలిచోటికి పోతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

2. విరాధం ఘోరాంగం ప్రసభహృతసీతాక, మసినా
కరౌ ఛిత్త్వా, క్షిప్త్వా ప్రదరవివరే, శాపవచనాత్
దద న్ముక్తిం తస్మై తదుదితవిధాత్ తాదృశవధాత్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రసభ-హృత-సీతాకం, ఘోర-అంగం, విరాధం = హఠాత్తుగా సీతను అపహరించిన, ఘోరమైన శరీరంగల, విరాధుని,

అసినా, కరౌ, ఛిత్వా, ప్రదర-వివరే, క్షిప్త్వా = కత్తితో చేతులు నరకి, త్రవ్వినగుంటలోపలికి విసరివేసి,

తత్-ఉదిత-విధాత్, తాదృశ-వధాత్ = ఆ విరాధుడే చెప్పిన, ఆ విధమైన చంపుటద్వారా,

తస్మై, శాప-వచనాత్, ముక్తిం, దదన్ = వానికి శాపంబారినుండి విడుదలను కలిగిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

3. విరాధోక్త్యా గత్వా తదను శరభంగాభిధమునిం
సకృద్దృష్ట్వాఽఽత్మానం జిగమిషు మథ బ్రహ్మనిలయం,
ప్రవిష్టం తం పశ్యన్ జ్వలితదహనే విస్మితమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదను, విరాధ-ఉక్త్యా = ఆ పిమ్మట, విరాధుడు చెప్పినట్లు,

ఆత్మానం, సకృత్, దృష్ట్వా, అథ, బ్రహ్మ-నిలయం, జిగమిషుం = తనను ఒకసారి చూచి ఆ తరువాత బ్రహ్మలోకానికి పోదలచుకొన్న

శరభంగ-అభిధ-మునిం, గత్వా = శరభంగుడు అనే మునిదగ్గరకు పోయి,

జ్వలిత-దహనే, ప్రవిష్టం, తం, విస్మిత-మనాః,పశ్యన్ = వెలిగించిన అగ్నిలోనికి ప్రవేశించిన ఆ మునిని అచ్చెరువుపడ్డ మనసుతో చూస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

4. మునీనాం సర్వేషాం విపినభువి రక్షోభవభయం
హరిష్యామీ త్యుక్త్వా సహమునిజనై స్తై రుపగతః
సుతీక్ష్ణం, తం నత్వా, ముదమనుభవన్ తస్య వచనైః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మునీనాం, సర్వేషాం = 'మునులకందరకు,

విపిన-భువి, రక్షః-భవ-భయం, హరిష్యామి, ఇతి, ఉక్త్వా = అడవిలో రాక్షసులవలన కలిగిన భయాన్ని పోగొట్టుతాను.' అని చెప్పి,

తైః, ముని-జనైః, సహ, సుతీక్ష్ణం, ఉపగతః, తం, నత్వా = ఆ మునులందరతో కలసి సుతీక్ష్ణమునిని చేరి, ఆయనకు నమస్కరించి,

తస్య, వచనైః, ముదం, అనుభవన్ = ఆయన మాటలకు సంతోషపడుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

5. ఉషిత్వా పర్యాయై ర్బహుమునికుటీ ష్వబ్దదశకం,
సహ భ్రాత్రా పత్న్యా పునరపి సుతీక్ష్ణాశ్రమపదం
సమాయాతో ద్రష్టుం సముదమభినంద్యో మునిగణైః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పర్యాయైః, బహు-ముని-కుటీషు, అబ్ద-దశకం, ఉషిత్వా = వంతులచొప్పున ఎన్నో మునికుటీరాలలో పదేళ్ళపాటు ఉండి,

భ్రాత్రా, పత్న్యా, పునరపి, సుతీక్ష్ణ-ఆశ్రమ-పదం, ద్రష్టుం, సమాయాతః = తమునితోను భార్యతోనుకలసి మరల సుతీక్ష్ణుడి ఆశ్రమాన్ని చూడవచ్చిన(వాడైన),

ముని-గణైః, సమభినంద్యః = మునులందరిచేతకోరదగిన(వాడైన)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

6. సుఖం నీత్వా తస్మిన్ సమయ మథ కంచి న్మునిహితః,
సుతీక్ష్ణోక్త్యా ఽగస్త్యం మహితతపసం ద్రష్టుమసమం,
వ్రజన్ రక్షఃపీడావికలమునిమద్దక్షిణదిశాం
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తస్మిన్, కంచిత్, సమయం, సుఖం, నీత్వా, అథ = అక్కడ (సుతీక్ష్ణాశ్రమంలో) కొంత కాలంహాయిగా గడపి, తరువాత,
సుతీక్ష్ణ-ఉక్త్యా = సుతీక్ష్ణుడు చెప్పినప్రకారం,
మహిత-తపసం, అ-సమం,అగస్త్యం, ద్రష్టుం= మహాతపశ్శాలి,సాటిలేని వాడు, ఐన అగస్త్యుడిని చూడటానికి,
రక్షః-పీడా-వికల-మునిమత్-దక్షిణ-దిశాం, వ్రజన్ = రాక్షసుల దెబ్బకు బెంగటిల్లిన మునులు ఉన్న దక్షిణదిక్కునకు పోతున్న (మునిమత్ అన్నచోట, మతుప్ ప్రత్యయం.)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

7. చిరా దాయాతో ఽసా వితి ఘటభువా ప్రీతమనసా
కృతాతిథ్యః పూర్వం త్రిదశపతినిక్షిప్త మతులం
ధను ర్విష్ణో ర్దత్తం సవినయ ముపాదాయ ధృతవాన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభరాత్.

టీక: అసౌ, చిరాత్, ఆయాతః, ఇతి, ప్రీత-మనసా, ఘటభువా = 'ఈయన చాలకాలానికి వచ్చాడు!' అని సంతసించిన అగస్త్యుడిచేత,

కృత-ఆతిథ్యః = ఆతిథ్యాన్ని అందుకొని (=చేయబడిన ఆతిథ్యముకలవాడు)

పూర్వం, త్రిదశ-పతి-నిక్షిప్తం, అతులం, విష్ణోః, ధనుః, (ఘటభువా) దత్తం = మునుపు ఇంద్రుడు ఇచ్చిఉంచిన అసమానమైన విష్ణుధనుస్సును అగస్త్యుడు ఈయగా(=చేత ఈయబడ్డదానిని)

ధృతవాన్ = ధరించిన(వాడైన)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

8. గత స్తస్మా ద్దేశా ద్యమదిశ మగస్త్యస్య వచనాత్,
తటే గోదావర్యాః పరమరుచిరే పంచవటకే
కృతావాసో వర్షాన్ వనవసనశిష్టా నపి నయన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అగస్త్యస్య, వచనాత్ = అగస్త్యుని మాటచొప్పున,

తస్మాత్, దేశాత్, యమదిశం, గతః = ఆ చోటునుండి దక్షిణానికి వెళ్ళి(నవాడు),

గోదావర్యాః, తటే, పరమ-రుచిరే, పంచవటకే, కృత-ఆవాసః = గోదావరి ఒడ్డున పరమసుందరమైన పంచవటప్రదేశంలో(పంచవటిలో)

వన-వసన-శిష్టాన్, వర్షాన్, అపి, నయన్= వనవాసపు మిగిలిన సంవత్సరాలను గడపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు= అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

9. జటాయుర్నామైకో దశరథసఖో దణ్డకగృహో
మహాన్ గృధ్రో వృద్ధః స్వయముపగతః స్నిగ్ధహృదయః
య మాసీ త్తేనా ఽఽదృతవిహితసఖ్యః స సుమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశరథ-సఖః, దండక-గృహః = దశరథుని మిత్రము, దండకాటవిలో ఉండేది(=దండకము గృహముగా కలవాడు) , ఐన
జటాయుః, నామ, ఏకః, మహాన్, వృద్ధః, గృధ్రః జటాయువు అనే పేరుగల ఓ పెద్ద ముసలిగ్రద్ద,
స్నిగ్ధ-హృదయః, యం, స్వయం, ఉపగతః = స్నేహయామనస్సుతో ఎవనిని చేరి(నవాడై)
తేన, ఆదృత-విహిత-సఖ్యః, అభవత్ = అతనిచేత ఆదరింపబడి సఖ్యం చేసుకొన్నవాడైనాడో
సుమనాః, సః =ఆ సుహృదయుడు,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

10. పరోక్షం తే భ్రాతు శ్చ వివిధభయే ఽస్మిన్ ఘనవనే
మహీజాం రక్షిష్యా మ్యహమితి జటాయో ర్ద్విజపతేః
వచః శృణ్వన్ ప్రేమప్రకటన ముదారం స్థితమతేః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: తే, భ్రాతుః, చ,పరోక్షం ='నీవు, నీ తమ్ముడు లేనప్పుడు,
వివిధ-భయే, అస్మిన్, ఘన-వనే = ఎన్నెన్నో అపాయాలుకలిగే ఈ కారడవిలో
మహీజాం, అహం, రక్షిష్యామి, ఇతి = సీతను నేను కాపాడుతాను.' అనే
ద్విజ-పతేః, జటాయోః, ప్రేమ-ప్రకటనం, ఉదారం, వచః, శృణ్వన్ = పక్షిరాజు జటాయువుయొక్క

ప్రేమచూపే గొప్ప మాటను వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

11. వినోదం కుర్వాణో వివిధకథనై ర్దారమనసః,
హఠా ద్దృష్టో రక్షఃపతిసహజయా శూర్పణఖయా
సమీపే సౌమిత్రౌ సతి పరమభక్త్యా పరిచర-
త్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సౌమిత్రౌ, సమీపే, పరమ-భక్త్యా, పరిచరతి =లక్ష్మణుడు దగ్గరలో ఉండి ఎంతో భక్తితో సేవిస్తుండగా
వివిధ-కథనైః, దార-మనసః, వినోదం, కుర్వాణః = రకరకాల మాటలతో భార్య మనసుకు వినోదం కలిగిస్తూ(ఉన్న వాడు)
హఠాత్, రక్షః-పతి-సహజయా, శూర్పణఖయా, దృష్టః = అకస్మాత్తుగా రాక్షసరాజు చెల్లెలైన శూర్పణఖ చేత చూడబడ్డ (వాడైన )
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

12. ' అహం సాక్షా ద్రక్షఃకులపతిదశగ్రీవసహజా
చరంతీ స్వచ్ఛందా విపినభువి మద్భ్రాతృవచనాత్'
ఇతి స్మేతా శృణ్వ న్నసురమహిళోక్తాని వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అహం, సాక్షాత్, రక్షః-కుల-పతి-దశగ్రీవ-సహజా = ' నేను స్వయాన రాక్షసవంశరాజు

దశగ్రీవుడి చెల్లెలిని....'

మత్-భ్రాతృ-వచనాత్, స్వచ్ఛందా, విపిన-భువి, చరంతీ.= 'నా అన్న మాట చొప్పున, అడవిలో స్వేచ్ఛతో తిరుగుతూ ఉన్నదానిని...'

ఇతి, అసుర-మహిళా-ఉక్తాని, వచనాని, స్మేతా, శృణ్వన్ = అని రాక్షసస్త్రీ చెప్పిన మాటలను చిరునవ్వు నవ్వుతూ వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

13. ' కురూపాం త్యక్త్వేమాం తవ సహచరీం, మా మసదృశాం
యథాకామాకారాం ప్రియ తవ కురుష్వ ప్రియసఖీమ్',
ఇతి స్మేతా శృణ్వ న్నసురమహిళోక్తాని వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రియ! కురూపాం, తవ, సహచరీం, ఇమాం, త్యక్త్వా = ' ప్రియా! వికారరూపిణి ఐన ఈ నీ సహచరిని వదలివేసి...',

యథా-కామ-ఆకారామ్, అ-సదృశాం, మాం, తవ-ప్రియ-సఖీం, కురుష్వ = 'కామరూపంగల సాటిలేని నన్ను నీ ప్రియసఖిని చేసుకో.'

ఇతి, అసుర-మహిళా-ఉక్తాని, వచనాని, స్మేతా, శృణ్వన్ = అని రాక్షసస్త్రీ చెప్పిన మాటలను చిరునవ్వు నవ్వుతూ వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

14. 'సభార్యాకం మాం త్వం జిగమిషసి కిం? దారరహితం
ప్రజస్యైనం చే మత్సహజ మసపత్నీ విలససి'
వదన్నేవం రక్షః స్త్రియ ముదితకామాం పరిహసన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: స-భార్యాకం, మాం, జిగమిషసి, కిం? = 'భార్యతో ఉన్న నన్ను పొందాలనుకొంటున్నావేమిటి? ...'

దార-రహితం, ఏనం,మత్-సహజం, ప్రజసి చేత్ = ' భార్య లేని నా తమ్ముడిని, వీనిని పొందావంటే...',

అ-సపత్నీ, విలససి = 'సవతి లేనిదానవై వెలిగిపోతావు.'

ఏవం= ఈ విధంగా,

ఉదిత-కామాం, రక్షః-స్త్రియం, పరిహసన్, వదన్ = కామంతో ఉన్న రాక్షసస్త్రీని ఉద్దేశించి పరిహాసిస్తూ మాటలాడుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

15. 'స్వతంత్రం తం త్యక్త్వా ప్రజసి పరతంత్రం కిమితి మాం?
భవార్యస్యార్ధాంగీ తదను చ మయా సేవ్యస' ఇతి
హసన్ భ్రాతు శృణ్వ న్నసురమహిళాయాః ప్రతివచాం-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: స్వతంత్రం, తం, త్యక్త్వా, పరతంత్రం, మాం, కిమితి, ప్రజసి? = 'స్వతంత్రుడైన ఆయనను వదలిపెట్టి, పరతంత్రుడిని నన్ను ఏమనుకొని చేరుతున్నావు?...'

ఆర్యస్య, అర్ధాంగీ, భవ = 'అన్నగారికి భార్యవు కా....'
తదను, మయా, చ, సేవ్యసే = ' ఆ పైన నా సేవనుకూడ అందుకో.' (= నాచేత సేవింప బడుదువు.)
ఇతి, అసుర-మహిళయాః, భ్రాతుః, ప్రతివచనాని, హసన్, శృణ్వన్ = ఈ విధంగా, రాక్షసస్త్రీకి తమ్ముడి సమాధానాలను నవ్వుతూ వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

16\. ' ఇమాం సీతాం హత్వా తవ సహచరీ స్యా' మితి మహీ-
సుతాం ప్రత్యాయాంతీ మసురవనితాం భీకరముఖీం
నిగృ ' హ్యైనాం భ్రాతః కురు వికృతరూపా' మితి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఇమాం, సీతాం, హత్వా, తవ, సహచరీం, స్యాం, ఇతి = ' ఈ సీతను చంపి నీకు సహచరినౌతాను.' అని,
మహీసుతాం, ప్రతి, ఆయాంతీం, భీకరముఖీం, అసుర-వనితాం, నిగృహ్య = సీత మీదకు వస్తున్న భీకరముఖి ఐన రాక్షసస్త్రీని నిలువరించి,
భ్రాతః, ఏనాం, వికృత-రూపాం, కురు. ఇతి వదన్ = 'తమ్ముడూ! ఈమెను వికృతరూపిణిని చేయి.' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

17\. విరూపాం సౌమిత్రిస్స్ఫురదసినికృత్తశ్రుతినసం
ప్రధావంతీ మంతర్విపిన మురురావేణ రుదతీమ్

మనుష్యాదాం పశ్యన్ భియమవనిజాయాః పరిహరన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సౌమిత్రి-స్ఫురత్-అసి-నికృత్త-శ్రుతి-నసాం, విరూపాం = సౌమిత్రియొక్క పదునైన కత్తిచేత ముక్కు చెవులు నరకబడి, వికృతరూప ఐ,

(=నరకబడ్డ ముక్కు చెవులు గలదానిని, వికృతరూపం గలదానిని,)

ఉరు-రావేణ, రుదతీం, అంతః-విపినం, ప్రధావంతీమ్, మనుష్యాదాం, పశ్యన్ = పెద్ద ఎలుగుతో ఏడుస్తూ అడవిలోనికి పారిపోతూఉన్న రాక్షసిని చూస్తూ,

అవనిజాయాః, భియం, పరిహరన్ = సీత భయాన్ని పోగొట్టుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

18. ప్రతీకారానీతా నతికుపితయా శూర్పణఖయా

శరై ర్నిఘ్న న్నుగ్రైః సమితి త్రిశిరోదూషణఖరాన్

చతుర్భిః సాహస్రైః సహ దశభి రేకో నరభుజాం,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అతికుపితయా, శూర్పణఖయా, ప్రతీకార-ఆనీతాన్ = మంక్కిలి కోపించిన శూర్పణఖ (చేత) ప్రతీకారంకోసం తీసుకొనివచ్చిన (తీసుకొనిరాబడిన)

త్రిశిరః-దూషణ-ఖరాన్ = త్రిసురుడిని దూషణుడిని ఖరుడిని, (ఇక్కడ, తి లఘువు.)

దశభిః సహ, చతుర్భిః, నరభుజాం, సాహస్రైః = పదునాలుగు వేల రాక్షసదళాలతో సహ,

(సాహస్రం= వేయి ఉన్న బృందం.)

సమితి, ఉగ్రః,శరైః, ఏకః, నిఘ్నన్ = యుద్ధంలో ఉగ్రుడై ఒక్కడే తన బాణాలతో చంపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

19. జయీ స్థిత్వా హత్వా సమితి ఘటికాభి శ్చ తిసృభిః
నరాదాన్ దుర్ధర్షా, నవనిసుతయా సన్నభినుతః
నిజభ్రాత్రా దివ్యై రపి హృతభయై ర్మౌనినివహైః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దుర్ధర్షాన్, నరాదాన్, సమితి, తిసృభిః, ఘటికాభిః, చ, హత్వా, జయీ, స్థిత్వా = చెనకరాని రక్కసులను,పోరులో మూడు గడియలలోనే చంపి విజయుడై నిలచి,

అవనిసుతయా, నిజ-భ్రాత్రా, హృతభయైః, దివ్యైః, మౌనినివహైః, అపి, = సీతచేత, తమ్మునిచేత, భయంతొలగిన మునులచేత, దేవతలచేత,

అభినుతః, సన్ = పొగడబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

20. ప్రతీకారం కర్తుం స్వసు రవమతేః రాక్షసపతౌ
గతే సాహాయ్యార్థి న్యుదితరుషి మారీచ మసురమ్,
స యం శ్రుత్వైవాభూ- ద్వ్యసు రివ, స భీక్ష్న ద్రిపుహృదాం,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఉదిత-రుషి, రాక్షస-పతౌ, స్వసుః, అవమతేః, ప్రతీకారం, కర్తుం = కోపంవచ్చిన రాక్షసరాజు (రావణుడు), చెల్లెలి అవమానానికి ప్రతీకారం చేయటానికి

సాహాయ్యార్థిని, అసురం, మారీచం, గతే = సాయం కోరుతూ రాక్షసుడైన మారీచుడిని చేరగా,
సః, యం, శ్రుత్వా, ఏవ, వ్యసుః, ఇవ, అభూత్ = వాడు(మారీచుడు), ఎవనినిగురించి వినగానే ప్రాణాలు పోయినట్లు ఐనాడో,
రిపు-హృదాం, భీ-కృత్, సః = శత్రువులమనసులకు భయం గొలిపే ఆ
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

21. భయా ద్రక్షోభర్తు ర్నిజ మపిచ వైరం హృది వహన్
దురాత్మా మారీచో కనకమృగరూపః పరిసరే
యమాక్రష్టుం దృష్టః స జనకసుతేచ్ఛానుగతధీః,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రక్షః-భర్తుః, భయాత్ = రావణుడంటే ఉన్న భయంవలనా,
నిజం, వైరం, అపి, హృది, వహన్, చ = తన పగను కూడ మదిలో పెట్టుకొనీ,
దురాత్మా, మారీచః, కనక-మృగ-రూపః = దుర్మార్గుడైన మారీచుడు, బంగరు జింక రూపంతో
యం, ఆక్రష్టుం, పరిసరే, దృష్టః = ఎవనిని ఆకర్షించటానికి చుట్టుప్రక్కల కనబడ్డాడో,
జనకసుతా-ఇచ్ఛా-అనుగత-ధీః, సః = సీత కోరికనుబట్టి నడచే మనసుగల, ఆ
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

22. అపూర్వం హేమాంగం రుచిర మము మాశ్చర్యజనకమ్
గృహక్రీడార్థం మే హరిణ మధునైవానయ విభో!
ఇతి ప్రేమ్ణా శృణ్వ న్వనితనయాభ్యర్థనవచాం-

స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అపూర్వం, హేమ-అంగం, ఆశ్చర్య-జనకం, రుచిరం, అముం, హరిణం ='మునుపెప్పుడు ఎక్కడా ఉండనిది, బంగరుమేనిది, అచ్చెరువుగొలిపేది సొగసైనది ఐన ఈ జింకను...', గృహ-క్రీడా-అర్థం, మే, అధునా, ఏవ, ఆనయ, విభో!, ఇతి= 'ఇంటిలో ఆడుకోవడానికి నాకు ఇప్పుడే తెచ్చి ఇవ్వు స్వామీ.' అన్న

అవనితనయా-అభ్యర్థన-వచనాని, ప్రేమ్ణా,శృణ్వన్= సీత వేడికోలుమాటలను ప్రేమతో వింటున్న అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

23. శ్రుతః కిం దృష్టః కిం కనకహరిణో మర్త్యజగతి?

ప్రభో మాయైషా స్యాత్ కుటిలమతిమారీచరచితా,

ఇతి భ్రాతుః శృణ్వన్ వచనమపి పశ్యన్చ దయితామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: 'మర్త్య-జగతి, కనక-హరిణః, శ్రుతః, కిం?, దృష్టః, కిం?= ' మానవలోకంలో బంగరు జింకను విన్నామా, చూచామా?( = జింక వినబడ్డదా కనబడ్డదా?)...'

ప్రభో!, ఏషా, కుటిల-మతి-మారీచ-రచితా, మాయా, స్యాత్ , ఇతి = ' స్వామీ! ఇది, వక్రబుద్ధి మారీచుడు కల్పించిన మాయ కావచ్చు.' అని అనే

భ్రాతుః, వచనం, అపి, శృణ్వన్, దయితాం, చ, పశ్యన్ = తమ్ముడి మాటను వింటూనే, భార్యనుకూడ చూస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

24. మృగ శ్చేదానేష్యే త మసుసహితం వా ఉసురహితమ్,

నరాశీ మారీచో యది జనకృతే హన్మి తమపి,

అవన్ సీతాం తిష్ఠ త్వమితి సహజాతం ప్రతి వదన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: 'మృగః, చేత్, తం, అసు-సహితం, వా, అసు-రహితం, వా, ఆనేష్యే ='జింక ఐతే, దానిని సజీవంగాగాని, నిర్జీవంగాగాని తెస్తాను....'

నరాశీ, మారీచః, యది, జనకృతే, తం, అపి, హన్మి = నరభక్షకుడైన మారీచుడైతేగనుక, జనంకొరకు వాడిని చంపనైన చంపుతాను...'

త్వం, సీతాం, అవన్. తిష్ఠ. ఇతి సహజాతం, ప్రతివదన్= ' నీవు సీతను కాపాదుతూ ఉండు.' అని తమ్ముడికి సమాధానం ఇస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

25. క్వచి ద్బాహుగ్రాహ్యం, క్వచి దనతిదూరే స్థిత మివ,

క్వచి ద్దూరే యాంతం, క్వచిదపి తరుచ్ఛన్న మివ చ,

వనే పశ్యన్ మాయాహరిణ మనుధావన్ బహుచిరాత్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: మాయా-హరిణమ్= మాయ జింకను,

క్వచిత్, బాహుగ్రాహ్యం, పశ్యన్ = ఒక్కొక్కసారి (ఒక్కొక్క చోట) చేతికందేటట్లున్నదానినిగాను,

క్వచిత్, అనతిదూరే, స్థితం, ఇవ = ఒక్కొక్కసారి కొద్ది దూరాన ఉన్నట్లు ఉన్నదానినిగాను,

క్వచిత్, దూరే, యాంతం = ఒక్కొక్క సారి, దూరంగా పోతున్న దానినిగాను,

క్వచిత్ అపి, తరు-ఛన్నం, అపి చ, పశ్యన్ = ఒక్కొక్కసారి చెట్లలో మాటుపడ్డదానినిగాను, చూస్తూ

వనే, బహుచిరాత్, అనుధావన్ = అడవిలో చాల సేపు (జింకను) వెంటపడి తరుముతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

26. పరం దూరం నీతః కృతకకనకైణేన సుచిరాత్,

మృగో నాయం మాయీ భవతి పురుషాదః ఖల ఇతి

అమర్షాత్ తం హంతు శరధిశరపుంఖం పరిమృశన్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సుచిరాత్, కృతక-కనక-ఏణేన, పరం, దూరం, నీతః = చాలసేపటికి, మాయ జింకచేత చాల దూరం తీసుకొనిపోబడి (=తీసుకొనిపోబడ్డ),

అయం, మృగః, న. మాయీ, ఖలః, పురుషాదః, భవతి . ఇతి ='ఇది జింక కాదు. మాయావి దుష్టుడు ఐన రాక్షసుడు.' అని,

అమర్షాత్, తం, హంతుం, శరధి-శర-పుంఖం, పరిమృశన్ = కోపంతో, వాడిని చంపటానికి, పొదిలోని బాణపు పిడిని తాకుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

27. శరావిద్ధాం మార్గీం తను మథ విహాయాత్మవపుషా

కుబుద్ధిం మారీచం భువి పతిత ముత్ప్రుత్య గిరివత్,

విలోక్యాంతర్ధ్యాయ న్ననుజవచనం విస్మితమనాః

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, శర-ఆవిద్ధాం, మార్గీం, తనుం, విహాయ = పిమ్మట, బాణం దెబ్బ తాకిన జింక రూపును వదలి,

ఆత్మ-వపుషా, ఉత్పత్య, గిరివత్, భువి, పతితం, కుబుద్ధిం, మారీచం, విలోక్య = తన నిక్కపు శరీరంతో, పైకెగిరి కొండలాగ నేలమీద పడ్డ దుర్బుద్ధి ఐన మారీచుడిని చూచి,

విస్మిత-మనాః, అనుజ-వచనం, అంతః, ధ్యాయన్ = అచ్చెరువుపడ్డ మనసుతో, తమ్ముడి మాటను లోపల తలచుకొంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

28. కృతాక్రోశం సీతే తి తదను చ హా లక్ష్మణ బతే-
త్యరణ్యశ్రవ్యస్వస్వరసదృశకణ్ఠధ్వనిభృతం
సురారాతిం దృష్ట్వా కిమిదమితి చింతాకులమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అరణ్య-శ్రవ్య-స్వ-స్వర-సదృశ-కణ్ఠ-ధ్వని-భృతం = అడవి అంతట వినబడేటట్లు, తన గొంతును పోలిన కంఠస్వరం తాల్చిన (వానిని)

' సీతే, ఇతి, తదను, హా, బత లక్ష్మణ!, ఇతి చ, కృత-ఆక్రోశం = 'సీతా!' అని, ఆ వెనుక 'హా లక్ష్మణా! అయ్యో!' అని ఆర్తరావం చేసిన(వానిని)

సుర-అరాతిం, దృష్ట్వా, కిం ఇదం ఇతి చింతా-ఆకుల-మనాః = రాక్షసుడిని చూచి, 'ఇదేమిటి?' అనే ఆలోచనతో నెంజలిపడ్డ మనసుగల

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

29. వచః సౌమిత్రే స్తత్ ధ్రువ, మసుర ఏవైష విమతిః
పరం త్వస్యైతన్మత్స్వరవిహితమాయావిరవణం,
ప్రియా మే భ్రాతా వా కిమితి మనుతే వేతి విమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సౌమిత్రేః, తత్, వచనం, ధ్రువం. ఏషః, విమతిః, అసురః, ఏవ = 'లక్ష్మణుడు చెప్పిన ఆ మాట నిజం. వీడు మా శత్రువైన రాక్షసుడే.... '

పరం, తు, అస్య, ఏతత్, మత్-స్వర-విహిత-మాయా-విరవణం ='కాని, వీడు నా గొంతుతో పెట్టిన వీడి ఈ దొంగ అరపును.. '

మే, ప్రియా, భ్రాతా, వా, కిం ఇతి, మనుతే, వా ఇతి, విమనాః ='నా భార్యగాని నా తమ్ముడు గాని, ఏమని భావిస్తారో కదా!' అని. మనసు చెదరిన (=చెదరిన మనసుగలవాడు)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

30. నిశమ్యార్తారావం విహితమివ భర్త్రా జనకజా
భియా "ఽఽపన్నో రామో వ్రజ త" మితి సౌమిత్రి మవదత్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భర్త్రా, విహితం, ఇవ, ఆర్త-ఆరావం, నిశమ్య, జనకజా, భియా= భర్త చేసినట్లు ఉన్న ఆర్తనాదాన్ని విని, సీత, భయంతో

రామః, ఆపన్నః, తం, వ్రజ. ఇతి సౌమిత్రిం, అవదత్ ='రాముడు ఆపదలో పడ్డాడు. ఆయనదగ్గరకు పో.' అని లక్ష్మణుడితో అన్నది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

31. న రామస్యాపత్ స్యాత్, భవతి! భవ నిశ్చింతహృదయే-
త్యభీతః సౌమిత్రిః స్థిరమతి రువాచ క్షితిసుతామ్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా உஉయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భవతి! రామస్య, ఆపత్, న, స్యాత్. నిశ్చింత-హృదయా, భవ. ఇతి ='అమ్మా! రాముడికి ఆపద కలుగదు. దిగులులేని మనసుతో ఉండు.' అని,

స్థిరమతిః,సౌమిత్రిః, క్షితిసుతాం,ఉవాచ =నిబ్బరమైన మనసుగల లక్ష్మణుడు సీతతో అన్నాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

32. విపన్నం సౌమిత్రే వ్రజసి న కథం భ్రాతర మితి
క్రుధా உగాదీత్ సీతా పరుషవచనాన్యాకులమనాః
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా உஉయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సౌమిత్రే! విపన్నం, భ్రాతరం, కథం, న, వ్రజసి?' ఇతి ='లక్ష్మణా! ఆపదలో పడ్డ

అన్నదగ్గరకు వెళ్ళవేమిటి?' అని,

ఆకుల-మనాః, సీతా, క్రుధా, పరుష-వచనాని, అగాదీత్ = చెదరిమనసుతో ఉన్న సీత కోపంతో పరుషమైన మాటలు అన్నది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

33. తతః సీతాప్రోక్తాత్యనుచితవచఃఖిన్నహృదయః
ప్రయాతః సౌమిత్రి స్త్వముదితమనాః అగ్రజపథే
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఉఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః = ఆ తరువాత,

సీతా-ప్రోక్త-అతి-అనుచిత, వచః, ఖిన్న-హృదయః =సీత అన్న తగని మాటలకు బాధపడ్డమనసుతో

అ-ముదిత-మనాః, అగ్రజ-పథే, ప్రయాతః = సంతోషంలేని మనసుతో, తన అన్న దారిన వెళ్ళాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

34. క్షణం లబ్ధ్వా రామే తదను చ గతే తస్య సహజే
దశాస్యః సంప్రాప్తః సపది యతిరూపః క్షితిసుతామ్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఒఒయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రామే, గతే, తదను చ, తస్య, సహజే,గతే, క్షణం, లబ్ధ్వా, దశాస్యః = రాముడు వెళ్ళగా, ఆ వెంటనే లక్ష్మణుడు కూడ వెళ్ళగా (సతి సప్తమి), ఆ సందు దొరకించుకొని రావణుడు,
సపది, యతి-రూపః, క్షితిసుతాం, సంప్రాప్తః = వెంటనే యతిరూపంతో సీత దగ్గరకు వచ్చాడు.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

35. యతిం మత్వా రక్షః ప్రియవచన, మాహూయ సదనే
న్యగాదీత్ దత్వార్ఘ్యం సముపవిశతాత్రే త్యవనిజా,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఒఒయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రియ-వచనం, రక్షః, యతిం, మత్వా, సీతా = తీయగా మాటలాడుతున్న రాక్షసుడిని సంన్యాసి అని ఎంచి, సీత,
సదనే, ఆహూయ, అర్ఘ్యం, దత్వా = ఇంటిలోనికి పిలచి, అర్ఘ్యం ఇచ్చి,
అత్ర, ఉపవిశత, ఇతి. న్యగాదీత్ = 'ఇక్కడ కూర్చుండండి.' అని అన్నది.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన

మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

36. కృతాలాపః ప్రోక్తస్వకులనిలయాఖ్యాబలయశాః
సకామః కాంతే త్వ య్యహమితి దశాస్యో భణితవాన్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశాస్యః,కృత-ఆలాపః = రావణుడు, సంభాషణ నడపి(నవాడై),
ప్రోక్త-స్వ-కుల-నిలయ-ఆఖ్యా-బల-యశాః = తన వంశాన్ని, నివాసాన్ని, పేరును, బలాన్ని, కీర్తిని చెప్పి, (=చెప్పబడిన తన వంశం ..... కలవాడై),
కాంతే!, అహం, త్వయి, స-కామః, ఇతి, భణితవాన్ = 'సుందరీ! నేను నీపట్ల కోరికతో ఉన్నాను.' అని అన్నాడు.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

37. భవ త్వం భార్యా మే, వ్రజసి సురభోగా నితి వచో
దశాస్యో భూపుత్రీ మవద దతికామాకులమనాః
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అతికామ-ఆకుల-మనాః, దశాస్యః, భూపుత్రీమ్ = పెల్లు కామంతో మనసు చెదరిన రావణుడు, సీతతో(=సీతనుగురించి/ఉద్దేశించి),

మే, భార్యా, భవ. సుర-భోగాన్, వ్రజసి. ఇతి, వచః, అవదత్ ='నా భార్యవు కా. దేవసుఖాలను పొందుతావు.' అనే మాటను అన్నాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం,ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

38. కుటీవాసో నార్హ స్తవ నివస సౌధేష్వితి వచో
దశాస్యో భూపుత్రీ మవద దతికామాకులమనాః
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అతికామ-ఆకుల-మనాః, దశాస్యః, భూపుత్రీమ్ = పెల్లు కామంతో మనసు చెదరిన రావణుడు, సీతతో(=సీతనుగురించి/ఉద్దేశించి),

కుటీ-వాసః, తవ, అర్హః, న. సౌధేషు, నివస. ఇతి, వచః, అవదత్ = 'గుడిసెలో ఉండటం నీకు తగదు. మేడలలో ఉండు.' అనే మాటను అన్నాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

39. మయా సాకం లంకా నగర మధిగచ్ఛేతి వచనం
దశాస్యో భూపుత్రీ మవద దతికామాకులమనాః
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అతికామ-ఆకుల-మనాః, దశాస్యః, భూపుత్రీమ్ = పెల్లు కామంతో మనసు చెదరిన రావణుడు, సీతతో(=సీతనుగురించి/ఉద్దేశించి),
మయా సాకం, లంకా-నగరం, అధిగచ్ఛ. ఇతి, వచనం, అవదత్='నాతోపాటు లంకానగరం చేరు.' అనే మాటను అన్నాడు.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

40. మదీయా చేత్ సేవ్యా భవసి సురముఖ్యైః రితి వచో
దశాస్యో భూపుత్రీ మవదదతికామాకులమనాః,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అతికామ-ఆకుల-మనాః, దశాస్యః, భూపుత్రీమ్ = పెల్లు కామంతో మనసు చెదరిన రావణుడు, సీతతో(=సీతనుగురించి/ఉద్దేశించి),
మదీయా, చేత్, సుర-ముఖ్యైః, సేవ్యా, భవసి, ఇతి, వచః, అవదత్= 'నాదానవైతేగనుక దేవతాముఖ్యులచేత సేవలందుకొంటావు.' అనే మాటను అన్నాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

41. నరం దీనం రామం త్యజ తవ సుఖాయేతి వచనం
దశాస్యో భూపుత్రీ మవదదతికామాకులమనాః,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అతికామ-ఆకుల-మనాః, దశాస్యః, భూపుత్రీమ్ = పెల్లు కామంతో మనసు చెదరిన రావణుడు, సీతతో(=సీతనుగురించి/ఉద్దేశించి),
తవ, సుఖాయ,నరం, దీనం, రామం, త్యజ. ఇతి, వచనం, అవదత్ = 'నీ సుఖంకోసం, మానవుడు దిక్కులెనివాదు ఐన రాముదిని వదలిపెట్టు.' అనే మాటను అన్నాడు.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

42. దశాస్యోక్తిం శ్రుత్వా ధరణితనయా నిర్జనవనే
రుషా భీత్యా ఽవాదీత్ తమసురపతిం వేపథుమతీ,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: నిర్జన-వనే, దశాస్య-ఉక్తిం, శ్రుత్వా, ధరణితనయా= జనంలేని అడవిలో, రావణుడి మాటను విని సీత,

రుషా, భీత్యా, వేపథుమతీ, తం, అసురపతిం, అవాదీత్ = కోపంతోను భయంతోను వణకుతూ ఆ రాక్షసరాజుతో మాటలాడింది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

43. క్వ రామః క్వ త్వం రే? స మృగపతివత్ త్వం తు వృకవత్,
ధిగల్పం దుష్టం త్వా మితి ధరణిజా దైత్య మవదత్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: 'రామః, క్వ? త్వంక్వ రే? = 'రాముడెక్కడ, నీవెక్కడరా?...'

సః, మృగపతివత్, త్వం తు వృకవత్ = ' ఆయన సింహంవంటి వాడు. నీవు తోడేలువంటి వాడవు.... '

అల్పం, నీచం, త్వాం, ధిక్! = ' అల్పుడవు, చెడ్డవాడవు నీవు. ఛీ!'

ఇతి, ధరణిజా, దైత్యం, అవదత్ =అని, సీత రావణునితో అన్నది.

(సంప్రదాయపద్ధతిలో, 'ధిక్ = నింద యగుగాక' అని అర్థం వ్రాస్తారు.

రావణుడిని దైత్యుడు అనగూడదనుకొంటే, 'ఇతి నరభుగుక్త్వా మహిజయా' అనవచ్చు.)

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

44. ఇదం భాషిత్వా త్వం కథ మసుయుతో యాస్యసి పునః?
ధిగల్పం దుష్టం త్వా మితి ధరణిజా దైత్య మవదత్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఉఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఇదం, భాషిత్వా, అసు-యుతః, కథం, పునః, యాస్యసి? = ' దీనిని/ఈ మాటను అని, ప్రాణాలతో ఎలా మరలి పోతావు?...'

అల్పం, నీచం, త్వాం, ధిక్! = 'అల్పుడవు, చెడ్డవాడవు నీవు. ఛీ!'

ఇతి, ధరణిజా, దైత్యం, అవదత్ =అని, సీత రావణునితో అన్నది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

45. కిము త్వాం కాకుత్స్థ స్త్యజతి సుఖ మత్రాస్తి యది చేత్,
ధిగల్పం దుష్టం త్వా మితి ధరణిజా దైత్య మవదత్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఉఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: యది, కాకుత్స్థః, అత్ర, అస్తి, చేత్, త్వాం, సుఖం, త్యజతి, కిము? = ' ఒకవేళ రాముడు ఇక్కడ ఉంటే గనుక, నిన్ను సుఖంగా పోనిస్తాడా?...'

అల్పం, నీచం, త్వాం, ధిక్! = ' అల్పుడవు, చెడ్డవాడవు నీవు. ఛీ!'
ఇతి, ధరణిజా, దైత్యం, అవదత్ =అని, సీత రావణునితో అన్నది.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

46. సతీం రామ స్యైవం జిగమిషసి హా మృత్యుమివ మాం,
ధిగల్పం దుష్టం త్వా మితి ధరణిజా దైత్య మవదత్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: రే! మృత్యుం, ఇవ, ఏవం, రామస్య, సతీం, మాం, జిగమిషసి = ' చావును కోరినట్లు ఇలా, రాముడి భార్యనైన నన్ను, పొందగోరుతున్నావురా!....'
అల్పం, నీచం, త్వాం, ధిక్! = ' అల్పుడవు, చెడ్డవాడవు నీవు. ఛీ!'
ఇతి, ధరణిజా, దైత్యం, అవదత్ =అని, సీత రావణునితో అన్నది.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

47. అసిం లేక్షి క్షుద్ర! ప్రమృజసి చ సూచ్యా ఽక్షి కుమతే!
ధిగల్పం దుష్టం త్వా మితి ధరణిజా దైత్య మవదత్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: క్షుద్ర! అసిం, లేక్షి = 'లేకివాడ! కత్తిని నాలుకతో నాకుతున్నావు....'

కుమతే! సూచ్యా, అక్షి, ప్రమృజసి =' దుర్బుద్ధీ! సూదితో కంటిని రుద్దకొంటున్నావు...'

అల్పం, నీచం, త్వాం, ధిక్! = ' అల్పుడవు, చెడ్డవాడవు నీవు. ఛీ!'

ఇతి, ధరణిజా, దైత్యం, అవదత్ =అని, సీత రావణునితో అన్నది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

48. తదా క్రుద్ధక్ష్మాజావచన మవకర్ణ్యాసురపతిః

యతే స్త్యక్త్వా రూపం నిజ మభజ దత్యుగ్రవపుషా

తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదా, క్రుద్ధ-క్ష్మాజా-వచనం,అవకర్ణ్య=అప్పుడు, కోపగించిన సీత మాటను పెడచెవినపెట్టి, అసుర-పతిః, యతేః, రూపం, త్యక్త్వా = సంన్యాసిరూపాన్ని వదలి,

అతి-ఉగ్ర-వపుషా,నిజం, రూపం, అభజత్ = కడు వెరపు గొలిపే తన నిజరూపాన్ని ధరించాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

49. దశాస్యై రక్తాక్షైః, ప్రహరణధరై ర్వింశతిభుజైః,

అతిష్ఠద్రుష్టో ఽగ్రే ధరణితనయాయా అసురరాట్,

తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రుష్టః, అసుర-రాత్ = కోపించిన రాక్షసరాజు రావణుడు,

రక్త-అక్షైః, దశాస్యైః, ప్రహరణ-ధరైః, వింశతి-భుజైః = ఎర్రని కన్నులున్న పది ముఖాలతో,

ఆయుధాలను పట్టిన ఇరువది చేతులతో,

ధరణితనయాయాః, అగ్రే, అతిష్ఠత్ = సీత ఎదుట నిలచాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

50. ఖరై ర్యుక్తో దివ్యః ఖరనినదవాన్ రాక్షసపతేః

సమీపే దృశ్యో ఽభూత్ సపది స చ మాయామయరథః

తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దివ్యః, ఖరైః, యుక్తః, ఖర-నినదవాన్ = అమానుషమైనది,ఖరజాతి అశ్వాలను పూన్చినది, కఠోరశబ్దం చేసేది ఐన,

రాక్షస-పతేః,సః, మాయామయరథః, చ, సపది, దృశ్యః, అభూత్= రావణునియొక్క ప్రసిద్ధమైన మాయామయరథం కూడ ఎదుట కనబడ్డది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

51. సువర్ణాలంకారై రరుణవసనాభ్యా మసిధనుః-
శ్శరై ర్యుక్తః సీతా మసురపతి రంకేన జగృహే
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా உஉయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సువర్ణ-అలంకారైః, అరుణ-వసనాభ్యాం, అసి-ధనుః-శరైః, యుక్తః, అసుర-పతిః = బంగారు నగలతోను, ఎర్రని వస్త్రాలతోను, ఖడ్గధనుర్బాణాలతోను ఉన్న రావణుడు,

సీతాం, అంకేన, జగృహే = సీతను సందిటిలో పట్టుకొన్నాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

52. భయేనాక్రోశంతీం రథ మథ సమారోప్య ధరణీ-
సుతాం రక్షోనాథః సముదపత దూర్ధ్వం సహరథః,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా உஉయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, రక్షః-నాథః = ఆ పైన, రాక్షసరాజు రావణుడు,

భయేన, ఆక్రోశంతీం, ధరణీసుతాం, రథం, ఆరోప్య = భయంతో కేకలు వేస్తున్న సీతను రథమ్మీద ఎక్కించుకొని,

సహరథః, ఊర్ధ్వం, సముదపతత్ = రథంతోపాటు పైకి ఎగిరాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

53. పతిం సౌమిత్రిం చ ప్రతి ధరణిజా ఉఽక్రోశ మకరోత్,
పరిత్రాయస్వాసా వపహరతి మాం రావణ ఇతి
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఉఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పతిం ప్రతి, సౌమిత్రిం ప్రతి చ, ధరణిజా = భర్తనుద్దేశించి, లక్ష్మణుడిని ఉద్దేశించి, సీత, అసౌ,రావణః,మాం,అపహరతి,ఇతి='ఈ/ఇడుగో రావణుడు నన్ను ఎత్తుకొని పోతున్నాడు.' అని ఆక్రోశం, అకరోత్ = కేకలు పెట్టింది.

(ఇడుగో అడుగో అనే వ్యావహారికరూపాలకు, వీడుగో వాడుగో అనేవి గ్రాంథికరూపాలు.)

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

54. జటాయుః శ్రుత్వా తా నవనితనయా ఉఽ క్రందనరవాన్

తరో రుడ్డీయాగాత్ సఖిసుతసతీం త్రాతుమభయః
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తాన్, జనకతనయా-ఆక్రందన-రవాన్, శ్రుత్వా, జటాయుః = ఆ సీత ఆర్తనాదాలను విని జటాయువు,

తరోః, ఉడ్డీయ, సఖి-సుత-సతీం త్రాతుమ్, అభయః, అగాత్/ఆగాత్ = చెట్టునుండి పైకెగిరి, మిత్రుని కోడలిని కాపాడటానికి నిర్భయుడై వెళ్ళాడు/వచ్చాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

55. నిషిధ్యన్ దుష్కార్యం పరజనకళత్రాపహరణం
కృతం రక్షోభర్త్రా జరఠపతగో ఽభాషత బహు ,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రక్షః-భర్త్రా, కృతం, పర-జన-కళత్ర-అపహరణం, దుష్కార్యం, నిషిద్ధ్యన్ = రాక్షసరాజు చేసిన ( = ... చేత చేయబడినదానిని) పరభార్యాహరణం అనే చెడుపనిని నిషేధిస్తూ/ తగదంటూ,

జరఠపతగః, బహు, అభాషత = ముదుసలి పక్షి చాల మాటాడింది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

56. ప్రయాంతం వైదేహ్యా సరయ మవకర్ణ్యాత్మవచనా-
న్యరే తిష్ఠే త్యుక్త్వా న్యరుణ దసురం పక్షికులరాట్
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఆత్మ-వచనాని, అవకర్ణ్య, వైదేహ్యా, సరయం, ప్రయాంతం, అసురం= తన మాటలను వినిపించుకొనక సీతతోపాటు వేగంగా పోతున్న రాక్షసుడిని,

అరే, తిష్ఠ. ఇతి. ఉక్త్వా,పక్షిరాత్, న్యరుణత్= 'ఒరేయ్! ఆగు.' అని పలికి, పక్షిరాజు అడ్డగించాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

57. తతః సంగ్రామో ఽభూ దసురపతినోగ్రాయుధభృతా
ఖగేశస్య త్రోటీచరణనఖపక్షాయుధవతః
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః = అంతట,

ఉగ్ర-ఆయుధ-భృతా, అసుర-పతినా = భీకరమైన ఆయుధాలు తాల్చిన రాక్షసరాజుతో,

త్రోటీ-చరణ-నఖ-పక్ష-ఆయుధవతః, ఖగేశస్య = ముక్కు, కాలిగోళ్ళు, రెక్కలు ఆయుధాలుగా ఉన్న పక్షిరాజుకు

సంగ్రామః, అభూత్ = యుద్ధం జరిగింది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

58. ఖగః పక్షోద్ధూతప్రతిభటశర స్తీక్ష్ణనఖరై-
ర్వ్రణాన్ సర్వేష్వంగే ష్వపిచ దశవక్త్రస్య కృతవాన్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఒఒయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పక్ష-ఉద్ధూత-ప్రతిభట-శరః, ఖగః = రెక్కలతో ఎదిరి బాణాలను తూలగొట్టిన పక్షి, (=తూలగొట్టబడిన బాణములుగలది)

తీక్ష్ణ-నఖరైః, దశవక్త్రస్య, సర్వేషు, అంగేషు, అపి, వ్రణన్, కృతవాన్ = వాడి గోళ్ళతో రావణుడి శరీరభాగాలన్నిటిమీద గాయాలు చేసింది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

59. జటాయుర్విధ్వస్తే ధనుషి చ రథాదౌ పరికరే

దశాస్య శ్చిచ్ఛేద ప్రసభ మసినా తస్య గరుతౌ
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: ధనుషి చ, రథ-ఆదౌ, పరికరే, చ, జటాయుః-విధ్వస్తే = విల్లు, రథం మున్నగు యుద్ధసామగ్రి, జటాయువుచేత ధ్వంసం కాగా (=విధ్వస్తం చేయబడగా) (సతి సప్తమి), దశాస్యః, ప్రసభం, అసినా, తస్య, గరుతౌ, చిచ్ఛేద = రావణుడు కత్తితో గబాలున దాని (జటాయువుయొక్క) రెక్కలను నరికాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

60. పరిక్షీణప్రాణే పతితవతి వృద్ధే ఖగపతౌ
గృహీత్వా వైదేహీ మభజదసురో వ్యోమపదవీమ్,
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: వృద్ధే, ఖగ-పతౌ, పరిక్షీణ-ప్రాణే, పతితవతి = ముదుసలి పక్షిరాజు కడబట్టిన ప్రాణాలతో పడిపోగా (సతి సప్తమి),

అసురః, వైదేహీం, గృహీత్వా, వ్యోమ-పదవీమ్, అభజత్ = రావణుడు, సీతను పట్టుకొని ఆకాశమార్గానికి పోయాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

61. తథా హృత్వా ఽఽత్మానం జరఠ మపి హత్వా ఖగపతిం
ద్యుమార్గే గచ్ఛంతం జనకతనయా ఽనింద దసురమ్
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా, హృత్వా, ఆత్మానం, జరఠం, ఖగ-పతిం, అపి, హత్వా = ఆ విధంగా, తనను అపహరించి, వృద్ధ పక్షిరాజును కూడ చంపి,

ద్యు-మార్గే, గచ్ఛంతం, అసురం, సీతా, అనిందత్ = ఆకాశమార్గాన పోతున్న రావణుడిని, సీత తిట్టింది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

62. హృతా రక్షోనీతా బహు చ విలపంతీ జనకజా
దదర్శాద్రేః శృంగే కపికులవరాన్ పంచ సహితాన్
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రక్షః-హృతా, నీతా, బహు, చ, విలపంతీ,సీతా =రావణుడు అపహరించి తీసుకొనిపోయిన సీత మిక్కిలి ఏడుస్తూ,

అద్రేః, శృంగే, సహితాన్, కపి-కుల-వరాన్, పంచ, దదర్శ = కొండ కొమ్మున, కలిసి ఒకచోట ఉన్న కపిముఖ్యులను ఐదుగురిని చూసింది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

63. ఇమే శంసేయు ర్మాం రఘుకులవరాయే త్యవనిజా

పటే భూషా న్యస్య ప్లవగపతిషు ప్రాక్షిప దధః

తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఇమే, రఘుకుల-వరాయ, మాం, శంసేయుః, ఇతి, అవనిజా = 'వీళ్ళు రాముడికి నాగురించి చెపుతారు.' అని, సీత,

పటే, భూషాః, న్యస్య, అధః, ప్లవగపతిషు, ప్రాక్షిపత్ = వస్త్రంలో నగలను పెట్టి క్రిందకు ఆ కపిముఖ్యులమీదకు విసరివేసింది.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

64. తథా హృత్వా నీత్వా ధరణితనయాం పంక్తివదనః

స్వపుర్యాం లంకాయాం సలిలనిధిమధ్యే నిహితవాన్
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఉఉయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా, పంక్తివదనః, ధరణితనయాం, హృత్వా, నీత్వా =ఆ విధంగా రావణుడు సీతను హరించి తీసుకొనిపోయి

సలిలనిధి-మధ్యే, స్వ-పుర్యాం, లంకాయాం, నిహితవాన్ = సముద్రంమధ్య తన నగరమైన లంకలో ఉంచాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

65. దినా దస్మాన్మాం త్వం నతు భజసి వర్షేణ యది చేత్,
న జీవిష్యస్యేవే త్యభణదసురో భూమితనయామ్
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఉఉయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అస్మాత్, దినాత్, వర్షేణ, త్వం, మాం, భజసి నతు చేత్, జీవిష్యసి న ఏవ = 'ఈ నాటినుండి ఏడాదిలోపల నీవు నన్ను పొందకుంటే గనుక, బ్రదుకనే బోవు.'

ఇతి, అసురః, భూమితనయాం, అభణత్ = అని రావణుడు సీతతో అన్నాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

66. అశోకాఖ్యోద్యానే బహువిటపిరమ్యే దశముఖో
న్యధాత్ రక్షఃస్త్రీభిః ప్రతికలవృతాం భూమితనయామ్.
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశముఖః, బహు-విటపి-రమ్యే, అశోక-ఆఖ్య-ఉద్యానే =రావణుడు, పెక్కు చెట్లతో అందంగా ఉన్న అశోకం అనే పేరున్న తోటలో,

రక్షః-స్త్రీభిః, ప్రతికల-వృతాం, భూమితనయాం, న్యధాత్ = రాక్షసస్త్రీలు అనుక్షణం చుట్టుకొని ఉండేటట్లు సీతను ఉంచాడు.

తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

67. అపి జ్ఞాతా రామో విజనవిపినే మా మపహృతాం,
అపి ప్రాప్స్యత్యత్రే త్యభవ దతిఖిన్నా ధరణిజా
తదజ్ఞాత్వా శీఘ్రం వికలమనసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: విజన-విపినే, అపహృతాం, మాం, రామః, అపి జ్ఞాతా? ='ఎవరూ లేని అడవిలో నేను అపహరించబడ్డానని రాముడు తెలుసుకొంటాడా!?...'

అపి,అత్ర, ప్రాప్స్యతి ='ఇక్కడకు వస్తాడా!?'
ఇతి, ధరణిజా, అతిఖిన్నా, అభవత్ = అని, సీత ఎంతో దిగులు పడ్డది.
తత్, అజ్ఞాత్వా, వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = అది తెలియక, వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

68. హతే మారీచే తత్కృతవిరవణాకర్ణనభియా
కథంభూతా సీతా కిమథ మనుతే లక్ష్మణ ఇతి
హృది ధ్యాయన్ శీఘ్రం వికలమనసా ఉఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మారీచే, హతే = మారీచుడు హతుడుకాగా (సతి సప్తమి),
తత్-కృత-విరవణ-ఆకర్ణన-భియా = 'వాడు పెట్టిన అరపులను విన్న భయంతో...'
సీతా, కథంభూతా? అథ, లక్ష్మణః, కిం, మనుతే? = ' సీత ఏమైందో! ఇక లక్ష్మణుడు ఎలా భావిస్తాడో!'
ఇతి, హృది, ధ్యాయన్ = అని మనసులో అనుకొంటూ
వికల-మనసా, శీఘ్రం, నిజ-కుటీం, ఆయాన్ = వికలమైన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

69. బహూన్యాలోక్యాధ్వ న్యశుభశకునా న్యస్తిమితధీః

కిమేషాం దుష్టానాం భవతి శకునానాం ఫలమితి
హృది ధ్యాయన్ సీతాం ప్రతి ధృతభియా ఉఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: అధ్వని, బహూని, అశుభ-శకునాని, ఆలోక్య, అ-స్తిమిత-ధీః = దారిలో చాల చెడు శకునాలను చూచి, మనసు చెదరి(నవాడై),
ఏషాం, దుష్టానాం, శకునానాం, ఫలం, కిం, భవతి? ఇతి, హృది, ధ్యాయన్ ='ఈ దుఃశకునాల ఫలితం ఏమిటి?' అని మనసులో అనుకొంటూ,
సీతాం ప్రతి, ధృత-భియా, నిజ-కుటీం, ఆయాన్ = సీతనుగురించి భయపడుతూ తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

70. హఠా ద్దూరే దృష్ట్వా లఘుగమన మాయాంత మనుజం
విహాయైకాం సీతా మయమిహ సమాగచ్ఛతి కథం
ఇతి ధ్యాయన్ శీఘ్రం వికలమనసా ఉఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: హఠాత్, దూరే, లఘు-గమనం, ఆయాంతం, అనుజం, దృష్ట్వా = అకస్మాత్తుగా, దూరాన, గబగబ నడచివస్తున్న తమ్ముడిని చూచి,
సీతాం, ఏకాం, విహాయ, అయం, ఇహ, సమాగచ్ఛతి, కథం = 'సీతను ఒక్కదానిని వదలిపెట్టి, ఇతడు ఇక్కడకు ఎట్లా/ఎందుకు వస్తున్నాడు?'
ఇతి, ధ్యాయన్, వికలమనసా, శీఘ్రం, నిజకుటీమ్, ఆయాన్ = అని మనసులో అనుకొంటూ,

చెదరిన మనసుతో తొందరగా తన కుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

71. తథా ప్రాప్తం దృష్ట్వా విముద మనుజం నిష్ప్రభముఖం
కిమర్థం వైదేహీ మసురనిలయే నిర్జనవనే
పరిత్యజ్యాయాత స్త్వ? మపి సుఖినీ సాన్వి ?తి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: విముదం, నిః-ప్రభ-ముఖం,తథా, ప్రాప్తం, అనుజం = నిరుత్సాహంగా కళతప్పిన ముఖంతో అలా వచ్చిన తమ్ముడిని చూచి
అసుర-నిలయే, నిర్జన-వనే, వైదేహీం, పరిత్యజ్య, కిమర్థం, ఆయాతః, త్వం? = 'రాక్షసులకు నెలవైన నిర్మనుష్యమైన అడవిలో సీతను వదలి, ఏం పనిమీద వచ్చావు నీవు?...'
సా, అపి, సుఖినీ? ఇతి, వదన్ = ' ఆమె క్షేమంగానే ఉన్నదిగదా!' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

72. శ్రుతే హా సీతేతి స్వరమివ తవాలంబ్య నదితే
మహాత్యాక్రందే త్వాం ప్రతి భయముపేతా జనకజా
ఇతి భ్రాతుః శృణ్వ న్నవనితనయావర్తనవచాం-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తవ, ఇవ, స్వరం, ఆలంబ్య, హా, సీతే, ఇతి, మహతి, ఆక్రందే,నదితే, శ్రుతే = ' నీ స్వరం వంటి స్వరం పెట్టి, 'అయ్యో! సీతా! ' అనే పెద్ద ఆక్రందనపు శబ్దం వినబడగా.. '

త్వాం,ప్రతి, జనకజా, భయం, ఉపేతా.= 'నీ విషయమై సీత భయపడ్డది. ( = భయమును పొందినది)'

ఇతి, భ్రాతుః అవనితనయా-వర్తన-వచాంసి, భ్రాతుః, శృణ్వన్ = అని, తమ్ముడియొక్క, సీతా ప్రవర్తనవిషయమైన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

73. అహో! మాం చ త్వాం చ ప్రతి కృతవిరావో మమ పతిః
విపన్నః కిం స ? త్వం వ్రజ తమితి మాం సోదితవతీ, (సా+ఉదితవతీ)
ఇతి భ్రాతుః శృణ్వ న్నవనితనయావర్తనవచాం-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అహో!, మాం, చ, త్వాం, చ, ప్రతి, మమ, పతిః, కృత-విరావః = " 'అమ్మో! నిన్ను నన్ను ఉద్దేశించి, నా భర్త కేకలు పెట్టాడు...(=చేయబడిన విరావం గలవాడు)'

సః, విపన్నః, కిం? త్వం, తం, వ్రజ. ఇతి, సా. మాం, ఉదితవతీ = 'ఆయన ఆపదలోపడ్డాడేమో! నీవు ఆయనదగ్గరకు వెళ్ళు.' అని ఆమె(సీత) నాతో అన్నది."

ఇతి, భ్రాతుః అవనితనయా-వర్తన-వచాంసి, భ్రాతుః, శృణ్వన్ = అని, తమ్ముడియొక్క, సీతా ప్రవర్తనవిషయమైన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

74. న తే భర్తా భీరు, ర్విపదితి న తస్య ప్రభవతి,

స్వరో ఽయం నో తస్యే త్యహ మపి తదా తాం భణితవాన్,
ఇతి భ్రాతుః శృణ్వ న్నవనితనయావర్తనవచాం-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తే, భర్తా, భీరుః, న. తస్య, విపత్, ఇతి, భవతి, న = “ 'నీ భర్త పిరికివాడు కాడు. ఆయనకు ఆపద అనేది కలుగదు…'

అయం, స్వరః, తస్య, న. ఇతి, అహం అపి, తదా, తాం, భణితవాన్= ' ఈ గొంతు ఆయనది కాదు.' అని నేనూ అప్పుడు ఆమెకు చెప్పాను.'

ఇతి, భ్రాతుః అవనితనయా-వర్తన-వచాంసి, భ్రాతుః, శృణ్వన్ = అని, తమ్ముడియొక్క, సీతా ప్రవర్తనవిషయమైన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

75. తథాప్యత్యంతం సా భయవివశధీ ర్మాం ప్రతి బహూ-
న్యవోచ ద్దుర్వాక్యా న్యసకృ దవిషహ్యాణి బహుధా
ఇతి భ్రాతుః శృణ్వ న్నవనితనయావర్తనవచాం-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా అపి, భయ-వివశ-ధీః, సా, మాం ప్రతి = 'ఐనాగాని, భయంతో మనసు వశం తప్పిన ఆమె, నన్నుగురించి.. '

అవిషహ్యాణి, దుర్వాక్యాని, బహూని, అసకృత్, అవోచత్ =' సైపరాని చెడు మాటలను పెక్కింటిని పెక్కు మార్లు అన్నది.'

ఇతి, భ్రాతుః అవనితనయా-వర్తన-వచాంసి, భ్రాతుః, శృణ్వన్ = అని, తమ్ముడియొక్క, సీతా ప్రవర్తనవిషయమైన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

76. నతే మాతః శంకా స్త్వసురకృతమాయేయ మఖిలా
క్షణా ద్రామో ఒత్రాయా త్యభయమితి సీతా మకథయమ్,
ఇతి భ్రాతుః శృణ్వ న్నవనితనయావర్తనవచాం-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మాతః, తే, శంకా, న, అస్తు. ఇయం, అఖిలా, అసుర-కృత-మాయా = " 'తల్లీ! నీకు జంకు అక్కరలేదు. ఇదంతా రాక్షసులు చేసిన మాయ...'

క్షణాత్, రామః, అత్ర, ఆయాతి. అభయం. ఇతి, సీతాం, అకథయమ్= 'క్షణం లో రాముడు ఇక్కడకు వస్తాడు. భయం లేదు.' అని నేను సీతకు చెప్పాను."

ఇతి, భ్రాతుః అవనితనయా-వర్తన-వచాంసి, భ్రాతుః, శృణ్వన్ = అని, తమ్ముడియొక్క, సీతా ప్రవర్తనవిషయమైన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

77. అనార్య! క్రూరాత్మన్! జిగమిషసి మాం భ్రాతరి హతే,
రిపుః ప్రచ్ఛన్న స్త్వం న హిత ఇతి సా నిందితవతీ,
ఇతి భ్రాతుః శృణ్వ న్నవనితనయావర్తనవచాం-
స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక:  అనార్య! క్రూరాత్మన్! భ్రాతరి, హతే, మాం, జిగమిషసి = “ 'దుశ్శీలుడా! క్రూరుడా! అన్న మరణిస్తే (సతి సప్తమి), నన్ను పొందాలనుకొంటున్నావు...'

త్వం, ప్రచ్ఛన్నః, రిపుః, హితః, న, ఇతి,సా, నిందితవతీ = 'నీవు గూఢంగా ఉన్న శత్రువవు. మేలుకోరేవాడవు కావు' " , అని ఆమె నిందించింది.

ఇతి, భ్రాతుః అవనితనయా-వర్తన-వచాంసి, భ్రాతుః, శృణ్వన్ = అని, తమ్ముడియొక్క, సీతా ప్రవర్తనవిషయమైన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

78. అశక్తో ఉహం సోఢుం శ్రవణకటువాక్యా న్యనుచితా-

న్యహేతూ న్యార్యాయా స్త్వదనుసరణాయాగత ఇహ

ఇతి భ్రాతుః శృణ్వ న్నవనితనయావర్తనవచాం-

స్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక:  ఆర్యాయాః,అహేతూని, అనుచితాని, శ్రవణ-కటు-వాక్యాని = 'వదినయొక్క నిష్కారణమైన, అనుచితమైన చెవులకు కటువైన వాక్యాలను...'

సోఢుం, అశక్తః, అహం =  సైపజాలని నేను...'

త్వత్-అనుసరణాయ, ఇహ, ఆగతః = నీ వెంట వద్దామని ఇక్కడకు వచ్చాను.'

ఇతి, భ్రాతుః అవనితనయా-వర్తన-వచాంసి, భ్రాతుః, శృణ్వన్ = అని, తమ్ముడియొక్క, సీతా ప్రవర్తనవిషయమైన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

79. సమర్థం మాం జానన్నపి వికృతరక్షోనిహననే

పతిక్షేమార్తస్త్రీవచనకుపితో ఉప్యర్హసి నహి
విహాతుం తామేకాం త్వమితి సహజాతం ప్రతివదన్-
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: వికృత-రక్షః-నిహననే, మాం, సమర్థం, జానన్, అపి= ' వికృతరూపులైన రాక్షసులను చంపటానికి నేను సమర్థుడను అని తెలిసి కూడ.. '

పతి-క్షేమ-ఆర్త-స్త్రీ-వచన-కుపితః, అపి, త్వం = 'భర్త క్షేమంగురించి బాధపడుతున్న స్త్రీ మాటలకు కోపగించుకొన్నాగాని, నీవు.. '

తాం, ఏకాం, విహాతుం, అర్హసి నహి? ఇతి, సహజాతం ప్రతి, వదన్ ='ఆమెను ఒక్కతెను వదలి రాదగదు కదా!' అని తమ్ముడితో అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

80. అకృత్వా చా ఽఽజ్ఞాం మే, పరిగణయతా స్త్రీజనవచః,
త్వయా సౌమిత్రే యత్కృత మిద మసాధ్వేవ నితరామ్,
బ్రువ న్నేవం భ్రాత్రా సహ చ సహసా ఽఽయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సౌమిత్రే! మే, ఆజ్ఞాం, అకృత్వా, చ = 'లక్ష్మణా! నా ఆనతిని చేయక, పైగా..'

స్త్రీ-జన-వచః, పరిగణయతా, త్వయా, యత్, కృతం, ఇదం, నితరాం, అసాధు, ఏవ = ' ఆడువారి మాటలను పట్టించుకొంటూ నీవు చేసిన ఈ పని, ఏ మాత్రం మంచిది కానేకాదు.'

ఏవం, బ్రువన్, భ్రాత్రా చ సహ, సహసా, నిజ-కుటీమ్, ఆయాన్ = ఈ విధంగా అంటూ, తముడితోపాటు త్వర త్వరగా తనకుటీరానికి వస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

81. మహత్ ధృత్వా ఉస్మాభిః ఖరవధభవం వైర మసురాః
న కచ్చి త్తాం లబ్ధా మహృషత బలాన్మత్సహచరీమ్,
బ్రువ న్నేవం భ్రాత్రా సహ చ సహసా ఉఉయాన్ నిజకుటీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అసురాః, అస్మాభిః, ఖర-వధ-భవం,మహత్, వైరం, ధృత్వా = 'రాక్షసులు మనతో, ఖరవధవలన వచ్చిన తీవ్రమైన పగ పెట్టుకొని (దానికారణంగా)..,
లబ్ధాం, తాం, మత్-సహచరీమ్, బలాత్, అహృషత, న కచ్చిత్? =' దొరకిన నా భార్యను బలవంతంగా అపహరించలేదు గదా!'
ఏవం, బ్రువన్, భ్రాత్రా చ సహ, సహసా, నిజ-కుటీమ్, ఆయాన్ = ఈ విధంగా అంటూ, తముడితోపాటు త్వర త్వరగా తనకుటీరానికి వస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

82. సహ భ్రాత్రా గత్వా ఉవసథ ముటజాగ్రే ప్రియసతీ-
మదృష్ట్వా, దృష్ట్వాథోటజమపి మహీజావిరహితమ్,
క్వ మే సీతా యాతా కిమిదమితి శంకాకులమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భ్రాత్రా సహ, అవసథం,గత్వా = తముడితో పాటు ఇంటికి పోయి,

ఉటజ-అగ్రే, ప్రియసతీం, అదృష్ట్వా = కుటీరం ముందు భార్య కనబడకపోగా ( = భార్యను చూడక),

ఉటజం, అపి, మహీజా-విరహితం, దృష్ట్వా = కుటీరంలో కూడ సీత కనబడకపోగా ( = కుటీరాన్ని కూడ సీత లేని దానినిగానే చూచి),

క్వ, యాతా, మే, సీతా, కిం, ఇదం, ఇతి, శంకా-ఆకుల-మనాః = 'ఎక్కడకు పోయింది నా సీత? ఏమిటి ఇది?' అని శంకతో మనసు చెదరిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

83. బహి ర్గేహస్యాంతః పునరపిసమీక్ష్య, క్షితిసుతా
మదృష్ట్వా, 'హా భ్రాత స్త్వయి మయి చ గేహా దపగతే
హృతా సా రక్షోభిః కిము? కిమశితా వేతి విలపన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పునః అపి, గేహస్య, అంతః, బహిః, సమీక్ష్య, క్షితిసుతాం, అదృష్ట్వా = మరల ఇంటిలోపల బయటకూడ పరిశీలించి, సీతను కానక,

హా! భ్రాతః, త్వయి, మయి చ, గేహాత్, అపగతే = 'అయ్యో! తమ్ముడూ! నీవు నేను కూడ ఇంటినుండి తొలగిపోగా... ( సతి సప్తమి)'

సా, రక్షోభిః, హృతా, కిము? అశితా, కిము వా, ఇతి, విలపన్ ='ఆమెను రాక్షసులు అపహరించారో ఏమో! లేక తిన్నారో ఏమో!' అని విలపిస్తున్న (=రాక్షసులచేత హరించబడ్డదో? తినబడ్డదో?)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

84. కిమేషా లీనా వా క్వచిదపి పరీహాసచతురా,

నదీం యాతా స్నాతుం కి? మథ కుసుమార్థం కిముగతా?

విహారార్థం యాతా కిము వనమితి వ్యాకులమనాః

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పరీహాస-చతురా, ఏషా, క్వచిత్ అపి, లీనా వా? = ' మేలమాడటంలో నేర్పరి ఐన ఈ సీత, ఎక్కడన్నా దాగుకొన్నదో ఏమో?..'

స్నాతు, నదీం, యాతా, కిం, వా = 'స్నానం చేయటానికి నదికి ఎమైన పోయిందో ఎమో? ...'

అథ, కుసుమ-అర్థం, గతా, కిము? = 'లేదా పువ్వులకోసం ఎమైన పోయిందేమో?.. '

విహార-అర్థం, వనం, యాతా, కిము, ఇతి, వ్యాకుల-,మనాః ='విహరించటానికి అడవిలోనికి పోయిందా ఏమి?' అని మనసు కలవరపడిఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

85. ప్రియే క్రీడాలీనా ఉసి యది భవ దృశ్యేతి చ వదన్

ప్రియా దృష్టా సీతా మమ కిమితి పృచ్ఛన్ మృగతరూన్

వ్రజన్ తిష్ఠన్ భ్రామ్యన్ క్వ ఖలు మమ సీతేతి విలపన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రియే! క్రీడా-లీనా, యది, దృశ్యా, భవ. ఇతి, వదన్ = 'ప్రియా! ఆటపట్టించటానికి దాగుకొని ఉంటేగనుక కంటబడు.' అని అంటూ,

మమ, ప్రియా, సీతా, దృష్టా, కిం, ఇతి మృగ-తరూన్, పృచ్ఛన్ ='నా భార్య సీత కనబడ్డదా?' అని మృగాలనూ చెట్లనూ అడుగుతూ,

వ్రజన్, తిష్ఠన్, భ్రామ్యన్, మమ, సీతా, క్వ, ఖలు, ఇతి, విలపన్ = నడుస్తూ,ఆగుతూ, అటు ఇటు తిరుగుతూ, 'నా సీత ఎక్కడబ్బా!' అని విలపిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

86. న తే యుక్తః శోకః ప్రకృతిజనవన్మా భజ భియం,
సరో వా స్రోతో వా విపినమపి సా స్యాద్గతవతీ
వ్రజాన్విష్యావస్తా మితి సహభువా ఽఽశ్వాసితమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తే, శోకః, యుక్తః, న. ప్రకృతి-జనవత్, భియం, మా,వ్రజ = 'నీకు శోకం తగదు. సాధారణమనుజుడిలాగ భయపడవద్దు...'

సా, సరః, వా, స్రోతః, వా, విపినం, అపి వా, గతవతీ, స్యాత్.= 'ఆమె సరస్సుకో నదికో అడవిలోనికో పోయి ఉండవచ్చు...'

తాం, అన్విష్యావః, వ్రజ. ఇతి, సహభువా, ఆశ్వాసిత-మనాః =' ఆమెను వెదకుదాం, పద.' అని తమ్మునిచేత ఓదార్చి తేర్చబడ్డ మనసుగల

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

87. తతో లబ్ధ్వా ధైర్యం సహజవచనైః పర్ణసదనా-
ద్గతః ప్రాంతే దూరే తరుగిరిగుహాగుల్మసరితః
క్వ సీతే వీక్షే త్వా? మితి మృగయమాణః ప్రియసతీమ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః, సహజ-వచనైః, ధైర్యం, లబ్ధ్వా, పర్ణ-సదనాత్, = అంతట, తమ్ముడి మాటలతో ధైర్యం తెచ్చుకొని, పర్ణశాలనుండి

ప్రాంతే, దూరే = దగ్గరలోను, దూరంగాను,

తరు-గిరి-గుహా-గుల్మ, సరితః, గతః = చెట్లను కొండలను. గుహలను, పొదలను, నదులను, చేరి (నవాడై),

సీతే,త్వాం, క్వ, వీక్షే? ఇతి. ప్రియ-సతీం, మృగయమాణః = ' సీతా! నిన్ను ఎక్కడ చూస్తాను?' అని (అంటూ) ప్రియమైన భార్యను వెదకుకొంటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

88. మృగాణాం చేష్టాభిః ససలిలదృశాం దక్షిణదిశాం
ప్రతి స్వై రాలోకై ర్ద్యుపథ మవనీం చాపి దిశతాం,
దిశం లబ్ధ్వా, భ్రాత్రా సపది పదవీం తామనుసరన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: స్వైః, ఆలోకైః, దక్షిణ-దిశంప్రతి, ద్యు-పథం, అవనీం, చ, అపి, దిశతాం = తమ చూపులతో దక్షిణదిక్కువైపు ఆకాశమార్గాన్ని, నేలను చూపుతున్న,

స-సలిల-దృశాం, మృగాణాం, చేష్టాభిః, దిశం, లబ్ధ్వా = నీరునిండినకళ్ళతో ఉన్న మృగాల చేష్టలవలన సూచనను అందుకొని,

సపది, భ్రాత్రా, తాం, పదవీం, అనుసరన్ = వెంటనే, తమ్ముడితోపాటు ఆ దారినిబట్టి పోతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

89. విలోక్యాసృగ్బిందూన్ కుసుమనిచయం హారశకలా-

న్యపాకీర్ణా న్యుర్వ్యాం , ధరణితనయాయా ఇతి విదన్
నకచ్చిత్ సీతా మే నరభుగశితా వేతి విలపన్
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: ఉర్వ్యాం,అస్సృక్-బిందూన్, కుసుమ-నిచయం = నేలమీద రక్తపు చుక్కలను, పూల పోగును,
అపాకీర్ణాని, హార-శకలాని, విలోక్య = చెదరి పడి ఉన్న ముత్యాల గొలుసుల ముక్కలను, పరికించి,
ధరణితనయాయాః,ఇతి,విదన్ = సీతవి అని తెలుసుకొంటూ
మే, సీతా, నర-భుక్-అశితా, వా, న,కచ్చిత్, ఇతి, విలపన్ = ' ఒకవేళ, నా సీత నరభక్షకులైన రాక్షసులచేత తినబడలేదుగదా!' అని విలపిస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

90. ధను శ్ఛిన్నం, భగ్నం రథ, మిషుధియుగ్మం శకలితం,
నియంతారం దృష్ట్వా నిహతపతితం ప్రగ్రహధరమ్,
మహ చ్చాంఘ్రే శ్చిహ్నం, ధ్రువమపహృతా సేతి విలపన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: ఛిన్నం, ధనుః, భగ్నం, రథం, శకలితం,ఇషుధి-యుగ్మం = తునిగిన వింటిని, విరిగిన రథాన్ని, ముక్కలైన అంబులపొది జంటను,
ప్రగ్రహ-ధరం, నిహత-పతితం, యంతారం, మహత్. అంఘ్రి-చిహ్నం, చ, దృష్ట్వా= పగ్గాలను పట్టుకొని చచ్చి పడి ఉన్న సారథిని, పెద్ద అడుగు జాడను, చూచి,

ధ్రువం. సీతా, అపహృతా, ఇతి, విలపన్ = 'తప్పక సీత అపహరించబడ్డది.' అని విలపిస్తున్న అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

91. తతో ఉప్యగ్రే గత్వా పథి రుధిరసిక్తం నిపతితం
జటాయుం దృష్ట్వా ' ఉసౌ నరభుగధమో మత్ప్రియసతీం
అశిత్వా త్రాఽఽసీనః సుఖ మివ నిహన్యా' మితి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పథి, తతః, అపి, అగ్రే, గత్వా = దారిన ఇంకా ముందుకు పోయి,

రుధిర-సిక్తం, నిపతితం, జటాయుం, దృష్ట్వా = రక్తంతో తడిసి పడిపోయి ఉన్న జటాయువును చూచి,

అసౌ, నర-భుక్-అధమః, మత్-ప్రియ-సతీం, అశిత్వా = 'ఈ రాక్షసాధముడు, నా ప్రియభార్యను తిని...'

అత్ర, సుఖం, ఆసీనః, ఇవ. హన్యాం, ఇతి, వదన్ = ' ఇక్కడ హాయిగా కూర్చున్నట్లున్నాడు. చంపుతా(వీడిని)' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

92. అహో! నాహం రక్షో రఘువర! జటాయు, స్తవ సతీం
బలా ద్ధృత్వా యాతో నరభుగధిపో రావణ ఇతి
వదంతం క్షీణాసుం జరఠవిహగం వీక్ష్య విమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అహో! రఘువర! అహం, రక్షః, న. జటాయుః. = 'అయ్యో! రామా! నేను రాక్షసుడను కాను, జటాయువును...'

రావణః, ఇతి, నరభుక్-అధిపః, తవ, సతీం, బలాత్, హృత్వా, యాతః ='రావణుడు అనే రాక్షసరాజు నీ భార్యను బలవంతంగా ఎత్తుకొని వెళ్ళాడు.'

ఇతి, వదంతం, క్షీణ-అసుం, జరఠ-విహగం, వీక్ష్య, విమనాః = అని చెపుతున్న, ప్రాణాలు కడబట్టిన ముసలి పక్షిని చూచి బాధపడ్డ (వాడైన)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

93. మయా రుద్ధో యుద్ధే రథతురగయంతృక్షయకరే
రుషా పక్షౌ ఛిత్వా మమ సహ తయా సోఽద్రవ దితి
శ్రమేణోక్త్వా ప్రాణాన్ త్యజతి విహగే దుఃఖితమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మయా, రుద్ధః, సః ='నాచేత అడ్డగించబడ్డ ఆ రావణుడు.. '

రథ-తురగ-యంతృ-క్షయ-కరే, యుద్ధే = 'రథం, గుర్రాలు, సారథి, నాశనమయ్యేటట్లు జరిగిన యుద్ధంలో... (= క్షయం కలిగించేదానిలో)'

రుషా, మమ, పక్షౌ, ఛిత్వా, తయా సహ, అద్రవత్, ఇతి = 'కోపంతో నా రెక్కలను నరకి, సీతతో సహ పారిపోయాడు.' అని,

శ్రమేణ, ఉక్త్వా, విహగే, ప్రాణాన్, త్యజతి, దుఃఖిత-మనాః = కష్టంమీద చెప్పి, ప్రాణాలను విడుస్తున్న ముసలి పక్షిని చూచి, దుఃఖపడ్డ (వాడగు)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

94. దయాశోకాక్రాంతః ఖగపతివధా ద్రాక్షసకృతాత్,
కృతజ్ఞత్వాత్ తస్య స్వయమనలసంస్కారముచితం
విధా 'యాయం ధన్యః పరమగతి మాప్నోత్వి' తి వదన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రాక్షస-కృతాత్, ఖగ-పతి-వధాత్, దయా-శోక-ఆక్రాంతః = రావణుడు చేసిన జటాయువధవలన జాలికి దుఃఖానికి లోగి (నవాడై),
కృతజ్ఞత్వాత్ = ఒకరు తనకు చేసిన మేలును తలచే స్వభావం కారణంగా,
తస్య, ఉచితం, అనల-సంస్కారం, స్వయం, విధాయ = ఆ జటాయువుకు తగిన దహన సంస్కారాన్ని తాను స్వయంగా చేసి,
ధన్యః, అయం, పరమ-గతిం, ఆప్నోతు, ఇతి, వదన్ ='ధన్యుడైన ఇతడు ఉత్తమగతిని పొందాలి.' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

95. ప్రియభ్రాత్రా యుక్తః ప్రతిపదసమాశ్వాసవచసా,
చరన్ క్రౌంచారణ్యే జనకతనయాన్వేషణపరః
స్మరన్ నిత్యం పత్నీం పరమదయనీయా మపహృతామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రతిపద-సమాశ్వాస-వచసా, ప్రియ-భ్రాత్రా, యుక్తః = అడుగడుగున ఊరడింపు మాటలు చెప్పే అనుగు తమ్ముడితో కలసి(ఉన్నవాడై),

జనక-తనయా-అన్వేషణ-పరః, క్రౌంచ-అరణ్యే, చరన్ = సీతను వెదకటమే పనిగా క్రౌంచారణ్యంలో తిరుగుతూ,

అపహృతాం, దయనీయాం, పత్నీం, నిత్యం, స్మరన్ =అపహరించబడి ఎంతో దయనీయస్థితిలో ఉన్న భార్యను దినదినమూ తలచుకొంటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

96. తతో దృష్ట్వా మధ్యేగహన ముదరీభూతవదనమ్
కబంధం నిర్గ్రీవం విపద మలికైకాయతదృశమ్
చతుఃక్రోశవ్యాప్తా ఉ ఉయతభుజయుగం విస్మితమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః, మధ్యేగహనం = ఆ పైన, దట్టమైన అడవి మధ్యలో

ఉదరీభూత-వదనమ్ = ముఖం వచ్చి పొట్టలో ఉన్నవాడు (=పొట్టగా ఐన మొగం కలవానిని),

వి-పదం, నిర్గ్రీవం, అలిక-ఏక-ఆయత-దృశం= కాళ్ళు లేనివాడు, మెడలేనివాడు, నుదుట ఒక పెద్ద కన్ను ఉన్నవాడు,

చతుః-క్రోశ-వ్యాప్త-ఆయత-భుజ-యుగం= ఆమడ దూరం సాగిన చేదోయి ఉన్నవాడు (ఐన)

కబంధం, దృష్ట్వా, విస్మిత-మనాః = కబంధుడిని చూచి అచ్చెరువు పడ్డ (=విస్మితమైన మనసుగలవాడు)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

97. దృఢం కృష్ట్వా దోర్భ్యాం పరిసరమృగవ్రాత మదతో
జిఘృక్షో రాత్మానం సహసహజ ముచ్ఛిద్య చ కరౌ
తనూం దగ్ధ్వా శాపం చ సపది కబంధస్య వినయన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పరిసర-మృగ-వ్రాతం,దోర్భ్యాం, దృఢం, కృష్ట్వా ,అదతః = చుట్టుప్రక్కల మృగాలను రెండు చేతులతో గట్టిగ కట్టిపట్టి తింటూ(ఉన్నవానియొక్క)

సహ-సహజం, ఆత్మానం, జిఘృక్షోః, కబంధస్య, కరౌ, ఉచ్ఛిద్య చ= తమ్మునితోపాటు తనను పట్టుకోగోరిన(వానియొక్క) కబంధుడియొక్క చేతులను నరకి,

తనూం, దగ్ధ్వా, చ = దేహాన్ని తగులబెట్టి,

సపది, (కబంధస్య) శాపం చ, వినయన్ = ఆ వెంటనే అతడి శాపాన్నికూడ పోగొట్టుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

98. హృతే శాపే లబ్ధ్వా సహజమహిమానం నిజవపుః
కబంధే వ్యోమస్థే వదతి నిజశాపస్య చ కథాం
తతో ముక్తిం శృణ్వన్ స్వకృతకరవిచ్ఛేదనభవామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: శాపే, హృతే = శాపం పోగా (=పోగొట్టబడగా. సతిసప్తమీ.),

సహజ-మహిమానం, నిజవపుః, లబ్ధ్వా, వ్యోమస్థే, కబంధే = తన సహజశక్తినీ సహజరూపాన్ని పొంది ఆకాశంలో నిలచిన కబంధుడు, (సతిసప్తమీ.)

నిజ-శాపస్య, కథాం, చ = తనకు శాపం వచ్చిన విషయాన్ని గురించీ,

స్వ-కృత-కర-విచ్ఛేదన-భవాం, తతః, ముక్తిం, చ = తాను చేసిన చేతులునరకటం అనే పనివలన కలిగిన శాపమోక్షాన్ని గురించీ,

వదతి, శృణ్వన్ = చెపుతూ ఉంటే(సతిసప్తమీ), వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

99. కబంధోక్తాం రక్షోహృతధరణిజాప్రాప్తిసరణిం

శుభాం ప్రీత్యా శృణ్వ న్నభినవమనస్తోషణకరీమ్

చిరాలబ్ధాం సీతాం పునరుపగతా మేవ గణయన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అభినవ-మనః-తోషణ-కరీమ్ = క్రొత్తగా మనసుకు సంతోషాన్ని కలిగించేది,

శుభాం= మేలు కలిగించేది,

కబంధ-ఉక్తాం= కబంధుడు చెప్పినదీ ఐన (= ...చేత చెప్పబడ్డది)

రక్షః-హృత-ధరణిజా-ప్రాప్తి-సరణిం, శ్రుణ్వన్ = రాక్షసుడు అపహరించిన సీతను పొందే మార్గాన్ని వింటూ,

చిర-అలబ్ధాం, సీతాం, పునః, ఉపగతాం, ఏవ, గణయన్ = ఎప్పటినుండో దొరకని సీతను మరల దొరకినదానిగానే ఎంచుకొంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

100. 'రవేః సూనుం వీరం త్రిదశపతిభూవాల్యవరజం
కపిం సుగ్రీవం త్వం రఘువర! కురుష్వ ప్రియసఖం'
ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్రియకరకబంధోక్తవచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రఘువర! త్రిదశ-పతి-భూ-వాలి-అవరజం, రవేః, సూనుం, వీరం = 'రామా! ఇంద్రుడి కొడుకగు వాలికి తమ్ముడు, సూర్యుని కొడుకు, వీరుడు ఐన.., '

సుగ్రీవం,కపిం, త్వం, ప్రియ-సఖం, కురుష్వ = 'సుగ్రీవుడు అనే వానరుడిని నీవు ప్రియమిత్రంగా చేసుకో.'

ఇతి, ప్రియ-కర-కబంధ-ఉక్త-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, తనకు మేలు చేసే కబంధుడు చెప్పిన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

101. 'స హేతోః కస్మాచ్చిత్ నివసతి చతుర్భి శ్చ సచివైః
ప్రవాస్యస్మిన్ ఋశ్యే శిఖరిణి చిరా దగ్రజభియా'
ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్రియకరకబంధోక్తవచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

(అత్ర ఛందోనిర్బంధాత్ ఋశ్యమూక ఇతి వక్తవ్యే ఋశ్య ఇత్యేవోక్తం. నామైకదేశగ్రహణాత్ నామగ్రహణమితి క్షంతవ్యమ్.)

టీక:  సః, కస్మాత్ చిత్, హేతోః, అగ్రజ-భియా = 'ఆ సుగ్రీవుడు, ఒకానొక కారణంవలన తన అన్న భయానికి...'

చతుర్భిః, చ, సచివైః, చిరాత్,అస్మిన్, ఋశ్యే, శిఖరిణి, ప్రవాసీ, నివసతి = 'నలుగురు మంత్రులతో పాటు, ఎప్పటినుండో ఈ ఋశ్యమూకగిరి మీద ప్రవాసిగా ఉంటున్నాడు.'

(ఋశ్యమూకం  ఇక్కడ, ఛందోనిర్బంధంతో ఋశ్యం ఐంది. 'నామైకదేశగ్రహణాత్ నామగ్రహణమ్' అని సరిపెట్టుకోవాలి.)

ఇతి, ప్రియ-కర-కబంధ-ఉక్త-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, తనకు మేలు చేసే కబంధుడు చెప్పిన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

102. ' సమస్తాన్ భూలోకే పురవనసరిత్సింధుకుధరాన్

స వేత్త్య, స్మాత్ సీతాపదమపిచ  గంతుం ప్రభవతి'

ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్రియకరకబంధోక్తవచనా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భూ-లోకే, పుర-వన-సరిత్-సింధు-కుధరాన్, సమస్తాన్, సః, వేత్తి = 'భూలోకంలో, నగరాలు అడవులు నదులు సముద్రాలు కొండలు, అన్నిటినీ అతడు ఎరుగును....'

అస్మాత్, సీతా-పదం, అపిచ, గంతుం,ప్రభవతి= ' కాబట్టి సీత ఉన్న చోటును కూడ చేరగలడు.'

ఇతి, ప్రియ-కర-కబంధ-ఉక్త-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, తనకు మేలు చేసే కబంధుడు చెప్పిన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

103. 'సతీదూరః ఖిన్న స్త్వమివ, తవ తుల్యవ్యసనవాన్

త్వయా త్రాతః కర్తా తవ శుభ మసౌ వానరపతిః'

ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్రియకరకబంధోక్తవచనా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అసౌ, వానర-పతిః, త్వం, ఇవ, సతీ-దూరః, ఖిన్నః = 'ఈ వానరరాజు సుగ్రీవుడు, నీలాగ భార్యకు దూరమై బాధపడుతున్నాడు....'

తవ, తుల్య-వ్యసనవాన్ = 'నీతో సమానమైన దుఃఖం గలవాడు.'

త్వయా, త్రాతః, తవ, శుభం, కర్తా = 'నీవు అతడిని కాపాడితే అతడు నీకు మేలు చేస్తాడు.'

(= కాపాడబడినవాడై మేలు చేయును.)

ఇతి, ప్రియ-కర-కబంధ-ఉక్త-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, తనకు మేలు చేసే కబంధుడు చెప్పిన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

104. ' ఇతః పంపాతీరే వసతి శబరీ యా కృతవతీ

మతంగర్షేః సేవాం, భరతి చ భవద్దర్శనకృతే'

ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్రియకరకబంధోక్తవచనా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మతంగ-ఋషేః, యా, సేవాం, కృతవతీ, సా, శబరీ, ఇతః, పంపా-తీరే, వసతి = 'మతంగమహర్షికి సేవ చేసిన శబరి, ఇక్కడ పంప ఒడ్డున ఉంటున్నది...'

భవత్-దర్శనకృతే, భరతి చ = ' నీ దర్శనంకొరకని ప్రాణాలతో ఉన్నది కూడ.'

ఇతి, ప్రియ-కర-కబంధ-ఉక్త-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, తనకు మేలు చేసే కబంధుడు చెప్పిన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

105. ' అతః సుగ్రీవం త్వం వ్రజ , పథి సమాలోక్య శబరీమ్,
కృతే తత్కార్యే త్వం భవసి కృతకార్యో రఘుపతే! '
ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్రియకరకబంధోక్తవచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అతః, త్వం, పథి, శబరీం, సమాలోక్య, సుగ్రీవం, వ్రజ = 'అందువలన, నీవు దారిలో శబరిని చూచి, సుగ్రీవుడిని చేరు...'

రఘుపతే! తత్-కార్యే, కృతే, త్వం, కృత-కార్ః, భవసి.= 'రామా! అతడి పనిని నీవు చేస్తే, నీ పనికూడ ఔతుంది.' (=అతడి పని చేయబడగా, నీవు చేయబడినపని గలవాడవు ఔదువు.)

ఇతి, ప్రియ-కర-కబంధ-ఉక్త-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, తనకు మేలు చేసే కబంధుడు చెప్పిన మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

106. కబంధోక్త్యా యాతః సముపగతవాన్ భక్తశబరీం,
నిజాలోకప్రీతా ముపహితఫలాం ప్రాపితఫలామ్
ప్రవిష్టా మగ్నిం తా మృషివిజితలోకాన్ప్ర గమయన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కబంధ-ఉక్త్యా, యాతః, భక్త-శబరీం, సంపగతవాన్ = కబంధుడి మాట చెప్పిన వోయి(నవాడై), భక్తురాలైన శబరిని చేరి(నవాడై),

నిజ-ఆలోక-ప్రీతాం = తనను చూడటంతో సంతసించి(నదానిని),

ఉపహిత-ఫలాం = పండ్లు సమర్పించి(నదానిని), (= సమర్పింపబడిన పండ్లు గలదానిని)

ప్రాపిత-ఫలాం = తత్ఫలితాన్ని పొంది(నదానిని), (= పొందింపబడిన ఫలము గలదానిని)

అగ్నిం, ప్రవిష్టాం, తాం = అగ్నిలో ప్రవేశించిన(దానిని) ఆమెను,

ఋషి-విజిత-లోకాన్, చ, గమయన్ = ఋషులు సాధించిన ఉత్తమలోకాలకు చేర్చుతున్న

( ఋషులచేత సాధింపబడినవి)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

107. సహ భ్రాత్రా వాంఛ న్నదయమతిరుష్టాగ్రజకృత-
ప్రియాహైన్యక్లేశప్లవగపతిసుగ్రీవసఖితాం
చరన్ పారేపంపం వనభువి వసంతార్దితమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అ-దయ-మతి-రుష్ట-అగ్రజ-కృత-ప్రియా-హైన్య-క్లేశ-ప్లవగ-పతి-సుగ్రీవ-సఖితాం,వాంఛన్ = దయమాలి కోపించిన అన్నచేత కలిగించబడిన భార్యావియోగం అనే ఇడుమ గల వానరరాజు సుగ్రీవునితో చెలిమిని కోరుకొంటూ

భ్రాత్రా సహ, పారేపంపం, వన-భువి = తమ్మునితోపాటు, పంపాసరస్సు ఆవల అడవిలో,

వసంత-అర్దిత-మనాః, చరన్ = వసంతర్తువువలన పీడింపబడ్డ మనసుతో తిరుగుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

ఇతి

ఆరణ్యకాణ్డః (107)

-*-

# అయోధ్యారామే

## అథ

## కిష్కింధాకాణ్డః

1. 'కథం సుగ్రీవేణ ప్రభవతి సమాయోగ ఇహ నా-'
వితి ధ్యాయన్ భ్రాత్రా సహ గిరిసమీపక్షితిచరః
అకస్మా ద్దృష్ట స్తత్ప్లవగపతినా శైలశిఖరాత్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఇహ, నౌ, సుగ్రీవేణ, సమాగమః, కథం, ప్రభవతి? ఇతి, ధ్యాయన్ = 'ఇక్కడ మాకు సుగ్రీవునితో కలయిక ఎలా కలుగుతుంది?' అని అనుకొంటూ
భ్రాత్రా సహ, గిరి-సమీప-క్షితి-చరః=తమ్ముడితోపాటు కొండ దగ్గర భూమిమీద తిరుగుతూ(ఉన్నవాడు),
అకస్మాత్, తత్-ప్లవగ-పతినా, శైల-శిఖరాత్, దృష్టః = హఠాత్తుగా ఆ సుగ్రీవునిచేత కొండకొమ్మునుండి చూడబడ్డ
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

2. 'కిమేతౌ వీరౌ ద్వా వసివిశిఖబాణాసనభృతౌ
యువానౌ మాం హంతుం చరత ఇహ వాలిప్రణిహితౌ? '
ఇతి వ్యగ్రం దృష్టః ప్లవగపతినా శైలశిఖరాత్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అసి-విశిఖ-బాణాసన-ధరౌ, ఏతౌ, ద్వౌ, యువానౌ, వీరౌ ='కత్తులు, బాణాలు, ధనుస్సులు ధరించిన ఈ ఇద్దరు యువవీరులు.. '

వాలి-ప్రణిహితౌ, మాం, హంతుం, ఇహ, చరతః, కిం? ఇతి='వాలి పంపగా నన్ను చంపటానికి ఇక్కడ తిరుగుతున్నారా ఏమి?' అని

ప్లవగ-పతినా, శైల-శిఖరాత్, వ్యగ్రం, దృష్టః = సుగ్రీవునిచేత కొండకొమ్ముమీదనుండి తదేకంగా/జంకుతో చూడబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

3. ' న వాల్యత్రాయాతుం ప్రభవతి మతంగోక్తిభయతో,
న చేమౌ ద్వౌ తస్యే' త్యభయవచనా న్మారుతభువో,
భియం త్యక్త్వా దృష్టః ప్లవగపతినా శైలశిఖరాత్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: 'మతంగ-ఉక్తి-భయతః, వాలీ, అత్ర, ఆయాతుం, న, ప్రభవతి = 'మతంగముని మాట అంటే ఉన్న భయంవలన వాలి ఇక్కడకు రాజాలడు...'

ఇమౌ, ద్వౌ, చ, తస్య, న. ఇతి మారుతభువః, అభయ-వచనాత్ = 'ఈ ఇద్దరు వాలి మనుష్యులు కూడ కారు.' అని హనుమంతుడి అభయవాక్యంవలన,

భయం, త్యక్త్వా, ప్లవగ-పతినా, శైలశిఖరాత్, దృష్టః = భయాన్ని వదలి, సుగ్రీవుడిచేత కొండకొమ్ముమీదినుండి చూడబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

4. 'హనూమన్! త్వం తౌ ద్వౌ ప్రకృతినరవత్ప్రాప్య చతురః
కుతః కస్మా ద్ధేతో శ్చరత ఇతి జానీహి మతిమన్!'
ఇతి స్వామ్యాదేశాత్ పవనసుతదృష్టో ఉద్రిశిఖరాత్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మతిమన్! హనూమన్! చతురః,త్వం, ప్రకృతి-నరవత్, తౌ, ద్వౌ, ప్రాప్య = 'బుద్ధిమంతా! హనుమంతా! నేర్పరివైన నీవు, సాధారణమనుజునిలాగ ఆ ఇద్దరిదగ్గరకు పోయి...'
కుతః? కస్మాత్, హేతోః,చరతః, ఇతి, జానీహి = 'ఎక్కడినుండి వచ్చారు? ఏ కారణంగా తిరుగుతున్నారు? అన్నది తెలుసుకో.'
ఇతి,స్వామి-ఆదేశాత్, అద్రి-శిఖరాత్, పవనసుత-దృష్టః = అనే ప్రభువు ఆనతిని బట్టి, కొండ కొమ్ము మీదినుండి హనుమంతునిచేత చూడబడ్డ
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

5. ప్రభూక్త్యా ఉఉయాతేన ప్రకృతిజనభిక్ష్వాకృతిభృతా
సమాయుక్తః ప్రోక్తః పరవచనరూపేంగితవిదా
మరుత్పుత్రే ణార్యాంతికసముచితైః శ్లక్ష్ణవచనై-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: ప్రభు-ఉక్త్యా, ప్రకృతి-జన-భిక్షు-ఆకృతి-భృతా. ఆయాతేన = తన రాజు మాటచొప్పున, సాధారణభిక్షువు రూపాన్ని ధరించి వచ్చిన,
పర-వచన-రూప-ఇంగిత-విదా, మరుత్పుత్రేణ, సమాయుక్తః = ఎదుటివారి మాటలను రూపాన్ని ఇంగితాన్ని పసికట్టగలవాడైన హనుమంతునిచేత,

ఆర్య-అంతిక-సముచితైః. శ్లక్ష్ణ-వచనైః, ప్రోక్తః = పెద్దల ఎదుట తగిన మృదువాక్యాలతో సంభాషించబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

6. 'యువాం కౌ శ్రీమంతౌ మునితనుభృతా వాయుధధరౌ?
చరంతౌ దేవాభౌ కథమిహ యువానౌ వనభువి?'
ఇతి ప్రీత్యా పృష్టః పవనతనయేనార్యవచనై-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: శ్రీమంతౌ, ముని-తను-భృతౌ, ఆయుధధరౌ, యువాం, కౌ? = ' గొప్పవారు, మునిరూపాలతో ఉన్నవారు, ఆయుధాలు పూనినవారు ఐన మీరిద్దరు ఎవరు?...'

యువానౌ, దేవాభౌ, కథం, ఇహ, వన-భువి, చరంతౌ?= 'యువకులు, దేవతలవంటి తేజస్సుగలవారు, మీరు ఇక్కడ అడవి పట్టెన ఎందుకు తిరుగుతున్నారు?'

ఇతి, పవనతనయేన, ఆర్య-వచనైః, ప్రీత్యా, పృష్టః = అని, హనుమంతునిచేత మర్యాదగల మాటలతో ప్రీతితో అడుగబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

7. 'హనూమాన్ నామ్నాహం పవనవరజః కేసరిసుతో
ద్విషద్భ్రాతృక్లిష్టప్లవగపతిసుగ్రీవసచివః'
ఇతి ప్రీత్యా శృణ్వన్ పవనతనయోక్తాని వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అహం, హనూమాన్ నామ. పవన-వరజః, కేసరి-సుతః = 'నేను హనుమంతుడు అనే వాడను. వాయువుని వరంతో పుట్టినవాడను. కేసరి కొడుకును....'

ద్విషత్-భ్రాతృ-క్లిష్ట-ప్లవగపతి-సుగ్రీవ-సచివః = ' శత్రువైన అన్న చేత కష్టాలు పడ్డ వానరముఖ్యుడైన సుగ్రీవుని మంత్రిని.'

ఇతి, పవనతనయ-ఉక్తాని, వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, హనుమంతుడు చెప్పిన మాటలను ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

8. ' మమా దిష్టో రాజ్ఞా తవ సవిధ మస్మ్యాగత ఇహా,
త్వయా సుగ్రీవో ఽసావభిలషతి సఖ్యం శుభకరం '
ఇతి ప్రీత్యా శృణ్వన్ పవనతనయోక్తాని వచనా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: మమ, రాజ్ఞా, ఆదిష్టః, ఇహా, తవ, సవిధం, ఆగతః, అస్మి = 'నా రాజు చేత ఆనతింపబడి ఇక్కడకు నీ దగ్గరకు వచ్చాను...'

అసౌ, సుగ్రీవః, త్వయా, శుభ-కరం, సఖ్యం, అభిలషతి = 'ఈ సుగ్రీవుడు నీతో మేలుకూర్చే చెలిమిని కోరుతున్నాడు.'

ఇతి, పవనతనయ-ఉక్తాని, వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని, హనుమంతుడు చెప్పిన మాటలను ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

9. ' వచోవైదగ్ధ్యం తే పవనజ మనో హ్లాదయతి మేప్రభోః సిద్ధి స్తస్య
త్వమివ గుణవాన్ యస్య సచివః '
ఇతి ప్రీత్యా స్వాగ్రస్థితపవనపుత్రం ప్రతి వదన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పవనజ! తవ, వచః-వైదగ్ధ్యం, మే. మనః, హ్లాదయతి ='మారుతీ! నీ మాట నేర్పరితనం నా మనసును సంతోషపరుస్తున్నది...'
త్వం, ఇవ, గుణవాన్, యస్య, ప్రభోః,సచివః, తస్య, సిద్ధిః = 'నీవంటి గుణవంతుడు ఏ రాజుకు సచివుడో ఆ రాజుకు కార్యసిద్ధి.'
ఇతి, స్వ-అగ్ర-స్థిత-పవనపుత్రం ప్రతి, ప్రీత్యా, వదన్ = అని, తన ముందు నిలచి ఉన్న హనుమంతునితో సంతోషంగా పలుకుతున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

10. ' శ్రుతః సుగ్రీవ స్త్వత్ప్రభు రిహ వసన్నగ్రజభియా
యతే ఽహం తం ద్రష్టుం వ్రజితుమపి తేనైవ సఖితామ్ '
ఇతి ప్రీత్యా స్వాగ్రస్థితపవనపుత్రం ప్రతి వదన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అగ్రజ-భియా,ఇహ, వసన్, త్వత్-ప్రభుః, సుగ్రీవః, శ్రుతః ='అన్నవలన భయంతో ఇక్కడ ఉంటున్న నీ ఏలిక సుగ్రీవుడినిగురించి విన్నాము.(= వినబడ్డాడు.)...'
తం, ద్రష్టుం, తేన, ఏవ, సఖితాం, వ్రహితుం, అహం, యతే =' అతడిని చూడటానికి, అతడితోనే చెలిమినొందటానికి నేను ప్రయత్నిస్తూ ఉన్నాను.'

ఇతి, స్వ-అగ్ర-స్థిత-పవనపుత్రం ప్రతి, ప్రీత్యా, వదన్ = అని, తన ముందు నిలచి ఉన్న హనుమంతునితో సంతోషంగా పలుకుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

11. 'హృతాం సుగ్రీవస్య శ్రియ, మపహృతాం తాం జనకజామ్
పునః ప్రాప్తుం, సఖ్యం నృకపివరయో రస్తు యువయోః '
ఇతి ప్రోక్తో భ్రాత్రా, ధృతసహజమూర్త్యా హనుమతా ఽ,
ప్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: హృతాం, సుగ్రీవస్య, శ్రియం = 'హరింపబడ్డ సుగ్రీవుడి వైభవాన్ని...,

అపహృతాం, తాం జనకజాం, చ = 'అపహరింపబడ్డ ఆ సీతను కూడ..,

పునః, ప్రాప్తుం = 'తిరిగి పొందటానికి...'

నృ-కపి-వరయోః, యువయోః, సఖ్యం, అస్తు, ఇతి = 'నరవానరశ్రేష్ఠులైన మీ ఇద్దరకు మైత్రి కావాలి.' అని,

భ్రాత్రా చ, ధృత-సహజ-మూర్త్యా, హనుమతా, అపి, ఉక్తః = తమ్ముడిచేత, తన తొంటి రూపాన్ని తాల్చిన హనుమంతునిచేత కూడ చెప్పబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

12. ధృతః స్కంధే నీతః పవనతనయేనానుజయుతో
గుహాం భానోః సూనోః , తరువిటపపీఠేన మహితః
తమాశ్లిష్యాశ్లి ష్టః సుహృదుచితవాక్యాని నిగదన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అనుజ-యుతః, పవనతనయేన, స్కంధే, ధృతః = తమ్ముడితో సహ హనుమంతునిచేత భుజంమీద మోసుకొని

భానోః,సూనోః, గుహాం, నీతః = సుగ్రీవుని గుహకు తీసుకొనిపోబడ్డ వాడు,

తరు-విటప-పీఠేన-మహితః = చెట్టుకొమ్మ అనే ఆసనంతో ఆదరింపబడ్డవాడు,

తమ్, ఆశ్లిష్య, ఆశ్లిష్టః, సుహృత్-ఉచిత-వాక్యాని, నిగదన్ = సుగ్రీవుడిని కౌగలించుకొని, అతడిచేత కౌగలింపబడి, మిత్రులకు తగ్గ మాటలు పలుకుతున్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

13. హనూమత్సందీప్తే విధివదనలే కాష్ఠయుగళా-,
'దయం వహ్నిః సాక్షీ మమ తవ చ మైత్ర్యా' ఇతి వదన్
సహర్షం కుర్వాణః ప్లవగకులనాథేన సఖితామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కాష్ఠ-యుగళాత్, విధివత్, హనూమత్-సందీప్తే, అనలే = రెండు కొయ్యలనుండి పద్ధతిప్రకారం హనుమంతుడిచేత అగ్ని వెలిగింపబడగా (సతి సప్తమి),

మమ, తవ, చ, మైత్ర్యాః, అయం, వహ్నిః, సాక్షీ, ఇతి, వదన్ = 'నాకు నీకు గల మైత్రికి ఈ అగ్ని సాక్షి.' అని అంటూ,

సహర్షం, ప్లవగ-కుల-నాథేన, సఖితాం, కుర్వాణః = కపిరాజు సుగ్రీవునితో సంతోషంగా సఖ్యం చేసుకొంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

14\. పురా దృష్టైకా స్త్రీ వియతి హ్రియమాణా నరభుజా,

తయా క్షిప్తా భూషా మయి ససచివే వస్త్రసహితాః'

ఇతి ప్రోక్తః సీతాంప్రతి కుతుకవాన్ సౌరివచనై-

రయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పురా, వియతి, నరభుజా, హ్రియమాణా, ఏకా, స్త్రీ, దృష్టా= 'మునుపొకప్పుడు, ఆకాశమార్గంలో రాక్షసుడిచేత అపహరించబడుతున్న ఒక స్త్రీ కనబడ్డది...'

(' వియతి హ్రియమాణా' అన్న చోట, తి లఘువు.)

తయా, వస్త్ర-సహితాః, భూషాః, స-సచివే, మయి, క్షిప్తాః =' ఆమెచేత వస్త్రంతో సహా నగలు మంత్రులతో ఉన్న నా మీద విసరబడ్డాయి.'

ఇతి, ప్రోక్తః, సౌరి-వచనైః, సీతాం ప్రతి, కుతుకవాన్ = అని చెప్పబడ్డవాడు, సుగ్రీవుడి మాటలతో, సీతవిషయంలో కుతూహలం కలిగినవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

15\. గుహాయాం నిక్షిప్తాన్ సముపనిహితాన్ వానరవరై-

రలంకారాన్ దృష్ట్వా సజలదృగభిజ్ఞాయ సహసా,

ఇమే తస్యా ఏవే' త్యపరిమితశోకేన నిగదన్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: గుహాయాం, నిక్షిప్తాన్, అలంకారాన్,వానరవరైః, సముపనిహితాన్, దృష్ట్వా = గుహాలో దాచి ఉంచిన నగలను వానరులు తెచ్చి చూపగా చూచి, సహసా,అభిజ్ఞాయ, సజలదృక్, అపరిమితశోకేన = వెంటనె గుర్తుపట్టి, నీళ్ళు నిండిన కళ్ళతో,

అంతులేని శోకంతో,

ఇమే, తస్యాః, ఏవ, ఇతి, నిగదన్ = ' ఇవి ఆమెవే.' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

16. శుచం త్యక్త్వా భక్తిప్రణయయుతసుగ్రీవవచనైః,

' క్వ తద్రక్షః సీతా క్వ ఖలు నిహితా మిత్ర! కథయ,

నిహన్మ్యద్యైవాస్త్రై రఖిలమనుజాదానితి వదన్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భక్తి-ప్రణయ-యుత-సుగ్రీవ-వచ్చనైః, శుచం, త్యక్త్వా = భక్తితో స్నేహంతో కూడుకొన్న సుగ్రీవుడి మాటలతో దుఃఖాన్ని వదలి,

మిత్ర! తత్, రక్షః, వ? సీతా, క్వ, ఖలు, నిహితా? కథయ. = 'మిత్రమా! ఆ రాక్షసుడు ఎక్కడ? సీత ఎక్కడ దాచబడ్డది ? చెప్పు...'

అఖిల-మనుజాదాన్, అద్య ఏవ, అస్త్రైః, నిహన్మి, ఇతి, వదన్ = అందరు రాక్షసులను, ఇప్పుడే అస్త్రాలతో చంపివేస్తాను.' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

17. ' న జానే తద్రక్షఃకులనిలయశౌర్యాదివిషయాన్,

యతిష్యే తత్ కర్తుం, వ్రజసి తవ యేన ప్రియసతీమ్',

ఇతి ప్రోక్తం శృణ్వన్ దినకరసుతేనోత్సుకమనాః,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

*( ఏతదారభ్య ఆపంచత్రింశాంతం ఊనవింశతిభిః సుగ్రీవవాక్యం రామం ప్రతి )*

టీక: తత్-రక్షః-కుల-నిలయ-శౌర్య-ఆది-విషయాన్, న జానే = 'ఆ రాక్షసుడి వంశం, నివాసం, శౌర్యం మొదలైన విషయాలను నేనెరుగను...'

యేన, తవ, ప్రియసతీం, వ్రజసి, తత్, కర్తుం, యతిష్యే.= ' దేనిద్వారా నీవు నీ భార్యను పొందగలవో దానిని చేయటానికి ప్రయత్నిస్తాను.'

ఇతి దినకర-సుతేన, ప్రోక్తం, ఉత్సుక-మనాః, శృణ్వన్ = అనే సుగ్రీవుడి మాటను, ఉత్సుకమైన మనసుతో వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

*( ఇది మొదలుకొని, 35 వ పద్యం ముగిసేదాక, 19 పద్యాలు, సుగ్రీవుడు రాముడితో అన్న మాటలు. )*

18. ' అభీష్టం కర్తుం తే కిమపి న పటుః సాంప్రత మహమ్,
మమావస్థాం విద్ధి ప్రథమ, మథ యద్వాస్తి కురు తత్',
ఇతి ప్రోక్తం శృణ్వన్ దినకరసుతేనోత్సుకమనాః,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తే, అభీష్టం, కిమపి, కర్తుం, సాంప్రతం, అహం, పటుః, న = ' నీ కోరినదానిని దేనిని చేయటానికీ ఇప్పుడు నేను శక్తుడను కాను...'

ప్రథమం, మమ, అవస్థాం, విద్ధి. = 'ముందుగా నా ఇప్పటి దశను తెలుసుకో....'

అథ, యత్, వా, అస్తి, తత్, కురు = 'ఆ తరువాత చేసేది ఏమన్న ఉంటే చేయి.'

ఇతి దినకర-సుతేన, ప్రోక్తం, ఉత్సుక-మనాః, శృణ్వన్ = అనే సుగ్రీవుడి మాటను, ఉత్సుకమైన మనసుతో వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

19. ' మమ భ్రాతా వాలీ నిరుపమబల, స్తేన నికృతో
గిరౌ తస్యాగమ్యే సచివసహితో ఉత్రాస్మి సభయమ్'
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: నిరుపమ-బలః, వాలీ, మమ, భ్రాతా.= 'ఎనలేని బలవంతుడు వాలి నాకు అన్న....'
తేన, నికృతః = 'అతడిచేత పాట్లు పడి (= పరచబడ్డవాడు),
తస్య, అగమ్యే, గిరౌ, అత్ర, సచివ-సహితః, సభయం, అస్మి = అతడికి చేరరాని కొండమీద ఇక్కడ, మంత్రులతోకలసి భయం భయంగా ఉంటున్నాను.'
ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

20. ' పురా మాయావ్యాఖ్యం విహితసమరాహ్వాన మసురం
పురా ద్యాతో వాలీ విమతి మనుధావన్ సహ మయా
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పురా, వాలీ = 'మునుపు, వాలి...,'
విహిత-సమర-ఆహ్వానం, మాయావీ-ఆఖ్యం, విమతిం, అసురం= ' తనను యుద్ధానికి పిలచిన

మాయావి అనే పేరున్న తన శత్రువైన అసురుడిని (= చేయబదిన ఆహ్వానం కలవాడు)...'

అనుధావన్ = 'వెంటబడి తరుముతూ...,'

మయా, సహ, పురాత్, యాతః = ' నాతోపాటు నగరంనుండి బయటకు వెళ్ళాడు.'

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

21. బలీ వాలీ భీత్యా ధరణివివరే లీన మసురం
నిహంతుం, మాం త్యక్త్వా బిలవదన ఏకో ఽంత రగమత్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భీత్యా, ధరణి-వివరే, లీనం, అసురం, నిహంతుం = 'భయంతో నేల గుహలోనికి దూరిన అసురుడిని చంపటానికని...'

మాం, బిల-వదనే, త్యక్త్వా, బలీ, వాలీ, ఏకః, అంతః, అగమత్ = 'నన్ను బిలద్వారం దగ్గర వదలి, బలవంతుడైన వాలి ఒక్కడే లోపలకు వెళ్ళాడు...'

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

22. తతో యాతే వర్షే, వహతి బిలతః ఫేనరుధిర-ప్రవాహే,

తం దృష్ట్వా సమభవ మహం విహ్వలమనాః,
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః, వర్షే, యాతే = 'ఆ పైన ఒక ఏడు గడవగా (సతి సప్తమి)...'
బిలతః, ఫేన-రుధిర-ప్రవాహే, వహతి = 'బిలంనుండి నురుగు, రక్తము, ప్రవాహంగా పారుతూ ఉంటే (సతి సప్తమి)...'
తం, దృష్ట్వా, అహం, విహ్వల-మనాః, సమభవమ్ = 'ఆ ప్రవాహాన్ని చూచి నేను గుబులుపడ్డాను. (=విహ్వలమైన మనసు గలవాడు)'
ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

23. అనాయాతే భ్రాతర్యసురగణకోలాహలరవే
శ్రుతే చోచ్చైః, స్తంప్ర త్యభవ దశుభాశంకి హృదయమ్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: భ్రాతరి, అనాయాతే = 'అన్న రాకపోగా...' **(సతి సప్తమి)**
అసుర-గణ-కోలాహల-రవే, ఉచ్చైః, శ్రుతే =.'అసురుల గుంపు చేసే గొడవల శబ్దం పెద్దగా వినబడగా...' **(సతి సప్తమి)**
హృదయం, తం, ప్రతి, అశుభ-ఆశంకి, అభవత్ = ' మనస్సు, అన్నపట్ల కీడును శంకించింది'.

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

24. గురుం నష్టం మత్వా పిహితవివరో భూరిశిలయా
గతో ఽహం కిష్కింధాం విహితజలదానాదికవిధిః
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: గురుం, నష్టం, మత్వా =' అన్నను మరణించినవానినిగా ఎంచి...'

విహిత-జల-దాన-ఆదిక-విధిః ='నీళ్ళు విడవటం మున్నగు పనులను చేసి...'

భూరి-శిలయా, పిహిత-వివరః, అహం, కిష్కింధాం, గతః ='పెద్ద బండతో గుహను మూసి, నేను కిష్కింధకు వెళ్ళాను.'

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

25. అహృష్టం మాం దృష్ట్వా కుశలమతయో రాజసచివాః
కథాం మత్తో జ్ఞాత్వా, యుధి నిరనయన్ వాలినిధనం
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కుశల-మతయః, రాజ-సచివాః, అహృష్టం, మాం, దృష్ట్వా = 'నెప్పరులైన రాజమంత్రులు, అసంతోషంగా ఉన్న నన్ను చూచి...'
మత్త్వః, కథాం, జ్ఞాత్వా = 'నావలన విషయాన్ని తెలుసుకొని...'
యుధి, వాలి-నిధనం, నిరనయన్ = 'యుద్ధంలో వాలి మరణాన్ని నిశ్చయించారు.'
ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

26. అకుర్వన్ మాం నాథం సకలకపిరాజ్యస్య సచివాః
స్థితో ఽహం రాజార్హే పథి సమభిరక్షన్ కపికులమ్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సచివాః, సకల-కపి-రాజ్యస్య, మాం, నాథం, అకుర్వన్ ='మంత్రులు, సమస్తవానర రాజ్యానికి నన్ను అధిపతిని చేసారు...'
ఆహం, కపి-కులం, సమభిరక్షన్, రాజ-అర్హే, పథి, స్థితః = 'నేను, కపిజాతిని బాగా కాపాడుతూ రాజోచితమార్గంలో ఉన్నాను.'
ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

27. తదా ఽఽయాతో వాలీ నృపతమహా మార్యస్య పదయోః

అశృణ్వన్మద్వాక్యం ససచివ మనిందత్ బహు స మామ్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదా, వాలీ ఆయాతః = 'అప్పుడు వాలి వచ్చాడు....'

అహం, ఆర్యస్య, పదయోః, న్యపతమ్ = ' నేను అన్న కాళ్ళ మీద పడ్డాను....'

మత్-వాక్యం, అ-శృణ్వన్, సః, స-సచివం, మాం, బహు, అనిందత్ = నా మాట వినక, ఆయన నా మంత్రులను నన్ను ఎంతో నిందించాడు.'

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

28. రిపుం హంతుం యాతే మయి బిలముఖం గ్రావపిహితం
విధాయా ఽఽయాత స్త్వం ఖల ఇతి గురు ర్మాం గదితవాన్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మయి,రిపుం,హంతుం,యాతే= " 'నేను శత్రువును చంపటానికి పోతే (సతి సప్తమి)..."

ఖల! త్వం, బిల-ముఖం, గ్రావ-పిహితం, విధాయ, ఆయాతః = 'దుష్టుడా! నీవు, బిలద్వారాన్ని రాతితో మూసిపెట్టి వచ్చావు.' "

ఇతి, గురుః, మాం, గదితవాన్ = " అని, మా అన్న నాతో అన్నాడు."

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

29. అరీన్ హత్వా దిష్ట్యా, పిహితవివరం ప్రాప్య, విదితే
గతే త్వ, య్యేకో ఽహం స్థిత ఇతి గురుర్మాం గదితవాన్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దిష్ట్యా, అరీన్, హత్వా, పిహిత-వివరం, ప్రాప్య = " 'అదృష్టవశాత్ శత్రువులను చంపి, మూతబడ్డ బిలందగ్గరకు చేరుకొని...' "

త్వయి, గతే, విదితే, అహం, ఏకః, స్థితః =' నీవు వెళ్ళిపోయాని తెలిసి (సతి సప్తమి), నేను ఒక్కడినే ఉండిపోయాను.' "

ఇతి, గురుః, మాం, గదితవాన్ = " అని, మా అన్న నాతో అన్నాడు."

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

30. కథంచిత్ భిత్వా తాం బిలముఖసమాచ్ఛాదనశిలాం
బహిర్నిష్క్రమ్యా స్మ్యాగత ఇతి గురు ర్మాం గదితవాన్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-

రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: బిల-ముఖ-సమాచ్ఛాదన-శిలాం, తాం, కథంచిత్, భిత్త్వా= " ' బిలద్వారాన్ని మూసిన ఆ శిలను ఏదో విధంగా పగులగొట్టి...'

బహిః, నిష్క్రమ్య, ఆగతః, అస్మి = ' బయటకు వెలువడి, వచ్చాను.' "

ఇతి, గురుః, మాం, గదితవాన్ = " అని, మా అన్న నాతో అన్నాడు."

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

31. దురాత్మా కౄర స్త్వం కపికులపతిత్వాయ కృతవాన్
అముం భ్రాతృద్రోహం గురు మితి గురు ర్మాం గదితవాన్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దురాత్మా, కౄరః, త్వం = " 'దుష్టుడవు కౄరుడవు ఐన నీవు...' "

కపి-కుల-పతిత్వాయ, అముం, గురుం, భ్రాతృ-ద్రోహం, కృతవాన్ = వానరరాజపదంకొరకు ఈ పెద్ద భ్రాతృద్రోహాన్ని చేసావు.' "

ఇతి, గురుః, మాం, గదితవాన్ = " అని, మా అన్న నాతో అన్నాడు."

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

32. ఇహానర్హః స్థాతుం వ్రజ బహి రితిక్రోధవివశో
విదారం మాం వాలీ కపివిషయనిష్కాసిత మధాత్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఇహ, స్థాతుం, అనర్హః. బహిః, వ్రజ, ఇతి, క్రోఅధ-వివశః, వాలీ =" 'ఇక్కడ ఉండటానికి తగవు. బయటకు పో.' అని కోపంతో ఒడలెరుగని వాలి..."

మాం, వి-దారం, కపి-విషయ-నిష్కాసితం, అధాత్ = 'నన్ను భార్యారహితుడినిగా వానరరాజ్యంనుండి వెడలగొట్టాడు. (=వెడలగొట్టబడ్డవాడినిగా చేసాడు.)"

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

33. అశాంతక్రోధో మాం స పునరనుధావన్ ప్రతిదిశం
పరిత్రాణాయార్తం సకలభువ మద్రావయ దిమామ్
ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అ-శాంత-క్రోధః, సః = 'కోపం చల్లారని ఆ వాలి...(=శాంతము కాని క్రోధము గలవాడు)'

పునః, ప్రతిదిశం, అనుధావన్, మాం = 'మరల దిక్కు దిక్కుకు వెంటపడి తరుముతూ నన్ను...'

ఇమాం, సకల-భువమ్, అద్రావయత్ = ' ఈ భూమి అంతటా పరుగులు పెట్టించాడు.'

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

34. వసామ్యస్మిన్నద్రౌ కథమపి చిరా దాత్మసచివైః
 ర్మతంగోక్తే ర్గమ్యో నతు గిరిరయం వాలిన ఇతి
 ఇతి ప్రోక్తం శృణ్వన్ చరితమఖిలం వానరపతే-
 రయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మతంగ-ఉక్తేః, అయం, గిరిః వాలినః, గమ్యః, నతు ఇతి = 'మతంగముని మాటవలన, ఈ కొండ వాలికి చేరనే రానిది అని...'

చిరాత్, ఆత్మ-సచివైః, అస్మిన్, అద్రౌ, కథమపి, వసామి = 'ఎప్పటినుండో నా మంత్రులతోకలసి ఈ కొండమీద ఎలాగో ఉంటున్నాను.'

ఇతి, ప్రోక్తం, వానరపతేః, చరితం, అఖిలం, శృణ్వన్ = ఈ విధంగా చెప్పబడ్డ వానరరాజు (సుగ్రీవుడియొక్క/వాలియొక్క) చరిత్రనంతా వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

35. కథంచి ద్రామ త్వం హర మమ భయం వాలిజనితం
 తదా ఽహం శక్తః స్యాం కిమపి తవ సాహాయ్యకరణే
 ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్లవగపతిసుగ్రీవవచనా-
 న్నయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రామ! త్వం, కథంచిత్, వాలి-జనితం, మమ, భయం, హర = ' రామా! నీవు ఏదో ఒకలాగ వాలివలన కలిగిన నా భయాన్ని పోగొట్టు (=వాలిచెత కలిగింపబడినది)....'
తదా, తవ, కిమపి, సాహాయ్య-కరణే, అహం, శక్తః, శ్యామ్ = 'అప్పుడు, నీకు ఏమైన సాయపడటానికి నేను శక్తుడిని కాగలను.'
ఇతి, ప్లవగ-పతి-సుగ్రీవ-వచనాని-ప్రీత్యా, శృణ్వన్ =ఈ విధంగా, వానరరాజు సుగ్రీవుడి మాటలను సంతసంతో వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

36. మయా వాలీ బాణై ర్నిహత ఇతి మన్యస్వ, న భయం
యుధే కుర్వాహ్వానం వ్రజ చ విజయం మా చిర మితి,
భయం సుగ్రీవస్య ప్రతిశమనవాక్యైః పరిహరన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: వాలీ, మయా, బాణైః, నిహతః, ఇతి, మన్యస్వ = ' వాలి నాచే బాణాలతో చంపబడ్డాడని ఎంచుకో...'
యుధే, ఆహ్వానం,కురు, విజయం, వ్రజ చ. మా చిరం = ' యుద్ధానికి పిలుపును ఇవ్వు (= ఆహ్వానం/సవాల్ చేయి). గెలుపొందు. జాగు వద్దు.'
ఇతి, ప్రతిశమన-వాక్యైః, సుగ్రీవస్య, భయం, పరిహరన్ = అని ఈ విధంగా, వెరపుడుపు మాటలతో సుగ్రీవుడి భయాన్ని పోగొట్టుతున్న,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

37. పురా వాలిక్షిప్తాం నిరసుపతితాం దుందుభితనుమ్

క్షిపే తివ్యాదిష్టాం హరిసుతవధప్రత్యయకృతే

పదాగ్రేణ క్షిప్త్వా రవితనయశంకాం పరిహరన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: హరిసుత-వధ-ప్రత్యయకృతే = వాలిని చంపటంలో నమ్మికకొరకు,

క్షిప, ఇతి వ్యాదిష్టామ్ = 'దీనిని విసరు.' అంటూ చూపబడ్డదానిని,

పురా, వాలి-క్షిప్తాం, నిరసు-పతితాం, దుందుభి-తనుం = మునుపు వాలిచేత విసరడి, నిర్జీవమై పడి ఉన్న దుందుభి శరీరాన్ని,

పద-అగ్రేణ, క్షిప్త్వా, రవితనయ-శంకాం, పరిహరన్ = ముంగాలితో ఎగురవిసరి, సుగ్రీవుడి శంకను పోగొట్టుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

38. భుజాభ్యాం వాలీ యా నసకృదభనక్ సప్త విపులాన్,

పురా, తాన్ సాలాన్ స్వప్రదర హతి భిన్నాంశ్చ విదధత్

వధే స్వారాట్సూనోః రవితనయశంకాం పరిహరన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పురా, వాలీ, యాన్, సప్త, విపులాన్, సాలాన్, భుజాభ్యాం, అసకృత్, అభనక్ = పూర్వం వాలి, ఏ ఏడు పెద్ద మద్ది చెట్లను చేతులతో పలుమార్లు విరచాడో,

తాన్, సాలాన్, స్వ-ప్రదర-హతి-భిన్నాన్, చ, విదధత్ = ఆ మద్దులను తన బాణంతో కూడ భగ్నం చేస్తూ

స్వారాట్సూనోః, వధే, రవితనయ-శంకాం, పరిహరన్ = వాలివధం విషయంలో సుగ్రీవుడి

సందేహాన్ని పోగొట్టుతున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

39. కృతాహ్వానం యోద్ధుం సురపతిసుతేనాత్మవచనాత్,
భృశం విద్ధం పశ్యన్నపి రవిసుతం విద్రుతమపి
అముక్తేషు ర్భ్రాతృద్వయసదృశతామోహితమనాః,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఆత్మ-వచనాత్, యోద్ధుం, కృత-ఆహ్వానం, రవిసుతం =తన మాట మేరకు పోరికి పిలుపు నిచ్చిన సుగ్రీవుడు (=సుగ్రీవుడిని)

భృశం, విద్ధం, విద్రుతం, అపి, పశ్యన్ = బాగ దెబ్బతినగ(=కొట్టబడిన వానిని), పారిపోగా కూడ, చూస్తూ,

భ్రాతృ-ద్వయ-సదృశతా-మోహిత-మనాః = సోదరుల ఇద్దరి సరూపతవలన తికమక పడి (=మోహితమైన మనసు గలవాడు),

అ-ముక్త-ఇషుః = బాణం వదలకుండ ఉన్న (= అముక్తమైన ఇషువు గలవాడు),

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

40. విషణ్ణం సుగ్రీవం కథితశరమోక్షాన్వితభయం
పున ర్యోద్ధుం గచ్ఛే త్యసకృదభయోక్తై రనునయన్,
అభిజ్ఞానం కణ్ఠే ససుమగజపుష్పీం నిహితవాన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: విషణ్ణం, సుగ్రీవం= బాధపడ్డ సుగ్రీవుడిని,

కథిత-శర-మోక్ష-అన్విత-భయం=బాణ వేయటంలో ఉన్న అపాయాన్ని గురించి చెప్పి (=చెప్పబడ్డ శర...భయం గలవానిని ),

పునః, యోద్ధుం, గచ్ఛ, ఇతి, అభయ-ఉక్తైః, అసకృత్, అనునయన్ = 'మరల పోరటానికి పో.' అని, పలుమార్లు భయం తీర్చే మాటలతో అనునయిస్తూ,

కణ్ఠే, అభిజ్ఞానం, స-సుమ-గజపుష్పీం, నిహితవాన్ = సుగ్రీవుడి మెడలో గురుతుగా పూచిన గజపుష్పి తీగను ఉంచిన (గజపుష్పీ = నాగకేసరం)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

41. జితభ్రాత్రా ఉఽహ్వానం సపది కృత మాకర్ణ్య నగరాత్-
బహిర్యాతం క్రోధా దనుజహననార్థం హరిసుతం
తరుచ్ఛన్నః పశ్యన్ సహ సహజసుగ్రీవసచివైః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: జిత-భ్రాత్రా,సపది, కృతం, ఆహ్వానం, ఆకర్ణ్య, క్రోధాత్ = ఓటమిపాలైన తమ్ముడు వెనువెంటనే చేసిన యుద్ధాహ్వానాన్ని విని, కోపంతో,

అనుజ-హనన-అర్థం, నగరాత్, బహిః, యాతం, హరిసుతం= తమ్ముడిని చంపటానికి నగరంనుండి వెలువడ్డ వాలిని,

సహజ-సుగ్రీవ-సచివైః, సహ, తరు-ఛన్నః, పశ్యన్ = తమ్ముడితోను, సుగ్రీవుడి మంత్రులతోను కలసి చెట్లమాటున ఉండి చూస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

42. నియుద్ధే సుగ్రీవే మహతి బలవద్వాలిబలతః

ప్రహీణే నిశ్శక్తే సభయ మసకృత్పశ్యతి దిశః

శరం ముంచన్నేకం హృదయదళనం వాలిని హఠాత్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మహతి, నియుద్ధే, బలవత్-బాలి-బలతః = గొప్ప బాహుయుద్ధంలో, బలవంతుడైన వాలి బలానికి

సుగ్రీవే, ప్రహీణే, నిః-శక్తే = సుగ్రీవుడు లొచ్చుపడి, బలం ఉడిగి, (సతి సప్తమి)

సభయం, అసకృత్,పశ్యతి, దిశః= భయంతో మాటిమాటికి దిక్కులు చూస్తూ ఉండగా, (సతి సప్తమి)

హఠాత్, వాలిని, హృదయ-దళనం, ఏకం, శరం, ముంచన్ = అకస్మాత్తుగా వాలిమీద, గుండెను చీల్చే ఒక బాణాన్ని వదలుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

43. రణే ఽన్యేనాసక్తే మయి శర మధర్మేణ విధినా

ప్రయోక్తుం యుక్తం తే కథ మితి కపీశస్య వదతః

అధర్మే ఽధర్మం త్వ య్యుచిత మితి వాక్యం ప్రతివదన్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అన్యేన, రణే, ఆసక్తే, మయి = 'మరొకడితో యుద్ధంలో తగులుపడి ఉన్న నా మీద...'

అధర్మేణ, విధినా, శరం, ప్రయోక్తుం, తే, కథం, యుక్తం, ఇతి, కపి-ఈశస్య,వదతః = 'అధర్మ

రీతితో బాణం వేయటం నీకు ఎట్ల తగును?' అంటూ ఉన్న వాలికి,

అ-ధర్మే, త్వయి, అధర్మం, ఉచితం, ఇతి, వాక్యం ప్రతివదన్ = 'అధర్ముడవైన నీపట్ల అధర్మం తగినదే.' అనే మాటను సమాధానంగా చెపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

44. సమాశ్వాస్య ప్రాణేశ్వరవధశుచో వాలిగృహిణీం
    రుదంతం సుగ్రీవం స్వయమివ కృతా దగ్రజవధాత్
    కపీనాం తం కుర్వ న్నధిపతి ముదారః సఫలవాక్,
    అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రాణేశ్వర-వధ-శుచః, వాలి-గృహిణీం, సమాశ్వస్య = పతివధశోకంవలన తారను, ఓదార్చి,

స్వయం, ఇవ, కృతాత్, అగ్రజ-వధాత్, రుదంతం, సుగ్రీవం,సమాశ్వస్య = తానై చేసినట్లున్న అగ్రజవధకు దుఃఖిస్తున్న సుగ్రీవుడిని ఓదార్చి,

స-ఫల-వాక్ = మాట నిలుపుకొనినవాడై, (=సఫలమైన వాక్కు గలవాడు),

తం, కపీనాం, పతిం, కుర్వన్, ఉదారః = అతడిని (= సుగ్రీవుడిని) వానరులకు రాజును చేస్తున్న ఉదారుడైన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

45. శరద్వర్షం కర్తుం జనకతనయాన్వేషణ మితి
    ప్రతీక్షాం కుర్వన్ ప్రస్రవణగిరి మాశ్రిత్య నివసన్

హృది ధ్యాయన్ సీతాం విరహవివశత్వాకులమనాః

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: జనకతనయా-అన్వేషణం, శరది, కర్తుం, అర్హం, ఇతి= సీతను వెదకటం అనేది శరత్కాలంలో చేయదగ్గది, అని,

ప్రస్రవణ-గిరిం, ఆశ్రిత్య, నివసన్, ప్రతీక్షాం, కుర్వన్ = ప్రస్రవణం అనే కొండను చేరి ఉంటూ, ఎదురు చూస్తూ,

విరహ-వివశత్వ-ఆకుల-మనాః, హృది, సీతాం, ధ్యాయన్ = ఎడబాటుతో వల్లదప్పి కలగిన మనస్సుతో, హృదయంలో సీతను తలచుకొంటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

46. అకార్యప్రారంభే కథితసమయే సూర్యతనయే,

నుదన్ తం కార్యార్థం పరుషవచనై ర్భ్రాతృముఖతః,

ప్రసాదస్యే వోచ్చైః పద ముచితకోపస్య చ భవన్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కథిత-సమయే, సూర్యతనయే, అ-కార్య-ప్రారంభే = అనుకొన్న సమయానికి సుగ్రీవుడు పని మొదలుపెట్టకపోవటంతో (ఇక్కడ సతి సప్తమి),

భ్రాతృ-ముఖతః, పరుష-వచనైః,తం, కార్యార్థం, నుదన్ = తమ్మునిద్వారా కఠినమైన మాటలతో అతడిని కార్యార్థం ప్రేరేపిస్తూ,

ఉచ్చైః, ప్రసాదస్య, పదం, ఇవ, ఉచిత-కోపస్య, చ, పదం, భవన్ = గొప్ప అనుగ్రహానికి తావైనట్లు,

తగ్గ కోపానికి కూడ నెలవౌతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

47. కపీన్ సుగ్రీవాజ్ఞావశసముపయాతాన్ కుశలినో
విసృష్టాన్ సీతార్థం దిశి దిశి విలోక్యోత్సుకహృదా
భృశం హృష్టో మాసావధికృతపునఃప్రాప్తినియమాన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సుగ్రీవ-ఆజ్ఞా-వశ-సముపయాతాన్, కుశలినః, కపీన్ = సుగ్రీవుడి ఆనతికి కట్టుబడి వచ్చి చేరిన నేర్పరులైన వానరులను,

మాస-అవధి-కృత-పునః-ప్రాప్తి-నియమాన్ = నెలలోపల మరలిరావాలని నియమం పెట్టినవాళ్ళను (=నెల గడువుగా చేయబడ్డ తిరుగురాక నియమం గలవాళ్ళను)

సీతా-అర్థం, దిశి, దిశి, విసృష్టాన్ = సీతకొరకు అన్ని వైపుల పంపబడ్డ వాళ్ళను,

ఉత్సుక-హృదా, విలోక్య, భృశం, హృష్టః = కుతూహలంగల మనస్సుతో చూచి, ఎంతో సంతసపడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

48. అగస్త్యాశాం గచ్ఛ త్యథ హరిసమూహేఽంగదముఖే
మరుత్సూనున్యస్తోర్మిక ఉదితబాష్పో వికలధీః,
అభిజ్ఞానాయేదం దిశ జనకజాయై ఇతి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, అంగద-ముఖే, హరి-సమూహే, అగస్త్య-ఆశాం, గచ్ఛతి = తరువాత, అంగదుడు

నేతగా వానరబృందం దక్షిణదిక్కుకు పోతూ ఉండగా (సతి సప్తమి),

మరుత్సూను-న్యస్త-ఊర్మికః = హనుమంతుడికి ఉంగరాన్ని అప్పగించి( = న్యస్తమైన ఊర్మిక గలవాడు),

ఉదిత-బాష్పః, వికల-ధీః = కన్నీటితో (=ఉదితములైన బాష్పములుగలవాడు), చెదరిన మనస్సుతో ( వికలమైన మనసు గలవాడు),

ఇదం, సీతాయై, అభిజ్ఞానాయ, దిశ, ఇతి, వదన్ = 'దీనిని సీతకు గుర్తుగా చూపు.' అని చెపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

49\. ఉదక్ప్రత్యక్ప్రాగ్దిగ్గతకపిషు దావాద్రినగరే-
ష్వదృష్టోర్వీజాతే ష్వఫలవిభుకార్యేషు సమయే
పునఃప్రాప్తే, ష్వాశా మివ దధదవాగ్దిగ్గతకపి-
ష్వయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఉదక్-ప్రత్యక్-ప్రాక్-దిక్-గత-కపిషు = ఉత్తరానికి పశ్చిమానికి తూర్పునకు పోయిన వానరులు *(ఇక్కడ సతి సప్తమి)*

దావ-అద్రి-నగరేషు *(ఇది సప్తమి)*, అదృష్ట-ఉర్వీజాతేషు (ఇక్కడ సతి సప్తమి) = అడవులలో కొండలలో నగరాలలో సీత కనబడక ( =చూడబడని సీత గలవారు),

దావ దవ శబ్దాలకు, కారుచిచ్చు అనే అర్థంలోనేకాని, అడవి అనే అర్థంలో వాడుక తక్కువ..

విఫల-విభు-కార్యేషు, సమయే, పునః, ప్రాప్తేషు = విఫలమైన రాజకార్యంతో సమయానికి తిరిగిరాగా (ఇక్కడ సతి సప్తమి*)* *(=* విఫలమైన కార్యం గలవారు),

అవాక్-దిక్-గత-కపిషు, ఆశాం, దధత్, ఇవ, అయోధ్యారామః= దక్షిణదిశకు పోయిన వానరులమీద, ఆశను నిలుపుకొన్నట్లు ఉన్న అయోధ్యారాముడు దయయా,మామ్,సంసృతిభయాత్,అవతు=దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

50. నతు ప్రత్యాయాతే కపివరగణే దక్షిణదిశాం
గతే,మాసే ఽతీతే,కిమిదమితి చింతాం హృది వహన్,
ప్రియా మే దృష్టావా కపిభి రథనోవేతి విమనాః,
అయోధ్యారామోమామవతుదయయాసంసృతిభయాత్.

టీక: దక్షిణ-దిశాం, గతే, కపి-వర-గణే = దక్షిణదిక్కుకు పోయిన కపివీరుల బృందం, (సతి సప్తమి)

మాసే, అతీతే, అపి, నతు, ప్రత్యాయాతే= నెల గడచిపోయినా కూడ రాకపోయేటప్పటికి (సతి సప్తమి),

కిం, ఇదం, ఇతి, హృది, చింతాం, వహన్ = 'ఇదేమిటి?' అని మనసులో దిగులు పెట్టుకొంటూ, మే, ప్రియా, కపిభిః దృష్టా వా, అథ, నో వా, ఇతి, విహ్వల-మనాః,అయోధ్యారామః= సీతను వానరులు చూచారా లేక చూడనే లేదా అని వికలమనస్కుడై ఉన్న అయోధ్యారాముడు, దయయా,మామ్,సంసృతిభయాత్,అవతు= దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

*** ఇతి

## కిష్కింధాకాణ్డః (45) ***

-*-

# అయోధ్యారామే

## అథ

## సుందరకాణ్డః

1. అహన్యేకస్మిన్ ప్రస్రవణగిరికూటే ససహజః,
సుసుగ్రీవః స్థిత్వా సరయ ముపయాతే దధిముఖే
కపౌ కిష్కింధారాణ్మధువనపతౌ 'కోన్వి' తి వదన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఏకస్మిన్, అహని, స-సహజః, స-సుగ్రీవః, ప్రస్రవణ-గిరి-కూటే, స్థిత్వా = ఒకనాడు, ప్రస్రవణగిరి సానువు మీద, తమ్ముడితోను సుగ్రీవుడితోను కలసి ఉండి,
కిష్కింధా-రాట్-మధువన-పతౌ, దధిముఖే,కపౌ, స-రయం, సముఖం, ఉపయాతే = కిష్కింధ ఏలికల మధువనానికి పాలకుడైన దధిముఖుడు అనే వానరుడు తొందర తొందరగా సన్నిధికి రాగా ( సతిసప్తమి),
కః, ను, ఇతి, వదన్ = 'ఎవరబ్బా?' అని అంటున్న
( మూలరామాయణంలో ఈ మాట లక్ష్మణుడు సుగ్రీవుడితో అంటాడు, 'ఈ వనపాలకుడు ఏమంటున్నాడు?' అని.)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

2. అకస్మాదాయాతైః పవనతనయాద్యైః కపివరై-
రవార్యై రుత్సిక్తై ర్ద్రుతమధుభి రస్మి ప్రమ్మదితః,
ససుగ్రీవః శృణ్వన్ దధిముఖవచాం స్యేవ ముదితా-

న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పవనతనయ-ఆద్యైః, కపి-వర్యైః, అకస్మాత్, ఆయాతైః, అవార్యైః, ఉత్సిక్తైః, హృత-మధుభిః = 'హనుమంతుడు మొదలైన కపివీరులు హఠాత్తుగా వచ్చి, ఆపినా ఆగక, రెచ్చిపోయి, తేనెలను కాజేసి...'

ప్రమృదితః, అస్మి = 'నన్ను చిదుకగొట్టారు.'

(=వారిచేత నలగగొట్టబడ్డాను.)

ఏవం, ఉదితాని, దధిముఖ-వచాంసి, స-సుగ్రీవః, శృణ్వన్ =ఈ విధంగా చెప్పబడ్డ దధిముఖుడి మాటలను, సుగ్రీవుడితో కలసి వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

3. అమత్వా రాజాజ్ఞాం కృతనియమ ముల్లంఘితవతః
త్వదీయానప్యేతా నవినయజుషో దణ్డయ విభో!
ససుగ్రీవః శృణ్వన్ దధిముఖవచాం స్యేవ ముదితా-
న్యయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రాజ-ఆజ్ఞాం, అమత్వా, కృత-నియమం, ఉల్లంఘితవతః, అవినయజుషః, ఏతాన్ =' రాజు ఆనతిని పట్టించుకొనక, పెట్టిన నియమాన్ని ఉల్లంఘించి, అవినయాన్ని చూపిన వీరిని...'

త్వదీయాన్, అపి, దణ్డయ, విభో! = ' నీ వారే ఐనప్పటికి, దండించు స్వామీ!'

(పైన ఉన్న విశేషణాలన్ని ద్వితీయలో ఉన్నవి. తెలుగులో సుగమమైన అర్థంకోసం ప్రథమలోనికి మార్చాను.)ఏవం, ఉదితాని, దధిముఖ-వచాంసి, స-సుగ్రీవః, శృణ్వన్ =ఈ విధంగా చెప్పబడ్డ దధిముఖుడి మాటలను, సుగ్రీవుడితో కలసి వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

4. కృతం స్యాత్ కార్యం త్తై ర్యదిద మనిదంపూర్వచరితం
కృతం రాజాజ్ఞాతిక్రమణమపి తన్మర్షిత మితి
సహర్షే సుగ్రీవే వదతి ముదిత స్తస్య వచనైః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: త్తైః, కార్యం, కృతం, స్యాత్ ='వాళ్ళు పనిని చేసి ఉండవచ్చు.. '
( = 'పని, చేయబడ్డది కావచ్చు'. విభక్తులు మార్చితే తెలుగు అర్థం సుగమం.)
యత్, అనిదంపూర్వచరితం, ఇదం, రాజ-ఆజ్ఞా-అతిక్రమణం, అపి, కృతం= '(=ఎందువలనైతే) దానివలన ఇంతకుముందు చేయని ఈ 'రాజాజ్ఞను దాటటం' అనే దానిని కూడ చేసారు...'
తత్, మర్షితం, ఇతి, సుగ్రీవే, సహర్షే, వదతి = 'అది క్షమించబడ్డది.' అని సుగ్రీవుడు సంతోషంతో చెపుతూ ఉండగా (సతి సప్తమి),
తస్య, వచనైః, ముదితః = ఆ సుగ్రీవుడి మాటలకు సంతసించిన
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

5. అహో దృష్టా సీతే త్యసకృదుదితోద్ఘోషణరవై-
రుపాయాంతం దృష్ట్వా సహా సహచరై ర్వాయుతనయం
స్తుతః సఖ్యా భ్రాత్రా జయసి విజయస్వేతి నితరామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అహో! దృష్టా, సీతా, ఇతి, అసకృత్-ఉద్ఘోషణ-రవైః = = 'ఓహో! కనబడ్డది సీత! ' అని పలుమార్లు పెట్టే కేకల శబ్దాలతో,

సహచరైః, సహ, ఉపాయాంతం, వాయుతనయం, దృష్ట్వా = తోటివారితో కలసి దగ్గరకు వస్తున్న హనుమంతుడిని చూచి,

సఖ్యా, భ్రాత్రా, జయసి, విజయస్వ, ఇతి, నితరాం, స్తుతః = మిత్రుడిచేత, తమ్ముడిచేత , 'జయం, జయం' అని మిక్కిలిగా పొగడబడ్డ (=జయించుము.)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

6. సహర్షోత్సాహోక్తిప్రతినినదపూర్ణాఖిలదిశమ్
హనూమత్యాయాతే కపిగణయుతే స్వీయసవిధం
ప్రభో! దృష్టేత్యుక్త్వా చరణవినతే హర్షులమనాః
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: స-హర్ష-ఉత్సాహ-ఉక్తి-ప్రతినినద-పూర్ణ-అఖిల-దిశమ్ = సంతోషంతోను ఉత్సాహంతోను పలికే మాటల మారుమ్రోతలతో దిక్కులన్ని నిండేటట్లు,

కపి-గణ-యుతే, స్వీయ-సవిధం, ఆయాతే, హనూమతి = వానరబృందంతో సహ కలసి తన సన్నిధికి వచ్చి హనుమంతుడు (సతి సప్తమీ)

ప్రభో! దృష్టా, ఇతి, ఉక్త్వా, చరణ-వినతే = 'ప్రభూ! కనబడ్డది!' అని చెప్పి, పాదాలమీద వ్రాలగా ( సతి సప్తమీ),

హర్షుల-మనాః = సంతోషంతో ఉప్పొంగిపోయిన మనసుగలవాడైన (= హర్షులమైన మనసు గలవాడు)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

7. భవద్విశ్వాసార్థం నృపతనయ! చూడామణి రయం

తయా దత్తేత్యుక్త్వా దదతి హనుమ త్యుజ్జ్వలమణిం,
గృహీత్వా తం పశ్యన్ స్వయమివసతీం తాముపగతామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: నృపతనయ! = ' రాజపుత్ర!..'

భవత్-విశ్వాస-అర్థం, తయా, అయం, చూడామణిః,దత్తః,ఇతి, ఉక్త్వా = నీ నమ్మికకోసం ఆమె ఈ శిరోమణిని ఇచ్చింది.' అని చెప్పి ( = మణి ఈయబడ్డది.) ,

ఉజ్జ్వల-మణిం, హనుమతి, దదతి, గృహీత్వా, = ధగధగలాడే మణిని హనుమంతుడు ఇస్తూ ఉండగా(సతి సప్తమీ) అందుకొని,

స్వయం, ఉపగతాం, తాం, సతీం,ఇవ , తం, పశ్యన్ = సాక్షాత్తు చెంతచేరిన ఆ భార్యనే చూచినట్లు ఆ మణిని చూస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

8. దృశో రానందాశ్రుస్రుతివికలయో ర్వాయుతనయం
ప్రశంసన్ ' క్వాస్తే సా కథ మితి వద బ్రూహి సుమతే! '
ఇతి ప్రీత్యా పృచ్ఛన్ ధరణితనయాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: దృశోః, ఆనంద-అశ్రు-స్రుత్-వికలయోః = కళ్ళు, ఆనందబాష్పాలు కారుతూ వికలమై ఉండగా (సతి సప్తమి)

వాయుతనయం, ప్రశంసన్ = హనుమంతుడిని మెచ్చుకొంటూ,

సుమతే! సా, క్వ, ఆస్తే, కథం, ఆస్తే, ఇతి, వద = ' బుద్ధిశాలీ! ఆమె ఎక్కడ ఉన్నది? ఎలా

ఉన్నది? అనేది చెప్పు.'

ఇతి, ప్రీత్యా, ధరణితనయా-అన్వేషణ-కథామ్, పృచ్ఛన్ = అని, సంతోషంతో సీతాన్వేషణనుగురించిన విషయాన్ని అడుగుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

9. వయం స్వామ్యాదేశాత్ పురవనగిరీన్ దక్షిణదిశి
ప్రచిన్వంతో యాతాః సలిలనిధితీరం విమనసః
ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

(అత ఊర్ధ్వం, రామం ప్రతి హనుమతో వాక్యం, ఆసప్తతితమశ్లోకం, ద్వాషష్టిభిః )

టీక: స్వామి-ఆదేశాత్, వయం, దక్షిణ-దిశి, పుర-వన-గిరీన్, ప్రచిన్వంతః ='ప్రభువు ఆనతిచొప్పున మేము దక్షిణదిక్కున ఊళ్ళు, అడవులు, కొండలు, వెదకుతూ...,'

విమనసః, సలిలనిధి-తీరం, యాతాః = 'మనసులు చెదరిపోయి ఉండి, సముద్రపు ఒడ్డుకు వెళ్ళాము.' ( అప్పటిదాక సీతను కనిపెట్టలేకపోవటంవలన విమనస్కత.)

ఇతి,ధరణితనయా-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

ఇక్కడనుండి *70* వ పద్యంవరకు, *62* పద్యాలలో, రాముడితో హనుమంతుడు చెప్పే మాటలు.

10. తతః ఖిన్నా నస్మాన్ జలధితరణోపాయరహితాన్

ఉపేతః సంపాతి ర్జరఠవిహగః పక్షవికలః
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః, జలధి-తరణ-ఉపాయ-రహితాన్, ఖిన్నాన్, అస్మాన్ = 'తరువాత, సముద్రం దాటటానికి ఉపాయం తోచక దిగులుగా ఉన్న మా దగ్గరకు...'

పక్ష-వికలః, జరఠ-విహగః, సంపాతిః, ఉపేతః =' రెక్కలు లేని ముదుసలి పక్షి ఐన సంపాతి వచ్చాడు.'

ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

11. జటాయోః స భ్రాతా కిల సహజనామశ్రుతివశాత్
వివాదేష్వస్మాకం కిమిదమితి సోఽస్మానుపగతః
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సః, జటాయోః, భ్రాతా, కిల = 'ఆ సంపాతి, జటాయువుకు అన్న అట!...'

అస్మాకం, వివాదేషు, సహజ-నామ-శ్రుతివశాత్ = 'మా సంభాషణలలో తమ్ముడి పేరు వినటంతో...'

కిం, ఇదం, ఇతి, సః, అస్మాన్, ఉపాగతః =' 'ఏమిటి ఇది?' అని, అతడు మా దగ్గరకు వచ్చాడు.'

ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు

చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

12. దశాస్యేన భ్రాతా నిహత ఇతి సీతా మపహృతా
విదిత్వా సంపాతి ర్వ్యలప దనుజప్రేమవివశః
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సీతాం, అపహృతా, దశాస్యేన, భ్రాతా, నిహతః, ఇతి, విదిత్వా=' సీతను హరిస్తున్న రావణుడిచేత తన తమ్ముడు చంపబడ్డాడని తెలుసుకొని,
అనుజ-ప్రేమ-వివశః, సంపాతిః, వ్యలపత్.= తమ్ముడిమీద ప్రేమతో వల్లదప్పిన సంపాతి దుఃఖించాడు.'
ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

13. నిరీక్షేఽహం యుష్మాన్ మునివచన మాలంబ్య సుచిరాత్
సమాయాతా యూయం ప్రియ మితి చ సంపాతి రవదత్
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ముని-వచనం, ఆలంబ్య, సుచిరాత్, అహం,యుష్మాన్, నిరీక్షే = 'ముని మాటను

నమ్ముకొని ఎప్పటినుండో నేను మీకొరకు ఎదురు చూస్తున్నాను...'
('రామకార్యార్థం వచ్చిన వానరులకు సాయపడ్డప్పుడు, కాలిపోయి ఉన్న నీ రెక్కలు తిరిగి మొలుస్తాయి.' అని సంపాతికి నిశాకరుడు అనే ముని చెప్పాడు.)
యూయం, సమాయాతాః, ప్రియం, ఇతి, చ, సంపాతిః, అవదత్ = ' మీరు వచ్చారు. సంతోషం.' అనికూడ సంపాతి అన్నాడు.'
ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

14. పురా య న్నిర్దగ్ధం ప్రభవతి పునః పక్షయుగళం
భవత్ప్రేయఃఖ్యానా న్మమ తదితి సంపాతి రవదత్
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: యత్, పక్ష-యుగళం, పురా, నిర్దగ్ధం, తత్ = ఏ రెక్కల జంట మునుపు పూర్తిగా కాలిపోయిందో, ఆ రెక్కల జంట,
భవత్-ప్రేయః-ఖ్యానాత్, మమ, పునః, ప్రభవతి, ఇతి, సంపాతిః, అవదత్= మీకు ఇష్టమైన దానిని చెప్పటంవలన నాకు మరల కలుగుతుంది.' అని సంపాతి చెప్పాడు.
ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

15. దశగ్రీవః సీతాం సలిలనిధిమధ్యే నిహితవాన్

నగర్యాం లంకాయాం స్వయమితి చ సంపాతి రవదత్

ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాన్వేషణకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశగ్రీవః, స్వయం, సీతాం ='రావణుడు తాను సీతను…'

సలిలనిధి-మధ్యే, లంకాయాం, నగర్యాం, నిహితవాన్ ఇతి, చ, సంపాతిః, అవదత్ ='సముద్రం మధ్య లంకానగరంలో ఉంచాడు.' అని కూడ సంపాతి చెప్పాడు.'

ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

16. అయం తీర్ణో వార్ధి ర్యది, జనకజా దృశ్యత ఇతి

బ్రువాణః సంపాతి ర్నవజనితపక్షో వ్యడయత,

ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాన్వేషణకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అయం, వార్ధిః, తీర్ణః, యది, జనకజా, దృశ్యతే, ఇతి, బ్రువాణః, సంపాతిః =" 'ఈ సముద్రాన్ని దాటితేగనుక సీత కనబడుతుంది.' అని చెపుతూనే సంపాతి (=దాటబడ్డదైతే), నవ-జనిత-పక్షః, వ్యడయత = అప్పుడే మొలచిన రెక్కలతో మెల్లగా ఎగిరిపోయాడు.'

ఇతి, ధరణితనయా-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన

సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

17. హనూమన్ త్వం శక్త స్తరితు ముదధిం యోజనశత-
స్తృతం తూర్ణం యాహీ త్యవదదథ మాం భల్లుకపతిః
ఇతి ప్రీత్యా శృణ్వన్ జలధితరణే మారుతికథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ= 'తరువాత...'

హనూమన్! యోజన-శత-స్తృతం, ఉదధిం, తరీతుం, త్వం, శక్తః. = 'హనుమంతా! నూరుయోజనాలకు వ్యాపించి ఉన్న సముద్రాన్ని దాటటానికి నీవు సమర్థుడవు....'

తూర్ణం, యాహి, ఇతి = 'తొందరగా వెళ్ళు. అని...'

భల్లుకపతిః, మాం, అవదత్ = 'భల్లూకరాజైన జాంబవంతుడు నాతో అన్నాడు.'

ఇతి, జలధి-తరణే-మారుతి-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా, సముద్రాన్ని దాటే విషయంలో హనుమంతుడు చెప్పే విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

18. సమాలంబ్యార్యోక్తిం మయి తవ చ కారుణ్య మతులం,
మయా తీర్ణః కంధిః పథి సురకృతం శోధన మపి.
ఇతి ప్రీత్యా శృణ్వన్ జలధితరణే మారుతికథామ్.
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఆర్య-ఉక్తిం, చ, మయి, తవ, అ-తులం, కారుణ్యం, చ, సమాలంబ్య = 'పెద్దాయన మాటను, నాపట్ల నీకు ఉన్న సాటి లేని దయను, నమ్ముకొని...'

మయా, కంధిః, తీర్ణః ='నేను సముద్రాన్ని దాటాను (=దాటబడ్డది) ....'

పథి, సుర-కృతం, శోధనం, అపి, తీర్ణం= దారిలో దేవతలు చేసిన పరీక్షనుకూడ దాటాను (=దాటబడ్డది).'

ఇతి, జలధి-తరణే-మారుతి-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా, సముద్రాన్ని దాటే విషయంలో హనుమంతుడు చెప్పే విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

19. తథోల్లంఘ్యాంభోధిం దినపరిణతౌ సూక్ష్మవపుషా

శనై ర్లంకాద్వారం ప్రతి సమవతీర్ణో ఉభవ మహమ్

ఇతి ప్రీత్యా శృణ్వన్ జలధితరణే మారుతికథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా, అంభోధిం, ఉల్లంఘ్య, దిన-పరిణతౌ, సూక్ష్మ-వపుషా = 'అలా సముద్రాన్ని దాటి, సాయంసమయానికి, చిన్న దేహంతో...'

లంకా-ద్వారంప్రతి, శనైః, సమతీర్ణః, అభవమ్ = 'లంకానగరపు వాకిటి దగ్గర మెల్లగా దిగాను.'

ఇతి, జలధి-తరణే-మారుతి-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా, సముద్రాన్ని దాటే విషయంలో హనుమంతుడు చెప్పే విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

20. ప్రవేశం రుంధానా మసురపురశక్తిం బలవతీం

ప్రహృత్య స్త్రీరూపాం దశముఖపురీం ప్రావిశమహమ్

ఇతి ప్రీత్యా శృణ్వన్ జలధితరణే మారుతికథామ్.

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రవేశం, రుంధానాం, స్త్రీ-రూపాం, బలవతీం, అసుర-పుర-శక్తిం, ప్రహృత్య = ' ప్రవేశాన్ని అడ్డగిస్తున్న, స్త్రీరూపంతో ఉన్న బలవంతురాలైన, ఆ రాక్షసనగరదేవతని దెబ్బతీసి...'
అహం, దశముఖ-పురీం, ప్రావిశమ్ = 'నేను, రావణుడి నగరంలో (లంకలో) ప్రవేశించాను.'
ఇతి, జలధి-తరణే-మారుతి-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా, సముద్రాన్ని దాటే విషయంలో హనుమంతుడు చెప్పే విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

21. పురే సౌధే సౌధే పథి పథి నిశీథావధి చరన్

క్వవా సీతా గుప్తే త్యకరవ మథాన్వేషణ మహమ్

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాన్వేషణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, అహం, పురే, పథి. పథి, సౌధే, సౌధే, నిశీథ-అవధి,చరన్ = 'ఆ తరువాత నేను, నగరంలో వీధి వీధిన, ప్రతి మేడలో, అర్ధరాత్రివరకు తిరుగుతూ...'
సీతా, క్వ, గుప్తా, వా, ఇతి, అన్వేషణమ్, అకరవమ్ =' సీత ఎక్కడ దాచబడ్డదో అని అన్వేషణ చేసాను.'
ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

22. అశోకాఖ్యోద్యానే బహువిటపిరమ్యే ఉహ మచరమ్
విచిన్వన్ సీతార్థం కృతిసఫలతేచ్ఛాం హృది వహన్
ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాన్వేషణకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: కృతి-సఫలతా-ఇచ్ఛాం, హృది, వహన్, అహం= 'కార్యసాఫల్యంమీద కోరిక మనసున పెట్టుకొని, నేను,

సీతా-అర్థం, విచిన్వన్, బహు-విటపి-రమ్యే, అశోక-ఆఖ్య-ఉద్యానే, అచరమ్ =' సీతకోసం వెదకుతూ, పలుచెట్లతో అందంగా ఉన్న అశోకం అనే పేరున్న నగరితోటలో తిరిగాను.'

ఇతి, హనుమత్-ఉదిత-అన్వేషణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాన్వేషణవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

23. తరోర్మూలే ఉపశ్యమ్ క్వచి దతికురూపాసురసతీ-
వృతాం సీతాం దీనాం వృకగణపరీతా మివ మృగీమ్
ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: క్వచిత్, తరోః, మూలే= ' ఒకానొకచోట, చెట్టు మొదట...'

అతి-కురూప-అసుర-సతీ-వృతాం=చాల వికృతరూపాలతో ఉన్న అసురస్త్రీలచేత

చుట్టుకొనబడి...'

వృక-గణ-పరీతాం, మృగీం, ఇవ, సీతాం, అపశ్యమ్ ='తోడేళ్ళ గుంపుచేత చుట్టుముట్టబడి ఉన్న లేడిలాగ ఉన్న సీతను చూచాను.'

ఇతి, ధరణితనయా-దర్శన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

24. అహో! కిం బ్రూమః! సా కథమపి సజీవా తవకృతే
కృశా ధూమాక్రాంతా ద్యుతివిరహితేవానలశిఖా
ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్

టీక: అహో! కిం, బ్రూమః! = 'అయ్యో! ఏమి చెపుతాము!... '

ధూమ-ఆక్రాంతా, కృశా, ద్యుతి-విరహితా-అనల-శిఖా, ఇవ = పొగ క్రమ్మి, కడబట్టి, వెలుగు లేని మంట లాగ...'

సా, కథమపి, తవకృతే, సజీవా= 'ఆమె ఎలాగో ఒకలాగ నీకోసం ప్రాణాలతో ఉన్నది...'

ఇతి, ధరణితనయా-దర్శన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

25. నిశా కించిచ్ఛేషా రఘువర తదా, వృక్షపిహితో,
వ్రజేయం సీతాం తాం కథమితి సచింతో ఉభవ మహమ్

ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రఘువర! తదా, నిశా, కించిత్-శేషా = ' రామా! అప్పటికి రాత్రి కొంచెం మిగిలి ఉన్నది...'

వృక్ష-పిహితః, అహం, తాం, సీతాం, కథం, వ్రజేయం, ఇతి, స-చింతః, అభవమ్ = 'చెట్ల మాటున ఉన్న నేను, ఆ సీతను ఎలా చేరటమా అని ఆలోచనలో పడ్డాను...( =ఆలోచన కలవాడను.)

ఇతి, ధరణితనయా-దర్శన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

26. క్షణే తస్మిన్ తత్ర స్వయ ముపగతః స్త్రీపరివృతో

దశాస్యః కామార్తో, మద ఇవ చలన్ మూర్తిసహితః

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తస్మిన్, క్షణే, కామ-ఆర్తః, దశాస్యః, స్త్రీ-పరివృతః ='ఆ సమయంలో, కామార్తుడైన రావణుడు, స్త్రీలు తన చుట్టూ ఉండగా...'

మూర్తి-సహితః, మదః, ఇవ, చలన్, తత్ర, స్వయం, ఉపగతః =' రూపుదాల్చి నడుస్తున్న మదములాగ, అక్కడకు తానే వచ్చాడు.'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

27. అవోచత్ 'సీతే మాం సదయ ముపగచ్ఛే'తి స వచః
తృణీకుర్వంతీ సా ధిగితి తమవోచత్ ప్రతివచః
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: సః, ' సీతే! సదయం, మాం, ఉపగచ్ఛ.' ఇతి వచః, అవోచత్ = ఆ రావణుడు సీతతో, 'సీతా! దయగలిగి నన్ను చేరుకో.' అనే మాట అన్నాడు.

తం, తృణీకుర్వంతీ, సా, ధిక్, ఇతి, ప్రతివచః,అవోచ్చత్ = వాడిని గడ్డిపోచలాగ చూస్తూ ఆమె, 'ఛీ' అని సమాధానం చెప్పింది.'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

28. 'ద్విమాసాభ్యామూర్ధ్వం నతు భవసి, మాం గచ్ఛసి నచేత్'
ఇతి క్రోధేనోక్త్వా ఉగమ దసురరాట్ స్త్రీజనయుతః
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మాం, గచ్ఛసి న చేత్, ద్వి-మాసాభ్యాం, ఊర్ధ్వం, నతు, భవసి = 'నన్ను పొందకుంటే గనుక నీవు, రెండు నెలల తరువాత బ్రదుకనే బ్రదుకవు...'

ఇతి, క్రోధేన, ఉక్త్వా, అసుర-రాట్, స్త్రీ-జన-యుతః, అగమత్ = 'అని కోపంగా పలికి, రావణుడు స్త్రీలతో కలసి వెళ్ళిపోయాడు.'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

29. గతే తస్మిన్, సుప్తా స్వసురవనితాస్వ, ప్యవనిజామ్
 అసుత్యాగోద్యుక్తా మహ మథ సమేతుం వ్యవసితః,
 ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్
 అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తస్మిన్, గతే, అసుర-వనితాసు-అపి-సుప్తాసు = 'ఆ రావణుడు వెళ్ళగా (సతి సప్తమి), రాక్షసస్త్రీలుకూడ నిద్రించగా (సతి సప్తమి)...'

అథ, అసు-త్యాగ-ఉద్యుక్తాం, ధరణిజాం, సమేతుం, అహం, వ్యవసితః = 'ఆ పిమ్మట, ప్రాణాలను వదలటానికి సిద్ధపడ్డ సీతను చేరటానికి నేను సంసిద్ధుడనైనాను.'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

30. న శంకేత్తైషా మామసుర ఇతి మత్వేతి మనసా
 మయా త్వచ్చారిత్రం లలిత ముపగీతం ప్రథమతః

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఏషా, మాం, అసురః, ఇతి, మత్వా,మా శంకేత, ఇతి, మనసా = 'ఈమె నన్ను రాక్షసుడని తలచి అనుమానపడరాదనే ఉద్దేశంతో...'

ప్రథమతః, మయా, త్వత్-చారిత్రం, లలితం, ఉపగీతం =' మొదట నేను నీ చరిత్రాన్ని మృదువుగా ప్రసంగించాను.'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

31. శ్రుతే భర్తుర్నామ్ని శ్రుతిమధుని ( ప్రియవచసి) మా మైక్షత సతీ,

గతో ఽహం ద్రాక్ తస్యాః సవిధ మవతీర్య ద్రుశిఖరాత్

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: శ్రుతి-మధుని, భర్తుః, నామ్ని, శ్రుతే, సతీ, మాం, ఐక్షత = 'చెవికి తెనె వంటి భర్త పేరు వినబడగా, ఆ పతివ్రత నన్ను చూచింది(స్సతి స్సప్తమి)...' (ప్రియవచసి=ఇష్టమైన మాట)

అహం, ద్రాక్, ద్రు-శిఖరాత్, అవతీర్య, తస్యాః, సవిధం, గతః = 'నేను గబాలున చెట్టుకొననుండి దిగి, ఆమె దగ్గరకు వెళ్ళాను...'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

32. ప్రియాలాపైః పృష్ట్వా నిరచినవమేషా ధరణిజే-

త్యథోక్త్వా త్వద్వృత్తం సకల మభయాం తా మకరవమ్,

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రియ-ఆలాపైః, పృష్ట్వా, ఏషా, ధరణిజా, ఇతి, నిరచినవమ్ = 'మంచిమాటలతో అడిగి, 'ఈమె సీత' అని నిశ్చయించుకొన్నాను....'

అథ, త్వత్-వృత్తం, సకలం, ఉక్త్వా, తాం, అభయాం, అకరవమ్ = ' తరువాత, నీ కథనతా చెప్పి ఆమెకు భయం పోగొట్టాను.(= భయం లేనిదానినిగా చేసాను.)'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

33. ప్రదత్తం తే ఉంగుళ్యాభరణ మథ తస్యై రఘుపతే!

తదాలోక్య ప్రీతా తవ ముఖమివాభూ త్తవ సతీ

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రఘుపతే! అథ, తే, అంగుళీ-ఆభరణం, తస్యై, ప్రదత్తం= 'రామా! తరువాత, నీ ఉంగరాన్ని ఆమెకు ఇచ్చాను (=నాచేత ఈయబడ్డది.)...'

తత్, ఆలోక్య, తవ, సతీ, తవ. ముఖం, ఆలోక్య, ఇవ, ప్రీతా, అభూత్. = ' ఆ ఉంగరాన్ని చూచి నీ భార్య, నీ ముఖాన్ని చూచినట్లుగా సంతోషపడ్డది.'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

34. తయా విశ్వాసార్థం తవ కథితకాకాక్షికథయా

శిరోరత్నం దత్తం, తదిద మధునా తే ఉర్పిత మిహ

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తవ, విశ్వాస-అర్థం='నీ నమ్మకంకోసం...'

కథిత-కాక-అక్షి-కథయా, తయా, శిరః-రత్నం, దత్తం= కాకి కంటి కథ చెప్పిన ఆమె (=చెప్పబడ్డ...కథ గలది), శిరోరత్నాన్ని ఇచ్చింది.(= ...చేత ఈయబడ్డది.)...'

ఇహ, అధునా, తే, అర్పితం, ఇదం, తత్ = 'ఇక్కడ ఇప్పుడు నీకు ఇచ్చిన ఈ రత్నం అదే.'

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

35. త్వయా సాక్షా ద్దృష్టం మయి కథ మయం రావణ ఇతి

ప్రభోః సర్వం బ్రూహీ త్యభణ దథ సా శోకవికలా

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అయం, రావణః, మయి, కథం, ఇతి, త్వయా, సాక్షాత్ దృష్టం = " 'ఈ రావణుడు నాపట్ల ఎలా ఉన్నాడన్నది నీవే స్వయంగా చూచావు (=నీచేత చూడబడ్డది.)..."

సర్వం, ప్రభోః, బ్రూహి. ఇతి, సా, శోక-వికలా, అభణత్ = 'అంతా స్వామికి చెప్పు.' అని ఆమె శోకంతో కలగిపోతూ చెప్పింది."

ఇతి, ప్రోక్తాం, ధరణితనయా-దర్శన-కథామ్,శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

36. కృతే కార్యే దేవ్యా అనుమతి మహం ప్రాప్య చ, పున-

ర్నివృత్త్యర్థం, కార్యం కిమపి కరణీయం గణితవాన్

ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కృతే, కార్యే, = 'పని పూర్తి కాగా (=చేయబడగా. సతి సప్తమి)....'

పునః-నివృత్తి-అర్థం, దేవ్యాః, అనుమతిం, ప్రాప్య, చ= 'తిరిగి పోవటానికి తల్లి అనుమతిని తీసుకొనికూడ...'

కిమపి, కార్యం, కరణీయం, అహం, గణితవాన్ = 'ఒకానొక పనిని చేయవలసినదానినిగా నేను ఎంచుకొన్నాను.'

ఇతి, ధరణితనయా-దర్శన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన

సీతాదర్శనవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

37. వనధ్వంసా ద్రక్షఃపతిమనసి భీతిం జనయితుం
తరూన్ నైకాన్ భగ్నా నకరవ మహం కానపి వనే
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: వన-ధ్వంసాత్, రక్షః-పతి-మనసి, భీతిం, జనయితుం, అహం = ' తోటను పాడు చేయటంవలన రావణుడి మనసులో భయం పుట్టించటానికి, నేను...'

వనే, కాన్, అపి, నైకాన్, తరూన్, భగ్నాన్, అకరవమ్ ='తోటలో ఏవో చాల చెట్లను విరుగగొట్టాను (=విరచబడ్డవానినిగా చేసాను).'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

38. దశాస్య స్తద్-జ్ఞాత్వా పరిజనముఖా న్మద్గ్రహణధీః
నిశాటానామష్టాయుతనికర మప్రేషయ దథ,
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, పరిజన-ముఖాత్, తత్,జ్ఞాత్వా, దశాస్యః, మత్-గ్రహణ-ధీః = ' ఆపైన,

సేవకులద్వారా దానిని (చెట్లను విరచటాన్ని) తెలుసుకొని రావణుడు, నన్ను బంధించే ఉద్దేశంతో... '

నిశాటానాం, అష్ట-అయుత-నికరం, అప్రేషయత్ = 'ఎనుబదివేల రాక్షసబృందాన్ని పంపాడు.'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

39. తదా ఽహం తాన్ హత్వా పునరపి రిపుత్రాసనధియా,
మహాంతం ప్రాసాదం ఘటఘటనినాదై రభజనమ్
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదా, అహం, తాన్, హత్వా, పునరపి, రిపు-త్రాసన-ధియా ='అప్పుడు నేను వాళ్ళను చంపి, మరల శత్రువులను వెరపించే ఉద్దేశంతో...'

మహాంతం, ప్రాసాదం, పటపట-నినాదైః, అభజనమ్ = 'పెద్ద మేడను, పటపటమనే శబ్దాలతో కూలగొట్టాను.'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

40. తతో రాజాజ్ఞప్తో మయి నిపతితో మంత్రితనయః

స జంబ్వాదిర్మాలీ, సపది యుధి తంచాప్యవధిషమ్
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః, రాజ-ఆజ్ఞప్తః, మంత్రి-తనయః, మయి, నిపతితః = 'తరువాత, రాజు ఆనతిమీద, మంత్రి కొడుకు నా మీదకు వచ్చిపడ్డాడు....'

సః, జంబు-ఆదిః, మాలీ = ఆ వచ్చినవాడు జంబుమాలి.

(జంబు-ఆదిః, మాలీ =జంబుతో మొదలయ్యే మాలి. శిఖరిణి అనే గానుగలో పడితే, చిత్రకూటం, కుంభకర్ణుడు, జంబుమాలి మొదలైన పేర్లు ఇలానే చిన్నభిన్నం ఔతాయి.)

సపది, యుధి, తం, చ అపి, అవధిషమ్ = వెంటనే యుద్ధంలో వాడిని కూడ చంపాను.'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

41. తతః సప్తాయాతాః సచివతనయాః, పంచ చ తతో
విరూపాక్షాద్యా, స్తానపి యుధి రుషా ఽహం నిహతవాన్
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః, సచివ-తనయాః,సప్త-ఆయాతాః = ' ఆ పిమ్మట, మంత్రికొడుకులు ఏడుగురు వచ్చారు...'

తతః, విరూపాక్ష-ఆద్యాః, పంచ చ ఆయాతాః = ఆ తరువాత, విరూపాక్షుడు మున్నగు

ఐదుగురు వచ్చారు....'

రుషా,అహం,తాన్,అపి, నిహతవాన్ = కోపంతో, నెను వాళ్ళను కూడ చంపివేసాను.'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

42. తతో మద్బంధార్థం సముపగతవాన్ రాక్షసపతేః
సుతః సాక్షా దక్షః, తమపి సహసా ఉహం క్షపితవాన్
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః. మత్-బంధ-అర్థం, సాక్షాత్,రాక్షస-పతేః, సుతః, అక్షః, సముపగతవాన్ ='పిమ్మట, నన్ను బంధించటానికి, సాక్షాత్ రావణుడి కొడుకైన అక్షుడు వచ్చాడు....'

తం, అపి, అహ, సహసా, క్షపితవాన్ ='వాడినికూడ నేను వెంటనే చంపాను.'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

43. తదా ప్రాప్తో యోద్ధుం దశముఖసుత స్త్వింద్రజిదితి
ప్రచణ్డః సంగ్రామే నరసురసురారాతిభయదః
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదా = 'అప్పుడు...'

సంగ్రామే, ప్రచణ్డః, నర-సుర-సుర-అరాతి-భయదః= 'యుద్ధంలో ప్రచండుడు; నరులకు, దేవతలకు, అసురులకు భయం పుట్టించేవాడు...'

దశముఖ-సుతః, ఇంద్రజిత్, ఇతి, యోద్ధుం, సంప్రాప్తః = ' రావణుడి కొడుకు ఐన ఇంద్రజిత్తు అనేవాడు పోరటానికి వచ్చాడు.'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

44. ప్రయుక్తే బ్రహ్మాస్త్రే మయి హరిజితా ధాతృవరవాన్

అమోఘం తత్ కర్తుం వివశ ఇవ నిశ్చేష్ట మభవమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: హరిజితా, మయి, బ్రహ్మాస్త్రే, ప్రయుక్తే = ' ఇంద్రజిత్తు నా మీద బ్రహ్మాస్త్రాన్ని వేయగా (సతి సప్తమి)...'

ధాతృ-వరవాన్, అహం = 'బ్రహ్మ వరంగల నేను,

తత్, అమోఘం, కర్తుం, వివశః, ఇవ, నిశ్చేష్టం, అభవమ్ = ఆ అస్త్రాన్ని సార్థకం చేయటానికి, లోబడ్డవాడిలాగా కదలిక లేకుండ ఉన్నాను.'

ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

45. తథా లబ్ధం బద్ధ్వా బహువిధగుణై ర్మాం నరభుజః
భృశం ఘ్నంతః కాష్ఠైః సరయ మనయన్ రావణసభామ్
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా, లబ్ధం, మాం, నర-భుజః = 'అలా దొరకిన నన్ను, రాక్షసులు...'
బహువిధైః, గుణైః, బద్ధ్వా, కాష్ఠైః, భృశం, ఘ్నంతః = ' రకరకాల త్రాళ్ళతో కట్టివేసి, కర్రలతో కొట్టుతూ...'
సరయం, రావణ-సభాం, అనయన్ =వేగంగా రావణుడి సభకు తీసుకొని వెళ్ళారు.'
ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

46. తదా ముక్తో ఽస్త్రేణా ప్యహ మనుగత స్తాన్ జడ ఇవ
స్వయం ద్రష్టుం రక్షః పతి మపి తదీయానపి జనాన్
ఇతి ప్రీత్యా శృణ్వన్ రిపుపురవనధ్వంసనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదా,అస్త్రేణ, ముక్తః, అపి, అహం= 'అప్పటికి అస్త్రంనుండి విముక్తుడనైనప్పటికి, నేను...'
రక్షః-పతిం, అపి, తదీయాన్, జనాన్, అపి, స్వయం, ద్రష్టుం= 'రావణుడిని, అతడికి

సంబంధించిన వాళ్ళను, ప్రత్యక్షంగా చూద్దామని....'
జడః, ఇవ,తాన్, అనుగతః = 'మూఢుడిలాగ(ఏమీ తెలియనట్లు) వాళ్ళవెంట వెళ్ళాను.'
ఇతి, రిపు-పుర-వన-ధ్వంసన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన శత్రునగరవనధ్వంసం విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

47. అపశ్యం భ్రాజంతం జలదమివ హేమాద్రిశిఖరే
 స్థితం హైమే పీఠే సదసి దశకణ్ఠం ససచివం
 ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
 అయోధ్యారామో మా మవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: హేమ-అద్రి-శిఖరే, భ్రాజంతం, జలదం, ఇవ = 'మేరుగిరి శిఖరం మీద మెరసిపోతున్న మేఘంలాగ...'
సదసి, స-సచివం, హైమే, పీఠే, నిషణ్ణం, దశకంఠం, అపశ్యమ్ ='సభలో మంత్రులతోపాటు బంగరు గద్దె మీద కూర్చుండి ఉన్న రావణుడిని చూచాను.'
ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

48. ప్రహస్త స్తన్యోక్త్యా న్యగద దుచితం మాం ప్రతి వచః
 ' కపే! కస్య త్వం? కః? కుత ఉపవనధ్వంసన ?మితి,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తస్య, ఉక్త్యా, ప్రహస్తః, మాం ప్రతి = " రావణుడి మాట చొప్పున, ప్రహస్తుడు నాతో (=నన్నుగురించి/నన్ను ఉద్దేశించి)..."

కపే!, త్వం, కః, కస్య? = 'వానరా! నీవు ఎవరవు? ఎవరివాడవు?..."

ఉపవన-ధ్వంసనం,కుతః, ఇతి, ఉచితం, వచనం,న్యగదత్ = " 'తోటను పాడు చేయటం ఎందుకు?' అని తగినట్లు అన్నాడు."

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

49. తదా నామగ్రాహం త్వమపి కపిరాజో ఽపి కథితః,

సఖిత్వం వాం ప్రోక్తం, ధరణితనయాన్వేషణ మపి

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదా, త్వం, అపి, కపి-రాజః, అపి, నామ-గ్రాహం, కథితః = 'అప్పుడు, నిన్నుగురించి, సుగ్రీవుడిగురించి, పేరెత్తి మరీ చెప్పాను (=నీవు/సుగ్రీవుడు చెప్పబడ్డావు/డు.)...'

వాం, సఖిత్వం, ప్రోక్తం ='మీ మైత్రినిగురించి చెప్పాను (=చెప్పబడ్డది)...'

ధరణితనయా-అన్వేషణం, అపి, ప్రోక్తం='సీతాన్వేషణంగురించి కూడ చెప్పాను (=చెప్పబడ్డది).'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు

చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

50. అహం దూతో రామప్రణిహిత ఇహోత్తీర్ణజలధిః

హితం వక్ష్యే శ్రూయాః ఇతి భణితవాన్ రావణ మహమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అహం, ఇహ, రామ-ప్రణిహితః, దూతః = 'నేను ఇక్కడకు రాముడు పంపిన దూతను (=రామునిచేత పంపబడ్డ దూతను)... '

ఉత్తీర్ణ-జలధిః, (అస్మి) = సముద్రాన్ని దాటి(నవాడను) వచ్చాను....'

హితం, వక్ష్యే, శ్రూయాః, ఇతి, అహం, రావణం, భణితవాన్= 'మేలు చెపుతాను, విను.' అని నేను రావణుడితో అన్నాను.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

51. కథం యుక్తం రాజ్ఞ స్తవ పరకళత్రాపహరణం

ప్రజస్యస్మా న్నిందా మితి భణితవాన్ రావణ మహమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రాజ్ఞః, తవ, పర-కళత్ర-అపహరణం, కథం, యుక్తం? = ' రాజవైన నీకు, మరొకరి భార్యను అపహరించటం ఎట్లా తగును?...'

అస్మాత్, నిందాం, వ్రజసి,ఇతి, అహం, రావణం,భణితవాన్ = 'దీనివలన నిందను పొందుతావు.' అని నేను రావణుడితో అన్నాను.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

52. కృతం దోషం జ్ఞాత్వా స్వయ మపహృతా మర్పయ పున-
ర్నృపా యైషాం సీతా మితి భణితవాన్ రావణ మహమ్,
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కృతం, దోషం, జ్ఞాత్వా ='చేసిన (=చేయబడ్డ) తప్పును తెలుసుకొని...'

అపహృతాం, ఏషాం, సీతాం, నృపాయ, స్వయం,పునః, అర్పయ = 'అపహరించిన ఈ సీతను, రాముడికి స్వయంగా నీవే తిరిగి అప్పగించు....'

ఇతి, అహం, రావణం, భణితవాన్ = 'అని, నేను రావణుడితో చెప్పాను.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

53. న యావ ల్లంకాం తే పథి పథి నిరుంధంతి కపయః

త్యజే స్త్వావ త్సీతా మితి భణితవాన్ రావణ మహమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: యావత్,తే, లంకాం, పథి,పథి, కపయః, న, నిరుంధంతి = ఎంతలో నీ లంకను వీథి వీథిన వానరులు ముట్టడించరో...'

తావత్, సీతాం, త్యజేః = 'అంతలోపల సీతను వదలిపెట్టు...'

(=వానరులు మొత్తం లంకను ముట్టడించే లోపే సీతను వదలిపెట్టు.)

ఇతి, అహం, రావణం, భణితవాన్ = 'అని, నేను రావణుడితో చెప్పాను.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

54. న యావ ద్రామ స్త్వాం నిశితవిశిఖై ర్హంతి సమరే

త్యజే స్త్వావ త్సీతా మితి భణితవాన్ రావణ మహమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: యావత్, రామః, సమరే, నిశిత-విశిఖైః, త్వాం, న,హంతి = 'ఎంతలో రాముడు యుద్ధంలో పదునైన బాణాలతో నిన్ను చంపడో...'

తావత్, సీతాం,త్యజేః= అంతలోపల సీతను వదలిపెట్టు....'

( = రాముడు నిన్ను చంపేలోపే సీతను వదలిపెట్టు.)

ఇతి, అహం, రావణం, భణితవాన్ = 'అని, నేను రావణుడితో చెప్పాను.'
ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

55. న యావ త్తే యుద్ధే సహజతనుజాః రామనిహతాః
త్యజే స్తావ త్సీతా మితి భణితవాన్ రావణ మహమ్,
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: యావత్, తే, సహజ-తనుజాః,యుద్ధే, రామ-నిహతాః, న = 'ఎంతలోపల నీ తమ్ముళ్ళు, కొడుకులు, యుద్ధం లో రామునిచేత చంపబడరో,
తావత్, సీతాం, త్యజేః = అంతలోపల సీతను వదలిపెట్టు.'
(=నీ తమ్ముళ్ళు, కొడుకులు, రామునిచేతిలో చచ్చేలోపే సీతను వదలు.)
ఇతి, అహం, రావణం, భణితవాన్ = 'అని, నేను రావణుడితో చెప్పాను.'
ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

56. న యావత్ త్వత్సైన్యం నిఖిలమపి రామాస్త్రనిహతం
త్యజే స్తావ త్సీతా మితి భణితవాన్ రావణ మహమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: యావత్, త్వత్-సైన్యం, నిఖిలం,అపి, రామ-అస్త్ర-నిహతం, న =' ఎంతలోపల నీ సైన్యం అంతా రాముడి అస్త్రాలచేత చావదో....'

, తావత్,సీతాం,త్యజేః = 'అంతలోపల సీతను వదలిపెట్టు...'

(= రాముడి అస్త్రాలకు నీ సైన్యమంతా చచ్చేలోపే సీతను వదలు.)

ఇతి, అహం, రావణం, భణితవాన్ = 'అని, నేను రావణుడితో చెప్పాను.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

57. న శక్యం తే సోఢుం రణశిరసి రామస్య విశిఖాన్

వినాశ స్తే మాభూ దితి భణితవాన్ రావణ మహమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: రణ-శిరసి, రామస్య, విశిఖాన్, సోఢుం, తే, శక్యం, న= ' అనిమొనలో రాముడి బాణాలను తట్టుకోవటం నీ తరం కాదు...'

తే. వినాశః. మా భూత్ = 'నీ వినాశం తెచ్చుకోకు (=నీ నాశనం జరగకపోవుగాక .).'

ఇతి, అహం, రావణం, భణితవాన్ = 'అని, నేను రావణుడితో చెప్పాను.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

58. పరస్త్రీవ్యామోహాత్ భవసి కులవిధ్వంసకుతుకః
న సా రీతిః పుంసా మితి భణితవాన్ రావణ మహమ్,
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పర-స్త్రీ-వ్యామోహాత్, కుల-విధ్వంస-కుతుకః, భవసి = పరస్త్రీమీద వ్యామోహంతో వంశనాశనానికి ఉబలాటపడుతున్నావు (=విధ్వంసమందు కుతుకము గలవాడు)...'
సా, పుంసాం, రీతిః, న = 'అది, మగవారి పద్ధతి కాదు.'
ఇతి, అహం, రావణం, భణితవాన్ = 'అని, నేను రావణుడితో చెప్పాను.'
ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

59. స రుష్టో మద్వాక్యా దవద దసురాన్ ' దుర్ధియ మముం
ఘ్నతామర్యాదం పరుషవచనం వానర మితి
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: మత్-వాక్యాత్, రుష్టః, సః = 'నా మాటవలన కోపించిన ఆ రావణుడు...'

దుః-ధియం, అ-మర్యాదం, పరుష- వచనం, అముం, వానరం, ఘ్నత = 'దుర్బుద్ధి, మర్యాద లేనివాడు, బిరుసు మాటలు పలికేవాడు ఐన ఈ వానరుడిని చంపండి....'

ఇతి, అసురాన్, అవదత్ = 'అని, రాక్షసులకు చెప్పాడు.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

60. దశాస్యస్య శ్రుత్వా వచన మనుజ స్తస్య తు విభీ
షణో నామ్నా ధీమాన్ వచన మవదత్ ధర్మరుచిరమ్
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

(అత్ర ప్రథమపాదాంతే విభీ-షణః ఇత్యత్ర యతిభంగో మర్షణీయ శ్ఛందోనిర్బంధాత్.)

టీక: దశాస్యస్య, వచనం, శ్రుత్వా, నామ్నా, విభీషణః, ధీమాన్, తస్య, అనుజః, తు = రావణుడి మాటను విని, విభీషణుడు అనే బుద్ధిశాలి ఐన అతడి తమ్ముడు మాత్రం,

ధర్మ-రుచిరం, వాక్యం, అవదత్ = ధర్మంతో శోభించే మాట ఒకటి అన్నాడు.

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

*(ప్రథమపాదాంతంలో విభీ-షణః అన్నచోట యతిభగంగం ఛందోనిర్బంధంవలన క్షంతవ్యం.)*

61. అయం దూతో వధ్యో న ఖలు పరవాన్, దణ్డ ముచితం

వధా దన్యం దేహీ త్యవద దనుజో రాక్షసవిభుమ్
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అయం, దూతః, పరవాన్, వధ్యః, న, ఖలు = ' ఇతడు దూత. ఒకరికి లోబడ్డవాడు. చంపదగ్గవాడు కాదు కదా!... '

వధాత్, అన్యం, ఉచితం, దణ్డం, దేహి.= చంపటంకాక, వేరే తగిన దండనను విధించు....'

ఇతి, అనుజః, రాక్షస-విభుం, అవదత్ =' అని తమ్ముడు రాక్షసరాజుతో అన్నాడు.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

62. పరం క్రోధావిష్టో ఽప్యుచిత మితి మత్వా ఽనుజవచః,
తథైవాస్త్విత్యుక్త్వా హృది కిమపి సో ఽధ్యాయ దచిరమ్
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పరం, క్రోధ-ఆవిష్టః, అపి, అనుజ-వచః, ఉచితం, ఇతి, మత్వా = 'బాగా కోపం ఎక్కి ఉన్నప్పటికి, తమ్ముడిమాట తగినదని ఎంచి...'

తథా, ఏవ, అస్తు, ఇతి, ఉక్త్వా =' 'అలాగే కానీ.' అని పలికి...'

సః, అచిరం,హృది, కిమపి, అధ్యాయత్ = 'ఆ రావణుడు, కొద్దిసేపు మనసులో ఏదో ఆలోచించుకొన్నాడు.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

63. కపీనాం లాంగూలం ప్రముఖ మథ సందీపయత తత్

సచిహ్నో ఉయం యాత్వి త్యభణ దసురాన్ రాక్షసపతిః

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కపీనాం, లాంగూలం, ప్రముఖం. అథ, తత్, సందీపయత.= ' కోతులకు తోక ముఖ్యమైనది. మరి దానిని కాల్చివేయండి...'

అయం, స-చిహ్నః, యాతు= ' వీడు గురుతుతో /మచ్చతో పోవాలి....'

ఇతి,రాక్షస-పతిః,అసురాన్,అభణత్ = ' అని రావనుడు రాక్షసులతో అన్నాడు.'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

64. ప్రవృద్ధం పుచ్ఛం మే బహుభిరపి సంవేష్టిత మభూత్

పటై, స్తైలైః సిక్తం నిభృత మసురై ర్దీపితమభూత్

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రవృద్ధం, మే, పుచ్ఛం, అసురైః= 'పెరిగిపోయి ఉన్న నా తోక, రాక్షసులచేత...'
బహుభిః, అపి, పట్టైః, సంవేష్టితం, అభూత్ = 'పెక్కు గుడ్డలచేత చుట్టబడ్డది...'
తైలైః, నిభృతం, సిక్తం, అభూత్ =' నూనెలతో బాగా తడుపబడ్డది...'
దీపితం, అభూత్ = ' నిప్పు పెట్టబడ్డది.'
ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్మృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

65. జ్వలత్పుచ్ఛం మాం తే పురి పథిషు సంచార్య సుచిరాత్,
అయం దూతః శత్రో రితి సమహసన్ బాఢ మసురాః
ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంస్మృతిభయాత్.

టీక: తే,అసురాః,జ్వలత్-పుచ్ఛం, మాం, పురి, పథిషు, సుచిరాత్, సంచార్య= 'ఆ రాక్షసులు, కాలుతున్న తోకతో ఉన్న నన్ను, నగరి వీధులలో చాల సేపు త్రిప్పి....'
అయం, శత్రోః, దూతః, ఇతి బాఢం, సమహసన్ = 'ఇడుగో వీడు పగవాని దూత.' అని తెగ నవ్వారు.'
ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్మృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

66. న దృష్టం యద్రాత్రౌ పురి తదహని ప్రేక్షిత మభూత్

ఇతి ప్రీతః పాశాన్ మమ సమవధూతా నకరవమ్,

ఇతి ప్రీత్యా శృణ్వన్ హనుమదుదితాం రావణకథామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పురి, రాత్రౌ, యత్, న, దృష్టం, అహని, తత్, ప్రేక్షితం, అభూత్,ఇతి, ప్రీతః,అహం = 'నగరంలో రాత్రి చూడటం కుదరని వాటిని పగటివేళ చూచాను. అని సంతోషపడ్డ నేను... '

( = రాత్రి ఏది చూడబడలేదో అది పగటివేళ చూడబడ్డది.)

మమ, పాశాన్, సమవధూతాన్, అకరవమ్ = 'నా కట్లను విదలించుకొన్నాను.' ( = కట్లను విదలించుకొనబడ్డవానినిగా చేసుకొన్నాను).'

ఇతి, హనుమత్-ఉదితామ్, రావణ-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన రావణుడి విషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

67. యమగ్నిం లాంగూలే మమ విహితవంతో నరభుజః,

తమే వాగ్నిం దత్వా నిరదహమహం రాక్షసపురీమ్

ఇతి ప్రోక్తం శృణ్వ న్నరినగరదాహం శ్రుతిసుధామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: నర-భుజః, యం, అగ్నిం, మమ, లాంగూలే, నిహితవంతః = 'రాక్షసులు ఏ అగ్నిని నా తోకకు పెట్టారో...'

తం, అగ్నిం, ఏవ, దత్వా, అహం, రాక్షస-పురీం, నిరదహమ్ = 'ఆ అగ్నినే పెట్టి నేను రాక్షసుల నగరాన్ని తగులబెట్టాను.'

ఇతి, ప్రోక్తం, అరి-నగర-దాహం, శ్రుతి-సుధామ్, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన, కర్ణామృతంవంటిదైన శత్రునగరదహనాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి. (అరినగరదాహం / అరినగరదగ్ధిమ్ అని కూడ,)

68. గతో వీథీం వీథీం కనకమయగేహే రిపుపురే
గతః సౌధం సౌధం చకితమనుజాదే ఉహ మదహమ్
ఇతి ప్రోక్తం శృణ్వ న్నరినగరదాహం శ్రుతిసుధామ్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: కనకమయ-గేహే, రిపు-పురే, చకిత-మనుజాదే = 'బంగారపుటిళ్ళు ఉన్న శత్రునగరం లంకలో, రాక్షసులు భయపడి ఉండగా (=భయపడిన రాక్షసులు గలదానిలో)...'

(పైన సతి సప్తమి కూడ చెప్పవచ్చు, ' భయపడ్డ రాక్షసుడు గలదిగా లంక ఉండగా' అని. )

అహం, వీథిం, వీథీం, గతః. సౌధం, సౌధం, గతః, అదహమ్ = 'ప్రతి వీథికి వెళ్ళాను, ప్రతి మేడకు వెళ్ళాను, తగులబెట్టాను.'

ఇతి, ప్రోక్తం, అరి-నగర-దాహం, శ్రుతి-సుధామ్, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన, కర్ణామృతంవంటిదైన, శత్రునగరదహనాన్ని వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

69. ప్రభో! చిత్రంత్వేతత్, నతు మమ శిఖీ వాల మదహత్
పరం శీతో ఉభూన్మే స, తవ మహిమాయం రఘుపతే!
ఇతి ప్రోక్తం శృణ్వ న్నరినగరదాహం శ్రుతిసుధామ్,

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రభో! చిత్రం, తు, ఏతత్ =' స్వామీ! వింత మాత్రం ఇది...'

శిఖీ, మమ, వాలం, తు, అదహత్, న = ' అగ్ని , నా తోకను మాత్రం కాల్చనే లేదు....'

సః, మమ, పరం, శీతః, అభూత్ = ' ఆయన నాకు ఎంతో చల్లగా ఐ ఉన్నాడు....'

రఘుపతే! అయం, తవ, మహిమా ='రామా! ఇది నీ మహిమ.'

ఇతి, ప్రోక్తం, అరి-నగర-దాహం, శ్రుతి-సుధామ్, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన, కర్ణామృతంవంటిదైన, శత్రునగరదహనాన్ని కర్ణామృతంగా వింటూ ఉన్న అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

70. అహం సీతాం దృష్ట్వా పునరపి, సమాశ్వాస్య మధురై-
ర్వచోభి, స్తీర్ణో ఽబ్ధిం మమ సహచరైః సమ్మిళితవాన్
ఇతి ప్రీత్యా శృణ్వన్ ధరణితనయాదర్శనకథామ్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: అహం, పునరపి, సీతాం, దృష్ట్వా, మధురైః, వచోభిః, సమాశ్వాస్య = 'నేను మరల సీతను చూచి, తీయని మాటలతో ఓదార్చి...'

అబ్ధిం, తీర్ణః, మమ, సహచరైః, మిళితవాన్ = 'సముద్రాన్ని దాటి(నవాడనై,), నా తోడివాళ్ళను కలుసుకొన్నాను (కలసినవాడనైనాను).'

ఇతి, ధరణితనయా-దర్శన-కథామ్, ప్రీత్యా, శృణ్వన్ = ఈ విధంగా హనుమంతుడు చెప్పిన సీతాదర్శనవిషయాన్ని ప్రీతితో వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

71. సతీక్షేమం  శ్రుత్వా  పవనతనయేనోక్త, మథ  తం

పరిష్వజ్య  ప్రేమ్ణా  విదధదివ  సత్కార ముచితమ్,

ప్రియాఖ్యానప్రీతో హృదయపరితోషం ప్రకటయన్

అయోధ్యారామో మా మవతు దయయా సంస్మృతిభయాత్.

టీక:  పవన-తనయేన-ఉక్తం, సతీ-క్షేమం, శ్రుత్వా, అథ = హనుమంతుడు చెప్పిన భార్యాక్షేమాన్ని విని, పిమ్మట,

ప్రియ-ఆఖ్యాన-ప్రీతః, ఉచితం, సత్కారం, విదధత్, ఇవ = ఇష్టమైన వార్త చెప్పినందుకు సంతోషపడి, తగిన సత్కారాన్ని చేస్తున్నవాడిలాగా,

తం, ప్రేమ్ణా, పరిష్వజ్య = ఆ హనుమంతుడిని ప్రేమతో కౌగిలించుకొని,

హృదయ-పరితోషం, ప్రకటయన్ = తన మనస్సంతోషాన్ని ప్రకటిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్మృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

**ఇతి**

## సుందరకాణ్డః (71)

-*-

# అయోధ్యారామే

## అథ

## యుద్ధకాణ్డః

1. వ్యవస్థాం ద్వారాణా మపిచ పరిఖాసంక్రమవిధమ్
స్థితిం ప్రాకారస్య ద్విరదరథయంత్రాదివిషయాన్
ద్విషత్పుర్యాః శృణ్వన్ హనుమదుదితా నుత్సుకమనాః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ద్విషత్-పుర్యాః= శత్రువు నగరముయొక్క (=లంకయొక్క)
ద్వారాణాం, వ్యవస్థాం, పరిఖా-సంక్రమ-విధమ్, ప్రాకారస్య, స్థితిం = ద్వారాల ఏర్పాటును, అగడితల మీద వంతెనల విధానాన్ని, కోటగోడ ఉన్న రీతిని,
ద్విరద-రథ-యంత్ర-ఆది-విషయాన్ = ఏనుగులు, రథాలు, యంత్రాలు మున్నగువాటి విషయాలను,
హనుమత్-ఉదితాన్ = హనుమంతుడు చెప్పగా (=హనుమంతునిచేత చెప్పబడినవానిని)
ఉత్సుక-మనాః, శృణ్వన్ = ఉత్సుకమైన మనసుతో వింటున్న ( =ఉత్సుకమైన మనసు గలవాడు)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

2. సమిద్వ్యాత్రోత్సాహప్రకటనవచఃపూరితదిశం
సమంతాత్ గర్జత్సు ప్రసభ మనుగచ్ఛత్సు కపిషు

ప్రయాతో  భ్రాత్రా చ ప్లవగపతినా చాసురపురీమ్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సమిత్-యాత్రా-ఉత్సాహ-ప్రకటన-వచః-పూరిత=దిశమ్= యుద్ధయాత్రమీద ఉత్సాహాన్ని వెలువరించే మాటలతో దిక్కులు నిండిపోయేటట్లు

సమంతాత్, ప్రసభం, గర్జత్సు, కపిషు, అనుగచ్ఛత్సు = అన్నివైపులా సంరంభంతో కేకలు పెట్టుతూ వానరులు అనుసరిస్తుండగా (సతి సప్తమి)

భ్రాత్రా, చ, ప్లవగ-పతినా, చ, అసుర-పురీం, ప్రయాతః = తమ్మునితోను వానరరాజైన సుగ్రీవుడితోను, లంకానగరానికి ప్రయాణమై పోయిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

3. పురఃపశ్చాత్పార్శ్వద్వయనియమితైః సైన్యపతిభి-

ర్వృతం సంఖ్యాతీతం విపినచరసైన్యం పథి నయన్

అతిక్రాంతః సహ్యం మలయమచలం శీఘ్రగమనైః

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పురః-పశ్చాత్-పార్శ్వ-ద్వయ-నియమితైః, సైన్య-పతిభిః, వృతం= ముందు, వెనుక, ఇరుప్రక్కల, నియమించబడ్డ సేనాపతులు చుట్టుకొనిఉన్న (=సేనాపతులచేత పరివృతమైనది),

సంఖ్యా-అతీతం, విపిన-చర-సైన్యం,పథి, నయన్ = లెక్కకు అందనిది, ఐన వానరసైన్యాన్ని మార్గాన నడుపుతూ,

శీఘ్ర-గమనైః, సహ్యం, అచలం, మలయం, అచలం, అతిక్రాంతః = వేగిరపు పయనాలతో

సహ్యాద్రిని, మలయపర్వతాన్ని దాటిన(వాడైన)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

4. మహేంద్రాద్రిం తీర్ణః సముపగతవాన్ వారిధితటీమ్
నివేశ్య స్వానీకం, తరురుచిరవేలావనభువి
స్థితః సుగ్రీవాద్యై ర్జలధితరణార్థం విహితధీః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: మహేంద్ర-అద్రిం, తీర్ణః, వారిధితటీం, సముపగతః = మహేంద్రపర్వతాన్ని దాటి, సముద్రపుటొడ్డుకు చేరి,

స్వ-అనీకం, తరు-రుచిర-వేలా-వన-భువి, నివేశ్య = తన సైన్యాన్ని చెట్లతో అందంగా ఉన్న సముద్రతీరారణ్యభూమిలో విడియించి,

జలధి-తరణ-అర్థం, విహిత-ధీః, సుగ్రీవ-ఆద్యైః, స్థితః = సముద్రాన్ని దాటటం కోసం మనసుపెట్టి, సుగ్రీవాదులతోపాటు ఉన్న (=విహితమైన మనసు గలవాడు)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

5. అగాధో నిర్మార్గో నిరవతరణో నక్రనిలయః
సముత్తుంగై ర్భంగై ర్దివమివ విశన్నంబుధి రయమ్,
తరీతుం నః శక్యః కథమితి విచారం హృది వహన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అగాధః, నిర్మార్గః, నిరవతరణః, నక్ర-నిలయః = 'లోతు తెలియనిది, పోయే దారి లేనిది,

దిగటానికి రేవులు లేనిది, మొసళ్ళకు నెలవైనది...'

సముత్తుంగైః, భంగైః, దివం, విశన్, ఇవ, అయం, అంబుధిః ='ఎత్తైన అలలతో ఆకాశంలోనికి చొచ్చుకొంటున్నట్లు ఉన్న ఈ సముద్రం....'

నః, కథం, తరీతుం, శక్యః, ఇతి, విచారం, హృది, వహన్ = ' మాకు ఎట్లా దాటటానికి అనువైనది?' అనే ఆలోచనను మనసులో పెట్టుకొన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

6. దశాస్యస్య భ్రాతా తవ శరణ మిచ్ఛన్నిహ విభీ
షణః సంప్రాప్తః స్వాగ్రజకృతనిరాసః ససచివః
ఇతి ప్రీత్యా శృణ్వన్ ప్లవగపతినోక్తాని వచనా-
న్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

(అత్ర ప్రథమపాదాంతే యతిభంగో మర్షణీయ శ్ఛందోనిర్బంధాత్.)

టీక: దశాస్యస్య, భ్రాతా, విభీషణః, స్వ-అగ్రజ-కృత-నిరాసః, స-సచివః =' రావణుడి తమ్ముడు విభీషణుడు, తన అన్నచేత అవమానింపబడ్డవాడు, తన మంత్రులతో సహా....'

తవ, శరణం, ఇచ్ఛన్, ఇహ, సంప్రాప్తః = 'నీ శరణం కోరుతూ ఇక్కడకు వచ్చాడు.'

ఇతి, ప్లవగ-పతి-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = అని సుగ్రీవుడు చెప్పిన మాటలను సంతసంతో వింటున్న (= సుగ్రీవునిచేత చెప్పబడిన)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

7. రిపో ర్భ్రాతా, త్యక్త్వా విషమసమయే భ్రాతర, మరీన్
గతో, ఽయం న గ్రాహ్యో ఽసుర ఇతి కపీశేన కథితే,
తమాత్మీయం కుర్వన్ సుహృదితి మరుత్సూనువచనాత్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

(తమ్ = విభీషణమ్)

టీక: రిపోః, భ్రాతా =' శత్రువుకు సోదరుడు....'

విషమ-సమయే, భ్రాతరం, త్యక్త్వా, అరీన్, యాతః = 'క్లిష్టకాలంలో అన్నను వదలి శత్రువులను చేరాడు (=చేరినవాడు)....'

అయం, అసురః, న, గ్రాహ్యః= ' ఈ రాక్షసుడు కైకొనదగ్గవాడు కాడు.'

ఇతి, కపి-ఈశేన,కథితే = అని సుగ్రీవుడు అంటే (=సుగ్రీవునిచేత చెప్పబడగా. సతి సప్తమి), మరుత్-సూను-వచనాత్, తం, సుహృత్, ఇతి, ఆత్మీయం, కుర్వన్ = హనుమంతుడి మాట మేరకు, ఆ విభీషణుడిని మిత్రుడని తనవాడినిగా చేసుకొంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

8. దశాస్యం హత్వా , త్వా మసురవర! లంకాపురపతిం
కరిష్యామీత్యుక్త్వా, జలధిసలిలై ర్భ్రాతృకరతః
రిపో ర్భ్రాతురా రాజ్ఞా ముచిత మభిషేకం చ కలయన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అసుర-వర! = 'రాక్షసవర్య!... '

దశాస్యం, హత్వా, త్వాం, లంకా-పుర-పతిం, కరిష్యామి, ఇతి, ఉక్త్వా = 'రావణుడిని చంపి,

నిన్ను లంకాపురానికి పాలకుడిగా చేస్తాను.' అని చెప్పి,
భ్రాతృ-కరతః, జలధి-సలిలైః = తన తమ్ముడిచేతులమీదుగా సముద్రజలాలతో,
రిపోః, భ్రాతుః, రాజ్ఞామ్, ఉచితం, అభిషేకం, చ, కలయన్ = శత్రువు తమ్ముడికి రాజులకు చేయదగ్గ అభిషేకాన్ని సైతం చేస్తున్న (= చేయిస్తున్న అని భావం.)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

9. పయోరాశే! మార్గం మమ సకపిసైన్యస్య దయయా
ప్రదేహీతి ధ్యాయన్ జలనిధితటే దర్భశయనే
త్రిరాత్రం దీక్షాయాం నియమమహితాయా ముషితవాన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పయోరాశే! = 'సముద్రుడా...'
స-కపి-సైన్యస్య, మమ, దయయా, మార్గం, ప్రదేహి. ఇతి, ధ్యాయన్ ='వానరసైన్యంతో పాటు (ఉన్న) నాకు దయతో దారిని ఇవ్వు.' అని ధ్యానిస్తూ,
జలనిధి-తటే, దర్భ-శయనే = సముద్రపుటొడ్డున, దర్భచాపమీద,
త్రిరాత్రం, నియమ-మహితాయాం, దీక్షాయాం, ఉషితవాన్ = మూడు దినాలపాటు, నియమాలతో గొప్పదైన దీక్షలో ఉన్న(వాడైన)
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

10. సముద్రే నావిర్భూతే, 'న పరిగణయత్యర్థన మసా'
వితి క్రుద్ధో, యత్తో జడధి మిషుశుష్కం కలయితుం

ధను ర్ధృత్వా, భ్రాత్రా కథమపి నిరుద్ధః స్తిమితధీః,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సముద్రే, న,ఆవిర్భూతే = సముద్రుడు సాక్షాత్కరించక ఉండగా (సతి సప్తమి),

అసౌ, అర్థనం, పరిగణయతి, న, ఇతి, క్రుద్ధః = ' ఇతడు వేడికోలును లెక్కచేయటం లేదు.' అని క్రుద్ధుడై,

జడధిం, ఇషు-శుష్కం, కర్తుం, యత్తః, ధనుః, ధృత్వా = సముద్రాన్ని బాణాలతో ఇంకించటానికి సమకట్టి, విల్లు పూని,

భ్రాత్రా, కథం అపి, నిరుద్ధః, స్తిమిత-ధీః = తమ్ముడి ఏదో ఒక విధంగా అడ్డగించబడి, ప్రశాంత చిత్తుడై ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

11. 'నలః సేనానీ స్తే మయి విపులసేతుం పితృవరాత్

కరో, త్వేతత్సైన్యం తవ తరతు సర్వం సుఖ' మితి

స్వయం దృశ్యో భూత్వా వదతి జలధౌ 'ఓ' మితి వదన్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: జలధిః, స్వయం, దృశ్యః, భూత్వా = సముద్రుడు స్వయంగా కనబడి (=చూడబడేవాడై),

తే, సేనానీః, నలః, పితృ-వరాత్, మయి, విపుల-సేతుం, కరోతు = ' నీ సేనాని నలుడు, తన తండ్రి వరంవలన, నా మీద పెద్ద సేతువును కట్టునుగాక...'

ఏతత్, తవ, సైన్యం,సర్వం, సుఖం, తరతు, ఇతి, వదతి ='ఈ నీ సైన్యం మొత్తం సుకరంగా దాటుతుంది.' అని చెపుతూ ఉండగా (సతి సప్తమి),

ఓమ్, ఇతి, వదన్ = ' సరే' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

12. ప్లవంగై రానీతై స్తరుభి రుపలైః, పంచదివసైః
నలే నాబ్ధౌ సేతుం రచిత మనిదంపూర్వ మవనౌ
ముదా పశ్యన్ ద్యుస్థైః సహ సురగణై ర్విస్మయవశైః,
అయోధ్యారామో మామవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: ప్లవంగైః, ఆనీతైః, తరుభిః, ఉపలైః, పంచ-దివసైః = వానరులు తెచ్చిన (=వానరులచేత తేబడ్డ) చెట్లతోను రాళ్ళతోను, ఐదునాళ్ళలో
అవనౌ, అనిదంపూర్వం, అబ్ధౌ,నలేన, రచితం, సేతుం = భూమిమీద ఇంతకుముందు లేనిదైన, సముద్రంమీద నలుడు నిర్మించిన వంతెనను (=నలునిచేత నిర్మించబడ్డ)
ద్యుస్థైః, విస్మయ-వశైః, సుర-గణైః, సహ, ముదా, పశ్యన్ = ఆకసాన ఉండి అచ్చెరువు పడుతున్న దేవగణాలతో పాటు, సంతోషంతో చూస్తున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

13. అపారం పాథోధిం ప్లవగమయసైన్యేన మహతా
సుహృద్భి శ్చ భ్రాత్రా చ సహ పురకేళీసర ఇవ
సముత్తీర్ణః, పాదం భువి చ నిదధత్ మూర్ధ్ని చ రిపోః
అయోధ్యారామో మామవతు దయయా సంస్కృతిభయాత్.

టీక: సుహృద్భిః, చ, భ్రాత్రా, చ, మహతా, ప్లవగమయ-సైన్యేన, చ, సహ = మిత్రులతోను,

తమ్ముడితోను, పెద్ద కపిసైన్యంతోను కలసి,

అపారం, పాథోధిం, పుర-కేళీ-సరః, ఇవ, సముత్తీర్ణః = అంతులేని సముద్రాన్ని, ఊరిలోని ఆటకొలనును దాటినట్లు దాటి(నవాడు),

భువి, చ, రిపోః, మూర్ధ్ని, చ, పాదం, నిదధత్ = నేలమీదను, శత్రువు తలమీదను కూడ, కాలు మెట్టుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

14. దశాస్యేనాదిష్టౌ రహసి కపిరూపౌ కపిబలం
    ప్రవిష్టౌ చారౌ ద్వౌ శుక ఇతి పునః సారణ ఇతి
    గృహీతౌ 'ముచ్యేతాం ప్రభువచనతంత్రా' వితి వదన్
    అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశాస్యేన, ఆదిష్టౌ, కపి-రూపౌ,రహసి, కపి-బలం, ప్రవిష్టౌ, గృహీతౌ = రావణుడిచేత ఆదేశింపబడి,వానరరూపులై చాటుగా వానరసైన్యలోనికి చొరబడి పట్టుబడ్డ(వారైన)

శుకః,ఇతి చ, పునః, సారణః, ఇతి, చ, ద్వౌ, చారౌ = శుకుడు అని, సారణుడు అని, ఇద్దరు చారులనుగురించి (ఇక్కడ ప్రథమగా కూడ అన్వయం చెప్పవచ్చు.)

ప్రభు-వచన-తంత్రౌ,ముచ్యేతాం, ఇతి, వదన్ = ' ప్రభువు మాటకు లోబడ్డ వాళ్ళను ఇద్దరను వదలివేయండి.(= ఇద్దరు విడువబడవలయును.)' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

15. హృతా సీతా దేయా పున రితి హితై రుక్త మసకృత్,

వచో నైవ శృణ్వ త్యసురకులరాజే నిజపురే,

సువేలస్థః పశ్యన్ మహితవిభవాం తస్య నగరీమ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అసుర-కుల-రాజే, నిజ-పురే = రాక్షసవంశరాజు రావణుడు (సతి సప్తమి), తన నగరంలో,

హృతా, సీతా, పునః, దేయా, ఇతి హితైః, అసకృత్, ఉక్తం, వచః ='అపహరించిన సీత మరల ఈయదగ్గది.' అని హితులు పలుమారులు చెప్పిన మాటను (=అపహరింపబడ్డ సీత)

శృణ్వతి, న,ఏవ = ఏమాత్రం వినక ఉండగా (సతి సప్తమి)

సువేలస్థః, మహిత-విభవాం, తస్య, నగరీం, పశ్యన్ = సువేలపర్వతంమీద ఉండి, గొప్ప వైభవంగల అతడి(రావణుడి) లంకానగరాన్ని చూస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

16. సువేలాద్రేః శృంగాత్ దశవదనసౌధే విహగవత్

జవాత్ ప్లుత్వా యుద్ధ్వా పునరుపగతం వానరపతిం

విలోక్యైతద్యుక్తం నతు తవ, పునర్మాస్త్వితి వదన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సువేల-అద్రేః, శృంగాత్,దశవదన-సౌధే, విహగవత్, జవాత్, ప్లుత్వా = సువేలం కొండ కొమ్మునుండి రావణుడి మేడమీదకు, పక్షిలాగ బలంకొద్దీ ఎగిరి దూకి,

యుద్ధ్వా, పునః, ఉపగతం, వానరపతిం,విలోక్య = పోరాడి తిరిగి తనదగ్గరకు చేరిన సుగ్రీవుడిని చూచి,

తవ,ఏతత్, యుక్తం, న తు, పునః, మా, అస్తు, ఇతి, వదన్ ='నీకు ఇది తగనే తగదు. మరొకసారి ఇలా కాకూడదు.' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

17. చతుర్దిగ్ద్వారాభిస్థితకపిబలై ర్నేతృనియత్తై-
ర్వృతాయాం లంకాయాం, దశవదన ముద్దిశ్య నయవిత్,
దిదిక్షుః సందేశం వ్రజ శరణ మిత్యంగదముఖాత్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: నేతృ-నియత్తైః, చతుః-దిక్-ద్వార-అభిస్థిత-కపిబలైః = సేనానాయకులచేత అదుపుచేయబడి(=చేయబడినవాటిచేత), నాలుగు దిక్కుల వాకిళ్ళకు ఎదురుగా నిలచి ఉన్న వానరసైన్యాలచేత
లంకాయాం,వృతాయాం=లంక చుట్టుముట్టబడి ఉండగా (సతి సప్తమి),
శరణం, వ్రజ, ఇతి, దశవదనమ్, ఉద్దిశ్య = 'శరణు కోరు.' అని రావణుడిని ఉద్దేశించి,
అంగదముఖాత్, సందేశం, దిదిక్షుః, నయవిత్ = అంగదునిద్వారా సందేశం ఈయగోరిన రాజనీతివిదుడు ఐన,
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

18. యయా శక్యా ఽటవ్యాం మయి న సతి సీతాం త్వ మహరః,
దురాత్మన్! శక్తిం తే పున రిహ చ తాం దర్శయ మయి,
ఇతి స్వం సందేశం దశముఖసకాశం ప్రహితవాన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దురాత్మన్! మయి న సతి, అటవ్యాం, యయా,శక్త్యా, త్వం, సీతాం, అహరః='దురాత్మా! నేను లేకుండగా (సతి సప్తమి) అడవిలో ఏ బలంతో నీవు సీతను హరించావో...'

తే, తాం, శక్తిం, పునః, ఇహ చ, మయి, దర్శయ. ఇతి =' ఆ నీ బలాన్ని మరల, ఇక్కడకూడ నామీద చూపించు.' అని,

స్వం, సందేశం, దశముఖ-సకాశం, ప్రహితవాన్ = తన సందేశాన్ని రావణుడియొద్దకు పంపిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

19. నిరర్థే సంజాతే రిపుసదసి దౌత్యే ఉఽంగదకృతే,
స్మరన్ సీతాం క్లిష్టా మసురనగరే నిశ్చితమతిః
దిశ న్నాజ్ఞాం యోద్ధుం దిశి దిశి కపీనా మరిబలైః,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రిపు-సదసి, అంగద-కృతే, దౌత్యే, విఫలే, సంజాతే = శత్రుసభలో అంగదుడు చేసిన రాయబారం విఫలం కాగా (సతి సప్తమి)

అసుర-నగరే, క్లిష్టాం, సీతాం, స్మరన్, నిశ్చితమతిః = లంకలో కష్టపడ్డ సీతను తలచుకొంటూ, నిశ్చయించుకొన్న మనసుతో,

దిశి,దిశి, అరి-బలైః, యోద్ధుం, కపీనాం, ఆజ్ఞాం, దిశన్ = అన్నివైపులా శత్రుసైన్యాలతో పోరటానికి వానరులకు ఆజ్ఞ ఇస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

20. కపీనాం పాషాణక్షితిజనఖదంష్ట్రాయుధవతామ్,

మహా ద్యుద్ధం చాపాసిముసలగదావద్భి రసురైః

ప్రవృత్తం పశ్యన్, ఘ్నన్ స్వయమపి బహూన్ రాక్షసవరాన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పాషాణ-క్షితిజ-నఖ-దంష్ట్ర-ఆయుధవతామ్, కపీనాం= రాళ్ళు, చెట్లు, గోళ్ళు,కోరలు ఆయుధాలుగా కలిగిన వానరులకు,

చాప-అసి-ముసల-గదావద్భిః, అసురైః, ప్రవృత్తం, మహత్,యుద్ధం, పశ్యన్ = విండ్లు, కత్తులు, రోకళ్ళు, గదలు, కలిగిన అసురులతో జరిగిన పెను పోరును చూస్తూ

స్వయం,అపి, బహూన్, రాక్షస-వరాన్, ఘ్నన్ = తానుకూడ పలువురు గొప్ప రాక్షసులను చంపుతూ ఉన్న

( యుద్ధం మొదటినుండి అగ్నికేతువు మొదలైన ఎందరో రాక్షసులను రాముడు చంపాడు.)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

21. నిశాయుద్ధే బద్ధః సహ సహభువా పీంద్రజిదభి-

ప్రయుక్తోగ్రాహ్యస్త్రప్రభవఫణిరూపాశుగగణైః,

గరుత్మత్యాయాతే ఫణిశరవిమోక్షేణ విలసన్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: నిశా-యుద్ధే = రాత్రిపూట జరిగిన యుద్ధంలో

ఇంద్రజిత్-అభిప్రయుక్త-ఉగ్ర-అహి-అస్త్ర-ప్రభవ-ఫణి-రూప-ఆశుగ-గణైః = ఇంద్రజిత్తు ప్రయోగించిన నాగాస్త్రంనుండి వచ్చిన సర్పరూపబాణాల గుంపులచేత

సహభువా, సహ, అపి, బద్ధః = తమ్మునితోపాటుగానే కట్టుబడిపోయి,
గరుత్మతి, ఆయాతే = గరుత్మంతుడు రాగా (సతి సప్తమి)
ఫణి-శర-విమోక్షేన, విలసన్ = నాగబాణంనుండి విడుదలతో విలసిస్తున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

22. రణాగ్రే ధూమ్రాక్షం ఘ్నతి పవనజే ఽకంపనమపి
ప్రహస్తం నీలే చ ఘ్నతి కపిగణోత్సాహజననే
ముదా పశ్యన్నన్యా నపి హతరిపూ నంగదముఖాన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రణాగ్రే, పవనజే, ధూమ్రాక్షం, అకంపనమ, అపి, ఘ్నతి, పశ్యన్ = అనిమొనలో, హనుమంతుడు ధూమ్రాక్షుడిని అకంపనుడిని చంపుతుండగా (సతి సప్తమి) చూస్తున్నవాడు,
కపి-గణ-ఉత్సాహ-జననే, నీలే, ప్రహస్తం, ఘ్నతి, చ =వానరులకు ఉత్సాహం కలిగిస్తున్న నీలుడు ప్రహస్తుడిని కూడ చంపుతుండగా (సతి సప్తమి) చూస్తున్నవాడు,
హత-రిపూన్, అంగద-ముఖాన్, అన్యాన్, అపి = శత్రువులను చంపిన అంగదాదులైన ఇతరులను కూడ (= హతులైన రిపులు కలవారిని)
ముదా, పశ్యన్ = సంతోషంతో చూస్తూ ఉన్నవాడు, ఐన
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

23. రుషోగ్రం నిర్యాతం ప్రథమసమరార్థం దశముఖం,
హనూమన్నీలాదీన్ రణశిరసి కుర్వంత మవశాన్

అహో! తేజః శౌర్యం బల మితి ప్రశంసన్ విమతి మ-

ప్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రుషా, ఉగ్రం, ప్రథమ-సమర-అర్థం, నిర్యాతం = కోపంతో ఉగ్రుడై, తొలిపోరు సలపటానికి వెలువడి (వచ్చినవానిని)

రణశిరసి, హనుమత్-నీల-ఆదీన్, వివశాన్, కుర్వంతం, రావణం = యుద్ధంలో హనుమంతుడు, నీలుడు మున్నగువారిని సోలిపోయేటట్లు చేస్తున్న రావణుడిని,

అహో! తేజః, శౌర్యం, బలం, ఇతి, విమతిం, అపి, ప్రశంసన్ = 'ఓహో! ఏమి తేజస్సు! ఏమి శౌర్యం! ఏమి బలం!' అని శత్రునుసైతం మెచ్చుతున్న

( 'ఇతి ప్రశంసన్' అన్నచోట తి లఘువు.)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

24. విసంజ్ఞే సౌమిత్రౌ దశవదనశక్త్యస్త్రనిహతేః,

ఘ్నతా రక్షోనాథం యుధి హనుమతా తూర్ణ మవితే;

స్వయం యోద్ధుం వాంఛ న్నసురకులనాథం ప్రతి చలన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: యుధి, సౌమిత్రౌ = పోరిలో లక్ష్మణుడు,

దశవదన-శక్తి-అస్త్ర-నిహతే, విసంజ్ఞే = రావణుడి శక్తిబాణపు దెబ్బ తాకి స్పృహ తప్పగా (సతి సప్తమి),

రక్షః-నాథం, ఘ్నతా, హనుమతా, తూర్ణం, అవితే రావణుడిని దెబ్బతీసిన హనుమంతుడిచేత సత్వరం కాపాడబడగా (సతి సప్తమి),

స్వయం, యోద్ధుం, వాంఛన్, అసుర-కుల-నాథం ప్రతి, చలన్ = స్వయంగా తానే పోరగోరుతూ, రాక్షసరాజు వైపు నడుస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

25. విధాయేష్వాఘాతవ్యథితవివశాంగం దశముఖమ్,

కిరీటాశ్వచ్ఛత్రధ్వజరథధనుఃక్షత్తృరహితమ్,

' వ్రజాద్య శ్రాంతో ఽసి శ్వ ఇహ పున రేహీ' తి నిగదన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశముఖం = రావణుడిని,

ఇషు-ఆఘాత-వ్యథిత-వివశ-అంగం = బాణాలదెబ్బలతో నొచ్చి సోలిపోయిన అవయవాలు గలవానినిగాను,

కిరీట-అశ్వ-ఛత్ర-ధ్వజ-రథ-ధనుః, క్షత్తృ-రహితమ్, విధాయ =కిరీటము, గుర్రాలు, గొడుగు, జెండా, విల్లు, సారథి పోయినవానినిగాను చేసి,

శ్రాంతః, అసి, అద్య, వ్రజ. శ్వ, పునః, ఇహ, ఏహి. ఇతి, నిగదన్ =' నీవు అలసిపోయావు. నేడు పో. రేపు రా మరల ఇక్కడకు.' అని పలుకుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

26. రణే కర్ణం కుంభప్రముఖపద మద్రిప్రతితనుం

ప్లవంగాన్ ఖాదంతం దిశి దిశి చ విద్రావితకపిమ్

శరై శ్ఛేదేన ఘ్న న్నతివిపులబాహ్వంఘ్రిశిరసామ్ (?)

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

(వివృత్తాస్యం నిఘ్నన్ భుజపదశిరశ్ఛేదివిశిఖైః)

టీక: అద్రిప్రతి-తనుం, కుంభ-ప్రముఖ-పదం, కర్ణం=
కొండంత శరీరంగల కుంభకర్ణుడిని,
(కుంభ అనే ముందుమాట ఉన్న కర్ణుడు=కుంభకర్ణుడు. ఇదొక ద్రావిడప్రాణాయామం).
రణే, ప్లవంగాన్, ఖాదంతం= యుద్ధంలో వానరులను తినివేస్తున్నవానిని,
దిశి దిశి చ, విద్రావిత-కపిమ్ = అన్నివైపులకు వానరులను పారద్రోలినవానిని (=పారద్రోలబడ్డ వానరులుగలవానిని),
అతి-విపుల-బాహు-అంఘ్రి-శిరసామ్, శరైః, ఛేదేన, ఘ్నన్ = కడు పెద్దవైన చేతులను కాళ్ళను, తలను బాణాలతో నరకటంద్వారా చంపుతున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.
('బాహ్వంఘ్రిశిరసాం' అన్న సమాసం ఒప్పేనా? రామాయణంలో వాల్మీకి 'కర్ణనేత్రాణాం' అని, తెలుగు భారతంలో నన్నయ్య 'వక్షోముఖాంగేషు' అన్నట్లేనా? కాదంటే, 'వివృత్తాస్యం నిఘ్నన్ భుజపదశిరశ్ఛేదివిశిఖైః' అని మార్చవచ్చు.)

27. సుతే రక్షోభర్తుః సబల మతికాయే ఽస్త్రవిదుషి
స్వయం బ్రహ్మాస్త్రేణ ప్రధనభువి సౌమిత్రినిహతే
ప్రశంసన్ తత్ కార్యం మహదితి సహాన్యైః సహచరైః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: స్వయం, రక్షః, భర్తుః, సుతే, అస్త్ర-విదుషి, అతికాయే, సబలం = సాక్షాత్తు రావణుడి కొడుకు, అస్త్రాలనెరిగినవాడు, ఐన అతికాయుడు(సతి సప్తమి) సైన్యంతో సహా

ప్రధనభువి, బ్రహ్మాస్త్రేణ,సౌమిత్రి-నిహతే =పోరిలో బ్రహ్మాస్త్రంద్వారా లకష్మణుడిచేత చంపబడగా (సతి సప్తమి)

తత్, మహత్, కార్యం, ఇతి, అన్యైః, సహచరైః, సహ, ప్రశంసన్ = 'అది గొప్ప పని' అని, తోడివారితో కలసి మెచ్చుకొంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

28. ద్యువీథీచార్యంతర్హితబహుళమాయీంద్రజిదిషు-
ప్రవిద్ధో భగ్నాంగైః సహ కపిభి రత్యంతమవశైః
వ్యథాముక్తో మారుత్యుపహితహిమాద్ర్యౌషధబలాత్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ద్యు-వీథీ-చారీ-అంతర్హిత-బహుళా-మాయీ-ఇంద్రజిత్-ఇషు-ప్రవిద్ధః =ఆకాశమార్గంలో తిరుగుతూ అంతర్ధానంలో ఉన్న పలు మాయలమారి ఇంద్రజిత్తు బాణాలచేత బాగా దెబ్బ తిని (=దెబ్బ కొట్టబడిన వాడై),

భగ్న-అంగైః, అత్యంతం, అవశైః, కపిభిః, సహ = విరిగిన అవయవాలతో మిక్కిలి ఒడలెరుగక ఉన్న వానరులతోపాటుగా,

మారుతి-ఉపహిత-హిమాద్రి-ఔషధ-బలాత్, వ్యథాముక్తః = హనుమంతుడు తెచ్చిపెట్టిన ( = హనుమంతునిచేత తెచ్చిపెట్టబడ్డ) హిమాలయపు ఔషధాల బలంతో, బాధనుండి తేరుకొన్న ( =వ్యథచేత ముక్తుడు)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

29. పురోమాయాసీతాహననభవవిభ్రాంతివివశాన్
కపీన్ కృత్వా హోమార్థ మితి విగతే చేంద్రజితి, తత్
విదన్ సర్వం మాయే త్యసురకులరాడ్భ్రాతృవచనైః,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పురః, మాయా-సీతా-హనన-భవ-విభ్రాంతి-వివశాన్, కపీన్, కృత్వా = ఎదురుగా మాయాసీతను చంపటంవలన కలిగిన విభ్రమంతో మోహపోయేటట్లు వానరులను చేసి, హోమ-అర్థం, ఇతి, ఇంద్రజితి, విగతే, చ = హోమం చేయటానికని ఇంద్రజిత్తు తొలగిపోగా (సతి సప్తమి)

అసుర-కుల-రాట్-భ్రాతృ-వచనైః, తత్,సర్వం, మాయా, ఇతి, విదన్ = రాక్షసరాజుయొక్క తమ్ముడి ( విభీషణుడి) మాటలతో, 'అది అంతా మాయ' అని తెలుసుకొంటున్న అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

30. అజయ్యో నః స స్యాత్ విహితహవన స్త్వింద్రజి దితి
స్ఫుటం ప్రోక్తం మత్వా హిత మితి చ వైభీషణవచః,
దిశ న్నాజ్ఞాం భ్రాత్రే జహి రిపు మపూర్తే హవన ఇ-
త్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సః, ఇంద్రజిత్, విహిత-హవనః, తు, నః, అజయ్యః, స్యాత్.= ' ఆ ఇంద్రజిత్తు హవనం పూర్తిచేస్తే మాత్రం మనకు గెలువ శక్యం కాడు.' (=చేయబడిన హవనం కలవాడు)
ఇతి, స్ఫుటం, ప్రోక్తం, వైభీషణ-వచః, హితం, ఇతి చ, మత్వా = అని స్పష్టంగా చెప్పిన విభీషణుడిమాటను, మేలు చేసేదానినిగా కూడ ఎంచి,

హవనే, అ-పూర్తే, రిపుం, జహి, ఇతి, భ్రాత్రే, ఆజ్ఞాం, దిశన్ = 'సవనం పూర్తి కాకుండ (సతి సప్తమి) శత్రువును చంపు.' అని తమ్ముడికి ఆనతిస్తున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

31. చిరం యుద్ధ్వా దిష్ట్యా సమితి హతవా నింద్రజిత మి-
త్యగర్వోక్తిం శ్రుత్వా సహజకథితామ్, ప్రీతమనసా
' హతో నాయం పుత్రో, హత ఇవ పితాస్యే' తి నిగదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: చిరం, యుద్ధ్వా, దిష్ట్యా,సమితి, ఇంద్రజితం, హతవాన్, ఇతి =' చాలసేపు పోరి,అదృష్టంకొద్దీ ఇంద్రజిత్తును యుద్ధంలో చంపాను.' అని
సహజ-కథితాం, అ-గర్వ-ఉక్తిం, ప్రీత-మనసా, శ్రుత్వా = తమ్ముడు చెప్పిన ( తమ్మునిచేత చెప్పబడ్డ) గర్వరహితమైన మాటను సంతసించిన మనసుతో విని,
హతః, అయం, పుత్రః, న, అస్య, పితా, హతః, ఇవ, ఇతి, వదన్ ='చచ్చింది (=చంపబడ్డవాడు) ఈ కొడుకు కాదు, వీడి తండ్రి చచ్చినట్లు.' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

32. పునర్యుద్ధాయాతాసురపతికరక్షిప్తవిలస-
న్మహాశక్త్యాఘాతా ద్భువి నిపతితే భ్రాతరి రుషా
శరాన్ ఘోరాన్ ముక్త్వా విమతి మథ విద్రావ్య జయవాన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పునః-యుద్ధ-ఆయాత-అసుర-పతి-కర-క్షిప్త-విలసత్-మహా-శక్తి-ఆఘాతాత్ = మరల యుద్ధానికి వచ్చిన రావణుడిచేతితో విసరబడ్డ గొప్ప శక్త్యాయుధపు దెబ్బకు,

భ్రాతరి, భువి, నిపతితే, అథ,రుషా = తమ్ముడు (లక్ష్మణుడు) నేలమీద పడిపోగా(సతి సప్తమి), పిమ్మట, కోపంతో

ఘోరాన్, శరాన్, ముక్త్వా = ఘోరమైన బాణాలను వదలి,

విమతిం, విద్రావ్య, జయవాన్ = శత్రువును (రావణుడిని) పారద్రోలి, గెలుపొందిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

33. పునః సంజ్ఞాం ప్రాప్తే సపది సహజే శీతగిరితః
సుషేణోక్త్యా ఽఽనీతాత్ పవనతనయేనౌషధివరాత్
సుషేణస్య శ్లాఘాం పవనతనయస్యాపి నిగదన్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సుషేణ-ఉక్త్యా = సుషేణుడి మాట చొప్పున,

, పవనతనయేన,శీతగిరితః, ఆనీతాత్, ఔషధి-వరాత్ = హనుమంతుడు హిమాలయంనుండి తెచ్చిన మేలి ఔషధంవలన (=హనుమంతుడిచేత తేబడ్డ)

సహజే, సపది, పునః, సంజ్ఞాం, ప్రాప్తే = తమ్ముడు వెంటనే తెలివొందగా (సతి సప్తమి)

సుషేణస్య, పవనతనయస్య, అపి,శ్లాఘాం, నిగదన్ = సుషేణుడిని, హనుమంతుడిని, మెచ్చుకొంటున్న ( = ఇద్దరియొక్క మెచ్చుకోలును పలుకుతున్న)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

34\. రథో ఽయం తే సాక్షాత్ త్రిదశపతినా ప్రేషిత ఇహ

ప్రభో! దివ్యై రశ్వైః సహ పరికరై ర్యంతరి మయి,

ఇతి ప్రీత్యా శృణ్వ న్నమరపతియంతృక్తవచనా-

న్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రభో! = 'స్వామీ!... '

యంతరి, మయి = = నేను సారథిగా ఉండగా (సతి సప్తమి),

దివ్యైః, అశ్వైః, పరికరైః, సహ= 'దివ్యాలైన అశ్వాలు, సాధనాలతో సహ...'

అయం, రథః, సాక్షాత్, త్రిదశ-పతినా-ఇహ, ప్రేషితః ఇతి = 'ఈ రథం స్వయంగా ఇంద్రుడు పంపినది (=ఇంద్రునిచేత పంపబడినది).' అని,

అమరపతి-యంతృ-ఉక్త-వచనాని, ప్రీత్యా, శృణ్వన్ = ఇంద్రుడి సారథి చెప్పిన (= సారథిచేత చెప్పబడిన) మాటలను సంతోషంతో వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

35\. జయో వా మృత్యుర్వా స్త్వితి దశముఖే యోద్ధరి, జయం

లభే నూనం హంతాస్మ్యమిమితి రణోత్సాహలసితః

రథస్థ స్తేజస్వీ యమ ఇవ సమక్షం నరభుజామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: జయః, వా, మృత్యుః, వా, అస్తు, ఇతి, దశముఖే, యోద్ధరి = 'గెలుపో చావో కానీ' అని రావణుడు పోరుతూ ఉండగా (సతి సప్తమి)

నూనం, జయం, లభే, అముం, హంతాస్మి, ఇతి రణ-ఉత్సాహ-లసితః = ' తప్పక గెలుపొందుతాను, వీడిని చంపుతాను.' అని యుద్ధోత్సాహంతో వెలిగిపోతూ (ఉన్నవాడు), రథస్థః, తేజస్వీ, నరభుజాం, సమక్షం, యమః, ఇవ = రథికుడై, తేజఃశాలి ఐ, రాక్షసులకు కంటబడ్డ యముడిలాగ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

36. క్రియామూఢం రక్షఃపతి మగణితేషుప్రసరణై-

రనంతైః కృత్వా ఉపద్రుత మపి విధాయాహవముఖాత్,

రవిస్తోత్రం ప్రాప్తః సమరజయదం కుంభజముఖాత్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అనంతైః, అగణిత-ఇషు-ప్రసరణైః = తెంపు లేని, లెక్కకందని బాణాల ప్రయోగాలతో రక్షః-పతిం, క్రియా-మూఢం, కృత్వా = రావణుడిని, ఏమి చేయాలో తోచని వాడినిగా చేసి (= రిచ్చపడగొట్టి),

ఆహవముఖాత్, అపద్రుతం, అపి, విధాయ = యుద్ధముఖంనుండి తొలగి పారిపోయినవాడినిగా కూడ చేసి (=తరిమి)

కుంభజ-ముఖాత్, సమర-జయదం, రవి-స్తోత్రం, ప్రాప్తః = అగస్త్యునిద్వారా, యుద్ధంలో గెలుపునిచ్చే సూర్యస్తోత్రాన్ని (ఆదిత్యహృదయాన్ని) పొందిన(వాడైన)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

37. దివారాత్రం వృత్తే ధృతికుశలతావిస్మయకృతా

స్థిర స్తిష్ఠన్ ఘోరే త్రిదశరిపుణా ద్వంద్వసమరే

మహాస్త్రప్రత్యస్త్రప్రభవశిఖిసంక్షోభితజగ-,

త్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ధృతి-కుశలతా-విస్మయ-కృతా, త్రిదశ-రిపుణా = తన ధైర్యంతోను నేర్పుతోను, అచ్చెరువు గొలుపుతున్న రావణుడితో,

మహత్-అస్త్ర-ప్రత్యస్త్ర-ప్రభవ-శిఖి-సంక్షోభిత-జగతి =గొప్ప అస్త్రాలనుండి ప్రత్యస్త్రాలనుండి పుట్టిన అగ్నితో లోకాలను సంక్షోభపరచేది (=సంక్షోభితమైన జగత్తులుగలదానిలో),

దివారాత్రం, ప్రవృత్తే,ఘోరే = రేయింబవళ్ళు జరిగినది, దారుణమైనది, ఐన,

ద్వంద్వ-సమరే = ముఖాముఖి జరిగిన ఎక్కటి కయ్యంలో,

స్థిరః, తిష్ఠన్ = స్థిరుడై నిలచి ఉంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

38. రిపో శ్ఛిన్నే ఛిన్నే శిరసి శిరసి ప్రేక్ష్య తు, నవే

నవే జాతే జాతే, బత! కిమిదమత్యద్భుతమితి

వ్రజన్ చిత్తే చింతా మపి రిపువధే జాగృతమనాః

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రిపోః, శిరసి, శిరసి, ఛిన్నే, చిన్నే, నవే, నవే, జాతే, జాతే, ప్రేక్ష్య, చ =శత్రువుయొక్క ఒక్కొక్క తల నరకబడగా నరకబడగా, ఒక్కొక్క కొత్తది పుట్టగా పుట్టగా (సతి సప్తమి) చూచి మాత్రం,

( = తల నరకటం, క్రొత్తది మొలవటం, తలనరకటం, క్రొత్తది మొలవటం.. చూచి)
బత!, కిం, ఇదం, అతి-అద్భుతం, ఇతి, చిత్తే, చింతాం, వ్రజన్, అపి ='అరే! ఏమిటిది! పెద్ద వింతగా ఉందే!' అని మనసులో ఆలోచన తాల్చినప్పటికీ,
రిపు-వధే, జాగృత-మనాః = శత్రుసంహారంపట్ల మెలకువగల మనసుతో ఉన్న అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

39. అశక్యో ఽయం హంతుం ప్రకృతివిశిఖైః పంక్తివదనః,
జహి బ్రహ్మాస్త్రేణా ఽప్రతిహతమహిమ్నేతి వచనం
హరే ర్యంత్రా ప్రోక్తం మనసి నిదధత్ తత్పరమనాః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అయం, పంక్తి-వదనః, ప్రకృతి-విశిఖైః, హంతుం, అశక్యః = 'ఈ రావణుడు సాధారణమైన బాణాలతో చంపటానికి వల్లగాడు....'
అప్రతిహత-మహిమ్నా, బ్రహ్మాస్త్రేణ, జహి ఇతి = ' తిరుగులేని ప్రభావంగల బ్రహ్మాస్త్రంతో చంపు.' అని,
హరేః, యంత్రా, ప్రోక్తం, వచనం, మనసి, మిదధత్, తత్-పర-మనాః = ఇంద్రుడి సారథి చెప్పిన (=సారథిచేత చెప్పబడిన) మాటను మనసున పెట్టుకొని, తదేకమైన మనసుతో ఉన్న అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

40. చలంత్యాం చ క్షోణ్యాం, భయముపగతే భూతనివహే,
ప్రకృష్టం బ్రహ్మాస్త్రం నిజధనుషి సంధాయ విధినా

ప్రయుంజన్ దేవారా వతదితరవధ్యే దశశిర-

స్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: క్షోణ్యాం, చలంత్యాం,చ, భూత-నివహే, భయం, ఉపగతే, చ = భూమి అదరుతూ ఉండగా (సతి సప్తమి), ప్రాణులు బెదరుతూ ఉండగా (సతి సప్తమి)

ప్రకృష్టం, బ్రహ్మాస్త్రం, విధివత్, నిజ-ధనుషి, సంధాయ = ఉత్తమమైన బ్రహ్మాస్త్రాన్ని, దాని పద్ధతి చొప్పున తన వింట సంధించి,

అ-తత్-ఇతర-వధే, దేవ-అరౌ, దశశిరసి, ప్రయుంజన్ = ఆ బ్రహ్మాస్త్రం తప్ప మరొకదానికి చావనివాడు, దేవతల శత్రువు, ఐన రావణుడిమీద ప్రయోగిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

41. నరాణాం దేవానా ముపగతభయానాం బహుచిరాత్ ,

పదం లబ్ధ్వా హృత్సు ప్రవిశదివ ధైర్యం పున రపి,

మహత్ పశ్య న్నస్త్రం విశ దురసి దేవాహితపతేః

అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక :

ఉపగత-భయానామ్, నరాణాం, దేవానాం,హృత్సు = భయమొంది ఉన్న మానవులయొక్క, దేవతలయొక్క, మనసులలో,

బహుచిరాత్,పదం,లబ్ధ్వా, పునరపి,ప్రవిశత్,ధైర్యం,ఇవ = ఎంతో పెద్ద కాలానికి చోటును పొంది, మరల ప్రవేశిస్తూ ఉన్న ధైర్యం లాగ,

దేవ-అహిత-పతేః,ఉరసి,విశత్ = రాక్షసరాజు గుండెలోనికి దూరుతున్న

**మహత్.అస్త్రం,పశ్యన్ = మహాస్త్రాన్ని చూస్తూ ఉన్న**

**అయోధ్యారామః , దయయా,మామ్,సంస్కృతి-భయాత్,అవతు = అయొధ్యారాముడు , దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.**

42. పతత్యుర్వ్యాం వజ్రాహత ఇవ నగో రాక్షసపతౌ

స్తుతో ' నిష్పీడా భూ ' రితి సురగణైః సాధునినదైః

ప్రియైః సుగ్రీవాద్యైః సహ కపిగణై ర్లక్ష్మణముఖైః

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

**టీక:** వజ్ర-ఆహతః, నగః, ఇవ, రాక్షస-పతౌ, ఉర్వ్యాం, పతతి = వజ్రం దెబ్బ తిన్న కొండలాగ, రావణుడు భూమిమీద పడుతూ ఉండగా (సతి సప్తమి)

భూః, నిః-పీడా, అభూత్ ఇతి, సాధు-నినదైః, = ' భూమికి పీడ వదలింది' అని (=భూమి పీడలేనిదిగా ఐనది.), ' మేలు/బలే' అనే మాటలతో,

సుర-గణైః = దేవగణాలచేతను,

కపి-గణైః, సహ, సుగ్రీవ-ఆద్యైః, లక్ష్మణ-ముఖైః,ప్రియైః, స్తుతః = వానరసైన్యాలతో సహ సుగ్రీవాదులు లక్ష్మణాదులైన ప్రియజనులచేతను, స్తుతించబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంస్కృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

43. విషీదంతం రక్షఃపతిసహజ మాత్మాగ్రజవధాత్

సమాశ్వాస్య, స్త్రీణాం శుచమపి తదర్త్యైః ప్రశమయన్

దిశన్నాజ్ఞాం కర్తుం మృతదశముఖ స్యాంత్యకృతిమ-

ప్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ఆత్మ-అగ్రజ-వధాత్, విషీదంతం, రక్షః-పతి-సహజం, సమాశ్వాస్య = తన అన్న వధకు దుఃఖపడుతున్న సుగ్రీవుడిని ఓదార్చి,

స్త్రీణాం, శుచం, అపి, తదర్హైః, ప్రశమయన్ = స్త్రీల దుఃఖాన్నికూడ దానికి తగ్గవారిచేత శమింపజేయిస్తూ,

మృత-దశముఖస్య, అంత్య-కృతిం, అపి, కర్తుం, ఆజ్ఞాం, దిశన్ = మరణించిన రావణుడికి అంత్యకార్యం చేయటానికి కూడ ఆనతినిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

44. సమానీతాం సీతాం పతివిజయవార్తాం శ్రుతవతీమ్
హ్రియా భీత్యా హృష్ట్యా సముఖముపయాతాం నతముఖీమ్
వదన్ ' నేచ్ఛామి త్వా' మితి సకలలోకాప్రియవచాం-
స్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పతి-విజయ-వార్తాం, శ్రుతవతీం , సమానీతాం = భర్త విజయపు వార్తను విని (=విన్నదానిని), తీసుకొనిరాబడి(నదానిని),

హ్రియా, భియా, హృష్ట్యా, నత-ముఖీం, సముఖం, ఉపయాతాం, సీతాం =సిగ్గుతోను భయంతోను సంతోషంతోను, తలవంచుకొని ఎదుటకు వచ్చిన సీతను ఉద్దేశించి

త్వాం, న, ఇచ్ఛామి, ఇతి, సకల-లోక-అప్రియ-వచాంసి, వదన్= 'నేను నిన్ను కోరటం లేదు.' అని ఎవ్వరికీ నచ్చని మాటలను అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

45. 'అధర్మైకారంభస్మరవివశరక్షఃపతిహృతాం
తదావాసస్థాం త్వాం పునరపిచ గృహ్ణామి యది చేత్,
జగత్యస్మిన్ నిందా భవతి మమ సీతే' తి నిగదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సీతే! = 'సీతా!'
అధర్మ-ఏక-ఆరంభ-స్మర-వివశ-రక్షఃపతి-హృతాం = 'అధర్మంపట్లనే పూనికఉన్నవాడు, కామలోలుడు, ఐన రాక్షసరాజుచేత అపహరింపబడ్డదానివి (=దానిని).... '
తత్-ఆవాసా-స్థాం, త్వాం = 'అతడి ఇంట ఉన్నదానివి, ఐన నిన్ను...'
యది,పునరపి చ , గృహ్ణామి చేత్, మమ, అస్మిన్, జగతి, నిందా భవతి, ఇతి, వదన్ = 'ఒకవేళ నేను మరల స్వీకరించితే గనుక, నాకు ఈ లోకంలో నింద కలుగుతుంది.' అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

46. 'గ్రహీతుం నార్హా మే త్వ' మితి నిజవాక్యా ద్ధరణిజాం
వివిక్షంతీ మగ్నౌ పతినిరసనోద్విగ్నమనసా
భృశం శోచ్యాం పశ్య న్ననుమితశోకం హృది వహన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: త్వం, మే, గ్రహీతుం, అర్హా, న. ఇతి, నిజ-వాక్యాత్ = 'నీవు నాకు కైకొనదగ్గదానివి కావు.' అనే తన మాటవలన,
పతి-నిరసన-ఉద్విగ్న-మనసా, అగ్నౌ, వివిక్షంతీం, భృశం, శోచ్యాం, ధరణిజాం, పశ్యన్ = భర్త తిరస్కారానికి కలతపడ్డ మనసుతో అగ్నిలోనికి ప్రవేశించబోతున్న, కడు దయనీయురాలైన,

సీతను చూస్తూ,

న-అనుమిత-శోకం, హృది, వహన్ = ఊహకందని శోకాన్ని మనసులో భరిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

47. ప్రవిష్టామగ్నావ ప్యనభిహతదేహాం జనకజాం
జ్వలజ్జ్వాలామధ్యాత్ బహిరుపహితాం తత్ర శిఖినా
సమం లోకైః పశ్యన్ ప్రముదితమనాః విస్మయవశైః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అగ్నౌ, ప్రవిష్టాం, అపి, న-అభిహత-దేహాం = అగ్నిలోనికి చొచ్చినప్పటికీ దెబ్బతినని శరీరంగలది (=దానిని),

జ్వలత్-జ్వాలా-మధ్యాత్, శిఖినా, తత్ర, బహిః, ఉపహితాం, జనకజాం = మండుతున్న మంటల మధ్యనుండి అగ్నిచేత అక్కడ బయట నిలుపబడ్డది(=నిలుపబడ్డదానిని) ఐన , సీతను,

విస్మయ-వశైః, లోకైః, సమం,పశ్యన్= అచ్చెరువునకు లోనైన జనులతోపాటు తానూ చూస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

48. ' సదా త్వాం ధ్యాయంతీ తృణమివ దశాస్యం కృతవతీ
సతీ సీతా గ్రాహ్యా' త్యనలముఖదేవైర్నిగదితే
'తథాస్త్వి' త్యుక్త్వా తాం సపది పరిగృహ్ణన్ ప్రణయవాన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: 'సదా, త్వాం, ధ్యాయంతీ. దశాస్యం, తృణం, ఇవ, కృతవతీ= 'ఎప్పుడూ నిన్నే తలచుకొంటూ ఉన్నది. రావణుడిని గడ్డిపోచలాగ చూచింది....'

సీతా, సతీ, గ్రాహ్యా, ఇతి, అనల-ముఖ-దేవైః, నిగదితే ='సీత పతివ్రత. కైకొనదగ్గది.' అని అగ్ని మున్నగు దేవతలు చెప్పగా (దేవతలచేత చెప్పబడగా. సతి సప్తమి)

తథా,అస్తు, ఇతి, ఉక్త్వా, తాం, సపది, పరిగృహ్ణన్, ప్రణయవాన్ = ' అలాగే' అని చెప్పి ఆమెను వెంటనే పరిగ్రహిస్తున్నవాడు, ప్రేమగలవాడు, ఐన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

49. 'మదేకవ్యాసక్తాం త్రికరణవిశుద్ధాం జనకజాం
అహం జానే, కింతు ప్రకృతిజనవిశ్వాసన కృతే
ఇదం సీతాచేతోవ్యథనకృదకార్ష' మితి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: జనకజాం, మత్-ఏక-వ్యాసక్తాం = 'సీతను, నా పట్లమాత్రమే తగులుగలదానినిగాను, త్రి-కరణ-విశుద్ధాం, అహం, జానే=మానోవాక్కర్మలచేత నిర్దోషురాలినిగాను, నేనెరుగుదును...'

కింతు, ప్రకృతి-జన-విశ్వాసనకృతే = కాని, సాధారణజనులను నమ్మించటానికని,

సీతా-చేతః, వ్యథన-కృత్, ఇదం, అకార్షం, ఇతి, వదన్ = సీత మనస్సుకు వ్యథను కలిగించే ఈ పనిని చేసాను.' అని చెపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

50. సహ భ్రాత్రా దారై రసురపతినా వానరగణైః
విమానారూఢో యాన్ భరతముపయాతుం నిజపురీమ్,

వదన్ పత్నీ ' మేతత్ స్మర , తది' తి నిర్దిశ్య ధరణౌ
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: భ్రాత్రా, దారైః, అసురపతినా, వానరగణైః, సహ, విమాన-ఆరూఢః =తమ్ముడితో, భార్యతో, విభీషణుడితో, వానరబృందాలతో పాటు, విమానాన్ని ఎక్కి

భరతం, ఉపయాతుం, నిజ-పురీం, యాన్ = భరతుడిని చేరుకోవటానికి తన నగరానికి పోతూ,

ధరణౌ, నిర్దిశ్య, పత్నీం, ' ఏతత్, స్మర, తత్' ఇతి, వదన్ = నేలమీదకు చూపించి భార్యతో 'గుర్తు తెచ్చుకో, ఇది అదే.' అని చెపుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

51. స్వవృత్తాంతం ఖ్యాతుం వరమితి నియుజ్యానిలసుతం
పురో యాతుం యత్ర శ్రయతి భరత స్తత్ర, తదను,
గతో నందిగ్రామం భరతమపి దృష్ట్వా కుతుకవాన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: స్వ-వృత్తాంతం, ఖ్యాతుం,వరం, ఇతి ='తన విషయాన్ని చెప్పటం మేలు' అని

భరతః, యత్ర,శ్రయతి, తత్ర, పురః, యాతుం, అనిలసుతం, నియుజ్య= భరతుడు ఉంటున్నాడో అక్కడకు ముందుగా పోవటానికి హనుమంతుడిని నియోగించి,

తదను, నందిగ్రామం, గతః, భరతం, అపి, దృష్ట్వా, కుతుకవాన్ = ఆ తరువాత నందిగ్రామం చేరి(నవాడై), భరతుడినికూడ చూచి, కుతూహలంతో ఉన్న(వాడైన)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

52. ముదా ప్రత్యాయాతాన్ కుశలమనుయుంజన్ నిజజనాన్,
వదన్ నామ్నా సర్వాన్ కపిపతిముఖాన్ స్వాననుచరాన్,
జనానందం పుష్ణన్ స్వజనసముపేతో బహుచిరాత్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ముదా, ప్రత్యాయాతాన్, నిజ-జనాన్, కుశలం, అనుయుంజన్ = సంతోషంతో ఎదురు వచ్చిన తనవాళ్ళను కుశలం అడుగుతూ,

కపిపతి-ముఖాన్, స్వాన్, అనుచరాన్, సర్వాన్, నామ్నా, వదన్ = సుగ్రీవుడు మున్నగు తన అనుచరులనందరను పేరుతో చెపుతూ (పరిచయం చేస్తూ),

బహు-చిరాత్, స్వ-జన-సముపేతః, జన-ఆనందం, పుష్ణన్ = ఎంతోకాలానికి తనవారిని కలుసుకొన్నవాడు, జనానికి ఆనందాన్ని పెంపొందిస్తున్నవాడు, ఐన,

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

53. యథార్థం కుర్వాణః ప్రకృతిగురుమాతృష్వపి విధిమ్
జటాబంధం త్యక్త్వా వనసముచితం వల్కలమపి
కృతస్నానో భూషారుచిరనిజవేషం చ కలయన్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రకృతి-గురు-మాతృషు, అపి, యథా-అర్థం, విధిం, కుర్వాణః = ప్రజలు, గురువులు, తల్లుల పట్ల తగిన విధానాన్ని పాటిస్తూ,

జటా-బంధం, వన-సముచితం, వల్కలం, అపి,త్యక్త్వా = జుట్టు జడల ముడులను, అడవికి తగిన నారచీరను కూడ వదలి,

కృత-స్నానః =స్నానముచేసి (=చేయబడినస్నానముగలవాడు)

భూషా-రుచిర-నిజ-వేషం, చ, కలయన్ = అలంకారాలతో సుందరమైన తన తొల్లిటి వేషాన్ని ధరిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

54. జయేత్యుచ్చైర్నాదైః సదసి జనఘోషే ప్రచలితే
సుహృద్భ్రాతృస్తోత్రే గురుభి రభిషిక్తో మనుజలైః
జనానాం సాకారం సుకృతమివ భూనాథపదభాక్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: జయ, ఇతి, ఉచ్చైః-నాదైః, జన-ఘోషే, ప్రచలితే = 'జయం జయం' అనే పెద్దపెద్ద శబ్దాలతో ప్రజల అరుపులూ,

సుహృత్-భ్రాతృ-స్తోత్రే, ప్రచలితే= మిత్రులు,తమ్ముళ్ళు, చేసే స్తోత్రమూ, వ్యాపించి ఉండగా (సతి సప్తమి)

సదసి,గురుభిః, మను-జలైః, అభిషిక్తః = సభలో, గురువులచేత మంత్రజలాలతో అభిషిక్తుడై,

స-ఆకారం, జనానాం, సుకృతం, ఇవ, భూపాల-పద-భాక్, అయోధ్యారామః = రూపుదాల్చిన ప్రజలపుణ్యంలాగ, రాజ పదాన్ని పొందిన అయోధ్యారాముడు,

దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

55. గురూణాం మాతౄణాం నిరత మనుజానాం చ సుహృదాం
ప్రియో భృత్యానాం చ ప్రథమ మివ సన్ ఆదరపదమ్,
స్వచారిత్రైః శ్లాఘ్యై ర్జనముదమపూర్వై ర్విహితవాన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: గురూణాం, మాతౄణాం, అనుజానాం, సుహృదాం, భృత్యానాం,చ, ప్రియః= గురువులకు, తల్లులకు, తమ్ముళ్ళకు, మిత్రులకు, సేవకులకు కూడ ఇష్టుడై,
ప్రథమం, ఆదర-పదం, ఇవ, సన్ = (వాళ్ళ) మన్ననకు తొలి నెలవు లాగ ఉంటూ,
అపూర్వైః, శ్లాఘ్యైః, స్వ-చారిత్రైః, జన-ముదం, విహితవాన్, అయోధ్యారామః = అపూర్వాలు, మెచ్చదగ్గవి, ఐన తన నడవడులతో, ప్రజలకు ఆనందాన్ని కలిగించిన(వాడైన) అయోధ్యారాముడు,
దయయా,మామ్, సంసృతిభయాత్, అవతు = దయతో నన్ను సంసారభయం నుండి కాపాడాలి.

**ఇతి**

**యుద్ధకాణ్డః(54).**

**ఇతి**

**పూర్వరామాయణమ్.**

**శోభకృతి–ఆషాఢే–శుక్ల షష్ఠ్యామ్-24.06.23.**

-*-

# అయోధ్యారామే

## అథ

## ఉత్తరకాణ్డః (ఉత్తరరామాయణమ్)

1. అయోధ్యాం సంప్రాప్తో విధివదభిషిక్తో నృపపదే,
సభాయామాసీనో కలశభవముఖ్యా నృషివరాన్
సమాయాతా నర్చన్నుచితవచనార్ఘ్యాదికవిధై-
రయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అయోధ్యాం, సంప్రాప్తః, నృపపదే, విధివత్-అభిషిక్తః, సభాయాం, ఆసీనః = అయోధ్యకు చేరుకొని, రాజపదవికి పద్ధతిప్రకారం అభిషిక్తుడై, సభలో కూర్చుండి,
సమాయాతాన్, కలశభవ-ముఖ్యాన్, ఋషి-వరాన్ = విచ్చేసిన అగస్త్యాది ఋషివరులను,
(కలశ-భవః=ఘటజః=కుంభజః=అగస్త్యుడు.)

ఉచిత-వచన-అర్ఘ్య-ఆదిక-విధైః,అర్చన్ = తగిన మాటలతోను, అర్ఘ్యం మున్నగువాటితోను,
పూజిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

2. ' దశాస్యం హత్వా త్వం, పితురపి బలాఢ్యస్య హననాత్
స్తవార్హః సౌమిత్రి ర్వరవరవతో వాసవజితః',
ఇతి శ్లాఘాం శృణ్వన్ కలశభవముఖ్యైర్నిగదితామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశాస్యం, హత్వా,త్వం, స్తవ-అర్హః = 'రావణుడిని చంపి నీవు స్తోత్రపాత్రమైనావు...'
హరవరవతః, పితుః, అపి, బలాఢ్యస్య, వాసవజితః, హననాత్ = ' శివుడి వరాలు గలవాడు, తండ్రికంటె బలాఢ్యుడు ఐన ఇంద్రజిత్తును చంపటంవలన...'
సౌమిత్రి స్తవార్హః = 'లక్ష్మణుడు స్తోత్రపాత్రమైనాడు.'
ఇతి, కలశ-భవ-ముఖ్య-ఋషి-గదితామ్, శాఘామ్, శృణ్వన్ = ఈ విధంగా, అగస్త్యాది మునులు చేసిన మెచ్చుకోలును వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

3. ' కథం తాదృగ్వీరః ఖలు దశముఖ? స్తస్య తనయో
విశిష్టో ఽభూ త్తాతా దపి కథమసావింద్రజి' దితి,
మునీన్ పృచ్ఛన్ శ్రోతుం దశముఖకథాం కుంభజముఖాన్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశముఖః, తాదృక్-వీరః, కథం, అభూత్, ఖలు? = 'రావణుడు, అంతటి వీరుడు ఎలా ఐనాడు?... '
తస్య, తనయః, అసౌ, ఇంద్రజిత్, తాతాత్, అపి, విశిష్టః, కథం, అభూత్? ఇతి = 'వాని కొడుకు, ఇంద్రజిత్తు, తండ్రిని మించినవాడు ఎలా ఐనాడు?' అని,
దశముఖ-కథాం, శ్రోతుం, కుంభజ-ముఖాన్, మునీన్, పృచ్ఛన్ = రావణుడి కథను వినటానికి, అగస్త్యాదిమునులను అడుగుతున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

4. ' పులస్త్యో నామాభూ దృషి రజభవ స్తస్య ఖలు వి-
శ్రవాః సూను ర్మగ్నః స్తపసి, తృణబింద్వాశ్రమభువి',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

(ఏతదారభ్య, అష్టత్రింశాంతం, పంచత్రింశద్భి రగస్త్యవచనం, రామం ప్రతి.)

టీక: అజ-భవః, పులస్త్యః, నామ, ఋషిః, ఆసీత్ = 'బ్రహ్మనుండి పుట్టిన 'పులస్త్యుడు' అనే ఋషి ఉన్నాడు....'

తస్య, ఖలు, సూనుః, విశ్రవాః, తృణబిందు--ఆశ్రమ-భువి, తపసి, మగ్నః = ' ఆయన కొడుకు విశ్రవసుడు తృణబిందుడి ఆశ్రమంలో తపస్సులో మునిగి ఉన్నాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

(ఏతత్, ఆరభ్య, అష్ట-త్రింశ-అంతం, పంచత్రింశద్భిః, రామం ప్రతి, అగస్త్య-వచనం = ఇది మొదలుకొని, 38 వది ముగిసేవరకు, 35 పద్యాలలో, రాముడితో అగస్త్యుడు చెప్పేమాట.)

5. ' కుబేరస్తత్సూను ర్విధికరుణయా పుష్పకమగాత్
విమానం, దిక్పాలః సమజని ధనానామధిపతిః'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తత్-సూనుః, కుబేరః, విధి-కరుణయా, పుష్పకం, విమానం, అగాత్ ='ఆ విశ్రవసుని

కొడుకు కుబేరుడు, బ్రహ్మదయతో పుష్పకం అనే విమానాన్ని పొందాడు....'

ధనానాం, అధిపతిః, దిక్-పాలః, సమజని = 'ధనాధిపతిగా, దిక్పాలకుడుకూడ ఐనాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

6. ' స పశ్చాత్ లంకాయాం హరివిజితరక్షోగణవరైః
పురా త్యక్తాయాం పుర్యవస దధిపాథోనిధి గిరౌ'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సః, పశ్చాత్ = 'ఆ కుబేరుడు, పిమ్మట...'

అధి-పాథః-నిధి, గిరౌ = 'సముద్రంలో, పర్వతంమీద....'

హరి-విజిత-రక్షః-గణ-వరైః, పురా, త్యక్తాయాం, లంకాయాం, పురి, అవసత్ = ' విష్ణువుకు ఓడిన రాక్షసనాయకులు మునుపు వదలిపోయిన లంకానగరంలో నివసించాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

7. ' పునః కైకస్యాఖ్యా పితృవచనతో రాక్షససుతా
గతా పుత్రార్థం విశ్రవస మృషి మర్చంత మనలమ్',

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పునః = 'మరల ( = ఆ తరువాత)... '

పితృ-వచనతః, కైకసీ-ఆఖ్యా, రాక్షస-సుతా, పుత్ర-అర్థం = ' తన తండ్రిమాటమేరకు, కైకసి అనే ఒక రాక్షసపుత్రిక, కొడుకులు కావాలని....'

అనలం, అర్చంతం, విశ్రవసం, ఋషిం, గతా = 'అగ్నిని అర్చిస్తున్న విశ్రవస్సును చేరింది (సంధ్యాసమయంలో అని భావం.)... '

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

8. ' దశగ్రీవం లేభే తనయ మథ సా వింశతిభుజం,

పునః ప్రాప్తా సూనుద్వయమపి సుతాం శూర్పణఖకామ్'.

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ = 'ఆ పిమ్మట...'

సా, దశగ్రీవం, వింశతిభుజం, తనయం, లేభే = ' ఆ కైకసి, పదితలలు ఇరవై చేతులు ఉన్న దశగ్రీవుడు అనే కొడుకును పొందింది....'

పునః, సూను-ద్వయం, అపి, శూర్పణఖకాం,సుతాం, ప్రాప్తా = ' ఇంకా, ఇద్దరు కొడుకులను, శూర్పణఖ అనే కూతురిని కూడ పొందింది.' **(శూర్పణఖకా=శూర్పణఖా)**

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

9. ' తపశ్చర్యాప్రీతద్రుహిణవరలాభా ద్దశశిరాః
అవధ్యో మర్త్యాన్యై రసురసురయక్షాదిభి రభూత్',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశశిరాః, తపః-చర్యా-ప్రీత-ద్రుహిణ-వర-లాభాత్ = 'తపస్సుకు సంతోషించిన బ్రహ్మయొక్క వరాలు పొందటంతో...'

మర్త్య-అన్యైః, అసుర-సుర-యక్ష-ఆదిభిః, అవంధ్యః, అభూత్ = 'మానవులుకాని వాళ్ళైన అసురులు, దేవతలు,యక్షులు మొదలైనవాళ్ళచేత చంపరానివాడైనాడు...'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

10. ' తప స్తప్త్వా భ్రాత్రా సహ తదనుజాతో ఒ_పి సుచిరం
వరం నిద్రాం వవ్రే సపది ఘటకర్ణో విధివశాత్'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తత్-అనుజాతః, ఘటకర్ణః, అపి, భ్రాత్రా సహ, తపః, తప్త్వా = 'అతడి తమ్ముడు కుంభకర్ణుడుకూడ, అన్నతోపాటు తపస్సు చేసి...' (ఘటకర్ణః=కుంభకర్ణః)
విధివశాత్, సపది, నిద్రాం, వరం, వవ్రే = 'విధివశాత్తు, తొందరపాటున, నిద్రను వరంగా కోరుకొన్నాడు....'
ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

11. ' ద్వితీయ శ్చ భ్రాతా ఖలు దశముఖస్యైష స విభీ
షణ స్తప్త్వా, ధాతు ర్వర ముపగతో ధర్మనిరతిమ్'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశముఖస్య, ద్వితీయః, భ్రాతా చ, ఏషః, సః, విభీషణః, ఖలు, తేపే =' రావణుడి రెండవ తమ్ముడు, ఈయనే విభీషణుడు. ఆయనకూడ తపస్సు చేసాడు...'
ధాతుః, ధర్మ-నిరతిమ్, వరం, ఉపగతః = 'బ్రహ్మవలన, ధర్మనిరతిని వరంగా పొందాడు. '
ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

12. ' సురావార్యో గర్వా ద్ద్రుహిణవరజాతా ద్దశముఖః
చతుర్దిక్పాలాన ప్యసమభుజశక్త్యా విజితవాన్'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ద్రుహిణ-వర-జాతాత్. గర్వాత్, దశముఖః = ' బ్రహ్మవరాలవలన వచ్చిన గర్వంతో, దశాస్యుడు...'

సుర-అవార్యః, అ-సమ-భుజ-శక్త్యా, చతుః-దిక్-పాలాన్, అపి, విజితవాన్ ='దేవతలకు అవార్యుడై, సాటిలేని భుజబలంతో నలుగురు దిక్పతులనుకూడ గెలిచాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

13. ' కుబేరం నిష్కాస్య ప్రసభ మహరత్ సోఽథ మహతీం
పురీం లంకాం, దివ్యం ద్యుపథచరణం పుష్పకమపి',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సః, అథ = ' ఆ రావణుడు, అటుపైన...'

కుబేరం, ప్రసభం, నిష్కాస్య, మహతీం, పురీం, లంకాం = 'కుబేరుడిని బలవంతంగా వెడలగొట్టి, గొప్ప నగరమైన లంకను...'

దివ్యం, ద్యు-పథ-చరణం, పుష్పకం, అపి, అహరత్ = 'ఆకాశంలో తిరిగే పుష్పకం అనే

దివ్యవిమానాన్ని కూడ, కాజేసాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

14. ' తత స్సూను స్తస్యాభవ దసమమాయీంద్రజిదితి
ప్రథాం ప్రాప్తో బద్ధ్వా స్వయమమరనాథం రణముఖే ' .
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః, తస్య, అ-సమ-మాయీ, సూనుః, అభవత్ = ' తరువాత ఆ రావణుడికి, సాటి లేని మాయావి ఐన కొడుకు కలిగాడు...'

రణముఖే, స్వయం, అమర-నాథం, బద్ధ్వా, ఇంద్రజిత్, ఇతి, ప్రథాం, ప్రాప్తః = 'యుద్ధంలో స్వయంగా ఇంద్రుడినే బంధించి, ఇంద్రజిత్ అనే పేరును పొందాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

15. శివం ప్రీతం కృత్వా బహువిధమఖై రింద్రజిదభూత్,
అజయ్యః కేనాపి త్రిదశనరదైత్యేషు సమరే
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: బహు-విధ-మఖైః, శివం, ప్రీతం, కృత్వా, ఇంద్రజిత్ = 'పెక్కు రకాల యాగాలతో శివుడిని ప్రీతుడిని చేసి (=మెప్పించి), ఇంద్రజిత్తు... '

త్రిదశ-నర-దైత్యేషు, కేన అపి, సమరే, అ-జయ్యః, అభూత్ = 'దేవతలు, మానవులు, దైత్యులు – వీళ్ళలో ఎవరిచేతకూడ యుద్ధంలో గెలువరానివాడైనాడు. '

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

16. ' విమానారూఢో యాన్ హరగృహహిమాద్రౌ దశముఖో

నిరుద్ధాయాం గత్యాం 'కిమిదమి' తి రుష్టో హిమగిరౌ ' (శిఖరిణీ).

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశముఖః, విమాన-ఆరూఢః, హర-గృహ-హిమ-అద్రౌ, యాన్ = 'దశముఖుడు విమానాన్ని ఎక్కి, శివుడి నెలవైన హిమాలయంమీద పోతూ....'

గత్యాం, రుద్ధాయాం = 'విమానపు నడక ఆగి పోగా ( = అడ్డగింపబడగా. సతి సప్తమి)... '

కిం, ఇదం, ఇతి, హిమ-గిరౌ *(శిఖరిణీ)*, రుష్టః = ' 'ఏమిటీ ఇది?' అని హిమాలయంపట్ల కోపగించుకొన్నాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా ,అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

17. ' శివస్యేయం భూమి ర్దశముఖ నివర్తస్వ, నచ తే
విమానస్యాప్యస్యాం  గమనమి' తి నందీ తమవదత్'.
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: " 'దశముఖ! నివర్తస్వ. ఇయం, శివస్య, భూమిః.. = " దశముఖా! వెనుకకు మరలు. ఇది శివుడి తావు.....'

అస్యాం, తే చ, విమానస్య, అపి, గమనం, న = 'ఈ తావున, నీకు, నీ విమానానికికూడ తిరుగటం కుదురదు....'

ఇతి, నందీ, తం, అవదత్ = అని, నంది రావణుడితో అన్నాడు."

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

18. ' వదంతం నందీశం కపిముఖ మనాదృత్య వికటం,
జహాసోచ్చైః 'కస్త్వే శివ' ఇతి వదన్ పంక్తివదనః'.
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక:  వదంతం, కపిముఖం, నందీశం, అనాదృత్య = 'అలా మాటలాడుతున్న, కపిముఖుడైన ఆ నందీశ్వరుడిని  సరకుచేయక...'

కః, తే, శివః, ఇతి, వదన్, పంక్తివదనః,ఉచ్చైః, వికటం, జహాస = 'ఎవడు నీ శివుడు?' అంటూ దశముఖుడు, పెద్దపెట్టున వికటంగా నవ్వాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

19. ' కపిభ్యో మాదృగ్భ్యో దశవదన! నాశ స్తవ భవేత్,
ఇతి క్రుద్ధో నందీ పరిహసనపాపం తమశపత్',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: క్రుద్ధః, నందీ, పరిహసన-పాపం, తం = ' కోపించిన నంది, పరిహాసం అనే పాపం చేసిన ఆ దశముఖుడిని...'

దశవదన! మాదృగ్భ్యః, కపిభ్యః, తవ, నాశః, భవేత్, ఇతి, అశపత్ = 'దశముఖా! నావంటి కపులవలన నీ నాశనం ఔతుంది.' అని శపించాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

20. ' ప్రచాల్యాతోల్యోచ్చైః ప్రసభ మసమై ర్వింశతిభుజై-
ర్దశగ్రీవః క్షేప్తుం సమయతత కైలాసశిఖరం'

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశగ్రీవః, అసమైః,వింశతి-భుజైః = 'దశగ్రీవుడు, సాటిలేని తన ఇరవై చేతులతో...'

కైలాస-శిఖరం, ప్రచాల్య, ప్రసభం, ఉచ్చైః, ఆతోల్య, క్షేప్తుం, సమయతత = ' కైలాసశిఖరాన్ని కదిలించి, బలంకొద్ది పైకి ఎత్తి, విసరివేయటానికి ప్రయత్నించాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

21. ' చలత్యద్రౌ భీతా గిరిపతిసుతా, తద్విషయవిత్

పదాంగుష్ఠేనేషత్ కుధరమభవః పీడితమధాత్',

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అద్రౌ, చలతి, గిరిపతి-సుతా, భీతా = 'కొండ కదలగా (సతి సప్తమి), పార్వతి భయపడ్డది....'

తత్-విషయ-విత్, అభవః, పద-అంగుష్ఠేన, కుధరం, ఈషత్, పీడితం, అధాత్ = ' ఆ విషయాన్ని తెలుసుకొన్న శివుడు, కాలి వ్రేలితో కొండను ఒకింత అదిమిపెట్టాడు (= అదుమబడినదానినిగా చేసాడు).'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

22. ' గిరిం త్యక్త్వా రక్షో న్యపత దవశం తస్య తు కరాః
గిరిక్ష్మాంతర్లగ్నాః సుబహు మృదితా వింశతిరపి'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రక్షః, గిరిం, త్యక్త్వా, అవశం, న్యపతత్ = ' రాక్షసుడు (=రావణుడు), కొండను వదలివేసి, పట్టుదప్పి క్రింద పడ్డాడు.....'

తస్య, కరాః, తు, వింశతిః, అపి, గిరి-క్ష్మా-అంతః, లగ్నాః, సుబహు, మృదితాః =' వాడి చేతులేమో, ఇరవై కూడా, కొండకు నేలకు మధ్య ఇరుకుకొని బాగా నలిగిపోయాయి.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

23. 'రురోదోచ్చైః పీడావివశమనసా పంక్తివదనో
ముఖైః సర్వై ర్ముక్తై ర్భువనభయదై ర్ఘోరరవణైః '.
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పీడా-వివశ-మనసా, పంక్తివదనః = 'బాధకు అదుపు తప్పిన మనసుతో రావణుడు...'

సర్వైః, ముఖైః, ముక్తైః ='అన్ని నోళ్ళనుండి వెలువడ్డ (=నోళ్ళచేత వదలబడిన వానితో)....'

భువన-భయదైః, ఘోర-నినదైః, ఉచ్చైః, రురోద = 'లోకాలను బెంబేలెత్తించే దారుణశబ్దాలతో పెల్లుగా ఏడిచాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

24. ' కృత్తైః సామ్నాం గానై రనితరకృతై రాక్షసపతిః
సహస్రాబ్దై స్తుష్టం గిరిశమకరోత్ భక్తసులభం',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అనితర-కృతైః, సామ్నాం, గానైః, సహస్ర-అబ్దైః = 'ఇతరులు చేసి ఉండని (=ఇతరులచేత చేయబడనివానితో) సామగానాలతో, వెయ్యి ఏళ్లకు....'

భక్త-సులభం, గిరిశం, రాక్షసపతిః, తుష్టం, అకరోత్ ='భక్తసులభుడైన శివుడిని రావణుడు సంతోషపరిచాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

25. ' శివ స్తుష్టో భూత్వా దశముఖ మధాన్మే చితకరం
కృపాణం చ ప్రాదా దవిఫలమరీణాం నిహననే',

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తుష్టః, భూత్వా, శివః, దశముఖం, మోచిత-కరం, అధాత్ = సంతుష్టుడై శివుడు, రావణుడి చేతులను విడిపించాడు (=విడిపింపబడిన చేతులుగలవానినిగా చేసాడు.)... '

అరీణాం, నిహననే, అ-విఫలం, కృపాణం, చ, ప్రాదాత్ = 'శత్రువులను చంపటంలో వమ్ము కాని కత్తిని కూడ ఇచ్చాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

26. ' ఉవాచేశో రక్షః, ' స్తవ వదనతో రావణ మభూత్,

తత స్త్వం లోకే ఽస్మిన్ భవసి విదితో రావణ ఇతి',

ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తవ, వదనతః, రావణమ్, అభూత్ = " 'నీ నోళ్ళనుండి పెనుకేక పుట్టింది...'

తతః, త్వం, అస్మిన్, లోకే రావణః ఇతి, విదితః భవసి ='దానివలన, నీవు ఈ లోకంలో, రావణుడు అని తెలియబడుతావు'...."

ఇతి,ఈశః, రక్షః, ఉవాచ = 'అని శివుడు రావణుడికి చెప్పాడు."

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

27. ' తథా ముక్తో యాతో వ్యచర దసురేశో దశ దిశః
వరేభ్యో దుర్గర్వా దపరిగణయన్ కానపిజనాన్'.
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా, ముక్తః, యాతః, అసుర-ఈశః = 'అలా విడుదల పొంది పోయిన రావణుడు (=వదలబడినవాడు, పోయినవాడు)....'

వరేభ్యః, దుర్గర్వాత్, కాన్, అపి, జనాన్, అపరిగణయన్ = 'వరాలకారణంగా, తగని పొగరుతో, ఎవరిని కూడ లెక్కచేయక...'

దశ, దిశః, వ్యచరత్ = 'పది దిక్కులా తిరిగాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

28. ' జితో వా తేనాసీత్ భువి నరపతి, స్తస్య శరణం
గతో వా ఉ_భూ న్నాన్య, స్త్రిజగదదధిపో ఉ_భూ ద్దశముఖః '
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: భువి, తేన, జితః, నరపతిః,వా, ఆసీత్= 'భూమిమీద, వాడిచేత ఓడింపడ్డ రాజైనా

ఉన్నాడు....'

తస్య, శరణం, గతః, నరపతిః, వా, ఆసీత్ = 'వాడి శరణు చొచ్చిన రాజైనా ఉన్నాడు....'

అన్యః, నరపతిః, న, ఆసీత్ = 'మరొక రాజు లేడు....'

దశముఖః, త్రి-జగత్-అధిపః, అభూత్ = ' రావణుడు మూడు లోకాలకూ ఏలిక ఐనాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

29. ' మనుష్యాణా మేకో  దశముఖ మజయ్యం తమజయత్,
నృపో మాహిష్మత్యా దశశతకరః సో ఽర్జున ఇతి ',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక:  అజయ్యం, తం, దశముఖమ్, మనుష్యాణాం, ఏకః, అజయత్ = 'జయింపరాని ఆ రావణుడిని, మానవులలో ఒకడు గెలిచాడు....'

సః, అర్జునః, ఇతి, మాహిష్మత్యాః, నృపః, దశ-శత-కరః ='అతడు, 'అర్జునుడు' అని , మాహిష్మతీనగరానికి రాజు, వెయ్యి చేతులవాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

30. ' కపీనామప్యేక స్త్రిదశపతిసూను ర్బలివరః
పతిః కిష్కింధాయాః అజయ దథ వాలీ దశముఖం ',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, కపీనాం, అపి, ఏకః, దశముఖం, అజయత్ = 'ఇక, వానరులలో కూడ ఒకడు రావణుడిని గెలిచాడు....'

త్రిదశపతి-సూనుః, బలి-వరః, కిష్కింధాయాః, పతిః, వాలీ = ఇంద్రుడి కొడుకు, బలవంతులలో మేటి, కిష్కింధానగరానికి పాలకుడు, వాలి (అనేవాడు).'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

31. ' జితో యుష్మత్పూర్వ ఉప్యశప దనరణ్యో దశముఖం
'కులే మే జాత స్త్వాం క్షపయతి రణే సాన్వయ' మితి ',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: యుష్మత్-పూర్వః, అనరణ్యః, అపి, జితః, దశముఖమ్ = " మీ పూర్వుడైన అనరణ్యుడు కూడ, ఓడింపబడి(= ఓడింపబడినవాడు), రావణుడిని..."

మే, కులే, జాతః, త్వాం, స-అన్వయం, రణే, క్షపయతి, ఇతి, అశపత్ = " 'నా వంశంలో పుట్టినవాడు నీ వంశంతో సహా నిన్ను యుద్ధంలో నాశనం చేస్తాడు.' అని శపించాడు."

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

32. ' కృతైః స్వీయైః పాపై రలభత బహుభ్యో దశముఖో
బహూన్ శాపా నన్యానపి  నిజకులధ్వంసనఫలాన్' ,
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక:   కృతైః, స్వీయైః, పాపైః = 'చేసిన(=చేయబడ్డవానిచేత) తన పాపాలచేత…'

నిజ-కుల-ధ్వంసన-ఫలాన్, బహూన్, అన్యాన్, శాపాన్, అపి = 'తన కులనాశనం ఫలితంగా ఉండే పెక్కు ఇతరశాపాలను కూడా…'

దశముఖః, బహుభ్యః, అలభత = ' రావణుడు పలువురినుండి పొందాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

33. ' నరాన్ మత్వా ఽ_నర్హా నథ దశముఖో నారదవచో-
వశో, దేవాన్ జేతుం సతనయ మగచ్ఛత్సురజగత్ ',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అథ, నారద-వచః, వశః, నరాన్, న-అర్హాన్, మత్వా = ' తరువాత, నారదుడి మాటలకు లోబడ్డ రావణుడు, మానవులను తగనివారినిగా ఎంచి...',

దేవాన్, జేతుం, స-తనయం, సుర-జగత్, అగచ్ఛత్ = 'దేవతలను గెలవటానికి, కొడుకుతో కలసి దేవలోకానికి వెళ్ళాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

34. ' యథోక్తం తే పూర్వం, యుధి సురపతిం రావణసుత-
స్తదా బద్ధ్వైవాప్తో బిరుదమివ నామేంద్రజిదితి ',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ' తే, పూర్వం, ఉక్తం, యథా = నీకు ఇంతకుముందు చెప్పినట్లు...' (14 వ పద్యంలో)

తదా, ఏవ, రావణ-సుతః, యుధి, సురపతిం, యుధి, బద్ధ్వా = 'అప్పుడే, రావణుడి కొడుకు యుద్ధంలో ఇంద్రుడిని బంధించి....'

ఇంద్రజిత్, ఇతి, బిరుదం, ఇవ, నామ, ఆప్తః =' ఇంద్రజిత్ అని, బిరుదువంటి పేరును సంపాదించుకొన్నాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

35. ' అవధ్యత్వం యుద్ధే హుతశిఖిభవే తిష్ఠతి రథే
వరం లబ్ధ్వా ధాతుః సురపతి మముంచన్మఘవజిత్ ',
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: హుత-శిఖి-భవే, రథే, తిష్ఠతి, అవధ్యత్వం = 'హోమం చేసిన (=చేయబడిన) అగ్నినుండి పుట్టిన రథంలో ఉండగా (సతి సప్తమి) అవధ్యత్వాన్ని...'

ధాతుః, వరం, లబ్ధ్వా = ' బ్రహ్మవలన వరంగా పొంది...'

మఘవజిత్, సురపతిం, అముంచత్ = ' ఇంద్రజిత్తు ఇంద్రుడిని వదలిపెట్టాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

36. ' అవధ్యం తావంతం యుధి నిహతవాన్ రావణి మయం
తవ భ్రాతా ఉ_ర్హత్యస్మాత్, భువనహితకృ, త్కాం స్తుతి మపి'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా రావణకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అస్మాత్, అవధ్యం,తావంతం, రావణిం, యుధి, నిహతవాన్ = 'అందువలన, అవధ్యుడైన అంతటి ఇంద్రజిత్తును యుద్ధంలో చంపినవాడు...'

భువన-హిత-కృత్ = ' లోకానికి మేలు చేసినవాడు, ఐన...'

తవ, భ్రాతా, అయం, కాం, స్తుతిమ్, అపి, అర్హతి = ' నీ తమ్ముడు ఈ లక్ష్మణుడు, ఏ స్తుతికైనా

అర్హుడే.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, రావణ-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ రావణుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

37. ' ఇమే భూమ్యాం జాతాః వివిధదివిజాంశైః కపివరాః
విధాతుర్నిర్దేశాత్ తవ సహచరా రావణవధే '
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా వానరకథామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రావణ-వధే, తవ, సహచరాః, ఇమే, కపి-వరాః = 'రావణవధలో నీకు తోడుగా నడచిన ఈ కపివరులు...'

విధాతుః, నిర్దేశాత్, వివిధ-దివిజ-అంశైః, భూమ్యాం, జాతాః = బ్రహ్మ ఆనతిమేరకు పలువురి దేవతల అంశలతో భూమిమీద పుట్టిన వాళ్ళు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, వానర-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ వానరుల కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

38. 'బలే బుద్ధౌ ధైర్యే వచననిపుణత్వే చ హనుమాన్
విశిష్టో உయం భక్త స్తవ విజయహేతుః ప్రథమతః '
ఇతి ప్రోక్తాం శృణ్వన్ ఘటజమునినా మారుతికథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అయం, హనుమాన్ = 'ఈ హనుమంతుడు....'

బలే, బుద్ధౌ, ధైర్యే, వచన-నిపుణత్వే, చ, విశిష్టః, = 'బలంలో, తెలివిలో, ధైర్యంలో, సంభాషణనైపుణ్యంలోను మిన్న....'

తవ, భక్తః, ప్రథమతః, తవ, విజయ-హేతుః = ' నీకు భక్తుడు, మొదటినుండి నీ విజయానికి కారణమైనవాడు.'

ఇతి, ఘటజ-మునినా, ప్రోక్తాం, మారుతి-కథామ్, శృణ్వన్ = ఈ విధంగా అగస్త్యమునిచేత చెప్పబడ్డ హనుమంతుడి కథను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

39. కథాః పూర్వాః సర్వా నిగదితవతో భక్తివినతః,
ప్రయుక్తాశీర్వాదాన్ కలశజముఖర్షీన్ జిగమిషూన్
' భవంతో రామే ఉస్మిన్ సదయహృదయాః సంత్వి 'తి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పూర్వాః, కథాః, సర్వాః, నిగదితవతః = పాత గాథలనన్నిటిని చెప్పి (=చెప్పినవాళ్ళను), ప్రయుక్త-ఆశీః, వాదాన్ = ఆశీర్వాదాలు చేసి (చేయబడ్డ ఆశీర్వాదాలు గలవాళ్ళను), జిగమిషూన్, కలశభవ-ముఖ-ఋషీన్, = వెళ్ళగోరుతున్న (వాళ్ళను), అగస్త్యుడు మున్నగు(వాళ్ళను) ఋషులను ఉద్దేశించి,

భక్తి-వినతః= భక్తితో వంగి నమస్కరించి (=వంగినవాడై),

' భవంతః, అస్మిన్, రామే, సదయ-హృదయాః, సంతు, ఇతి, వదన్ = ' మీరు ఈ రాముడిమీద దయగలమనసుతో ఉండండి.' అని అంటున్న

(స-దయ-హృదయాః = దయతోకూడిన మనసుగలవారు)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

40. సఖీన్ బంధూన్ రాజ్ఞః స్వపురగమనార్థోత్సుకహృదః
ప్రియాలాపశ్లాఘావచనబహుమానై రనుమతాన్
ప్రయాప్యేష్టైః కుర్వన్  తదుచితజనై రప్యనుగతాన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: స్వ-పుర-గమన-అర్థ-ఉత్సుక-హృదః = తమ ఊళ్ళకు వెళ్ళటానికి ఉత్సుకమైన మదులతో ఉన్న ,

సఖీన్, బంధూన్, రాజ్ఞః = మిత్రులను, రాజులను, బంధువులను,,

ప్రియ-ఆలాప-శ్లాఘా-వచన-బహుమానైః, అనుమతాన్, ప్రయాప్య = మంచి మాటలతోను, మెచ్చుకోళ్ళతోను, కానుకలతోను/సత్కారాలతోను, అనుమతించి పయనం చేయించి,

తత్-ఉచిత-జనైః, ఇష్టైః,అపి,అనుగతాన్, కుర్వన్ = వారికి తగ్గ తనవారిచేతకూడ అనుగమింప జేస్తున్న (=అనుసరింపబడినవారిగా)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

41. కపీశం సుగ్రీవం విహితబహుమానైః కపివరైః
ప్రయాతుం కిష్కింధాం ప్రియసఖమనుజ్ఞాయ విసృజన్,
'కృతా వాక్యాతీతాః కపిభిరుపకారా ' ఇతి వదన్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రియ-సఖం, కపి-ఈశం, సుగ్రీవం = ప్రియమిత్రమైన వానరరాజు సుగ్రీవుడిని,
విహిత-బహుమానైః, కపి-వరైః = బహుమానాలు/సత్కారాలు చేయబడ్డ వానరవరులతో సహ,
కిష్కింధాం, ప్రయాతుం,అనుజ్ఞాయ విసృజన్ = కిష్కింధకు పయనం కావటానికి అనుమతించి పంపుతూ,
కపిభిః, వాక్య-అతీతాః, ఉపకారాః, కృతాః, ఇతి, వదన్ = 'వానరులు మాటలకందని ఉపకారాలు చేసారు.' (=వానరులచేత చేయబడ్డవి) అని అంటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

42. ' త్వయా సాహాయ్యం నః కృత మనుపమం శత్రుహననే,
న విస్మర్తవ్యం మే త' దితి దశకంఠస్య సహజం
ముదోక్త్వా తం లంకాం సహ సహచరై రేవ గమయన్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: దశకంఠస్య, సహజం = రావణుడి తమ్ముడైన విభీషణుడిని ఉద్దేశించి,
శత్రు-హననే, నః, త్వయా, న-ఉపమం, సాహాయ్యం, కృతం = ' శత్రువులను చంపటంలో మాకు నీవు సాటిలేని సాయాన్ని చేసావు (=నీచేత చేయబడ్డది)....'
తత్, మే, విస్మర్తవ్యం, న, ఇతి, ముదా, ఉక్త్వా = ' అది నాకు మరవదగ్గది కాదు.' అని సంతోషంగా పలికి,
తం, సహచరైః, సహ, ఏవ, లంకాం, గమయన్ = అతడిని సహచరులతోపాటే లంకకు పంపిస్తున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

43. నృపో భూత్వా కుర్వన్ వివిధసమయార్హాణి వివిధా-
న్యహోరాత్రం కార్యా ణ్యనుజగురుమంత్ర్యాప్తసహితః
జనానాం సర్వేషా మపిచ విదధ త్తుష్టి మతులామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: నృపః, భూత్వా = రాజుగా ఉండి,
అనుజ-గురు-మంత్రి-ఆప్త-సహితః = తమ్ముళ్ళతో, గురువులతో, మంత్రులతో, కావలసిన వాళ్ళతో, కలసి,
అహస్-రాత్రం, వివిధ-సమయ-అర్హాణి, కార్యాణి, కుర్వన్ = రేయింబవలు, వేరు వేరు సమయాలకు తగ్గ పనులను చేస్తున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

44. మహీజైః పుష్పాఢ్యైః ఫలభరవినమ్రై ర్విలసితే
గృహోద్యానే, లీలాసరసి, రమమాణః క్షితిజయా
సదా గానై ర్వాద్యై ర్మధుభి రపి భోజ్యై శ్చ వివిధైః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పుష్ప-ఆఢ్యైః, ఫల-భర-వినమ్రైః, విలసితే, గృహ-ఉద్యానే = పూలతో నిండినవి , పండ్లబాగా ఉండటంతో వాలిపోయినవి , ఐన చెట్లతో విలసించిన ఇంటి తోటలోను,
లీలా-సరసి = ఆట కొలనులోను,
గానైః, వాద్యైః, వివిధైః, మధుభిః, భోజ్యైః, అపి = పాటలతోను, సంగీతవాద్యాలతోను, రకరకాల

తేనెలతోను, ఆహారాలతోను,

సదా, క్షితిజయా, రమమాణః = నిత్యమూ సీతతో క్రీడిస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

45. మహీజా మాలోక్య ప్రణయఫలవాన్ దౌహృదవతీమ్
భవిష్యత్పుత్రాప్తిప్రియముదితచేతాః ప్రియకరః
మనో ఽభీష్టం పృచ్ఛన్ 'కిమభిలషసీ' తిప్రియసతీమ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: మహీజాం, దౌహృదవతీం, ఆలోక్య, ప్రణయ-ఫలవాన్ = సీతను గర్భవతినిగా చూచి, ప్రేమకు ఫలితాన్ని పొంది(నవాడు)

భవిష్యత్-పుత్ర-ఆప్తి-ప్రియ-ముదిత-చేతాః, ప్రియ-కరః = కానున్న పుత్రలాభం అనే ప్రియానికి సంతసించిన మనసుతో ( = .... మనసు గలవాడు), భార్యకు ప్రియం చేయగోరి(నవాడు),

కిం, అభిలషసి, ఇతి, ప్రియాం, మనః-అభీష్టం, పృచ్ఛన్ = 'ఏమి కోరుకొంటావు?' అని భార్యను తన మనసులోని కోర్కెనుగురించి అడుగుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

46. ' పున శ్చేహే పూజ్యాన్ ఫలసలిలమూలాశనవతో
మునీన్ గంగాతీరే కతిపయదినాన్యర్చితు మహం '
ఇతి ప్రోక్తే సత్యా ' వ్రజసి హి, తథైవాస్త్వి' తి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక:   గంగా-తీరే, ఫల-సలిల-మూల-అశనవతః, పూజ్యాన్, మునీన్ = గంగాతీరాన - పండ్లు, నీళ్ళు, దుంపలు ఆహారంగా ఉండే (వాళ్ళను) పూజ్యులైన మునులను…'

పునః, చ, కతిపయ-దినాని, అర్చితుం, అహం, ఈహే ='మరల కొన్ని దినాలు పూజించటానికి నేను కోరుతున్నాను.'

ఇతి, సత్యా, ప్రోక్తే = అని భార్య చెప్పగా ( = భార్యచేత చెప్పబడగా. సతి సప్తమి.),

తథా,ఏవ, అస్తు, వ్రజసి, హి, ఇతి, వదన్ =' అలాగే కానీ. వెళ్ళుదువుగాని లే.' అని అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

47. ' పురే కా వార్తా మాం ప్రతి వదతి లోకో జనపదే?
కథం వార్తా సీతాం ప్రతి? మదనుజాతాన్  ప్రతి కథం? '
ఇతి స్వీయాన్ పృచ్ఛన్ రహసి పురచారాన్ విమలధీః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక:   పురే, జనపదే, లోకః, మాం,ప్రతి, కాః, వార్తాః, వదతి =' నగరంలోను, దేశంలోను, జనం నన్నుగురించి ఏమి మాటలు చెప్పుకొంటున్నారు?... ' (అర్థంలో బహువచనం)

సీతాం, ప్రతి, వార్తా, కథం? = 'సీతనుగురించి వార్త ఏట్లా ఉన్నది?.... '

మత్-అనుజాతాన్, ప్రతి, వార్తా, కథం?= 'నా తమ్ముళ్ళనుగురించి చెప్పుకోవటం ఎలా ఉన్నది?'

ఇతి, రహసి, స్వీయాన్, పుర-చారాన్, పృచ్ఛన్, విమల-ధీః = అని, ఆంతరంగికంగా తన నగరచారులను అడుగుతున్న, నిర్మలహృదయుడైన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

48. ' గుణం వా దోషం వా ప్రకటయతి యం మాంప్రతి జనో
యథార్థం తం జ్ఞాతుం మమ మతి రతో మే కథయత'
ఇతి స్వీయాన్ పృచ్ఛన్ రహసి పురచారాన్ విమలధీః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: మాం, ప్రతి, జనః, గుణం, వా, దోషం, వా, యం, ప్రకటయతి = 'నన్ను గురించి జనం, మంచినిగానీ చెడునుగానీ దేనిని వెలిబుచ్చుతున్నారో (అర్థంలో బహువచనం)... '

తం, యథా-అర్థం, జ్ఞాతుం మమ మతిః = 'దానిని ఉన్నదానిని ఉన్నట్లు తెలుసుకోవటానికి నా ఉద్దేశం....'

అతః, మే, కథయ = 'కాబట్టి, నాకు చెప్పండి.'

ఇతి, రహసి, స్వీయాన్, పుర-చారాన్, పృచ్ఛన్, విమల-ధీః = అని, ఆంతరంగికంగా తన నగరచారులను అడుగుతున్న, నిర్మలహృదయుడైన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

49. ' పయోరాశౌ సేతో రచనమితి లోకోత్తర మితి
స్తువంత్యుచ్చై శ్చర్యాం తవ పురజనా విస్మయవశాః'
ఇతి ప్రోక్తాం శృణ్వన్ పురజనకథాం గూఢచరణైః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పయః-రాశౌ, సేతోః, రచనం, ఇతి, లోక-ఉత్తరం, ఇతి = " 'సముద్రంమీద వంతెన కట్టటం అనేది లోకాతీతమైనది.'అని...'

పుర-జనాః, విస్మయ-వశాః, తవ, చర్యాం, ఉచ్చైః, స్తువంతి = ' నగరజనులు అచ్చెరువుకు

లోనై నీ పనిని ఎంతో మెచ్చుకొంటున్నారు.'

ఇతి, గూఢ-చరణైః, ,ప్రోక్తాం, పుర-జన-కథాం, శృణ్వన్ = అని, ఈ విధంగా గూఢచారులు చెప్పిన పౌరుల మాటలను వింటున్న

(గూఢచరణః అంటే పాము అనే అర్థం కూడ ఉంది. అది వేరు.)

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

50. ' హృతాం లబ్ధుం భార్యాం దశముఖ మజయ్యం త మవధీత్,'

ఇతి శ్లాఘంతే త్వాం సురవినుతశౌర్యం పురజనాః

ఇతి ప్రోక్తాం శృణ్వన్ పురజనకథాం గూఢచరణైః

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: హృతాం, భార్యాం, లబ్ధుం, అజయ్యం, తం, దశముఖం, అవధీత్ = " 'హరించబడ్డ భార్యను పొందటానికి, అజయ్యుడైన అంత గొప్ప రావణుడిని చంపాడు.' అని..."

సుర-వినుత-శౌర్యం, త్వాం, పుర-జనాః, శ్లాఘంతే= "దేవతలు మెచ్చిన శౌర్యంగల నిన్ను, నగరవాసులు మెచ్చుకొంటున్నారు."

ఇతి, గూఢ-చరణైః, ,ప్రోక్తాం, పుర-జన-కథాం, శృణ్వన్ = అని, ఈ విధంగా గూఢచారులు చెప్పిన పౌరుల మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

51. ' పరస్పృష్టాం పత్నీం భజతి ఖలు రామో ఉ_పృపహృతామ్!

జనై శ్చైవం కార్యం కి' మితి కథితం కైశ్చన పురే

ఇతి ప్రోక్తాం శృణ్వన్ పురజనకథాం గూఢచరణైః

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రామః, అపి, పర-స్పృష్టాం, పత్నాం, భజతి, ఖలు! = " 'రాముడుసైతం పరులు అంటిన భార్యను పొందుతున్నాడు గదా!.... '

జనైః, చ, ఏవం, కార్యం, కిం? ఇతి, పురే, కైః చ న, కథితం =" 'ప్రజలుకూడ ఇలానే చేయాలా?' అని నగరంలో కొందరు చెప్పుకొన్నారు. ( = కొందరిచేత అనబడ్డది.)"

ఇతి, గూఢ-చరణైః, ,ప్రోక్తాం, పుర-జన-కథాం, శృణ్వన్ = అని, ఈ విధంగా గూఢచారులు చెప్పిన పౌరుల మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

52\. ' జనో రాజ్ఞ శ్చర్యా మనుసరతి, తన్నో ఽపి గృహిణీ

పరస్పృష్టా గ్రాహ్యా కి' మితి కథితం కైశ్చన పురే'

ఇతి ప్రోక్తాం శృణ్వన్ పురజనకథాం గూఢచరణైః

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: జనః, రాజ్ఞః, చర్యాం, అనుసరతి = " 'జనం రాజుల చేతను అనుసరిస్తారు.'...." (అర్థంలో బహువచనం)

తత్, నః, అపి, పర-స్పృష్టా, గృహిణీ, గ్రాహ్యా,కిం, ఇతి. రరరే, కైః, చ, న, కథితం =" 'కాబట్టి, మనకుకూడ పరులు ముట్టిన భార్య ఏలుకోదగ్గదే ఔతుందా?' అని నగరంలో కొందరు చెప్పుకొన్నారు.( = కొందరిచేత అనబడ్డది.)"

ఇతి, గూఢ-చరణైః, ప్రోక్తాం, పుర-జన-కథాం, శృణ్వన్ =అని, ఈ విధంగా గూఢచారులు చెప్పిన పౌరుల మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

53. వచః శ్రుత్వా చారైః కథిత మసమార్త్యాకులహృదా,
' మయా కార్యం సీతాం ప్రతి కి' మితి సంచింత్య సుచిరమ్,
సమానీయ భ్రాతృత్రయమపి వచ స్తాన్ప్రతి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: చారైః, కథితం, వచః, శ్రుత్వా, అ-సమ-ఆర్తి-ఆకుల-హృదా = చారులు చెప్పిన మాటను విని, ఎనలేని బాధతో కలగిపోయిన మనసుతో ( = ...మనసు గలవాడు),
సీతాం, ప్రతి, మయా, కార్యం, కిం, ఇతి, సుచిరం, సంచింత్య = 'సీతవిషయంలో నేను చేయదగ్గది ఏమిటి?' అని ఎంతో సేపు ఆలోచించుకొని,
భ్రాతృ-త్రయం, అపి, సమానీయ, తాన్, ప్రతి, వచః, వదన్ = తమ్ముళ్ళను ముగ్గురినికూడ రప్పించి, వాళ్ళనుద్దేశించి పలుకుతున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

54. ' సతీం రక్షఃస్పృష్టాం సుచిరనిగృహీతాం చ భజతే
కథం రామో రాజే? ' తికిల జనతా వక్తి వచనమ్,
ఇతి భ్రాతృభ్యో ఉ◌ంతఃసదసి జనవాక్యంప్రతి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రాజా, రామః = " 'రాజైన రాముడు...,"

రక్షః-స్పృష్టాం, సుచిర-నిగృహీతాం, సతీం,చ, కథం, భజతే?= రక్కసుడు తాకిన(దానిని), చాలకాలంపాట చెరపెట్టబడ్డ(దానిని) భార్యనుకూడా ఎలా పొందుతున్నాడో!'..."
ఇతి, వచనం,జనతా, వక్తి, కిల!= " అనే మాటను జనం చెప్పుకొంటున్నారట!" (అర్థంలో బహువచనం).
ఇతి, జన-వాక్యం, ప్రతి, అంతః-సదసి, భ్రాతృభ్యః, వదన్ = అని, ఈ విధంగా, ప్రజల మాటనుగురించి ఆంతరంగికసభలో తమ్ముళ్ళకు చెపుతూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

55. ' అహం జానే సీతామమలహృదయాం శీలమహితామ్,
పవిత్రత్వం తస్యాః స్తుతమపి సురైః సర్వవిదితమ్',
ఇతి భ్రాతృభ్యో ఽంతఃసదసి జనవాక్యంప్రతి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సీతాం, అమల-హృదయాం, శీల-మహితాం, అహం, జానే = 'సీతను నిర్మలహృదయనుగాను, శీలంచేత గొప్పదానినిగాను, నేను ఎరుగుదును....'
సురైః, అపి, స్తుతం, తస్యాః, పవిత్రత్వం, సర్వ-విదితం= 'దేవతలచేత సైతం పొగడబడ్డ ఆమె పవిత్రత అందరకు తెలుసు.'
ఇతి, జన-వాక్యం, ప్రతి, అంతః-సదసి, భ్రాతృభ్యః, వదన్ = అని, ఈ విధంగా, ప్రజల మాటనుగురించి ఆంతరంగికసభలో తమ్ముళ్ళకు చెపుతూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

56. ' ప్రవిష్టా సా చాగ్నిం ఖలు భువనవిశ్వాసనధియా

శుచిః సాక్షాత్ తస్యాః ప్రకటమవదత్ కిం న శుచితామ్? '

ఇతి భ్రాతృభ్యో ఽంతఃసదసి జనవాక్యంప్రతి వదన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: భువన-విశ్వాసన-ధియా, సా, అగ్నిం, చ, ప్రవిష్టా, ఖలు = 'లోకాన్ని నమ్మించే ఉద్దేశంతో ఆమె (సీత), అగ్నిలోనికి కూడ చొచ్చింది కదా!... '

తస్యాః, శుచితాం, సాక్షాత్, శుచిః, ప్రకటం, అవదత్ కిం న?= 'ఆమె శుద్ధతను, స్వయంగా అగ్నిదేవుడే స్పష్టంగా చెప్పలేదూ!'

ఇతి, జన-వాక్యం, ప్రతి, అంతః-సదసి, భ్రాతృభ్యః, వదన్= అని, ఈ విధంగా, ప్రజల మాటను గురించి ఆంతరంగికసభలో తమ్ముళ్ళకు చెపుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

57. ' తథాప్యద్యైవం తాంప్రతి చ జననిందా సమభవత్,

నృపస్యావశ్యం మే భవతి గణనీయం జనవచః',

ఇతి భ్రాతృభ్యో ఽంతఃసదసి జనవాక్యంప్రతి వదన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా,అపి,తాం ప్రతి,చ, అద్య,ఏవం,జన-నిందా,సమభవత్,ఖలు! = ' అలా ఐనప్పటికి, ఆమెనుగురించి సైతం నేటికి ఇలా జననింద పుట్టిందిగదా!...'

నృపస్య,మే,జన-వచః.అవశ్యం,గణనీయం,భవతి = ' రాజునైన నాకు, జనవాక్యం తప్పక పరిగణించవలసినది ఔతుంది.'

ఇతి, జన-వాక్యం, ప్రతి, అంతః-సదసి, భ్రాతృభ్యః, వదన్ = అని, ఈ విధంగా, ప్రజల మాటనుగురించి ఆంతరంగికసభలో తమ్ముళ్ళకు చెపుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

58. ' అమూలా దుష్కీర్తి ర్మమ జనకజాయాశ్చ భవతీ-
త్యయం తీవ్రః శోకో ఉబ్ధిమివ బడబాగ్ని ర్దహతి మామ్',
ఇతి భ్రాతృభ్యో ఽంతఃసదసి జనవాక్యంప్రతి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: మమ, జనకజాయాః, చ,అ-మూలా, దుష్కీర్తిః, భవతి,ఇతి= ' నాకు, సీతకు, ఆధారం లేని అపకీర్తి కలుగుతున్నది.' అనే ....'

అయం, తీవ్రః, శోకః = ' ఈ తీవ్ర శోకం...'

బడబా-అగ్నిః,జలధిం,ఇవ,మాం,దహతి = ' బడబానలం సముద్రాన్ని దహించినట్లు నన్ను కాల్చివేస్తున్నది.'

ఇతి, జన-వాక్యం, ప్రతి, అంతః-సదసి, భ్రాతృభ్యః, వదన్ = అని, ఈ విధంగా, ప్రజల మాటను గురించి ఆంతరంగికసభలో తమ్ముళ్ళకు చెపుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

59. ' అనిష్టం లోకానాం భువి, కిముత రాజ్ఞస్స్వపయశః !
యశ స్త్రాతుం జహ్యాం కిమపి, గృహిణీం జీవితమపి',
ఇతి భ్రాతృభ్యో ఽంతఃసదసి జనవాక్యంప్రతి వదన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అపయశః,భువి,లోకానాం,అనిష్టం. = ' అపకీర్తి అన్నది లోకంలో జనులకు ఇష్టమైనది కాదు.... '

రాజ్ఞః,తు,పునః,కిముత? = 'రాజుకైతే మరి, ఇక చెప్పేదేముంది?...'

యశః,త్రాతుం, గృహిణీం, జీవితం,అపి,కిం అపి,జహ్యాం = ' కీర్తిని నిలుపుకోవటానికి, భార్యను,జీవితాన్నైనా,దేనినైనా వదలుకొంటాను.'

ఇతి, జన-వాక్యం, ప్రతి, అంతః-సదసి, భ్రాతృభ్యః, వదన్ = అని, ఈ విధంగా, ప్రజల మాటనుగురించి ఆంతరంగికసభలో తమ్ముళ్ళకు చెపుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

60. ' తత స్త్వం సౌమిత్రే ధరణితనయాం శ్వో దినముఖే
రథే నీత్వా గంగాతటమునికుటీరేషు విసృజ. '
ఇతి క్ష్మాజాత్యాగంప్రతి సహజముద్దిశ్య నిగదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తతః,సౌమిత్రే! త్వం, శ్వః,దిన-ముఖే,ధరణితనయాం,రథే,నీత్వా = ' అందువలన, లక్ష్మణా! నీవు రేపు ఉదయాన, సీతను రథంలో తీసుకొనిపోయి...'

గంగా-తట-ముని-కుటీరేషు,విసృజ = ' గంగానది ఒడ్డున మునికుటీరాలదగ్గర వదలిపెట్టు.'

ఇతి, క్ష్మాజా-త్యాగం,ప్రతి,సహజం,ఉద్దిశ్య,నిగదన్ = ఈ ప్రకారంగా, సీతాపరిత్యాగాన్నిగురించి తమ్ముడితో(లక్ష్మణుడితో) అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

61. ' తయాభీష్టంచోక్తం వనమునికుటీదర్శన, మతో
భవేత్సీతా ఉఉప్తేష్టా , భవతి జననిందాప్యపగతా',
ఇతి క్ష్మాజాత్యాగంప్రతి సహజముద్దిశ్య నిగదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభ

టీక: వన-ముని-కుటీ-దర్శనం,తయా,ఉక్తం,అభీష్టం,చ = ' అడవులలో మునుల కుటీరాలను చూడటం అన్నది, ఆమె చెప్పిన కోరిక కూడా...'

అతః, సీతా,ఆప్త-ఇష్టా,భవేత్ = ' దీనితో, సీత తీరినకోరికగలది ఔతుంది,...'

జన-నిందా,అపి,అపగతా,భవేత్ = ' లోకనింద కూడ తొలగిపోయింది ఔతుంది.'

ఇతి, క్ష్మాజా-త్యాగం,ప్రతి,సహజం,ఉద్దిశ్య,నిగదన్ = ఈ ప్రకారంగా, సీతాపరిత్యాగాన్ని గురించి తమ్ముడితో(లక్ష్మణుడితో) అంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

62. రథే సీతాం భర్త్రాశ్రితమనస మారోప్య, విపినం
ప్రయాతే సౌమిత్రౌ, కథమపి నిగూహ్యోత్కటశుచం,
వహన్ గాఢాం బాధాం మనసి, ' బత సీతే' తి కరుణాం,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: భర్తృ-ఆశ్రిత-మనసం,సీతాం,రథం,ఆరోప్య = భర్తను ఆశ్రయించిన మనసుగల సీతను రథం ఎక్కించుకొని

సౌమిత్రౌ,విపినం, ప్రయాతే = లక్ష్మణుడు అడవికి బయలుదేరి పోగా ( సతి సప్తమి),

ఉత్కట-శుచం, కథం అపి,నిగృహ్య = పెల్లుబుకుతున్న దుఃఖాన్ని ఏదో ఒకలాగ

నిగ్రహించుకొని,

బత,సీతా,ఇతి,కరుణాం, గాఢాం,బాధాం, మనసి,వహన్ = ' అయ్యో! పాపం సీత!' అనే జాలిని, తీవ్రమైన బాధను మనసులో పెట్టుకొన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

63. వనాంతర్వాల్మీక్యాశ్రమపరిసరే భూమితనయాం
అహృష్టే సౌమిత్రౌ త్యజతి కథయత్యగ్రజవచః,
పురే ధ్యాయన్ ' సీతే భవసి కథ మేకా వనభువీ '
త్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అ-హృష్టే,సౌమిత్రౌ = దిగాలుపడ్డ లక్ష్మణుడు (సతి సప్తమి),

వన-అంతః-వాల్మీకి-ఆశ్రమ-పరిసరే, భూమి-తనయాం,త్యజతి = అడవిలో వాల్మీకి ఆశ్రమానికి చుట్టుపక్కల సీతను వదలిపెట్టుతుండగా ( సతి సప్తమి),

అగ్రజ-వచః,కథయతి = అన్న చెప్పిన మాటను ఆమెకు చెప్పుతూ ఉండగా ( సతి సప్తమి),

పురే, సీతే!,వన-భువి,ఏకా,కథం,భవసి,ఇతి,ధ్యాయన్ = నగరంలో, ' సీతా! అడవులలో ఒక్కదానివి ఎలా ఉంటావు?' అని తలచుకొంటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

64. కృతాజ్ఞే సౌమిత్రౌ పునరుపగతే రాజభవనం,
'యథాజ్ఞప్తః సీతాం వ్యసృజ ముపగంగం మునికులే'
ఇతి క్లేశేనోక్తిం వదతి, శుచముచ్చై ర్హృది వహన్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: కృత-ఆజ్ఞే, సౌమిత్రౌ, రాజ-భవనం, పునః, ఉపగతే = ఆనతిని నిర్వర్తించిన లక్ష్మణుడు, రాజభవనానికి తిరిగి చేరుకొని(సతి సప్తమి)

'యథా-ఆజ్ఞప్తః, = ' ఆనతింప బడ్డట్లుగా ...'

సీతాం, ఉపగంగం, ముని-కులే, వ్యస్సృజం,' ఇతి,ఉక్తిం = ' సీతను గంగ దగ్గర ముని కుటీరం సమీపాన వదలిపెట్టాను.' అనే మాటను

క్లేశేన,వదతి = కష్టంమీద చెప్పుతూ ఉండగా (సతి సప్తమి),

ఉచ్చైః,శుచం,హృది,వహన్ = పెల్లు దుఃఖాన్ని మనసులో భరిస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

65. కథాం శ్రుత్వా సర్వాం వ్యలపదవశా ఉఽర్యా సకరుణం,
తవ శ్వశ్రూణాం చ న్యగదదభివాదాన్ వినయినీ,
ఇతి భ్రాతుః శృణ్వన్ ధరణితనయాత్యాగవచనా-
న్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: కథాం,సర్వాం,శ్రుత్వా,ఆర్యా,అవశా,సకరుణం,వ్యలపత్ = 'విషయాన్నంతా విన్న వదిన, వివశురాలై దయనీయంగా ఏడిచింది....'

వినయినీ, తవ,చ,స్వశ్రూణాం,చ, అభివాదాన్,న్యగదత్ = ' వినయంగల ఆమె నీకు, అత్తలకు నమస్కారాలను చెప్పింది.'

ఇతి, భ్రాతుః,ధరణితనయా-త్యాగ-వచనాని-శృణ్వన్ = ఈ విధంగా, తమ్ముడియొక్క సీతాపరిత్యాగపు మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

66. ' తదా ప్రత్యాయాతే మయి, ధరణిజాతాం ప్రరుదతీమ్
మహర్షే ర్వాల్మీకేః స్త్రియ ఉపగతాః కాశ్చన గృహాత్ ',
ఇతి భ్రాతుః శృణ్వన్ ధరణితనయాత్యాగవచనా-
న్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తదా,మయి ప్రత్యాయాతే = ' అప్పుడు, నేను మరలిరాగా ( సతి సప్తమి)...'
ప్రరుదతీం,ధరణిజాతాం = ' కడు విలపిస్తున్న సీత దగ్గరకు...'
వాల్మీకేః,మహర్షేః, గృహాత్, కాః చ న,స్త్రియః, ఉపగతాః =; వాల్మీకిమహర్షి ఇంటినుండి కొందరు స్త్రీలు వచ్చారు.
ఇతి, భ్రాతుః,ధరణితనయా-త్యాగ-వచనాని-శృణ్వన్ = ఈ విధమైన, తమ్ముడియొక్క సీతాపరిత్యాగపు మాటలను వింటున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

67. ' స్వయం తాభిః స్త్రీభి ర్మునినిలయ మార్యోపగమితా,
తతో మన్యే సీతాం జనక ఇవ రక్షిష్యతి మునిః' (పాఠా మునిరితి)
ఇతి భ్రాతుః శృణ్వన్ ధరణితనయాత్యాగవచనా-
న్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తాభిః, స్త్రీభిః, స్వయం,ఆర్యా,ముని-నిలయం,ఉపగమితా = 'స్వయంగా ఆ స్త్రీలచేతనే వదిన ముని ఇంటికి చేర్చబడ్డది....'
తతః,మన్యే.మునిః,సీతాం,జనకః,ఇవ,రక్షిష్యతి,(ఇతి), =' అందుచేతఅనుకొంటున్నాను. ముని

సీతను తండ్రిలాగా కాపాడుతాడు.' ( ఇతికరణం కావాలంటే, ' పాతా మునిరితి.')

ఇతి, భ్రాతుః,ధరణితనయా-త్యాగ-వచనాని-శృణ్వన్ = ఈ విధమైన, తమ్ముడియొక్క సీతాపరిత్యాగపు మాటలను వింటున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

68. విషణ్ణో నిఃశోభః సరుజగజవత్ శోకకరుణా-
వ్యథాక్రాంతః పీఠే కథమపి నిషణ్ణో వివశవత్,
రుదన్ దారత్యాగవ్యథితమనసా ' జానకి బతే'
త్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: విషణ్ణః,నిః-శోభః = దిగాలుపడి(నవాడు), కళతప్పి (నవాడు),

స-రుజ-గజవత్,శోక-కరుణా-వ్యథా-ఆక్రాంతః = జబ్బుపడ్డ ఏనుగులాగా (ఐ), దుఃఖంవలన జాలివలన బాధకు లోగి(నవాడు),

వివశవత్,కథం,అపి,పీఠే,నిషణ్ణః = సోలిపోయినవాడిలాగా, ఎలాగో ఒకలాగ ఆసనంమీద కూర్చొని ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

69. ' వియోగాంతా బంధా, జగతి నిధనాంతా తనుభృతాం
తను, ర్నాశాంతో ఽర్థః, క్షణికమివ సర్వం నరజనేః,
ఇతి భ్రాత్రాశ్వస్తో విరహవికలో వ్యాకులమనాః,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: తను-భృతాం, బంధాః,వియోగ-అంతాః = ' శరీరధారులకు,బంధాలు అనేవి ఎడబాటుతో ముగిసిపోయేవి...'

తనుః,నిధన-అంతా ='శరీరం అనేది చావుతో ముగిసిపోయేది. ...'

నర-జన్మేః,సర్వం,క్షణికం,ఇవ = మానవజన్మ ఎత్తినవాడికి అంతా తాత్కాలికం వంటిదే.'

విరహ-వికలః,వ్యాకుల-మనాః, ఇతి,భ్రాత్రా,ఆశ్వస్తః = విరహంతో కళతప్పి(నవాడు), కలగిన మనసుతో ఉండి(నవాడు),ఈ విధంగా తమ్ముడిచేత ఓదార్చబడ్డ

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

70. లఘూకర్తుం భార్యావిరహశుచ మాలాపవశతః,
ప్రజాపేక్షా రాజ్ఞః ప్రథమకరణీయేతి నిగదన్
సుమిత్రాపుత్రాయ ప్రథితనృపవృత్తాని కథయన్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: భార్యా-విరహ-శుచం,ఆలాప-వశతః, లఘూకర్తుం = భార్య ఎడబాటు దుఃఖాన్ని మాటలలోపడి తగ్గించుకోవటానికి,

ప్రజా-అపేక్షా,రాజ్ఞః,ప్రథమ-కరణీయా,ఇతి,నిగదన్ = ' ప్రజలను చూచుకోవటం అనేది రాజుకు తొలి కర్తవ్యం' అని అంటూ,

ప్రథిత-నృప-వృత్తాని,సుమిత్రాపుత్రాయ,కథయన్ = పేరుగాంచిన రాజుల చరిత్రను లక్ష్మణుడికి చెపుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

(ఇక్కడ రాముడు లక్ష్మణుడికి నృగుడి కథను, నిమి కథను,యయాతి కథను, చెప్పాడు.)

71. మధోః పుత్రం దైత్యం లవణ మతిఘోరం మధువనే
వసంతం తం హంతుం మధుపురపతిం మౌనిహననమ్,
ప్రశాసన్ శత్రుఘ్నం చ్యవనముఖమున్యర్థనవశాత్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: మధు-పుర-పతిం, మధువనే,వసంతం, మౌని-హననమ్,అతిఘోరం = మధుపురానికి అధిపతి, మధువనంలో ఉండేవాడు, మునులను చంపేవాడు,అతిదారుణుడు,
మధోః,పుత్రం, లవణం, తం, దైత్యం,నిహంతుం = మధువు కొడుకు, ఐన లవణుడు అనే దైత్యుడిని చంపటానికి,
చ్యవన-ముఖ-ముని-అర్థనవశాత్ = చ్యవనుడు మున్నగు మునులు చేసిన విన్నపంవలన,
శత్రుఘ్నం,ప్రశాసన్ = శత్రుఘ్నుడిని ఆనతిస్తున్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

72. ప్రయాతే శత్రుఘ్నే పథి వసతి వాల్మీకినిలయే
మహీజాతాం రాత్రౌ విదతి నవజాతద్వితనయామ్,
పురే రాజార్థేషు స్వవిధిషు నిమగ్నో బహువిధే-
ష్వయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ప్రయాతే,శత్రుఘ్నే,పథి,వాల్మీకి-నిలయే,రాత్రౌ,వసతి = ప్రయాణమై పోయిన శత్రుఘ్నుడు దారిలో రాత్రికి వాల్మీకి ఆశ్రమంలో ఉంటూ (సతి సప్తమి)
మహీజాతాం, నవ-జాత-ద్వి-తనయాం,విదతి = సీతను అప్పుడే పుట్టిన ఇద్దరు కొడుకులు గలదానినిగా తెలుసుకొంటూ ఉండగా(సతి సప్తమి),

పురే,రాజ-అర్హేషు, బహు-విధేషు,స్వ-విధిషు,నిమగ్నః = నగరంలో, రాజు చెయ్యదగ్గవి, రకరకాలైనవి ఐన తన విధులలో మునిగిపోయి ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

73\. లలాటాక్షప్రాప్తాప్రతిమహిమశూలేన రహితం
రణాగ్రే శత్రుఘ్నే హతవతి మహాస్త్రేణ లవణం
పురం ప్రత్యాయాతే ముదితహృదయో ద్వాదశశర-
ద్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: లలాటాక్ష-ప్రాప్త-అ-ప్రతి-మహిమ-శూలేన,రహితం,లవణం = శివుడినుండి వచ్చిన, ఎదురు లేని మహిమగల ,శూలం తన దగ్గర లేకుండ ఉన్న లవణుని,

రణాగ్రే,మహత్-అస్త్రేణ,హతవతి,శత్రుఘ్నే = యుద్ధంలో గొప్ప అస్త్రంతో చంపిన శత్రుఘ్నుడు ( సతి సప్తమి)

ద్వాదశ-శరది,పురం,ప్రత్యాయాతే = పన్నెండవ ఏట అయోధ్యానగరానికి తిరిగిరాగా ( సతి సప్తమి)

ముదిత-హృదయః = సంతసించిన మనసుగల

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

74\. యియక్షు ర్ధర్మార్థం శ్రుతభరతసౌమిత్రివచనో
కుభృద్వంశధ్వంసప్రకృతి నృపసూయం పరిహరన్
వహన్నిచ్ఛాం యష్టుం మనసి హయమేధేన మతిమాన్

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: ధర్మ-అర్థం, యియక్షుః = ధర్మవృద్ధికై యాగం చేయగోరి(నవాడు),

శ్రుత-భరత-సౌమిత్రి-వచనః = భరతుడు,లక్ష్మణుడు చెప్పిన మాటలను విని ( = వినబడిన మాటలుగలవాడు)

కు-భృత్-వంశ-ధ్వంస-ప్రకృతి, నృపసూయం,పరిహన్ = రాజవంశాలను ధ్వంసం చేసే లక్షణం ఉన్న రాజసూయాన్ని వదలివేస్తూ,

హయమేధేన,యష్టుం,మనసి,ఇచ్ఛాం,వహన్,మతిమాన్ = అశ్వమేధయాగాన్ని చేయటానికి మనసులో కోరిక తాల్చిన బుద్ధిశాలి ఐన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

75. సమీపే గోమత్యాః సరిత ఉచితం నైమిశవనే

యథోక్తం శాస్త్రజ్ఞై ర్విపులమఖవాటం రచయితుం

దిశన్నాజ్ఞాం, వస్తూన్యపి సముపచేతుం బహువిధా-

న్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: నైమిశ-వనే,గోమత్యాః,సరితః, సమీపే = నైమిశారణ్యంలో, గోమతీనది దగ్గర,

శాస్త్రజ్ఞైః,ఉక్తం, యథా, ఉచితం = శాస్త్రవిదులు చెప్పినట్లు (=..విదులచేత చెప్పబడినట్లు), తగినదానిని ,

విపుల-మఖ-వాటం,రచయితుం,చ = విశాలమైన యాగవాటికను నిర్మించటానికి,

బహు-విధాని-వస్తూని,అపి,సముపచేతుం,ఆజ్ఞాం, దిశన్ = రకరకాలైన వస్తువులనుకూడ సమకూర్చటానికి, ఆనతిని ఇస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

76. సవార్థాహూతానాం మఖగృహసమీపే క్షితిభృతాం
సఖీనాం బంధూనాం రచయత యథార్హం పటకుటీః,
ఇతి క్రత్వారంభప్రయతసహజాతాన్ ప్రతి వదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సవ-అర్థ-ఆహూతానాం, క్షితి-భృతాం,బంధూనాం,సఖీనాం = 'యాగంకోసం పిలువబడ్డ రాజులకు,బంధువులకు,మిత్రులకు...'

యథా-అర్హం, పట-కుటీః, మఖ-గృహ-సమీపే,రచయత = 'వారికి తగ్గట్లు డేరాలను యాగవాటిక సమీపంలో నిర్మించండి.'

ఇతి, క్రతు-ఆరంభ-ప్రయత-సహజాతాన్ ప్రతి,వదన్ = అని, యాగపు ప్రయత్నాలలో మునిగిఉన్న తమ్ముళ్ళకు చెపుతూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

77. దధత్ పత్నీస్థానే కనకరచితాం మూర్తి మవనీ-
సుతాయాః కుర్వాణో విధివదఖిలాన్ కార్తవవిధీన్
జనజ్ఞాతాం కుర్వన్ జగతి నిజసీతైకపతితాం,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: పత్నీ-స్థానే,కనక-రచితాం,అవనీసుతాయాః,మూర్తిం,దధత్ = ధర్మపత్ని స్థానంలో, బంగారంతో చేసిన సీత విగ్రహాన్ని పెట్టుకొని(నవాడు),

కార్తవ-విధీన్,అఖిలాన్,విధివత్.కుర్వాణః = యాగసంబంధమైన పనులను అన్నిటిని

యథావిధి చేస్తూ(ఉన్నవాడు),

నిజ-సీతా-ఏక-పతితాం, జగతి, జన-జ్ఞాతాం కుర్వన్ = 'సీతకుమాత్రమే పతి' అనే తన లక్షణాన్ని,లోకంలో జనులకు ఎరుకపడ జేస్తూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

78. సమాప్తే నిర్విఘ్నే తురగచరణే లక్ష్మణవశే
ప్రదానే ఒ్యర్థిభ్యో ఒన్నవసనధనానా మవిరతే
జనేషు ప్రీతేషు స్వయమపి భజన్ తుష్టి మతులామ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: లక్ష్మణ-వశే,తురగ-చరణే,నిర్విఘ్నే,సమాప్తే = లక్ష్మణుడి అధీనంలో అశ్వసంచారం నిర్విఘ్నంగా పూర్తి కాగా (సతి సప్తమి)

అర్థిభ్యః,అన్న-వసన-ధనానాం,ప్రదానే,అపి,అవిరతే = అడిగినవాళ్ళకు అన్నం,వస్త్రాలు,ధనం ఇవ్వటంకూడా తెంపు లేక ఉండగా (సతి సప్తమి)

జనేషు,ప్రీతేషు = జనులందరూ సంతుష్టులై ఉండగా (సతి సప్తమి),

స్వయం,అపి,అతులాం,తుష్టిం,భజన్ = స్వయంగా తానుకూడ ఎన లేని సంతసాన్ని పొందుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

79. విదిత్వా వాల్మీకే రచన మతిహృద్యం కుశలవా-
వితి ద్వౌ గాయంతౌ సవసదసి రామాయణ మితి

ఉభౌ తావాహూయ స్వయమపి చ శృణ్వన్ నిజకథామ్,

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: వాల్మీకేః,అతి-హృద్యం,రచనం,రామాయణం,ఇతి = వాల్మీకియొక్క అతిమనోహరమైన రచన ఐన రామాయణం అనే దానిని,

కుశ-లవౌ,ఇతి,ద్వౌ,సవ-సదసి-గాయంతి,ఇతి,విదిత్వా = కుశుడు, లవుడు అనే ఇద్దరు యాగశాలలో గానం చేస్తున్నారని తెలుసుకొని,

తౌ,ఉభౌ,ఆహూయ = ఆ ఇద్దరనూ పిలిపించి

నిజ-కథాం,స్వయం,అపి చ,శృణ్వన్ = తన చరిత్రను తానుకూడ వింటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

80. ఇమౌ సీతాపుత్రౌ ఖలు కుశలవౌ వల్కలధరా-

వితి జ్ఞాత్వా బుద్ధ్వా, తనయవదనాలోకముదితః

భృశం ప్రీతః సీతాం స్వయమృషి రరక్షత్సదయ ఇ-

త్యయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: వల్కల-ధరౌ,ఇమౌ,కుశ-లవౌ,సీతా-పుత్రౌ,ఖలు = ' నార చీరలు కట్టుకొని ఉన్న ఈ కుశలవులు ఇద్దరు సీత కొడుకులు సుమా!'

ఇతి,బుద్ధ్వా, జ్ఞాత్వా = అని తన మనసుకు తెలుసుకొని,

సదయః,ఋషిః,స్వయం,సీతాం,అరక్షత్,ఇతి భృశం,ప్రీతః = దయగలవాడైన వాల్మీకి ఋషి, తానే సీతను కాపాడాడు.' అని మిక్కిలి సంతసించిన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో

నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

81. ' పురా త్యక్తా సీతా జనవచనభీత్యా, పునరపి
స్వశుద్ధత్వం సా కిం ప్రకటయతి సప్రత్యయ, ' మితి,
స్వదూతాన్ వాల్మీకేః సముఖ ముచితానేవ విసృజన్,
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: పురా, జన-వచన-భీత్యా,సీతా,త్యక్తా = 'మునుపు, జనం మాటవలన భయంతో సీతను వదలిపెట్టాను (=వదలిపెట్టబడ్డది)...'

పునః అపి, సా, స్వ-శుద్ధత్వం, స-ప్రత్యయం, ప్రకటయతి,కిం? ఇతి = ' మరల ఒకసారి ఆమె తన శుద్ధత్వాన్ని రుజువుతో/సాక్ష్యంతో ప్రకటిస్తుందా?' అని

స్వ-దూతాన్.ఉచితాన్,ఏవ,వాల్మీకేః,సముఖం,విసృజన్ = తన దూతలను - తగినవారినే- వాల్మీకి సముఖానికి పంపుతున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

82. ' తథైవాస్త్వేషా శ్వః స్వయమవనిజా దర్శయతి తే
సమక్షం సర్వేషాం చ నిజశుచితాప్రత్యయ. మితి,
మునే ర్వాక్యం జ్ఞాత్వా ముదమపరిమేయాం హృది వహన్
అయోధ్యారామో మా మవతు దయయా సంసృతిభయాత్.

టీక: తథా,ఏవ,అస్తు. ఏషా,జనకజా,స్వయం,శ్వః,సర్వేషాం,సమక్షం = ' ఆ లాగే కానీ. ఈ సీతయే స్వయంగా రేపు, అందరి కళ్ళ ఎదుట...'

నిజ-శుచితా-ప్రత్యయం,తే,దర్శయతి = ' తన శుద్ధత్వానికి నమ్మికను నీకు చూపుతుంది.'

ఇతి,మునేః,వాక్యం,జ్ఞాత్వా = అని, వాల్మీకి ముని అన్న మాటను తెలుసుకొని,
హృది, అ-పరిమేయాం,ముదం,వహన్ = మనసులో మితిలేని సంతోషాన్ని తాల్చిన
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

83. మహీజాం నమ్రాస్యా మృషిమనుగతాం యాగసదసి
ప్రియాం దృష్ట్వా ఉఽయాతాం శ్రుతి మనుగతాం పద్మజమివ
జనైః సర్వైః సాకం 'భవతి కిముపే' త్యుత్సుకమనాః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: యాగ-సదసి = యాగసభలో,
పద్మజం,అనుగతాం,శ్రుతిం,ఇవ,మునిం,అనుగతాం= బ్రహ్మను అనుసరించిన వేదాన్నిలాగ, వాల్మీకిని అనుసరించిన దానిని,
నమ్ర-ఆస్యాం, ఆయాతాం, ప్రియాం, మహీజాం,దృష్ట్వా = ముఖం వాల్చుకొని ఉన్న (=నమ్రమైన ఆస్యముగలదానిని), తన భార్య సీతను చూచి,
జనైః,సర్వైః,సాకం, ' కిము భవతి వా!' ఇతి,ఉత్సుక-మనాః = జనులందరతోపాటు, ' ఏమి జరుగుతుందో ఏమో కదా!' అని ఉత్సుకమైన మనస్సుతో ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

84. ' అహం రామాదన్యం యది న మనసా వాపి చ భజే
ధరిత్రీ మాతేయం వివర మధునా దాస్యతి మమ '
ఇతి శ్రుత్వా సీతాశపథవచనం విస్మితమనాః

అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రామాత్,అన్యం, అహం, మనసా,వా,అపి,యది,న,భజే = ' రాముడుకాక మరొకడిని నేను మనసులోనైనా తలవక ఉంటే గనుక...'

ఇయం,ధరిత్రీ,మాతా,అధునా, మమ,వివరం,దాస్యతి = ' ఈ భూమాత ఇప్పుడు నాకు తనలోనికి దారిని ఇస్తుంది.'

ఇతి, సీతా-శపథ-వచనం,శ్రుత్వా,విస్మిత-మనాః = ఈ విధంగా సీత శపథవాక్కును విని విస్మితమనస్కుడైన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

85. ' అహం రామం నిత్యం యది శుచిహృదా సేవితవతీ
ధరిత్రీ మాతేయం వివర మధునా దాస్యతి మమ '
ఇతి శ్రుత్వా సీతాశపథవచనం విస్మితమనాః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: అహం, నిత్యం రామం,శుచి-హృదా,సేవితవతీ,యది = ' నేను ఎల్లప్పుడూ రాముడిని స్వచ్ఛమైన మనస్సుతో సేవించిన దానినైతే గనుక...'

ఇయం,ధరిత్రీ,మాతా,అధునా, మమ,వివరం,దాస్యతి = ' ఈ భూమాత ఇప్పుడు నాకు తనలోనికి దారిని ఇస్తుంది.'

ఇతి, సీతా-శపథ-వచనం,శ్రుత్వా,విస్మిత-మనాః = ఈ విధంగా సీత శపథవాక్కును విని విస్మితమనస్కుడైన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

86. యదీదం మే సత్యం కథిత మిహ రామం ప్రతి వచః
ధరిత్రీ మాతేయం వివర మధునా దాస్యతి మమ '
ఇతి శ్రుత్వా సీతాశపథవచనం విస్మితమనాః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: రామం,ప్రతి,ఇహ,కథితం,మమ,ఇదం,వచనం,సత్యం,యది = ' రాముడినిగురించి ఇక్కడ చెప్పిన నా ఈ మాట నిజమైతే గనుక...'

ఇయం,ధరిత్రీ,మాతా,అధునా, మమ,వివరం,దాస్యతి = ' ఈ భూమాత ఇప్పుడు నాకు తనలోనికి దారిని ఇస్తుంది.'

ఇతి, సీతా-శపథ-వచనం,శ్రుత్వా,విస్మిత-మనాః = ఈ విధంగా సీత శపథవాక్కును విని విస్మితమనస్కుడైన

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

87. సమాప్తే సీతాయాః శపథవచనే భూమితలతః
క్షణాత్ ప్రాదుర్భూతం కనకమయపీఠం ఫణిధృతం
సమాసీనాం తస్మిన్ చకిత ఇవ పశ్యన్ వసుమతీమ్,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: సీతాయాః,శపథ-వచనే,సమాప్తే = సీతయొక్క శపథవాక్కు పూర్తి కాగా ( సతి సప్తమి), క్షణాత్, భూమి-తలతః, ఫణి-ధృతం,కనకమయ-పీఠం,ప్రాదుర్భూతం = క్షణంపాటులో, భూమిపైనుండి,నాగులు మోస్తూ ఉన్న బంగరు పీఠం వెలువడ్డది (=నాగులచేతమోయబడ్డది).

తస్మిన్,సమాసీనాం,వసుమతీం, చకితః,ఇవ,పశ్యన్ = ఆ పీఠంమీద కూర్చొని ఉన్న భూదేవిని వెరగుపడ్డట్లు చూస్తున్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

88. గృహీత్వా బాహుభ్యాం సదయముపవేశ్య క్షితిసుతాం
నిజాంకే భూదేవ్యాం తటిదివ విశంత్యాం ఫణిజగత్,
సమం సర్వైర్లోకైః కిమపి నిగదన్ విహ్వలమనాః
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: క్షితిసుతాం, బాహుభ్యాం,గృహీత్వా = సీతను తన రెండు చేతులతోను పట్టుకొని,

సదయం,నిజ-అంకే,ఉపవేశ్య = దయతో తన ఒడిలో కూర్చుండ బెట్టుకొని,

భూదేవ్యాం,తడిత్,ఇవ,ఫణి-జగత్,విశంత్యాం = భూదేవి మెరపులాగ పాతాళంలోనికి ప్రవేశిస్తూ ఉండగా (సతి సప్తమి)

సర్వైః,లోకైః,సమం,విహ్వల-మనాః, కిమపి,నిగదన్ = జనులందరితోపాటు తానుకూడ కలగుండు పడ్డ మనసుతో, ఏదేదో అంటూ ఉన్న

అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

89. జనాక్రోశే జ్యాయ స్యమరసుమవర్షే చ నిపత-,
'త్యహో! యాతా సీతే' త్యవశమనసా సాశ్రునయనః
పథిభ్రష్టా ఉ_నన్యా విపినచకితా గౌరివ రుదన్
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

టీక: జన-ఆక్రోశే,జ్యాయసి = జనుల అరపు మెండుగా ఉండగా ( సతి సప్తమి) ,
అమర-సుమ-వర్షే,నిపతతి,చ = దేవతల పూల వాన కూడ పడుతూ ఉండగా (సతి సప్తమి),
' అహో! సీతా యాతా, ఇతి అవశ-మనసా,స-అశ్రు-నయనః = ' అయ్యో! సీత వెళ్ళిపోయిందే!'
అని పట్టుదప్పిన మనసుతో, నీరునిండిన కళ్ళతో,
పథి-భ్రష్టా,న-అన్యా, విపిన-చకితా,గౌః,ఇవ,రుదన్ = దారి తప్పి, ఒంటరిగా ఉండి, అడవిలో
భయపడ్డ ఆవులాగా ఏడుస్తూ ఉన్న
అయోధ్యారామః, దయయా, మామ్, సంసృతిభయాత్, అవతు = అయోధ్యారాముడు దయతో
నన్ను సంసారభయంనుండి కాపాడాలి.

90. కథంచిత్ బ్రహ్మాదిత్రిదశకృతశోకోపశమనః ,
స్మరన్ సీతాం, శోచత్కుశలవయుతః ప్రాప్య నగరమ్,
వహన్ రాజ్యం పత్నీవిరహశుచమ ప్యంత రశమాం,
అయోధ్యారామో మామవతు దయయా సంసృతిభయాత్.

